భారతదేశ విదేశాంగ విధానం అనేది పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ రూపొందించిన అలీన విధానం, పంచశీల వలన, సామ్రాజ్యవాదాల పట్ల వ్యతిరేకత, జాతి వివక్షణను వ్యతిరేకించడం వంటి మౌళిక సూత్రాలపై ఆధారపడి రూపొందింది. అయితే 1990 దశాబ్దం తర్వాత అంతర్జాతీయ రాజకీయాలలో సంభవించిన మార్పులు సమకాలీన భారతదేశ విదేశాంగ విధానాన్ని ప్రభావితం చేశాయి. అణ్వస్త్రాల సేకరణ, తయారీ, అంతర్జాతీయ ఉగ్రవాదం, దేశ సరిహద్దులలో ఉగ్రవాదుల చర్యలు, ఇరుగు పొరుగు దేశాలతో రాజకీయ అనిశ్చిత రాజకీయ పరిస్థితులు, నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ (NIEO) 2014 తర్వాత నరేంద్రమోడి – జై శంకర్ల నూతన ఒరవడి పంథా కోవిడ్-9 సమయంలో టీకాల సహాయం వంటి అంశాలు మన దేశ విదేశాంగ విధానాన్ని విశేషంగా ప్రభావితం చేశాయి. పండిట్ జవహర్‌లాల్ మొదలు నేటి నరేంద్ర మోడి వరకు పనిచేసిన ప్రధానమంత్రులందరూ భారతదేశ స్వీయ జాతీయ ప్రయోజనాలతోపాటు అంతర్జాతీయ ఆసకులను దృష్టిలో ఉంచుకొని ఆచారణ్మాకమైన విదేశాంగ విధానాన్ని రూపొందించి అమలు చేయడంతో పాటు జి-20 దేశాల సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వసుదైక కుటుంబ భావనను “ఒకే భూమి ఒకే కుటుంబం ఒకే భవిషత్తు”

అన్ని దేశాలు అమలు చేయడానికి పిలుపునిచ్చాడు. రెండుసార్లు జరిపిన అణు పరీక్షలు, శాంతియుత ఆలోచనలు-ఆచరణ, విధానం-నినాదం వంటివి కూడా భారత్‌ను ప్రపంచంలో శక్తివంతంగా నిలబెట్టాయి.

## 1.10. నమూనా ప్రశ్నలు:

**I) ఈక్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానములు వ్రాయుము.**

1. విదేశాంగ విధానం నిర్వచనం, అపేక్షతాలు, స్వభావాన్ని వివరించండి?
2. భారతదేశ విదేశాంగ విధానాన్ని నిర్ణయించే సంస్థల గూర్చి చర్చించండి?

**II) ఈక్రింది ప్రశ్నలకు సంక్షిప్త సమాధానాలు వ్రాయండి.**

1. విదేశాంగ విధానం యొక్క మౌళిక లక్ష్యాలను తెలుపుము?
2. విదేశాంగ విధానం ప్రాధాన్యతను చర్చించండి?
3. అలీన విధానం గూర్చి ఒక వాఖ్య వ్రాయుము?

## 1.11. ఆధార గ్రంథాలు:


1. George Modelski - Theory of Foreign Policy Fredrick A Preager, New York, 1962.
2. Jayanthyia Bandhyadhpadyaya - The making of India's Foreign Policy, Allied Publishers, New Delhi, 1990.
3. Nalini Kanth Jha(ed) - Indian Foreign Policy in Changing World, South Asian Publishers, New Delhi, 2001
4. Shiva Shankar Menon - India's Foreign Affairs Strategy, Distinguished Feeu Brooking India, New Delhi, 2020.


**- డా॥ ఆకుల సోమనర్సయ్య.**

**పాఠం - 2**

# భారతదేశ విదేశాంగ విధానం-మూల్యాంకనం

## 2.0. లక్ష్యాలు:

ఈ భాగాన్ని అధ్యయనము చేసిన తరువాత విద్యార్థులుగా మీరు

- విదేశాంగ విధాన కారకాలను బరించి అవగాహన కల్గి వుంటారు.
- వివిధ ప్రధానమంత్రుల కాలంలో భారతదేశ ప్రసంగ విధానము పట్ల అవగాహన కల్గి వుంటారు.
- భారతదేశ విదేశాంగ విధానము ఏ విధముగా పరిణామం చెందినదో వివరించగలరు.

**విషయక్రమం:**


**2.1.** **పరిచయం**

**2.2.** **విదేశాంగ విధాన కారకాలు**

**2.3.** **భారత విదేశాంగ విధానము-నెహ్రూ**

**2.4.** **భారత విదేశాంగ విధానం-ఇందిరాగాంధీ**

**2.5.** **భారత విదేశాంగ విధానం-మొరార్జీ దేశాయి**

**2.6.** **భారత విదేశాంగ విధానం-ఇందిరా గాంధీ**

**2.7.** **భారత విదేశాంగ విధానం-రాజీవ్ గాంధీ**

**2.8.** **భారత విదేశాంగ విధానం-వి.పి. సింగ్**

**2.9.** **భారత విదేశాంగ విధానం-పి.వి. నరసింహారావు**

**2.10.** **ముగింపు**

**2.11.** **నమూనా ప్రశ్నలు**

**2.12.** **ఆధార గ్రంథాలు**


## 2.1. పరిచయం:

ప్రపంచంలోని ఏ దేశం ఒంటరిగా మనుగడ సాధించలేదు. ప్రతి దేశం ఇతర దేశాలపై ఎంతోకొంత ఆధారపడుతుంది. ప్రపంచీకరణ క్రమము ప్రారంభము నుంచి ఈ ఆధారపడే ధోరణి మరింత పెరిగింది. ఏ దేశమైనా ఇతర దేశాల పట్ల నిర్దిష్ట విధానాన్ని రూపొందించుకోవడం తప్పనిసరి అయ్యింది. ఈ విధంగా ఒక దేశం ఇతర దేశాలతో అనుసరించాల్సిన వైఖరినే 'విదేశాంగ విధానం' అంటారు.

ప్రతి ఆధునిక ప్రభుత్వము అనేకమైన విషయాలపై నిర్దిష్టమైన విధానాలను, ప్రణాళికలను రూపొందిస్తుంది. తన రక్షణకై రక్షణ విధానాన్ని, పారిశ్రామికీకరణకై పారిశ్రామిక విధానాన్ని, విద్యావ్యాప్తికై విద్యా విధానాన్ని, ఇతర రాజ్యాలతో సత్సంబంధాల కోసం విదేశాంగ విధానాన్ని రూపొందిస్తుంది. ఆధునిక రాజ్యావతరణ తరువాత, అంతర్జాతీయ వ్యవస్థ పటిష్టమైన తరువాత రాజ్యాల మధ్య సంబంధాలు ఒక నిర్దిష్టమైన అధ్యయన శాస్త్రంగా "అంతర్జాతీయ సంబంధాలు" అన్న

పేరిట అధ్యయనం జరుగుతున్నది. ఈ శాస్త్రంల "విదేశాంగ విధానం" ప్రాముఖ్యమైన శాఖగా చెప్పవచ్చు.

అంతర్జాతీయ సంబంధాలలో ఒక రాజ్యం తన ఆసక్తిని (Interest), లక్ష్యాన్ని తెలియపరిచేదే విదేశాంగ విధానము అని చెప్పవచ్చు. స్పష్టమైన, నిర్దిష్టమైన విదేశాంగ విధానము ద్వారా రాజ్యాలు తమకు గల్గిన సామర్ధ్యాలు (Capabilities) ద్వారా లక్ష్యాన్ని, ఆసక్తిని సాధించుకునేందుకు వినియోగించుకుంటాయి.

## 2.2. విదేశాంగ విధాన కారకాలు (Determinants of Foriegn Policy):

ఈ పాఠ్యభాగంలో భారతదేశ విదేశాంగ విధానము గురించి తెలుసుకునే ముందు విదేశాంగ విధానాన్ని నిర్ణయించే సాధారణ కారకాలను (Determinants) గురించి తెలుసుకునుట మంచిది. ఒక దేశ విదేశాంగ విధానాన్ని చరిత్ర (History) ప్రభావితం చేస్తుంది. ప్రతి రాజ్యము తన గతకాల చారిత్రక అనుభవాలను తద్వారా సంక్రమించినటు ఫలితాలను విదేశాంగ విధానాన్ని రూపొందించేటప్పుడు పరిగణనలోనికి తీసుకుంటుంది. ప్రతి రాజ్యం తన యొక్క చారిత్రక అనుభవాల ద్వారానే కొన్ని ప్రత్యేకమైన విలువలను, పద్దతులను మరియు సంప్రదాయాలను అనుసరిస్తాయి.

ఒక దేశం యొక్క భౌగోళిక పరిస్థితులు, సహజవనరులు, జనాభా సంఖ్య (Demographic Facts) ఆ దేశ చరిత్ర తరువాత విదేశాంగ విధానాన్ని నిర్దేశించే కారకాలలో తరువాత స్థానాన్ని కల్గివుంటారు. ఒక దేశపు భూభౌతిక లక్షణాలను అనుసరించి ఆ దేశంలో లభించే ముడిపదార్ధాలు, ఖనిజాలు, ధాతువులు అనేవి ఆ రాజ్యపు శక్తికి కారకాలుగా గుర్తించబడతాయి. పశ్చిమాసియా దేశాలలోని చమురు నిల్వలు, ఆస్ట్రేలియాలోని యురేనియం నిలువలు, దక్షిణాఫ్రికా, రష్యాలో లభించే సహజ వనరులు ఆయా రాజ్యాల విదేశాంగ విధానాలను ప్రభావితం చేస్తున్నాయి. ప్రతీ రాజ్యం తీరుతెన్నులు, వారి ప్రజల అలవాట్లు, అభిరుచులు, విద్యావ్యాప్తి, ప్రజల ఆర్ధికస్థాయి, స్తోమతులు సాంకేతిక స్థాయి అనేవి ఆ దేశ జీవన ప్రమాణాన్ని, తద్వారా ఆ దేశం విదేశాంగ విధానాన్ని ప్రభావితం చేస్తాయి.

ఒక రాజ్యం యొక్క విదేశాంగ విధానము దాని వైశాల్యము, స్థలాకృతి, (Tropology), వాతావరణ పరిస్థితులు, ఎడారి ప్రాంతాలు, తీరప్రాంతాలను కలిగివుండటం వంటి అనేక భౌగోళిక అంశాలు ఆధారపడి వుంటాయి. చిన్న రాజ్యాలు, సహజ వనరులు లేని రాజ్యాలు లేదా సహజ వనరులు తక్కువగా వున్న రాజ్యాలు స్వతంత్ర్యమైన విదేశాంగ విధానాన్ని రూపొందించుకున లేకపోయాయి. కాని తరువాత కాలంలో సాంకేతిక విప్లవం ద్వారా వచ్చిన మార్పులతో సాంకేతిక అభివృద్ధితో పైన పేర్కొన్న పరిమితులు అంతగా విదేశాంగ విధానాన్ని ప్రభావిత పరుచుటలేదు. వనరులు పరిమితంగా గలిగిన చిన్న రాజ్యాలు అయిన ఇజ్రాయేలు, జపాన్ వంటి రాజ్యాలు స్వతంత్రమైన విదేశాంగ విధానాన్ని అనుసరిస్తున్నాయి.

చరిత్రను కూలంకుషంగా చూసినట్లయితే అంతర్జాతీయ రాజ్య సంబంధాలు రాజ్యాల అవసరాల దృష్ట్యా అభివృద్ధి చెందాయి. యూరపు రాజ్యాల వలస విధానానికి గల కారణము ఆ రాజ్యాల ఆర్ధిక అవసరాల పారిశ్రామికీకరణ కోసం, పెట్టుబడిదారి వ్యవస్థ అభివృద్ధి కోసం సహజవనరులు మితంగా కల్గిన యూరోపియన్ రాజ్యాలు వలసలను ఏర్పరుచుకున్నాయి. వలసవాదం అంతమయ్యేనాటికి ప్రపంచంలో పారిశ్రామిక సాంకేతిక పరిజ్ఞానం అపరిమితంగా అభివృద్ధి చెందింది. రాజ్యాల మధ్య రాజకీయ సంబంధాలే కాక ఆర్ధిక సంబంధాలు కూడా ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నాయి. సమకాలీన రాజకీయాలలో ఆర్ధికాంశాలకీ, రాజ్యాల ఆర్ధికావసరాలకీ విదేశాంగ విధాన రూపకల్పనలో ఎంతో ప్రాముఖ్యత వుంది.

ప్రతి ఆధునిక రాజ్యం తన భద్రత కోసం (Security) సైనిక శక్తిని సమకూర్చుకుంటుంది. రెండవ ప్రపంచ యుద్ధ

కాలం నుంచి రాజ్యాల సైనిక శక్తి - వాటి విదేశాంగ విధానాన్ని తప్పనిసరిగా ప్రభావితం చేస్తుంది. నేటి ఆధునిక ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానానికి, సైనికశక్తికి అతిదగ్గర సంబంధం కనిపిస్తుంది. ఈ రెండు అంశాలు కూడా రాజ్యాల విదేశీ విధానాన్ని ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా అణ్వస్త్రాలు తద్వారా రాజ్యాలకు సంక్రమించే శక్తి వాటి విదేశాంగ విధానాన్ని నిర్దేశిస్తున్నాయి.

రాజ్యాల ఆంతరంగిక సంబంధాలు కూడా విదేశాంగ విధానాన్ని ప్రభావితం చేస్తాయి. ఒక రాజ్యంలో అధికారాన్ని చెలాయిస్తున్న రాజకీయ పార్టీ దాని సిద్ధాంతాలు, ఆదర్శాలు, రాజ్యంలోని శిష్టులు (Elites), రాజకీయ నాయకులు, ఆ దేశపు రాజ్యాంగం, ప్రభుత్వ యంత్రాంగం పని చేసే తీరుతెన్నులు, ఉద్యోగస్వామ్యం, ప్రజాభిప్రాయం మొదలైన అంశాలు విదేశాంగ విధానాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. ఉదాహరణ: అమెరికా వియత్నాం యుద్ధం నుంచి విరమించుకోవడానికి దేశంలోని వ్యతిరేక ప్రజాభిప్రాయం కూడా గట్టి కారణమని చెప్పవచ్చు.

## 2.3. భారత విదేశాంగ విధానము-నెహ్రూ:

భారతదేశ విదేశాంగ విధానం గురించి 1947 నుంచి ఇటీవలి కాలం వరకు అధ్యయనం చేయడం ద్వారా భారతదేశ విదేశాంగ విధానంలో వచ్చిన కాలానుగుణమైన మార్పులను అవగాహన చేసుకోవచ్చు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మొదలు నరేంద్రమోడి వరకు ప్రధానమంత్రులుగా వ్యవహరించిన దేశాధినేత జాతీయ ప్రయోజనాలను అనుగుణమైన విదేశాంగ విధానాన్ని అనుసరించారు. ప్రధానులుగా పనిచేసిన వారు దేశ స్వాతంత్ర్యం సమగ్రత, భద్రత, రక్షణలకు సర్వోన్నత ప్రాధాన్యత ఇచ్చారు. అదే సమయంలో ఇటీవలి కాలంలో విదేశాలలో నివశిస్తున్న ప్రవాస భారతీయ ప్రయోజనాలకు కూడా దృష్టిలో ఉంచుకుని విదేశీ వ్యవహారాలలో తమదైన శైలిలో వ్యవహరించారు.

భారతదేశ విదేశాంగ విధాన రూపశిల్పిగా ప్రథమ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ప్రసిద్ధిగాంచాడు. భారత జాతీయోద్యమం మహాత్మగాంధీతో పాటు పాల్గొని, స్వాతంత్ర్యానికి పూర్వమే ప్రపంచ రాజ్యాల పట్ల, అంతర్జాతీయ వ్యవహారాల పట్ల గొప్ప అవగాహనను పెంపొందించుకున్న వ్యక్తిగా నెహ్రూ పేరు ప్రఖ్యాతలు పొందారు.

భౌగోళికంగా భారతదేశం ఆసియా ఖండంలో భాగమైనప్పటికీ హిందూ మహాసముద్రం కారణంగా ఈ దేశం ఆఫ్రికా, ఆస్ట్రేలియా ఖండాలకి కూడా చేరువుగా వుంది. దూర ప్రాచ్యం, మధ్య ప్రాచ్యంలోని రాజకీయ పరిణామాలు భారతదేశపు విధానాలని ప్రభావితం చేస్తుంటాయి. హిందూ మహాసముద్రంలో గత రెండు దశాబ్దాలుగా పెరుగుతున్న అగ్రరాజ్యాల ప్రాధాన్యత, తూర్పు ఆఫ్రికా, తూర్పు ఆసియాలలోని రాజశీయ పరిణామాలను భారతదేశం సునిశితంగా పరిశీలిస్తోంది.

జాతీయతా భావం, చారిత్రక అనుభవాలు, భౌగోళిక పరిస్థితులు భారతదేశపు విదేశీ విధానం పరాజ్య కూటమికి చెందిన స్వతంత్ర విధానంగా పొందడానికి దోహదం చేశాయి. అయితే రెండువ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచ రాజ్యాలు ముఖ్యంగా ఐరోపా ప్రచ్ఛన్న యుద్ధంలో భాగస్వాములైన కారణంగా, భారతదేశపు విదేశీ విధానాన్ని అనేక రాజ్యాలు విమర్శించాయి. కొన్ని రాజ్యాలు నిరసించాయి.

వలసాధి పత్యంలో ఆర్థికంగా క్షీణించినా భద్రతకు సరిపడినంత సైనిక శక్తి లేకపోయినా, దేశ విభజన, తద్వారా ఏర్పడిన అంతరంగిక పరిస్థితులు దేశం ప్రాదేశిక సమగ్రతకు భంగం కలుగజేస్తున్నా, భారతదేశం నెహ్రూ నాయకత్వంలో 'అలీన విధానాన్ని' అవలంభించి ఏ రాజ్య కూటమిలోను చేరక, ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం నుంచి దేశాన్ని పరిరక్షించి,

అభివృద్ధి పరచాలంటే-భారత విదేశీ విధానం 'అలీన విధానం" అవలంభించడమే శరణ్యమని నెహ్రూ విశ్వసించాడు. అంతేకాకుండా పశ్చిమ రాజ్యాల కూటమిలో చేరినట్లయితే సామ్రాజ్యవాదాన్ని సమర్ధించినట్లనీ తూర్పు రాజ్యాల కూటమిలో చేరినట్లయి నియంతృత్వ పోకడలని సమర్ధించినట్లనని, తటస్థమైన అలీన విధాన విధానమే కొత్తగా స్వాతంత్ర్యం సంపాదించుకొన్న భారతదేశానికి తగిన విధానమని నెహ్రూ భావించారు. 1950వ సంవత్సరాలలో మన విదేశీ విధానం సామ్రాజ్యవాదాన్ని, వలసవాదాన్ని, జాత్యహంకార సిద్ధాంతాలను వ్యతిరేకించి, ప్రాదేశిక, సమగ్రతకు, శాంతియుత సహ జీవనానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చింది.

కొత్తగా స్వాతంత్ర్యం సంపాదించుకొన్న అనేక రాజ్యాలు, అలీనోద్యమం వైపు మొగ్గు చూపటానికి కారణం. ఈ విధానం వలన స్వేచ్ఛ, సమానత్వాలు, ఆర్థిక సామాజికాభివృద్ధి ఒనగూడుతాయని విశ్వసించటమే. ఒక రకంగా అంతర్జాతీయ సంబంధాలలో ప్రజాస్వామ్య పోకడలకు అలీనోద్యమమే కారణమని చెప్పవచ్చు. బడుగు దేశాలకు, వెనుకబడిన దేశాలకు, శక్తివంతమైన, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రాజ్యాలకు మధ్య కనీసం రాజకీయ సమానతను అంతర్జాతీయ సంబంధాలలో కలుగజేసింది అలీనోద్యమమే. ఈ విధానాన్ని పాటించే రాజ్యాలు ముఖ్యంగా భారతదేశం అన్ని రాజ్యాలుతోను స్నేహ సంబంధాలకై కృషి చేస్తూ వచ్చాయి. ప్రభుత్వాలు అవలంభించే సిద్ధాంతాలు ఏ రకమైనటువంటివయినా, రాజ్యాల మధ్య నిద్ధాంతాలు స్నేహపూరితంగా వుండాలని అలీనోద్యమం విశ్వసించింది. ఈ కారణంగా స్వాతంత్ర్యానంతరం భారతదేశం ప్రపంచ శాంతికి, శాంతియుత సహజీవనానికి, అంతర్జాతీయ సహకారానికి, ఉద్రిక్తతలను తగ్గించేందుకై కృషి చేసింది. 1950వ సంవత్సరంలో తలెత్తిన కొరియా విధానం, 1953వ సంవత్సరం ముగిన తరువాత ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఏర్పడిన Neutral Nations Commision కి భారతదేశం నాయకత్వం వహించింది.

ప్రపంచంలోని అన్ని రాజ్యాలతోను భారతదేశానికి దౌత్య సంబందాలు, ఆర్థిక సాంస్కృతిక సంబంధాలు వుండాలని నెహ్రూ విశ్వసించారు. ఈ కారణంగా ఇజ్రాయిల్ ప్రభుత్వ విధానాలను భారతదేశం హర్షించకపోయినప్పటికీ, భారత ప్రభుత్వం 1948వ సంవత్సరం ఇజ్రాయిల్‌ను స్వతంత్ర రాజ్యంగా గుర్తించింది. ఈ రెండు రాజ్యాలు మధ్య పూర్తిస్థాయిలో దౌత్య సంబంధం 1990వ సంవత్సరం వరకు ఏర్పడపోయినప్పటికీ, 1948వ సంవత్సరం నుంచి ఇజ్రాయిల్, భారతదేశాలు ఒకరినొకరు గుర్తుంచుకోవడం జరిగింది. అలీనోద్యమాన్ని సమర్ధిస్తూ, భారతదేశం కామన్వెల్త్ సభ్యత్వాన్ని స్వీకరించటాన్ని అప్పట్లో అనేక మంది విమర్శించారు. అయితే కొత్తగా స్వాతంత్ర్యం సంపాదించుకొన్న రాజ్యానికి భద్రత లోపించడం సహజం. అట్టి పరిస్థితులల్లో సైద్ధాంతిక కారణాలుగా సైనిక కూటమిలలో చేరని భారతదేశం, భద్రత నాశించి కామన్‌వెల్త సభ్యత్వాన్ని పొందటం ద్వారా అత్యవసర పరిస్థితులలో బ్రిటీష్ ప్రభుత్వం మద్దతు ఉంటుందని ఆశించి వుండవచ్చునని శాస్త్రజ్ఞులు అభిప్రాయపడ్డారు. కామన్‌వెల్త్ సభ్యత్వం ద్వారా భారతదేశం అటు పశ్చిమ రాజ్యాలకు చేరువైంది. కాని మిశ్రమ ఆర్థిక విధానం, పెట్టుబడిదారి విధానాన్ని వ్యతిరేకించిన కారణంగా ఇటు సోషలిస్టు రాజ్యాలకు దగ్గరైంది.

సిద్ధాంతపరంగా భారతదేశం అలీన విధానాన్ని అవలంబించినప్పటికి కాశ్మీర్ వివాదం వల్ల స్వాతంత్ర్యం సంపాదించిన మొదటి రెండు సంవత్సరాలలోనే అంతర్జాతీయ సంబంధాలలో వాస్తవికతలను రుచి చూడవల్సివచ్చింది. పొరుగు రాజ్యమైన పాకిస్తాన్‌ను అమెరికా పశ్చిమ రాజ్యాలు ఐక్యరాజ్యసమితిలో కాశ్మీర్ వివాదం గూర్చి సమర్ధించి భారతదేశానికి సమస్యగా పరిణమించింది.

వాస్తవ రాజకీయాలలో న్యాయాన్యాయాలకు చేటులేదని, పశ్చిమ రాజ్యాలతో సైనిక ఒప్పందాలపై ద్వైపాక్షిక

ఒప్పందాలపై పాకిస్తాన్ సంతకాలు చేసిన కారణంగా కాశ్మీర్ వివాదంలో పాకిస్తాన్‌కు అమెరికా మద్దతు లభిస్తోందని, అంతర్జాతీయ సంబంధాలలో యదార్థవాదానికి ఎక్కువ ప్రాధాన్యత భారతదేశం తెలుసుకొన్నది. ఐతే ఈ సందర్భంలో సోవియట్ యూనియన్ భారత్‌కి మద్దతునివ్వడం మన దేశానికి విదేశీ విధానానికి చాలా ఉపకరించింది. 1953వ సంవత్సరంలో స్టాలిన్ మరణానంతరం బుల్గానిన్, కృశ్చేవ్‌లు సోవియట్ ప్రభుత్వం అధికారాన్ని హస్తగతం చేసుకున్నాయి. తదనంతరం 1954వ సంవత్సరంలో వీరిరువురు భారతదేశానికి అధికార పర్యటనకై వచ్చిన తర్వాత సోవియట్ రష్యాకి మన దేశానికి, ఇంకా తూర్పు ఐరోపా రాజ్యాలకి సత్సంబంధాలు ఇనుమడించాయి. ప్రభుత్వ రంగంలోని అనేక పరిశ్రమలకు సోవియట్ యూనియన్ ఆర్థిక సాంకేతిక మద్దతు లభించింది. ప్రజాస్వామ్య ధోరణులు ఉదారవాదాల కారణంగా పశ్చిమ రాజ్యాలలోను, మిశ్రమ ఆర్థిక విధానం కారణంగా సోషలిస్ట్ రాజ్యాలతో భారతదేశం స్నేహ సంబంధాలను కొనసాగిస్తూ వచ్చింది.

ఐతే భారతదేశ విదేశీ విధానాలు ఆఫ్రో ఏషియన్ రాజ్యాలతో గూడ స్నేహ సంబంధాలపై కృషి చేశాయి. 1970వ సంవత్సరం నాటికి అనేక వలసలు స్వతంత్ర రాజ్యాలుగా అవతరించాయి. ఈ రాజ్యాలు ఆర్థిక, రాజకీయ అవసరాలు దృష్ట్యా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో అనేక మార్పులు సంభవించాలని భారతదేశం ఆశించింది. ముఖ్యంగా కొత్తగా స్వాతంత్ర్యం సంపాదించుకుని ముడి సరుకులను, వనరులను ఎగుమతి చేస్తున్న తృతీయ ప్రపంచ రాజ్యాలు అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో తమ సరుకులకు సరైన ధరను పొందలేకపోతున్నాయని పై పెచ్చు తయారైన సరుకులు (Finished Goods) కొనుగోలు చేయడంలో తమ స్తోమతకు మించిన ఖరీదులు పెట్టుకోవలసి వస్తున్నదని, ఈ కారణంగా తృతీయ ప్రపంచ దేశాలు తమ ఆర్థిక ఆశక్తల నుండి బయటపడలేకపోతున్నాయని భారతదేశం గుర్తించింది. ఇటీవలి కాలంలో Group of 77 ఏర్పడటానికి కారణం భారతదేశం వంటి దేశాలు అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో పైన పేర్కొన్న లొసుగులను గుర్తించటమే!

పండిట్ నెహ్రూ అధికారంలో వున్న కాలంలో భారతదేశం అంతరంగిక ప్రాంతీయ, అంతర్జాతీయ కారకాలను దృష్టిలో పెట్టుకుని తన విదేశీ విధానాన్ని రూపొందించినది. విభజన-తద్వారా సంక్రమించిన అంతరంగిక సమస్యలు పరిష్కరించటం, జాతీయ సమగ్రతను కాపాడటం, ప్రభుత్వము ముఖ్య కర్తవ్యమైంది. ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం నుండి తప్పించుకునేందుకు దక్షిణాసియా ప్రాంతంలో శాంతియుత సహజీవనాన్ని ఆశించి, భారతదేశం అలీన విధానాన్ని అవలంభించింది. దీనిని ప్రజలు దేశంలోని వివిధ రాజకీయ పక్షాలు, పొరుగు రాజ్యాలు హర్షించాయి. నేపాల్, శ్రీలంక ఆఫ్ఘనిస్తాన్ వంటి రాజ్యాలు అలీనోద్యమంలో చేరినాయి. 1949వ సంవత్సరంలో స్వాతంత్ర్యం సంపాదించుకున్న చైనాలో మనదేశానికి సిద్ధాంత పరమైన విభేదాలున్నప్పటికి క్రమేపి సత్సంబంధాలు ఏర్పడినాయి.

1955వ సంవత్సరంలో బాండుంగ్‌లో జరిగిన ఆఫ్రో-ఏషియన్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఇండియా, చైనా, ఇండో-ఆసియాల మధ్య నేహార్థుత స్నేహ సంబంధాలు పొంపొందాయి. 1954వ సంవత్సరం నుండి పాకిస్తాన్ CENT సైనిక ఒప్పందంలో సభ్యత్వం పొందడంలో భారతదేశపు సరిహద్దు వరకు ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం వ్యాప్తి జరిగింది. పాకిస్తాన్ ఈ కాలంలో తన సైనిక శక్తిని విస్తృత పరచుకోవడం ప్రారంభించింది. ఐతే నెహ్రూ ఆదర్శవాదం, భారతదేశానికి గల సైద్ధాంతిక విశ్వాస అలీన విధానం, కారకంగా మన దేశం పాకిస్థాన్ చైనాలాంటి రాజ్యాలు నైతిక సమీకరణ విధానాలను సునిశితంగా విశ్లేషించి తగిన విధానాలను రూపొందించలేదు. పైగా అనేక రాజ్యాలు భారత విధానాలను సమర్థించటంతో అవలంభించటంలో అలీన విధానాన్ని భారతదేశం పూర్తిగాను, కొన్ని సందర్భాలలో గుడ్డిగాను విశ్వసించడం జరిగింది.

1962వ సంవత్సరంలో చైనా, భారతదేశం పై సరిహద్దు ప్రాంతాలలో దురాక్రమం జరిగినప్పుడు భారత విదేశాంగ

విధానం తీవ్ర విమర్శలకు గురి అయింది. ఈ యుద్ధం లో India ఓటమి మన దేశపు సైనిక పరమైన బలహీనతలను మన విదేశీ విధానం దేశ రక్షణకు, భద్రతకు దోహదం చేయడం లేదనే సత్యం వెల్లడయింది. యుద్ధం సందర్భంలో భారతదేశం అనేక రాజ్యాలకు సైనిక సహాయం అందజేయమని విన్నపాలు చేసుకొన్నది. భారత ప్రభుత్వ అభ్యర్థన విన్నవెంటనే సైనిక సహాయాన్ని అందజేసిన మొట్టమొదటి రాజ్యం అమెరికా. అటు తరువాత పశ్చిమ రాజ్యాలు ఇతోధికంగా సహాయాన్ని అందజేశాయి. 1964వ సంవత్సరంలో చైనా అణ్వస్త్ర పాటవ పరీక్ష జరిపిన తర్వాత చైనాకు సోవియట్ యూనియన్‌ల మధ్య దౌత్య సంబంధాలు నిలిచిపోయాయి.

సోవియట్ యూనియన్‌కు, చైనాకు మధ్య సిద్ధాంత పరమైన అవినాభావ సంబంధం వుండటం వలన 1958-1963 మధ్య కాలంలో, ఈ రెండు కమ్యూనిస్ట్ రాజ్యాల మధ్య తీవ్ర విభేదాలు తలెత్తడంతో సోవియట్ యూనియన్ నుండి యుద్ధ సందర్భంగా పెద్ద మద్దతు లభించలేదు. యుద్ధానంతరం గానీ పశ్చిమ దేశాలు మన దేశానికి సైనిక సహాయం అందజేయటంలో గల కారణాలు తెలియరాలేదు. అమెరికా యుద్ధ సమయంలో మనకు యుద్ధ విమానాలను అందజేయటానికి గల గట్టి కారణం అధ్యక్షుడు జాన్ ఎఫ్. కెనడీకి, ప్రధాన మంత్రి నెహ్రూకి మధ్య గల స్నేహ సంబందాలే!

ఇక పశ్చిమ రాజ్యాలు మనకు ఆ సమయంలో మద్దత్తుగానిల్చినా, తదనంతరం కాశ్మీర్ వివాదంపై పాకిస్తాన్‌లో సంప్రదింపులు చేయాలని వత్తిడిచేసాయి. ఈ కారణంగా యుద్ధ కాలంలో మన విదేశాంగ విధానంలో లోటుపాట్లు తెలియవచ్చిన భారతదేశం తన స్వతంత్ర విదేశీయ విధానాన్ని ముఖ్యంగా అలీన విధానాన్ని విడనాడదలచుకోలేదు. జవహర్ లాల్ నాయకత్వం, ఆయనకు గల సిద్ధాంత పరమైన నమ్మకాలు, ఆనాటి సమకాలీన పరిస్థితులు ఈ నిర్ణయానికి దోహదం చేశాయని చెప్పవచ్చు. ఈ వివాదంలో సోవియట్ యూనియన్ అటు చైనా, ఇటు ఇండియాకు కూడా తటస్థంగానే ఉండడంతో సోవియట్-భారత ప్రభుత్వాలు మధ్య యుద్ధాంతరం మైత్రి సంబంధాలు ఇనుమడించాయి. సోవియట్ యూనియన్ మిగ్ విమానాలను సరఫారా చేయటం ఈ కాలంలోనే ప్రారంభించింది.

1960వ సంవత్సరంలో మొదలైయిన సోవియట్-భారత మైత్రి సంబంధాలు, క్రమేపి అభివృద్ధి చెంది ఇటివలే వరకు భారతదేశపు సైనిక సమీకరణలో సోవియట్ యూనియన్ కీలక పాత్ర నిర్వహిస్తూ వచ్చింది. ఒక ప్రక్క ఇండియా, చైనా యుద్ధం వల్ల భారతదేశం సోవియట్ యూనియన్‌కు ఇంకో ప్రక్క ఇదే కాలంలో చైనా పాకిస్తాన్‌ల మధ్య స్నేహ సంబంధాలు పెంపొందసాగాయి. ఈ రెండు సరిహద్దు రాజ్యలు భారతదేశం పట్ల శత్రుత్వాన్ని వహించటం, నిరసించటం, నెహ్రూ విశ్వాసాలకు మన దేశపు విదేశాంగ విధానానికి గొడ్డలిపెట్టుగా తయారయింది. 1965వ సంవత్సరంలో Rann of Kutch వివాదంలో భారతదేశం, పాకిస్తాన్‌ల మధ్య ఇంకొక్కసారి యుద్ధం జరగడం, ఈ పాకిస్తాన్ ఓడిపోవడం తత్ఫలితంగా చైనా, పాకిస్తాన్‌ల మధ్య సంబంధాలను మరింత సన్నిహితమైనది.

మన అంతరంగిక వ్యవహారాలలో 1964వ సంవత్సరంలో నెహ్రూ మరణించడంతో లాల్ బహుదూర్ శాస్త్రి ప్రధానిమంత్రి పదవిని చేపట్టడం మొదలగు కారణాల వలన భారత విదేశాంగ విధానంలో క్రమేపి మార్పులు కావాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. 1965వ సంవత్సరం యుద్ధం తర్వాత భారతదేశం, పాకిస్తాన్, సోవియట్ యూనియన్ ఆధ్వర్యంలో తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేసుకొన్నాయి. తాష్కెంట్ ఒప్పందం కారణంగా ఉభయ దేశాల మధ్య కొంతకాలం శాంతి నెలకొల్పబడింది. ఈ రెండు దేశాలు మధ్య సైన్యాలు సరిహద్దు ప్రాంతాలు నుంచి వెనకు రప్పించబడ్డాయి. భారత్, పాకిస్తాన్‌ల వైమానిక దళాధిపతులు ఒక సంయుక్త సమావేశంలో ఈ రెండు దేశాల విమానాలు సరిహద్దు ప్రాంతాలలో ఏ విధంగా

వాయు ప్రదేశాన్ని (Air Space) వినియోగించుకోవాలో నిర్ణయించారు. ఇండియా, పాకిస్తాన్ (Indus commission) సింధు నదీ జలలాపై ఒక ఒప్పందాన్ని కుదుర్చుకొని భారతదేశానికి ఎక్కువ నీటి సరఫరా జరిగేటట్లు ఆమోదించింది. ఐతే కాశ్మీర్ వివాదం యధాతధంగా వున్న కారణంగా తౌష్కెంట్ ఒప్పందం ప్రభావం తాత్కాలికంగా మిగిలిపోయింది. ప్రధానమంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి తౌష్కెంట్‌లోనే మరణించడం శ్రీమతి ఇందిరాగాంధీ అధికారంలోకి రావడం ఈ కాలంలోనే జరిగిన అతి ముఖ్యమైన మార్పు.

## 2.4. భారత విదేశాంగ విధానం-ఇందిరాగాంధీ:

శ్రీమతి గాంధీ పరిపాలనలోను మొదటి 4 సంవత్సరాలు ప్రభుత్వం అంతరంగిక వ్యవహారాలపై కేంద్రీకరించవల్సి వచ్చింది. వర్షాభావం వల్ల పంటలు విఫలం అవ్వడం వల్ల దేశంలో ఆహారధాన్యాల కొరత ఏర్పడటం ధరలు ఆకాశాన్ని అంటడం వంటి సమస్యలు దేశ ఆర్థిక వ్యవస్థను చిందరవందర చేశాయి. పశ్చిమ రాజ్యాల నుంచి ప్రపంచ బ్యాంకు నుండి చెదిరిపోతున్న ఆర్థిక వ్యవస్థలకు మద్దతు సంపాదించేందుకు ధన సహాయాన్ని పొందేందుకు భారత ప్రభుత్వం రూపాయి విలువను తగ్గించింది. ఆర్థిక సమస్యల వల్ల దేశంలో శాంతి భద్రతల పరిస్థితి విషమించింది. ప్రతిపక్షాలు ప్రభుత్వం అంతరంగ విదేశీ విధానాలను తీవ్రంగా విమర్శించసాగాయి. ఈ పరిస్థితుల్లో అలీన విధానం ప్రయోజనాన్ని, అవసరాన్ని ప్రతివారు ప్రశ్నించ సాగారు. ఆర్థిక సమస్యల కారణంగా ప్రభుత్వం విదేశీ మద్దతులకై విపరీతంగా ఆధారపడిసాగింది. అనేక దేశాలు ఈ అత్యవసర పరిస్థితిలో మన ఆహార ధాన్యాలను సరఫరా చెయ్యడం ప్రారంభించారు.

1964-69 మధ్య కాలంలో భారతదేశంలో అనేక మార్పులు సంభవించాయి. 1957వ సంవత్సరంలో మొదలైన ప్రణాళికలను నిలిపివేసి ప్రభుత్వం 'ప్లాన్ హాలిడే' ను, ఆర్థిక వ్యవస్థను అనుసరిస్తూనే శ్రీమతి గాంధీ ప్రభుత్వం ప్రైవేటీకరణను ప్రోత్సహించడం ప్రారంభించింది. అనేక రంగాలలో విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం జరిగింది.

ఆర్థిక సమస్యలు నుండి దేశాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వం భారీ పరిశ్రమ అభివృద్ధి మీద ప్రత్యేకించి సోవియట్ యూనియన్ మద్దతు మీద ఎక్కువగా ఆధారపడింది. పశ్చిమ ఐరోపా రాజ్యాలు అమెరికా మన దేశానికి వ్యవసాయ రంగంలోను ముఖ్యంగా రసాయనిక ఎరువుల పరిశ్రమల్లోను సహకారం అందించడం ప్రారంభించాయి. ఈ విధంగా భారతదేశానికి తూర్పు, పశ్చిమ రాజ్యాల నుండి ఆర్థిక సహాయం లభించడానికి కారణం. ఏ రాజ్య కూటమికి అలీన విధానాన్ని మన దేశ విదేశాంగ విధానమేనని ప్రభుత్వం విశ్వసించసాగింది.

వాస్తవంలో విదేశీ పెట్టుబడును కేవలం ఎరువుల కర్మాగారాలకు, మందులు కంపెనీలకు, వ్యయసాయ రంగాలకు పరిమితం కాలేదు. దేశ ఆర్థిక వ్యవస్థకు పెద్దగా పనికి రాని అలంకరణ సామగ్రి తయారు చేసే కంపెనీలు కోకో కోలా వంటి అనేక రకాలు అయిన పానియాలు (Soft Drink) తయారు చేసే సంస్థను నెలకొల్పబడ్డాయి. ఒక ప్రక్క సోషలిస్టు విధానాలను అవలంభిస్తామని ప్రైవేటీకరణకు విదేశీ పెట్టుబడులకు పర్మిట్లు మంజూరు చేయడంలో గాంధీ ప్రభుత్వం, నెహ్రూ ప్రభుత్వ విధానాలను కొంతమట్టుకు విడనాడినట్లు తెలియవస్తుంది. 1965-70 మధ్య కాలంలో అనేక వలస రాజ్యాలకు స్వాతంత్ర్యం లభించడంతో తృతీయ ప్రపంచ రాజ్యాల సంఖ్య రెట్టింపు అయినది. భారత ప్రభుత్వం కేవలం అభివృద్ధి చెందిన రాజ్యాలతోనే కాక తృతీయ ప్రపంచ రాజ్యాలతోను కూడ సన్నిహిత సంబంధాల కోసం తీవ్రంగా కృషి చేయసాగింది. కొత్తగా స్వాతంత్ర్యం సంపాదించుకున్న అనేక ఆఫ్రో-ఏషియన్ రాజ్యాలతో దౌత్య సంబంధాలను నెలొకొల్పి వాటి ఆర్థిక సామాజిక అభివృద్ధికై ఇతోధికంగా కృషి చేయసాగింది. ఈ కాలంలో పొరుగు రాజ్యాలతో గల ద్వైపాక్షిక సంబంధాలపై భారత ప్రభుత్వం దృష్టి

కేంద్రీకరించింది. కేవలం పాకిస్తాన్, చైనాలతో మనకు గల విభేదాలు గురించే కాక నేపాల్, బర్మా, భూటాన్, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్ రాజ్యాలతో స్నేహ సంబంధాలను పెంపొందించడానికై దౌత్య వర్గాలు కృషి చేయసాగాయి.

జాతీయ భద్రత, జాతీయ ప్రయోజనాల దృష్టి ఒకే శతాబ్ధంలో ఆర్థికంగా నష్టపోయిన కారణంగా దక్షిణాసియా ప్రాంతంలోను అన్ని రాజ్యాల లోను భారత ప్రభుత్వం వీలైనంతగా శాంతియుత సహజీవనానికి ప్రయత్నించసాగింది. అంతర్జాతీయ స్థాయిలో అమెరికా సోవియట్ యూనియన్‌ల మధ్య ప్రచ్ఛన్న యుద్ధపు నీడలు తొలగిపోయి సయోధ్య ఏర్పడే అవకాశాలు ఏర్పడుతున్నాయని భారతదేశం గుర్తించగల్గింది. ఇంతకుముందు పేర్కొన్నట్లు అంతర్జాతీయ రాజకీయాలకు వివిధ రాజ్యాల మధ్య జరిగే అనూహ్యమైన సంఘటనలు, దేశాల విదేశాంగ విధానాలను ప్రభావితం చేస్తూవుంటాయి.

1971వ సంవత్సరంలో చైనా, అమెరికా మధ్య దౌత్య సంబంధాలు ప్రారంభమవటం, దానికి పాకిస్తాన్ మధ్యవర్తిత్వం వహించటం, గడచిన రెండు దశాబ్దాల కాలంలో పాకిస్తాన్‌కు ఈ రెండు రాజ్యాల సైనిక మద్దత్తు లభిస్తూ వుండటం, భారతదేశాన్ని కలవర పరచసాగింది. 1970వ సంవత్సరం నాటి దేశ ఆర్థిక వ్యవస్థ క్రమేపి స్థిరత్వాన్ని, అభివృద్ధిని సంతరించుకున్నది. అంతరంగిక వ్యవహారాల్లో కాంగ్రెస్ పార్టీలో చీలికలు ఏర్పడటం, మధ్యంతర ఎన్నికలు, అందులో ఇందిరాగాంధీ పక్షానికి అత్యధిక మెజారిటీ లభించడంలో దేశంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడింది. అనేక ప్రసంగాలలో శ్రీమతి గాంధీ తమ విదేశాంగ విధానం శాంతియుత సహజీవనానికి, అన్నీ రాజ్యాలతో స్నేహ సంబంధాలకు రాజ్యాల ప్రాదేశ సమగ్రతకు ప్రాధాన్యత నిస్తుందని ప్రకటించసాగారు. సోవియట్ యూనియన్ సన్నిహిత సంబంధాలు ముఖ్యంగా సైనిక సహాయం తీసుకుంటూనే పశ్చిమ రాజ్యాలతో, ఆర్థిక సంబంధాలను మెరుగుపరుచుకుంటూ / భారతదేశం అలీన విధానాన్ని తన విదేశీ విధానంగా కొనసాగించింది.

1971వ సంవత్సరంలో భారత విదేశీ విధానానికి తిరిగి పరీక్షా సమయం ఆసన్నమైంది. పంజాబీ మెజారిటీగల పశ్చిమ పాకిస్తాన్‌కి, బెంగాల్ మెజారిటీ గల తూర్పు పాకిస్తాన్ మధ్య విభేదాలు తలెత్తటంతో భారతదేశంపై కాందిశీకుల రూపంలో వత్తిడి పెరగసాగింది. పాకిస్తాన్‌లో సాధారణ ఎన్నికల అనంతరం తూర్పు పాకిస్తాన్ షేక్ ముజిబుల్ రహ్మాన్ నాయకత్వంలో అవాయి పార్టీకి మెజరిటీ లభించింది. యాహ్యాఖాన్ సైనిక ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్‌లోని అవాయి పార్టీ మెజారిటీని హర్షించ లేకపోయింది. సైనిక ప్రభుత్వం తన నియంతృత్వ ధోరణులలో ముజిబుల్ రహ్మాన్ నిర్బంధించి ప్రజాసామ్య ధోరణులను అణచివేసింది. పాకిస్తాన్ రాజకీయ పరిణామాలు మన దేశాన్ని ప్రభావితం చేయు ధోరణుల వల్ల స్వేచ్ఛకరమైన కారణంగా అరాచక పరిస్థితులను తప్పించుకునేందుకై అనేక వేలమంది తూర్పు పాకిస్తాన్ పౌరులు భారతదేశంలోకి ప్రవేశించసాగారు. అతి త్వరలో ఈ కాందిశీకులు సంఖ్య 31/2 మిలియన్‌కు పెరిగింది.

అర్థికంగా తిరిగి కోలుకుంటున్న భారతదేశానికి కాందిశీకుల సమస్య జఠిలంగా తయారింది. మన ప్రభుత్వం అమెరికాను సహాయం అర్జించినా ఇదే కాలంలో చైనాతో ద్వైపాక్షిక సంబంధాలకై కృషి చేస్తున్న అమెరికా, ఇతర రాజ్యాలు ముఖ్యంగా భారతదేశపు సమస్యలను పట్టించుకోలేదు. పైపెచ్చు చైనాకు, పాకిస్తాన్‌కు భారతదేశంతో గల విభేదాలను దృష్టిలో వుంచుకొని నిర్ణీత ప్రభుత్వం భారతదేశంకు మద్దతు నిలుపుకోలేదు. ఒక ప్రక్క పాకిస్తాన్‌లోని సైనిక ప్రభుత్వం భారతదేశంలో ఘర్షణకు, మనుగడ కాందిశీకుల సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు అనేక ప్రయత్నాలు చేయసాగింది. వివిధ రాజ్యాల భారతదేశం అర్థించసాగింది. చైనా అమెరికాలు ఇరువురు తమ మధ్య సత్సంబంధాలకు పాకిస్తాన్ దోహదకారి అవటంతో, ఈ వివాదంలో పాకిస్థాన్‌కు తమ పూర్తి మద్దతును అందజేయడం, భారతదేశం పట్ల విముఖత ప్రదర్శించటంలో

మన దేశానికి, కాందిశీకుల సమస్య ఒక విషమ పరీక్షగా పరిణమిచింది. దక్షిణాసియాలో భద్రతా వాతావరణాన్ని (Security Environment) దృష్టిలో పెట్టుకుని జాతీయ ప్రయోజనాలని ఆశించి భారతదేశం 1971వ సంవత్సరంలో సోవియట్ యూనియన్‌తో మైత్రి ఒప్పందంపై సంతకాలు చేసింది. అలీన విధానాన్ని సమర్ధిస్తూనే సోవియట్ యూనియన్‌తో ఈ ఒప్పందంపై సంతకాలు చేసింది. అలీన విధానాన్ని సమర్ధిస్తూనే సోవియట్ యూనియన్‌తో ఈ ఒప్పందం కుదుర్చుకోవటం దౌత్య వర్గాలలో సృష్టించింది. ఒప్పందంలో ముఖ్య అంశాలు:

(1) ఉభయ రాజ్యాలు ఇరువురికి వ్యతిరేకమైనటువంటి, హానికరమైనటువంటి సైనిక కూటమిలలో చేరవు.

(2) ఒకరిపై ఒకరు ఏ సందర్భంలోను దాడి జరుపదు.

(3) పరసర విరుద్ధమైనటువంటి సైనిక సహాయాన్ని ఈ రెండు రాజ్యాలు సైనిక సమాయం అందజేయదని గ్రహించాలి.

(4) సోవియట్ ప్రభుత్వం ఈ ఒప్పందంలో సాధికారికంగా మొట్టమొదటి సారిగా "భారతదేశం అవలంభించే అలీన విధానం అంతర్జాతీయ రాజకీయాలలో శాంతి భద్రతలను పెంపొందిస్తుందని ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఈ విధానం అతి ముఖ్యమైనదని" అంగీకరించింది.

(5) ప్రసార సాధనాలు, సాంకేతిక, విద్యా, వినోధ, పర్యాటక, ఆరోగ్య రంగాలలో ద్వైపాక్షిక సంబంధాలు ఇనుమడించేందుకు కృషి చేస్తామని అంగీకరించాయి. ముఖ్యంగా ఈ ఒప్పందం వలన భారతదేశానికి పాకిస్తాన్, చైనా, అమెరికాలు మధ్య దినదినాభివృద్ధి చెందుతున్న స్నేహం వలన ఏర్పడిన ఉద్రిక్త వాతావరణం నుండి కొంత స్వేచ్ఛ, సోవియట్ సహకారం లభించాయి.

అక్టోబరు 1971 నాటికి మన దేశంలోకి చొచ్చుకువస్తున్న కాందిశీకులు సంఖ్య దాదాపు 8-9 మిలియన్‌లకు పెరిగింది. అస్తవ్యస్థంగా ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థపై ఈ జనాభా వత్తిడి మరింత సమస్యలను సృష్టించసాగింది. శ్రీమతి గాంధీ ఆర్థిక సమస్యలను కాందిశీకుల కారణంగా ఏర్పడిన వత్తిడులను ఎంతగా విశదీకరించినా ఫలితం లేకపోయింది. అంతేకాక దక్షిణాసియా ప్రాంతాలలోని చైనాపై ఆ దేశంలో సంబంధాలు ఏర్పాటు చేసుకోవటం వలన కలిగి వాణిజ్య వ్యాపార లాభాలపై పశ్చిమ రాజ్యాలు దృష్టిని సారించసాగాయి. ఇదికాక చైనాకు మరొకపక్క అమెరికా, పశ్చిమ ఐరోపా రాజ్యాల మధ్య స్నేహ సంబంధాలు ఏర్పడినట్లయితే అంతర్జాతీయ రాజకీయాలలో సోవియట్ యూనియన్ తన ప్రాబల్యాన్ని కోల్పోతుందని సయోధ్య పేరిట అప్పటికే ఆర్థికంగా బలహీనమవుతున్న సోవియట్ ప్రభుత్వంపై నిరాయుధీకరణ, ఒప్పందాలపై సంతకాలు చేయించవచ్చని పశ్చిమ రాజ్యాలు, అమెరికా విశ్వసించసాగాయి. ఈ విధమైన సమకాలీన రాజకీయ ఆర్థిక పరిస్థితులలో భారతదేశానికి ఏ రాజ్యము సహాయం అందజేయడానికి ముందుకు రాలేదు. పైపెచ్చు సొలియట్ యూనియన్‌తో ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకునేందుకు పశ్చిమ రాజ్యాలు భారతదేశంపై కినుక వహించాయని చెప్పుకోవచ్చు.

1971 సంవత్సరపు శీతాకాలానికి భారత-పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాలలో ఉద్రిక్తతలు అధికమైనాయి. 1971వ సంవత్సరం డిసెంబర్ 3వ తారీఖున పాకిస్తాన్ మనదేశంపై మరొకసారి దురాక్రమణ జరిపింది. దానికి ప్రతిగా భారత సైన్యాలు తూర్పు పశ్చిమ పాకిస్తాన్ భూభాగంపైకి చొచ్చుకొని పోవటం, బంగ్లాదేశ్ పేరుతో తూర్పు పాకిస్తాన్ భాగం పాకిస్తాన్ నుండి వేర్పడటం వెనువెంటనే జరిగినాయి. యుద్ధం మరికొన్ని రోజులు కొనసాగినా డిసెంబర్ 16వ తేదీ నాటికి జనరల్ నియాజీ నాయకత్వంలోని పాకిస్తాన్ సైన్యాలు భారతాదళాలకు లొంగిపోయినాయి.

ఈ యుద్ధానంతరం భారత సైన్యాలు స్వతంత్య బంగ్లాదేశ్ నుంచి విరమించుకున్నాయి. భారతదేశం తనకు అంతర్జాతీయ స్థాయిలోగల పరపతిని, ఖ్యాతిని ఉపయోగించి బంగ్లాదేశ్‌కు ఐక్యరాజ్య సమితిలో ప్రపంచదేశాలు గుర్తింపు కలగజేసింది. బంగ్లాదేశ్ యుద్ధం పాకిస్తాన్ ఓటమి, అంతర్జాతీయంగా భారతదేశానికి గల సైనిక శక్తిని, దౌత్య సామర్థ్యాలను, అలీన విధానం ఉపయుక్తతని తెలియజేసాయి. 1972వ సంవత్సరంలో జులైలో భారత-పాకిస్తాన్‌లు సిమ్లా ఒప్పందంపై సంతకాలు చేసుకున్నారు. ఈ ఒప్పందులోని ముఖ్యాంశాలు:

(1) ఉభయ దేశాల మధ్య సంబంధాలు ఐక్యరాజ్య సమితి ఆదర్శాలు, సూత్రాలను అనుసరించి వుండాలి.

(2) రెండు దేశాల మధ్య గల విభేదాలు శాంతియుతంగా, సంభాషణల ద్వారా పరిష్కరించుకోవాలి.

(3) భారత్-పాకిస్తాన్‌లు ఇరువురు (i) శాంతియుత సహజీవనం (ii) ప్రాదేశిక సమగ్రత (iii) ఒకరి అంతరంగిక వ్యవహారాలలో ఇంకొకరు జోక్యం కలిగించుకోకపోవడం అన్న సూత్రాలను తమ ద్వైపాక్షిక సంబంధాలలో పాటించాలి.

(4) ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను అనుసరించి ఒకరిపై ఒకరు భవిష్యత్తులో దాడి చేసుకోరాదు.

(5) రెండు రాజ్యాలు తమ తమ పరిధులలో ప్రతికూలమైన ప్రచారాలను అరికట్టడానికి అవసరమైన వాణిజ్య సంబంధాలు, రాకపోకలు, తపాల, రవాణా మొదలైన రంగాలలో తగినంత పురోభవృద్ధికి కృషి చేయాలి.

(6) కాశ్మీర్ భూభాగంలో 1971వ సంవత్సరం డిసెంబర్ 17వ తేదిన గల సరిహద్దులు Line of Control రెండు రాజ్యాల మధ్య సరిహద్దుగా గుర్తించాలి అని, దానిని ఏకపక్షంగా మార్చరాదని అంగీకరించాయి.

యుద్ధ కారణంగా ఆర్థిక పరిస్థితి తిరిగి క్షీణించసాగింది. శ్రీ జయప్రకాశ నారాయణ్ వంటి నాయకులు, దేశంలో ప్రబలుతున్న ఆరాచక పరిస్థితుల వలన సంపూర్ణ విప్లవానికై (Total Revolution) సంపూర్ణ క్రాంతికై పిలుపు నివ్వసాగారు. విదేశీ వ్యవహారాలలో విజయం పొందడంతో నియంతృత్వం ధోరణలను సంతరించుకొంటున్న శ్రీమతి గాంధీ ప్రభుత్వాన్ని అధికారం నుండి తొలగించాలని ప్రతిపక్షాలు ప్రయత్నించసాగాయి. శాంతి భద్రతలకు భంగం వాటిల్లుతున్న కారణంగా ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని (Emergency) విధించింది. ఈ ఎమర్జెన్సీ కాలంలో ప్రభుత్వం యొక్క నిరంకుశ ధోరణులు పత్రికా స్వేచ్ఛను అరికట్టడం మొదలైన చర్యల వల్ల విదేశాలలో భారతదేశంపై తీవ్రస్థాయిలో విమర్శలు రాసాగాయి. విదేశీ ప్రభుత్వాలు, విదేశీ పత్రికలు కూడా మన దేశానికి ముఖ్యంగా శ్రీమతి గాంధీ ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా విమర్శలు చేయసాగాయి. 1975వ సంవత్సరంలో ఎమర్జెన్సీ విధించే ఒక సంవత్సరానికి ముందు, భారతదేశం అనూహ్యమైన పరిస్థితులలో రాజస్తాన్‌లోని ఫోఖరన్ ప్రాంతంలో అణ్వస్త్ర పాటవ పరీక్ష జరిపింది. ఈ కారణంగా అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి గల సాంకేతిక పరిజ్ఞానము, సైనిక శక్తి వెల్లడైనా, ఒక ప్రక్క అలీన విధానాన్ని పాటిస్తూ మరొక ప్రక్క అణ్వస్త్రాలను తయారు చేయటం ప్రపంచ దేశాల దృష్టిలో పరస్పర విరుద్ధమైనటువంటి అంశంగా పరిగణించబడింది.

పోఖరన్ విస్పోటనంతో భారతదేశపు ఖ్యాతి పెరిగినా, ఎమర్జెన్సీ కారణంగా ప్రభుత్వం తీవ్ర విమర్శలకు గురైంది. ఐతే అంతర్జాతీయ రాజకీయాలు పరిశీలించే ప్రతి విద్యార్థి గమనించవలసిన విషయమేమంటే ఈ కాలంలో భారతదేశానికి, పశ్చిమ రాజ్యాలకి మధ్య గల వాణిజ్య సంబంధాలలో 'ఏ విధమైన మార్పులు రాలేదు.

కేవలం సోవియట్ యూనియన్‌తోను, తృతీయ ప్రపంచ రాజ్యాలతోను మన దేశానికి దౌత్య సంబంధాలు స్నేహ

పూరితంగా కొనసాగాయి. అంతరంగిక వ్యవహారాలకు, విదేశీ విధానాలకు ఉపయుక్తంగా ఉండేందుకు శ్రీమతి గాంధీ ప్రభుత్వం హోం శాఖ (Ministry of Home Affairs) ఆధ్వర్యంలో Research and Analyses Wing Row అనే గూఢాచారి సంస్థను స్థాపించింది. పొరుగు రాజ్యాలలో జరిగే విశేషాలను సేకరించటానికి దేశ భద్రతకు సంబంధించిన సమాచారాన్ని ప్రభుత్వానికి అందజేయటంలో ఈ సంస్థ విపరీతంగా కృషి చేసింది. 1975వ సంవత్సరంలో పొరుగు రాజ్యమైన సిక్కిం భారతదేశంలో విలీనం కావటం మరొక విశేషం. ఇదే కాలంలో ముజిబూర్ రహ్మాన్ హత్య కావించబడడంతో, బంగ్లాదేశ్ మతవాదానికి ప్రాధాన్యత అధికమైంది. ఇందులో విభేదాలు ఈ కారణంగా రెండు దేశాల మధ్య సంబంధాలలో తలెత్తడం ప్రారంభమైనది. ఇందులో అతి ముఖ్యమైనది ఫరక్కా నదీ జలాల వివాదం! గంగానది జలాలు భారత్-బంగ్లాదేశ్‌లు ఏ విధంగా పంచుకోవాలో, ఎంత నీటిని వినియోగించుకోవాలో అన్నదే పరక్కా వివాదం.

1977వ సంవత్సరం భారతదేశంలో సాధారణ ఎన్నికలు జరిగాయి. దశాబ్దంలో జరిగిన అనేక పరిణామాల ఫలితంగా శ్రీమతి గాంధీ తన రాయబారెలి నియోజక వర్గం నుండి ఓడిపోవడమే కాక కాంగ్రెస్ పార్టీ మెజారిటీని సంతరించుకోలేక పోయింది. ప్రతిపక్షాలు ఏకమై జనతా పార్టీని స్థాపించడం, జనతా ప్రభుత్వం చేపట్టడం సంభవించాయి. మొట్టమొదటిసారిగా భారతదేశంలో కాంగ్రెసేతర ప్రభుత్వ కేంద్ర స్థాయిలో అధికారాన్ని చెలాయించసాగింది. ఇంతకుముందు పేర్కొన్నట్లుగా అధికారంలో వున్న పార్టీ, దాని సిద్ధాంతాలు పార్టీలో గల నాయకులు వారి లక్షణాలు, ఆదర్శాలు ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేస్తాయి.

## 2.5. భారత విదేశాంగ విధానం-మొరార్జీ దేశాయి:

శ్రీ మొరార్జీ దేశాయి ప్రధానమంత్రిగా, అటల్ బిహారి విదేశాంగ మంత్రిగా జనతా ప్రభుత్వంలో కొనసాగారు. ఈ ప్రభుత్వం భారత్-సోవియట్ యూనియన్‌ల మధ్య గల అత్యంత సన్నిహిత సంబంధాలను దృష్టిలో ఉంచుకొని తద్వారా దేశం విదేశీ విధానం అలీన విధానంగా కొనసాగట్లేదన్న విమర్శను గుర్తించి అసలైన అలీనోద్యమాన్ని (Genuine Non Alignment) అవలంభిస్తాయని చెప్పసాగారు. మన మొదటి ప్రధాని శ్రీ జవహర్ లాల్ నెహ్రూ రూపొందించిన విదేశీ విధానాన్ని జనతా ప్రభుత్వం మన్నిస్తుందని, అసలైన అలీన విధానం, శాంతియుత సహజీవనం, అంతర్జాతీయ శాంతి, ప్రాదేశిక సమగ్రతలకై కృషిచేస్తామని జనతా ప్రభుత్వం ప్రకటించింది. జనతా పార్టీ అధికారంలోనున్న కొద్దికాలంలో భారతదేశం పశ్చిమ రాజ్యాలతోను, అమెరికాతోను దౌత్య సంబంధాలను విస్తృత పరచుకొంది. జనతా ప్రభుత్వం పశ్చిమ రాజ్యాలతో సన్నిహిత సంబంధాలకై కృషి చేసింది. అమెరికన్ రాజకీయాలలో డెమొక్రటిక్ పార్టీ నాయకుడు Zemmy Carter ను అధ్యక్షుడిగా మొరార్జీ ప్రభుత్వం అమెరికాతో సత్సంబంధాలకై కృషి చేయటం, అధ్యక్షుడు Carter భారతదేశాన్ని అధికార పర్యటనకై రావటంతో భారత విదేశాంగ విధానంలో కొంత మార్పు కనిపించింది. అయితే జనతా ప్రభుత్వం సోవియట్ యూనియన్‌తోను అనేక వాణిజ్య సంబంధాలపై సంతకాలు చేసింది. అధికారంలో కొనసాగిన 3 సంవత్సరాల కాలంలో జనతాపార్టీ దక్షిణాసియా రాజ్యాలపట్ల సంతుష్ట పరిచే విధానాన్ని (Apprasement Policy) అవలంభించింది. ఈ కారణంగా పాకిస్థాన్ ఇండియాల మధ్య రాకపోకలు అధికమవడం, ఈ కాలంలోనే 1990వ సంవత్సరంలో కాశ్మీర్ పంజాబ్ ప్రాంతాలలో జరుగుతున్న విద్రోహ చర్యలకు తీవ్రవాదానికి పాకిస్తాన్ గూఢాచారి సంస్థలు అంకురార్పణ చేయటం ప్రారంభమైనాయి. జనతా ప్రభుత్వం సాధించిన ఘనకార్యాలతో చైనాతో దౌత్య సంబంధాలను మెరుగుపరుచుకోవటం ముఖ్యమైనదిగా చెప్పవచ్చు. 1990వ సంవత్సరం నాటికి పార్టీ నాయకత్వంలో చీలికలు ఏర్పడిన కారణంగా జనతా ప్రభుత్వం సాధించిన ఘనకార్యాలలో చైనాతో దౌత్య

సంబంధాలను మెరుగుపరుచుకోవటం ముఖ్యమైనదిగా చెప్పవచ్చు. 1979వ సంవత్సరం నాటికి పార్టీ నాయకత్వంలో చీలికలు ఏర్పడిన కారణంగా జనతా ప్రభుత్వం సాధించిన ఘనకార్యాలలో చైనాతో దౌత్య సంబంధాలలో జనతా ప్రభుత్వం నుండి వైదొలగింది. మధ్యంతర ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారాన్ని హస్తగతం చేసుకుంది. 1979వ సంవత్సరం నుండి శ్రీమతి గాంధీ తిరిగి ప్రధానమంత్రి పదవిని చేపట్టారు.

## 2.6. భారత విదేశాంగ విధానం-ఇందిరా గాంధీ:

1976వ సంవత్సరం నాటికి ప్రపంచ రాజకీయాలలో అనేక అనూహ్యమైన మార్పులు రానాగాయి. అగ్రరాజ్యాల మధ్య సయోధ్య ఇంచుమించుగా అంతమైనదని చెప్పవచ్చు. దీనికి కారణం సోవియట్ యూనియన్ ఆఫ్ఘన్ ప్రభుత్వం ఆహ్వానంపై తన సైన్యాలను కాబూల్‌కు పంపించటమే. అంత పెద్ద సంఖ్యలో సోవియట్ సైన్యాలు ఆఫ్ఘన్ భూభాగంపై జోక్యం చేసుకోవడం ఇరాన్‌లో పహ్లవీ రాజవంశం షారెజా పహ్లవీ పదవీచ్యుతుడు కావటంతో అంతమవటం దానితో ఇరాన్‌లో అమెరికా యొక్క ప్రాబల్యం అంతమవటం, రెండవ సాల్ట్ ఒప్పందం SALT -II (Strategic Arms Limitation Treaty) నిర్లక్ష్యంగా మిగిలిపోవడం నిరాయుధీకరణ అంశాలలో ప్రతిష్టంభన (Statemate) ఏర్పడటం మొదలైన కారణాలుగా ప్రపంచ రాజకీయాలు తిరిగి ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణాన్ని (New Gold War) సంతరించుకొన్నాయి. అంతర్జాతీయ రాజకీయాలలో ఉద్రిక్తతల తిరిగి తలెత్తిన కార్యంగా ప్రపంచ రాజ్యాలు తిరిగి ఆయుధ సమీకరణ ప్రారంభించాయి. పాకిస్తాన్‌లో భుట్టో ప్రభుత్వం, సైనిక తిరుగుబాటులో తొలగించబడటంతో General జియావుల్ హక్ ప్రభుత్వం అధికారాన్ని హస్తగతం చేసుకొంది. ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్‌లలోని మార్పులు కారణంగా పాకిస్తాన్ అమెరికాకు మరింత సన్నిహిత రాజ్యమైంది. ఈ సన్నిహిత్యం యొక్క వాస్తవ రూపమే పాకిస్తాన్‌కు మిలియన్లు కొద్ది ధన సహాయం, అత్యాధునికమైన సైనిక సామాగ్రి సరఫరా క్రమేపి ఆఫ్ఘన్ ప్రభుత్వ వ్యతిరేక వాదులు (ముజాహిదీన్‌లు) సైనిక శిక్షణ పొందేందుకు పాకిస్తాన్ భూభాగం వినియోగించబడటం ప్రారంభమైయింది. ముజాహిదీన్‌లకు ఆయుధ సరఫరా పాక్ భూభాగం మీదుగా జరగటం మొదలైంది. సరిహద్దులలోని ఈ ఆకస్మికమైన మార్పులు వలన భారతదేశం సరిహద్దు ప్రాంతాలు ఉద్రిక్త వాతావరణాన్ని సంతరించుకొన్నాయి. దేశానికి పశ్చిమ భాగంలో పరిస్థితి. ఈవిధంగా ఉండగా, తూర్పు ఆసియాలోని కంపూచియా వివాదంలో వియత్నాం జోక్యాన్ని సహించిన చైనా వియత్నాంపై సైనిక దాడి జరిపింది. అందువలన దేశానికి తూర్పుప్రాంతంలోను ఉద్రిక్తత ఏర్పడింది.

దేశ భద్రతా వాతావరణంలో (Security Environment) మార్పులు భారతదేశపు సమగ్రతకు భంగం వాటిల్లజేసేవి ఉన్న కారణంగా, ప్రభుత్వం విదేశీ విధానాలను పునః పరిశీలించటం ప్రారంభించడం ప్రపంచ రాజ్యాలు అనేక అఫ్ఘనిస్తాన్‌లో సోవియట్ జోక్యాన్ని తీవ్రంగా ఖండించినా భారత ప్రభుత్వం మాత్రం సోవియట్ చర్యలను నిరసించలేదు. అయితే శ్రీమతి గాంధీ, విదేశాంగ మంత్రి శ్రీ నరసింహారావులు అనేక సందర్భాలలో భారతదేశం ఒక దేశపు అంతరంగిక వ్యవహారాలలో మరొక దేశం జోక్యం కలుగజేసుకోవటాన్ని సమర్థించదని, ఏ దేశము మరే ఇతర దేశ భూభాగంలోను స్థావరాలను స్థాపించరాదని, ప్రపంచంలో అనేక ప్రాంతాలు స్థాపించరాదని, ప్రపంచంలో అనేక ప్రాంతాల నుండి విదేశీ సైన్యాలు వైదొలగాలని, ఈ అభిప్రాయాన్ని అనుసరించి సోవియట్ సైన్యాలు ఆఫ్ఘన్ ప్రాంతాల నుండి వైదొలగాలని ప్రమేయం భారతదేశపు భద్రతకు అనుకూలమైనదని భావించసాగారు. దీనికి కారణం సోవియట్ యూనియన్ ఆఫ్ఘనిస్తాన్ నుండి వైదొలగిన తక్షణం ఆ దేశంలో పాకిస్తాన్ మరియు అమెరికాలకు అనుకూలంగా భారతదేశానికి వ్యతిరేకంగా ఉండే ప్రభుత్వాన్ని నెలకొల్పటం జరుగుతుంది.

దీనితో తూర్పున చైనా నుండి పశ్చిమాన ఆఫ్ఘనిస్తాన్ వరకూ భారత భూభాగం అభద్రతకు లోనవుతుంది. అంతేకాక పాకిస్తాన్, చైనా, అమెరికాల మధ్య గడిచిన 15 ఏళ్ళుగా దాదాపు 1965 నుండి 1978 వరకూ ఏర్పడిన కూటమికి ప్రతిగా దక్షిణాసియా ప్రాంతంలో మనకు గల ఏకైక మద్దతు సోవియట్ యూనియన్ మాత్రమే. ఇందువలన మన దేశం ఆఫ్ఘన్ వివాదంలో సోవియట్ యూనియన్‌ను ఖండించలేదు. అలీన విధానాన్ని సమర్థిస్తున్నా భారతదేశం క్రమేపీ శ్రీమతి గాంధీ నాయకత్వ కాలంలో వాస్తవ రాజకీయాలను దగ్గరవటం, యదార్థవాదానికి స్పందించటం, అణ్వస్త్ర పాటవ పరీక్ష ద్వారా, సైనిక సమీకరణ ద్వారా దేశ ప్రయోజనాలను భద్రతను, దృష్టిలో పెట్టుకొని విదేశాంగ విధానం రూపొందించబడుతుందనేందుకు భారత ప్రభుత్వపు ఆఫ్ఘన్ విధానం ఒక నిదర్శనం. ఆఫ్ఘన్ సంక్షోభం కాలంలో పాకిస్థాన్ విపరీతంగా సైనిక సామగ్రిని సమకూర్చుకోసాగింది. General జియా పదే పదే "భారతదేశం గతంలో పాకిస్తాన్‌ను విభజించిందని, కాశ్మీర్ వివాద ఇంకా పరిష్కరించబడలేదని, భారతదేశం ఎప్పుడూ పాకిస్తాన్ ఉనికిని సహించదని "అందువలన పాకిస్తాన్‌కు, ఇండియా, ఆఫ్ఘనిస్తాన్, సోవియట్ యూనియన్‌ల నుంచి ఎప్పుడూ ముప్పువాటిల్ల వచ్చని విశ్వసించి సాగారు. ఇంతకుముందు చెప్పుకొన్నట్లుగా 1972 సిమ్లా ఒప్పందం ప్రకారం భారత-పాకిస్తాన్ ద్వైపాక్షిక సంబంధాలలో ప్రాంతీయేతర రాజ్యాల ప్రమేయం ఉండరాదు. అయితే ఇది పాకిస్తాన్‌కు అనుకూలమైన విషయంకాదు. 1972 నుండి పాకిస్తాన్ ఈ ప్రతికూలమైన సిమ్లా ఒప్పందం నుండి బయటపడేందుకు ప్రయత్నిస్తూ వచ్చింది.

ఆఫ్ఘన్ సంక్షోభం పాకిస్తాన్‌కు అటువంటి పాటవ పరీక్ష జరిపిన కాలం నుండి, పాకిస్తాన్ రహస్యంగా అణ్వాయుధాల తయారికి కావాల్సిన అనేక విస్ఫోటక పదార్థాలు (Fissionable or Fissile Materials) వివిధ దేశాల నుండి చౌర్యం చేయసాగింది. అమెరికాలోని కాంగ్రేషనల్ చట్టాల ప్రకారం విస్ఫోటక పదార్థాలు దిగుమతి చేసుకొనే రాజ్యాలుగాని, అణ్వాయుదాలు దిగుమతి చేసుకొనే రాజ్యాలుగాని, అణ్వాయుధాలు తయారు చేస్తున్న రాజ్యాలుగాని, అమెరికా సైనిక సహాయానికి అనర్హులు, కాని పాకిస్తాన్ విషయంలో అమెరికా ప్రభుత్వం ఈ చట్టాలను లభ్యపెట్టదల్చుకోలేదు. అధికారికంగా అమెరికా పాకిస్తాన్‌లు ఇరువురు సోవియెట్ యూనియన్ విస్తరణ ప్రాబలాన్ని ఎదుర్కొనేందుకు అమెరికా పాకిస్తాన్‌లకు సైనిక సహాయం అందజేస్తున్నట్లు ప్రకటించసాగాయి. కాని వాస్తవంలో ఎంతటి సైనిక శక్తిని సమీకరించిన పాకిస్తాన్ సోవియట్ యూనియన్‌కు సమఉజ్జికాజాలదు. ఇది లోక విధితమే. పాకిస్తాన్ సైనిక సమీకరణ భారతదేశంకు వ్యతిరేకంగానే ఉపయోగపడుతుంది.

భారతదేశం, పాకిస్తాన్‌కు చైనా, అమెరికా రాజ్యాలు ఆయుధాలు సరఫరా చేయడాన్ని తీవ్రంగా విమర్శించింది. పాకిస్తాన్ భద్రతకు మించిన సైనిక శక్తి ఆ దేశం సమీకరించుకొంటుందని భారత్ అభిప్రాయపడింది. అమెరికాలోని Rand Corporation పరిశోధన సంస్థలకు FRANCES FIGIYAMA అనే శాస్త్ర పరిశోదకుడు సమర్పించిన నివేదికలో పాకిస్తాన్ ప్రభుత్వం తన అంచనాలలో అన్ని రాజ్యాలు కంటే భారతదేశాన్నించి సంబంధించే ప్రమాదాన్ని, అభద్రతను ఎక్కువగా పరిగణిస్తుందని తెలియవచ్చింది. అమెరికాలో ప్రచురించబడిన అనేక పరిశోధనా పత్రాలలో, పత్రికలలో పాకిస్తాన్ మనదేశాన్ని పెద్ద సమస్యగా పరిగణిస్తున్నట్లు వెల్లడైంది.

భారతదేశానికి గూడాచారి సంస్థల ద్వారా ఇతర వర్గాల వలన పాకిస్తాన్‌కు సరఫరా అవుతున్న ఆఫ్ఘన్ ముజాహిదీన్‌లకు చేరడం లేదని భారత సరిహద్దులో వ్యాపించబడుతుందని తెలిసింది. 1981వ సంవత్సరం సెప్టెంబర్ నుండి పాకిస్తాన్ మన దేశంలో "నిర్యుద్ధ సంధికై " ఒప్పందం చేసుకోవాలని అనసాగింది. నిర్యుద్ధ సంధిపై రెండు రాజ్యాలు

అంగీకరించాలని 1949వ సంవత్సరంలో శ్రీ నెహ్రూ ప్రతిపాదించారు. అప్పట్లో పాకిస్తాన్‌కు నిరుద్ధ్య సంధి కంటే Central Treaty Organization లో సభ్యత్వం ద్వారా ఎక్కువ భద్రత కల్గుతుందని భావించింది. 1979వ సంవత్సరం సోవియట్ సైన్యాలు ఆఫ్ఘనిస్తాన్‌లో జోక్యం కల్పించుకోవడం ప్రచ్ఛన్న యుద్ధం తిరిగి ప్రారంభం కావడంతో 1980వ సంవత్సరం శ్రీమతి గాంధీ మళ్ళీ పాకిస్తాన్‌తో నిర్యుద్ధ సంధిని ప్రతిపాదించారు. 1949వ సంవత్సరంలోను, 1980వ సంవత్సరంలోను పాకిస్తాన్ భారతదేశపు ప్రతిపాదనాలను తోసిపుచ్చింది. 1981 తనంతట తానే నిర్యుద్ధ సంధిని గూర్చి ప్రస్తావించడం కారణం. ఈసారికి పాకిస్తాన్ విపరీతంగా సైనిక శక్తిని సర్వ సమీకరించుకోవడమే భారతదేశం, పాకిస్తాన్ ప్రతిపాదనని వెంటనే ఆమోదించటమేకాక సంధికి సంబంధించిన వివిధ అంశాలను పరిశీలించేందుకు సంయుక్త సంఘాలను (Joint Commision) నియమించింది.

1980వ సంవత్సరంలో భారత ప్రభుత్వం, దక్షిణాసియా రాజకీయాలలో మరో ముఖ్యమైన అంశానికి పునాది వేసింది. నేపాల్, భూటాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్తాన్, మాల్దీవుల సహకారంతో భారతదేశం SAARC (South Asian Association for Regional Co-operation ) సంస్థ ప్రారంభించటానికి విదేశాంగ మంత్రుల స్థాయిలో చర్చలు ప్రారంభించింది. దీని ప్రధాన ఉద్దేశం, వివిధ సరిహద్దు రాజ్యాల మధ్య గల రాజకీయ విభేదాలను పక్కకునెట్టి ఆర్థిక, సాంస్కృతిక తదితర రంగాలలో దక్షిణాసియాలోని రాజ్యాలు ఒకరితొనొకరు సహకరించుకోవటమే.

ఈ వ్యాసం మొదట్లో విదేశీ విధానాన్ని గురించి ప్రస్తావిస్తూ మనం, రాజ్యంలోని రాజకీయ పక్షాలు వారి సిద్ధాంతాలను విశ్వాసాలను, ఆదర్శాలు దేశం యొక్క విదేశాంగ విధానాన్ని ప్రభావితం చేస్తాయని చెప్పుకొన్నాం. కానీ, మన దేశంలో మాత్రం వివిధ రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్న కాలంలో విదేశీ విధానంలో ప్రత్యేకమైన మార్పులు ఏమీ కనబడవని చెప్పవచ్చు. కాంగ్రెసు ప్రభుత్వం చేసిన పనులను, విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థిస్తూ, కొనసాగిస్తూ వచ్చాయి. జనతాపార్టీ పరిపాలన కాలంలో చైనాతో దౌత్య సంబంధాలకై ప్రభుత్వం విశేషంగా కృషి చేసింది. శ్రీమతి గాంధీ తిరిగి అధికారంలో వచ్చిన తరువాత చైనాతో దౌత్య సంబంధానికై, వివిధ విధాలుగా కృషి చేశారు. తత్ఫలితంగా ఉభయ దేశాలు రాయభారులను నియమించడం జరిగింది. ఉభయ దేశాలు గతాన్ని విస్మరించి భవిష్యత్తులో స్నేహ సంబంధాలకై ప్రయత్నించాలని నిశ్చయించాయి. సరిహద్దు వివాదం శాంతియుతంగా పరిష్కరించుకోవచ్చని అంగీకరించారు.

1980వ సంవత్సరం నాటికి తృతీయ ప్రపంచ రాజ్యాలు అనేకం తమ బాలారిష్టాలను అధిగమించి అంతర్జాతీయ రాజకీయాలపై దృష్టి సారించసాగాయి. వీరందరికీ భారతదేశం అనేక విషయాలలో సమూనా ఆదర్శ రాజ్యంగా కనపడసాగింది. ఆఫ్రో-ఏషియన్ రాజ్యాలలో పసిఫిక్ సముద్రంలోని చిన్న చిన్న దీవులలో, పశ్చిమ ఆసియా, తూర్పు ఆసియాలలో నిల్వల వల్ల, ఆర్థిక ప్రగతి వల్ల అభివృద్ధి చెందిన చిన్న రాజ్యాలలో భారతదేశం సన్నిహిత సంబంధాలను బలపర్చుకోసాగిందవి. ఇదే కాలంలో భారత ప్రభుత్వం ఫ్రాన్స్‌తో సన్నిహిత్యాన్ని ప్రపంచంలోని ఆయుధాల ఉత్పత్తి, ఎగుమతి చేసే రాజ్యాలలో అమెరికా సోవియట్ యూనియన్‌ల తరువాత ఫ్రాన్స్ తృతీయ స్థానంలో ఉన్నది. అనేక తృతీయ రాజ్యాలకు ఫ్రాన్స్ అణుశక్తి, విస్ఫోటక పదార్థాలకు సంబంధించిన సాంకేతిక పరిస్థితులను అందజేస్తూ వచ్చింది. ఫ్రెంచ్ సహాయం కారణంగా ........ మొదలైన రాజ్యాలు అణ్వస్త్ర పాటవ పరీక్షలను అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించుకోవడం జరిగింది. కేవలం ..... ప్రయోజనాలను ఫ్రైఇంచి దేశ భద్రతను మాత్రమే దృష్టిలో ఉంచుకొని ఫ్రాన్స్ ప్రపంచ రాజ్యాలలో వాణిజ్యము ఆయుధాల అమ్మకాలు కొనుగోళ్ళు చేస్తూ .....

## 2.7. భారత విదేశాంగ విధానం-రాజీవ్ గాంధీ:

ఈయన అధికారంలోకి రావటంలో నెహ్రూ వంశంలో మూడవతరం దేశాన్ని పరిపాలించ సాగిందన్న మాట అధికారంలోకి వస్తూనే శ్రీ గాంధీ తన విదేశి విధానాన్నీ ఈ విధంగా ప్రకటించారు.

(1) ప్రపంచ దేశాల మధ్య ఆర్థిక అసమానతలను తొలగించడానికి కనీసం తగ్గించడానికి ప్రయత్నించడం,

(2) పొరుగు రాజ్యాలతో సత్సంబంధాలపై కృషి చేయడం,

(3) ఇతర రాజ్యాలు అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలుగచేసుకోకపోవడం, శాంతియుత సహజీవనం, అలీన విధానాలు పాటించడం,

(4) దక్షిణాసియాలో ఆర్థికాభివృద్ధికై పాటుపడటం,

(5) అమెరికా, చైనా, ఫ్రాన్స్ సోవియట్ యూనియన్‌లు వంటి రాజ్యాలలో సత్సంబంధాలను మరింత మెరుగుపర్చటం.

(6) ఆయుధ నియంత్రణ కోసం సంపూర్ణ నిరాయుధీకరణపై కృషి చేయడం

(7) ఉత్తర-దక్షిణ రాజ్యాల మధ్య సంబంధాలను మెరుగుపరచి ప్రపంచంలో నూతన ఆర్థిక విధానానికి పునాది వేయటం.

శ్రీ గాంధి అధికారంలోకి వచ్చేనాటికి భారతదేశం 35 ఏళ్ళుగా విదేశీ విధానాలను రూపొందించింది. అణ్వస్త్ర పరిజ్ఞానాన్ని సంపాదించుకొన్నా అణ్వాయుధాలను రూపొందించని రాజ్యాంగం ఒక దశాబ్దం పాటు చెలామణి అయింది. 1960వ సంవత్సరాలలో అశ్వస్త్ర విస్తరణ నివారణ సంధి (NPT) కి దోహదం చేసిన రాజ్యాలలో భారతదేశం కూడా ఉన్నప్పటికీ, తుది రూపంలో ఈ సంధి అనేక పక్షపాత ధోరణులు కలిగి ఉండటంతో భారతదేశం (NPT) పై సంతకాలు చేయలేదు. NPT సంధి అణ్వస్త్ర రాజ్యాలకు అణ్వాయుధాల తయారీలో, సాంకేతిక పరిజ్ఞానాన్ని అణ్వస్త్ర రహిత రాజ్యాలకు అందజేయడంలో పూర్తి స్వేచ్ఛనిస్తుంది. కాని అణ్వస్త్ర రహిత రాజ్యాలు ఈ అణుశక్తి రంగాన్ని అభివృద్ధి పరచి, శాంతియుత ప్రయోజనాలకు వినియోగించదలచినా అనేక ఆంక్షలు విధిస్తుంది. ఈ పక్షపాత వైఖరిని ఇండియా ఈనాటి వరకు నిరసిస్తూనే ఉంది. పొరుగు రాజ్యమైన చైనాకు అణ్వాయుధాలు ఉండటం. ఖండాంతర క్షిపణులు (ICBM) సామర్థ్యం ఉండటం, పాకిస్తాన్ అనేకా రకాలుగా విస్ఫోటన పదార్థాలు కొనుగోలుకై అణు విచ్ఛేదనానికై ప్రయత్నించటం మొదలైన అంశాలు దృష్టిలో పెట్టుకొని, భారతదేశం అణుశక్తిని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించుకొంది.

గడచిన 20 సంవత్సరాలలో ఏనాడు మన దేశం ఈ సామర్థ్యాన్ని దుష్ప్రయోజనాలకై పొరుగు రాజ్యాలను కబళించేందుకు, కనీస బెదిరించేందుకు వినియోగించలేదు. భారత విదేశాంగ విధానాన్ని గమనిస్తున్న ప్రతి విద్యార్థి ఈ అంశాన్ని తప్పకుండా గుర్తుపెట్టుకోవాలి. అయితే శాంతియుత ప్రయోజనాలకై సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశం క్రమేపి సంపాదించుకొంది. శ్రీ గాంధీ పదవీ కాలంలో దేశం క్షిపణుల పరిజ్ఞానంలో అభివృద్ధి గడించింది. భూమి ఉపరితలంపై ఒక ప్రాంతం నుండి మరొొక ప్రాంతానికి (Surface to Surface Misils) క్షిపణులు పంపగల సామర్థ్యం, అగ్ని పృథ్వి వంటి రాకెట్లను, క్షిపణులను ప్రయోగించటం, Intergated Guided Missile Development Programme ను ప్రతిపాధించి సాంకేతికంగా దేశం చాలా పురోభివృద్ధి, సైనిక శక్తి సంపాదించింది. ఈ కారణంగా పొరుగు రాజ్యాలు మన మీద దురాక్రమణ జరిపే అవకాశాలు ఇంచుమించుగా తొలిగిపోయాయి. మన సైనిక శక్తి కేవలం అంతరంగిక భద్రతను, దేశ సమైక్యతను, ప్రాదేశిక సమగ్రతను కాపాడటమే కాక ఇతర రాజ్యాలకు కూడా ఉపయోగపడే స్థాయిని సంతరించుకొంది. పొరుగు

రాజ్యమైన మాల్దీవుల అధ్యక్షుడిపై సైనిక తిరుగుబాటు జరిగినప్పుడు భారత సైన్యాలు తిరుగుబాటును అణచి వేసి, ప్రెసిడెంట్ గయూమ్ అధికారాన్ని పరిరక్షించాయి. అదేవిధంగా, శ్రీలంకలో తమిళులకు, సింహళీయులకు గల 3 దశాబ్దాలుగా వేర్పాటుధోరణుల వల్ల తీవ్ర స్థాయిలో అంతర్యుద్ధం (Civil War) కొనసాగుతుంది. అనేక సంవత్సరాలుగా భారత ప్రభుత్వం లంకలోని తమిళ నాయకులతో వారి సమస్యను చర్చించటానికి, శ్రీలంక ప్రభుత్వానికి, తమిళ తీవ్రవాదులకి మధ్యవర్తిత్వం వహించడానికి సుముఖత చూపుతూనే ఉన్నది.

శ్రీ గాంధీ హయాంలో భారత-శ్రీలంకల మధ్య ద్వైపాక్షిక ఒప్పందంపై సంతకాలు జరగడం, అందులోని ముఖ్య అంశంగా భారత సైన్యాలు Indian Peace Keeping Forces (IPKF) పేరుతో శ్రీలంకలోని తమిళ మెజారిటీ ప్రాంతమైన జాఫ్నా ప్రదేశం నుండి ఉగ్రవాదుల్ని తొలగించడానికి శ్రీలంక ప్రభుత్వానికి తోడ్పడటం జరిగాయి. సైనికపరంగా (IPKF) సామర్థ్యం దేశానికి కీర్తిని తెచ్చినవి, రాజకీయంగాను, దౌత్య పరంగాను శ్రీలంక ప్రభుత్వానికి మన దేశానికి మన సమస్యలు తలయెత్తాయి. పొరుగు రాజ్యాలకి భారతదేశపు సైనిక సామర్థ్యం ఒక సమస్యగా పరిణమించింది. మన దేశంలోని రాజనీతిజ్ఞులు, విశ్లేషకులు, ప్రభుత్వము అంగీకరించినా, అంగీకరించకపోయినా, దక్షిణాసియా ప్రాంతంలో, భారతదేశపు పరిసర జిల్లాల్లో Adiacent Water అంటే హిందూ మహాసముద్రం, అరేబియా సముద్రం, బంగాళాఖాతం ప్రాబల్యం గల శక్తివంతమైన, అణ్వస్త్ర రాజ్యాంగ పరిగణించబడుతోంది.

1989వ సంవత్సరం నాటికి సాధారణ ఎన్నికలు జరగటంతో దేశంలో తిరిగి కాంగ్రెసేతర ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

## 2.8. భారత విదేశాంగ విధానం-వి.పి. సింగ్:

ఆఫ్ఘాన్ వివాదంతో తిరిగి తలెత్తిన ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం 1989వ సంవత్సరం నాటికి క్రమేపీ తగ్గసాగింది. 1985 గోర్బచేవ్ సోవియట్ అధినేత కావటంతో ప్రాక్ పశ్చిమ ఉద్రిక్తతలలో (East West Tensions) అగ్ర రాజ్యాల సంబంధాలలో తిరిగి సయోధ్య కుదిరే అవకాశాలు కనిపించసాగాయి.

తూర్పు ఐరోపా రాజ్యాలు, ప్రజాస్వామ్య ధోరణులకు ప్రాధాన్యతనిచ్చి సోషలిస్టు ప్రభుత్వాలను తొలగించాయి. ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం విభజించబడిన జర్మనీ తిరిగి ఏకమైంది. జపాన్, సోవియట్ యూనియన్‌లు దౌత్య సంబంధాలను ఏర్పాటు చేసుకొన్నాయి. 1960 నుండి విషమించిన సోవియట్-చైనా ద్వైపాక్షిక సంబంధాలు మళ్ళీ సుహృద్భావాన్ని సంతరించుకొన్నాయి. అంతర్జాతీయ రాజకీయాలలో నిరాయుధీకరణకు, ఆయుధ నియంత్రణకు ప్రాధాన్యత విపరీతంగా పెరిగింది. INF (Intermediate Range Nuclear Forces Agreement) ఒప్పందంపై అగ్రరాజ్యాలు సంతకాలు చేసుకోవటం ఇందుకు నిదర్శనం. తదనంతరం గోర్బచేవ్, అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ ఒక సంయుక్త ప్రకటనలో "తమ మధ్య ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిందని" బాహాటంగా ప్రకటించడంతో ప్రపంచ రాజకీయాల స్వరూప స్వభావాలు పూర్తిగా మారిపోయాయి.

పైన పేర్కొన్న కారణాలు వలన వి.పి. సింగ్ ప్రభుత్వం నెహ్రూ కాలం నుండి కొనసాగుతూ వచ్చిన అలీన విధానం ఆవశ్యకతను, ప్రయోజనాన్ని పునః పరిశీలించవలసిన అవసరం ఏర్పడింది. అయితే నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం పదవిలో ఉన్న కొద్దికాలం. పార్టీలోని వైషమ్యాలు, అంతరంగిక సమస్యలను అవగాహన చేసుకోవటంతోనే సరిపోయింది. కొంతవరకూ

సింగ్ ప్రభుత్వం సరిహద్దు రాజ్యాలతో ముఖ్యంగా నేపాల్‌తోను, శ్రీలంకతోను సంబంధాలను మెరుగుపర్చడంలో సఫలమైంది.

నేపాల్‌లో వాణిజ్య, రవాణా సంబంధాలను తిరిగి ప్రారంభించింది. శ్రీలంకలోని IPKF దళాలు పూర్తిగా వైదొలగడానికి నేషనల్ ఫ్రంచ్ ప్రభుత్వము, విదేశాంగ మంత్రి ఐ.కె. గుజ్రాల్ విశేషంగా కలసి చేశారు. రాజీవ్ గాంధీ కాలంలో పొరుగు రాజ్యాలకు భారతదేశపు శక్తి ప్రాబల్యాల వలన ఏర్పడిన అపోహలు తొలగిపోయేందుకు వి.పి. సింగ్ ప్రభుత్వం కొంతవరకు కృషిచేసింది. రాజీవ్ గాంధీ కాలంలో పొరుగు రాజ్యాలలో ముఖ్యంగా పాకిస్తాన్‌తో సంబంధాలు విషమించాయి. ఈయన పదవీ కాలంలో చైనాతో సంబంధాలు మెరుగుపడటం, చైనా దక్షిణాసియా రాజకీయాలలో భారతదేశం కూడా ఒక ప్రబలమైన రాజ్యమని గుర్తించడం జరిగింది. కాశ్మీర్ వివాదం భారత పాకిస్తాన్‌ల ద్వైపాక్షిక సమస్య అని కూడా చైనా అంగీకరించింది. చైనాలోని సంబంధాలు భారతదేశపు దౌత్యనీతికి విజయాలైతే, పాకిస్తాన్‌తో సంబంధాలు విషమించడం మన విదేశీ విధానానికి ఒక పరీక్షగా పరిణమించాయి. రెండు దేశాలు, ఉభయులు అణురియాక్టర్‌లపై సాంకేతిక స్థలాలపై దాడి చేయబోమని అంగీకరించుకొన్నాయి. కాని జనరల్ జియావుల్ హక్ ప్రభుత్వం సరిహద్దులలో తీవ్రవాద చర్యలకు పంజాబ్, కాశ్మీర్ ప్రాంతాలలో దేశ వ్యతిరేక చర్యలకు గూడాచారులను ఉపయోగించడం మొదలగు విద్రోహ చర్యలకు పాల్పడసాగింది. జియావుల్ హక్ ఆకస్మికంగా విమాన ప్రమాదంలో మరణించటం శ్రీమతి బేనజీర్ భుట్టో పాకిస్తాన్‌లో అధికారంలోకి రావడంతో భారత-పాకిస్తాన్ సంబంధాలు కొత్త మలుపులను సంతరించుకొన్నాయి. శ్రీమతి బేనజీర్, జియా ప్రారంభించిన విద్రోహ చర్యలకు పూర్తి మద్దతు నివ్వసాగింది. దీనితో నేషనల్ ఫ్రంచ్ ప్రభుత్వం సరిహద్దులలోని ఉద్రిక్తతలను అరికట్టేందుకు ప్రయత్నించసాగింది.

1990వ సంవత్సరంలో సోవియెట్ యూనియన్ విచ్ఛిన్నం కావడంతో ప్రపంచ రాజకీయాలు అనూహ్యమైన మార్పులను సంతరించుకొన్నాయి. కొత్తగా అవతరించినా రష్యా అంతరంగిక వ్యవహారాలతో సతమతమవుతూ ఐరోపా రాజకీయాలు, ఆర్థిక సమస్యలు అమెరికా వైఖరుల పట్ల మాత్రమే తన దృష్టిని సారించసాగింది. భారత విదేశాంగ శాఖ కార్యదర్శి J.N. Dixit తో రష్యా ప్రభుత్వాధికారులు రష్యా పూర్వపు సోవియట్ యూనియన్‌కు వారసత్వ రాజ్యం కాదని ప్రస్తుత రష్యా ఇదివరకటి సోవియట్ యూనియన్ వలె భారతదేశానికి మద్దత్తునివ్వలేదని చూచాయగా తెలియపరిచారు. ఈ మార్పుతో అంతర్జాతీయ సంబంధాలలో భారతదేశం ఏకాకిగా మిగిలిపోలేదు కాని తన స్వశక్తిపై ఆదారపడవలసిన కాలం ఆసన్నమైందని గుర్తించసాగింది. వి.పి. సింగ్ ప్రభుత్వంలో పార్టీ సమస్యల వల్ల సింగ్ రాజీనామాతో చంద్రశేఖర్ ప్రధానిగా పదవీ స్వీకారం చేస్తారు. ఈయన పదవీ కాలంలో ఇరాక్ కువైట్‌లను ఆక్రమించడం, పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో అమెరికా ఆధ్వర్యంలో బహుళజాతి దళాలు (Multinational Force) ఇరాక్‌తో యుద్ధం చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా అమెరికా వైమానిక దళానికి భారతదేశం తన భూభాగం మీద Landing and Refuelling అవకాశాలను కల్పించింది.

1991 రాజీవ్ గాంధీ శ్రీలంక తమిళ ఉగ్రవాద చర్యలకు బలైనారు. గాంధీ హత్యానంతరం సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చింది.

## 2.9. భారత విదేశాంగ విధానం-పి.వి. నరసింహారావు:

దేశంలో విదేశాంగ మంత్రిగా పని చేసిన వ్యక్తి, ప్రధానమంత్రి, పదవికి పి.వి. నరసింహారావుతో ప్రారంభమైంది. కాని ఈయన పదవీ కాలంలోని మొదటి సంవత్సరము భారత విదేశాంగ విధానం అనేక ఒడిదుడుకులకు గురైంది. నరసింహారావు ప్రభుత్వాన్ని అతివేగంగా మారిపోతున్న ప్రపంచ రాజకీయాలపై దృష్టిసారించే అవకాశం లేకపోయింది. దీనికి కారణం

అంతరంగిక సమస్యలే. 1991 ఐక్యరాజ్యసమితిలో దక్షిణ ఆసియాను అణ్వస్త్ర రహిత ప్రాంతంగా చేయాలన్న అంశం చర్చకు వచ్చినప్పుడు రష్యా పాకిస్తాన్‌లకు అనుకూలంగా ఓటు వేయడం భారత దౌత్య వర్గాలకు పెద్ద విషమ పరీక్షగా పరిణమించింది. అటు పై నరసింహారావు ప్రభుత్వం మొదటి అంతరంగిక వ్యవహారాలలో సరళీకృత ఆర్థిక విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారాను, యదార్ధ రాజకీయాలను వాటి ప్రాధాన్యతను గుర్తించిన కారణంగా పశ్చిమ రాజ్యాలకు క్రమేపి చేరువుతోంది. 1992 నుండి భారతదేశం రష్యాతో స్నేహసంబంధాలను పునరావృతం చేసుకొంది. 1971 రష్యా భారత ద్వైపాక్షిక ఒప్పందంలో సైనిక సంబంధమైన అంశాలు మినహా మిగతా అంశాలపై ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు కొనసాగుతాయి.

భారత ప్రధాని విస్తృతంగా అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ తదితర దేశాలు పర్యటించడం ఆయా రాజ్యాల నుండి ప్రైవేటు పెట్టుబడిదారులను, ఆహ్వానించటంతో భారత విదేశ విధానం అనేక మార్పులను చూస్తోంది. అయితే 1992 తర్వాత నుండి భారతీయ దౌత్య వర్గాలు అంతర్జాతీయ రాజకీయాలను సునిశితంగా పరిశీలిస్తున్నారనేందుకు అనేక నిదర్శనాలు కనపడుతుంది. పాకిస్తాన్‌లో శ్రీమతి బేనజీర్ 1993-94 కాలంలో అన్న అంతర్జాతీయ సంస్థలలోను, స్థాయిలలోను కాశ్మీర్ వివాదం ప్రపంచ రాజ్యాల దృష్టికి తెచ్చేందుకు తిరిగి తీవ్ర కృషిచేసింది. OIC (Organisation for Islamic Community) UN యూరప్ రాజ్యాలతో పాకిస్తాన్ కాశ్మీర్ వివాదాన్ని ప్రస్తావించడానికి ప్రయత్నించి విఫలమైంది. ఇది మన దౌత్యనీతికి విజయంగా చెప్పుకోవచ్చు.

అనేక పశ్చిమ రాజ్యాలు భారతదేశంలో వాణిజ్య సంబంధాలకై ఆశక్తి చూపిస్తున్నాయి. శ్రీమతి గాంధీ 1965-70 మధ్య కాలంలో ప్రవేశ పెట్టిన ప్రైవేటీకరణను ఈనాడు నరసింహారావు ప్రభుత్వం ఇంకా విస్తృత పరచిందని చెప్పవచ్చు. అదేవిధంగా జనతా పార్టీ కాలంలో ప్రారంభమైన చైనాతో సంబంధాలను తదుపరి ప్రభుత్వాలు పటిష్టం చేస్తూ వచ్చాయి. శ్రీ నరసింహారావు ప్రభుత్వం చైనాతో వాణిజ్య సంబంధాలకై ఒప్పందం చేసుకోవడం, వివిధ ద్వైపాక్షిక అంశాలను పరిశీలించేందుకు సంయుక్త సంఘాలను నియమించడం దేశంలోని విదేశి విధానం జాతీయ ప్రయోజనాలని ఆశించి రూపొందించబడుతొందనేందుకు నిదర్శనం.

శ్రీమతి బేనజీర్ ప్రధానమంత్రిత్వంలో పాకిస్తాన్ భారత సరిహద్దులలో తీవ్రవాదులకి, ద్రోహకర శక్తులని తర్ఫీదునిచ్చి కాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని ప్రేరేపించడం కూడా చేస్తోంది. ప్రతీసారి పాకిస్తాన్-కాశ్మీర్ వివాదం పరిష్కరించేందుకు మరొక రాజ్యం మధ్యవర్తిగా ఉండాలని అనడం, భారతదేశం సిమ్లా ఒప్పందం ప్రకారం కాశ్మీర్ వివాదం ద్వైపాక్షికంగానే పరిష్కరించాలని మరొక రాజ్యం ప్రమేయం అనవసరం అని భావిస్తోంది. అమెరికాలో భారతదేశానికి గల దౌత్య సంబంధాలు అప్పుడప్పుడూ ఒడిదుడుకులకులోనై క్రమేపి వృద్ధి చెందుతున్నాయని చెప్పవచ్చు.

## 2.10. ముగింపు:

అదేవిధంగా పశ్చిమాసియాలో భారతదేశం దశాబ్దాలుగా పాటిస్తున్న విధానంలో కొన్ని మార్పులను చేసింది. 1948వ సంవత్సరంలోనే నెహ్రూ ప్రభుత్వం ఇజ్రాయిల్‌ను గుర్తించింది. అయితే దౌత్య సంబంధాలు మెరుగుపడలేదు. నరసింహారావు ప్రభుత్వం పశ్చిమాసియాలోని ఇస్లామిక్ రాజ్యాలతో స్నేహ సంబంధాలను రాయబారి స్థాయిలో నెలకొల్పింది. ప్రస్తుత ప్రభుత్వం అలీన వివాదాన్ని తరచూ స్మరించకపోయినా, విదేశీ విధానంలో స్వతంత్ర్యం అనేక రకాలుగా వెల్లడింప చేస్తోంది. ప్రపంచంలోని అనేక రాజ్యాలు ఇరాన్‌తో సత్సంబంధాలను ఏర్పరచుకునేందుకు సంకోచిస్తున్న సమయంలో మన

దేశం ఇరాన్‌తో స్నేహం చేస్తోంది. కొత్తగా ఏర్పడిన CIS (Commonwealth of Independent States) రాజ్యాలతో వర్తక, వాణిజ్యాలకు భారత్, ఇరాన్‌లు సంయుక్తంగా కృషి చేస్తున్నాయి.

క్షిపణులు సాంకేతిక పరిజ్ఞానంలో NPT విషయంలో భారతదేశంలో ఏ విదేశీ వత్తిడులకు ఇంతవరకూ లోనవలేదు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రాజ్యాలతో, పొరుగు రాజ్యాలతో, తృతీయ ప్రపంచ రాజ్యాలతో అన్నింటిలోను, ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని దేశం విదేశీ విధానాన్ని రూపొందిస్తోంది.

## 2.11. నమూనా ప్రశ్నలు:

1. భారతదేశ విదేశీ విధానమును విమర్శనాత్మకంగా చర్చింపుము?
2. ఇందిరా గాంధీ కాలంలో విదేశాంగ విధానం గురించి వివరింపుము?
3. నెహ్రూ పంచశీల విధానాన్ని వివరింపుము?

## 2.12. ఆధార గ్రంథాలు:

1. V.P. Dutt-India's Foreign Policy.
2. Bimal Prasad ed-India's Foreign Policy.
3. V.D. Chopra-India's Foreign Policy in the 21st centuary.

– డా॥ కె. హరిబాబు.

పాఠం - 3

# భారత విదేశాంగ విధానాన్ని నిర్ణయించే కారకాలు

**3.0. లక్ష్యాలు:**

ఈ భాగాన్ని అధ్యయనము చేసిన తరువాత విద్యార్థులుగా మీరు

- ఒక దేశ విదేశాంగ విధానాన్ని నిర్ణయించే కారకాల గురించి తెలుసుకోగలరు.
- భారత విదేశాంగ విధాన ముఖ్య లక్షణాలు గురించి తెలుసుకోగలరు.
- వివిధ ప్రధాన మంత్రుల కాలంలో భారత విదేశాంగ విధానము గురించి తెలుసుకోగలరు.
- భారత విదేశాంగ విధానం ఎలా పరిణామం చెందిందో వివరించగలుగుతారు.

**విషయ క్రమం:**


3.1. పరిచయం

3.2. అంతర్జాతీయ సంబంధాలు-చరిత్ర

3.2.1. అంతర్జాతీయ సంబంధాల పట్ల దేశాలు-ప్రజల దృక్పథం

3.2.2. దేశాల పరస్పరాధారం-సార్వభౌమాధికారం

3.2.3. అంతర్జాతీయ సంబంధాలు-దేశాల అంతర్గత పరిస్థితుల ప్రభావం

3.2.4. అంతర్జాతీయ సంబంధాల ద్వారా దేశాలు సాధించదలచుకునే లక్ష్యాలు

3.2.4.1. జాతీయ గుర్తింపును కాపాడుకోవడం, దేశ రక్షణకు దేశాలు అధిక ప్రాధాన్యతనిస్తాయి

3.2.4.2. ఆర్థిక స్వయం సమృద్ధత

3.2.4.3. అంతర్జాతీయ గౌరవం

3.2.4.4. శక్తి

3.2.4.5. శాంతి స్థాపన

3.3. విదేశాంగ విధాన నిశ్చయాంశాలు

3.3.1. భౌగోళిక కారకం

3.3.1.1. హిమాలయాలు

3.3.1.2. హిందూ మహాసముద్రం

3.3.1.3. సరిహద్దు

3.3.1.4. లొకేషన్

3.3.1.5. పరిమాణము

3.3.2. చరిత్ర మరియు సంప్రదాయం

3.3.3. ఆర్థిక కారకం

3.3.3.1. జనాభా సంబంధ కారకం

3.3.3.2. సహజ వనరులు

3.3.3.3. సాంకేతిక పరిజ్ఞానం

3.3.4. సైద్ధాంతికమైన కారకం

3.3.5. ఆంతరంగిక (స్వదేశీ) పరిసరాలు

3.3.5.1. రాజకీయ పార్టీల విధానాలు

3.3.5.2. ఇంటరెస్ట్ గ్రూప్

3.3.5.3. జాతి నిర్మాణ డిమాండ్లు

3.3.6. అంతర్జాతీయ పరిసరాలు

3.3.6.1. అగ్రరాజ్యాల పోటీ

3.3.6.2. అంతర్జాతీయ పరిసరాలలో మార్పులు

3.3.6.3. దక్షిణాసియా రాజకీయాలు

3.3.6.4. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ

3.3.6.5. భారతదేశము-ఐక్యరాజ్యసమితి

3.3.6.6. ప్రపంచ ప్రధాన సమస్యలు

3.4. ముగింపు

3.5. పదకోశం

3.6. నమూనా ప్రశ్నలు

3.7. ఆధార గ్రంథాలు

## 3.1. పరిచయం:

ప్రపంచంలోని దేశాలు ఒకదానిపై మరొకటి ఆధారపడి ఉన్నాయి. ఏ దేశం ఏకాకిగా మనుగడ సాధించలేదు. దేశాలు కలసి కొనసాగాలంటే సహజీవనం, కొన్ని నియమాలు, సూత్రాలు అవసరం. ఒక రాజ్యం ఇతర రాజ్యాలతో గల సంబంధాలను క్రమబద్ధం చేసే సూత్రాలు మరియు ఆచరణల సముదాయమే ఆ రాజ్యం యొక్క విదేశాంగ విధానం. ప్రతీ రాజ్యం తన విదేశాంగ విధానంలో కొన్ని లక్ష్యాలు మరియు కారణాంశాలను కలిగి ఉంటుంది. జాతీయ స్వప్రయోజనమే విదేశాంగ విధానంలోని ముఖ్యమైన విషయం. భారత విదేశాంగ విధానాన్ని నిర్ణయించే కారకాలు మరియు భారత విదేశాంగ విధాన లక్ష్యాలను అధ్యయనం చేయడానికి ముందు అంతర్జాతీయ సంబంధాల చరిత్రపై అవగాహన ఉండాల్సిన అవసరం ఉంది.

## 3.2. అంతర్జాతీయ సంబంధాలు-చరిత్ర:

ఆరంభం నుండి అంతర్జాతీయ రాజకీయాలు దేశాల మధ్య అసమాన సంబంధాలతో కూడుకుని ఉంది. సంపూర్ణ సమానత్వం ఆధారంగా నిష్పక్షపాత అంతర్జాతీయ రాజకీయాలు, సంబంధాలుండేలా బలమైన దేశాలను దారికి తెచ్చే విధానమేది ఇప్పటి వరకు ప్రపంచంలో అవతరించలేదు. అంతర్జాతీయ రాజకీయాలలో బలవంతుడిదే రాజ్యం అన్నది నిస్సందేహ విషయం అయినప్పటికీ బలమైన దేశాల మధ్య పోటీ కారణంగానే బలహీనమైన దేశాలు మనుగడ సాగిస్తున్నాయి. ఒక దేశం బలం లేదా బలహీనతలు శాశ్వతమైనవి కావు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత గ్రేట్ బ్రిటన్ బలహీనం కావడం, ఆయిల్ ఎగుమతి దేశాల శక్తి పెరగడం దేశాల బలం మారుతూ ఉంటుందన్న దానికి ఉదాహరణలు. ప్రపంచంలోని బలమైన దేశాలు ఆ స్థాయికి చేరడానికి కారణం ఆ దేశాలకు రాజకీయ, ఆర్థిక శక్తులతో బాటుగా సైనికంగా ఆధిపత్యం ఉండటమే. ఈ ఆధిపత్యం ఆధారంగానే తక్కువ ప్రయాస మరియు సంఘర్షణలతో రాజ్యాలు అంతర్జాతీయంగా తమ ప్రయోజనాలను నెరవేర్చగలుగుతున్నాయి.

దేశాల మధ్య జరిగే అన్ని రకాల లావాదేవీలను (అనగా అధికార మరియు అనధికార) అంతర్జాతీయ సంబంధాలు అంటారు. అంతర్జాతీయ సంబంధాల పరిధి ఎంత విస్తృతం అయ్యిందంటే అది అన్ని దేశాల పౌరుల జీవితాలను, రాజకీయ, ఆర్థిక వ్యవస్థలపై ప్రభావాన్ని కలిగి వుండటమే కాకుండా వ్యక్తి స్వయం సమృద్ధతను తగ్గించివేస్తున్నది. అంతర్జాతీయ సంబంధాలు సహకారాల సంబంధాలు కావచ్చు లేదా సంఘర్షణ సంబంధాలు కావచ్చు. యుద్ధం సంఘర్షణ సంబంధాలకు పరాకాష్ట అయితే యుద్ధం లేకపోవడమే శాంతియుత సంబంధాలు. యుద్ధం, శాంతిల మధ్య అనేక రకాల సంబంధాలను కూడా గమనించవచ్చు. వీటన్నింటిలో శాంతి ఖచ్చితంగా వుంటుందని చెప్పలేము.

ప్రతి దేశం ప్రపంచంలో తన అధికారాన్ని మరియు ప్రభావాన్ని పెంచుకొనే పోటీ విధానమే అంతర్జాతీయ సంబంధాలు. ఈ రకమైన సంబంధాలు, విధానం కొనసాగినంత కాలం ఒక దేశ లాభం మరోదేశానికి నష్టంగా మారుతుంది. కనుక సంఘర్షణ అంతర్జాతీయ సంబంధాలలో అంతర్భాగంగా ఉంటుంది.

**3.2.1. అంతర్జాతీయ సంబంధాల పట్ల దేశాలు-ప్రజల దృక్పథం:**

ప్రపంచంలోని అన్ని దేశాల ప్రజలు యుద్ధ భయంలేని జీవితం, శాంతియుత పరిస్థితుల మధ్య కుటుంబ జీవనాన్ని ఆనందించాలని కోరుకుంటారు. అన్ని దేశాల ప్రజల కోరిక ఒకటే అయినప్పటికి అలాంటి వాతావరణాన్ని ప్రపంచంలో ఏర్పాటు చేయడం సాధ్యం కావడంలేదు. కారణం పౌరుల లక్ష్యాలు, దేశాల లక్ష్యాలు ఒకటి కావు. ప్రజలు పాటిస్తున్న విలువలకన్నా దేశాల లక్ష్యాలు అధిక సంక్లిష్టమైనవి. దేశాలకు గల అనేక లక్ష్యాలలో ప్రజాశ్రేయస్సు ఒకటి. దేశ, ప్రయోజనాలు కాపాడుకుంటే ప్రపంచంలో తన అంతస్తు మరియు గౌరవాన్ని కాపాడుకుంటూ రక్షణ పెంచుకోవడానికి దేశాలు అధికంగా ప్రాధాన్యత యిస్తాయి. ఈ లక్ష్యసాధనకు అవసరం అయితే తన పౌరుల ప్రాణాలను పణంగా పెట్టడానికి కూడా దేశాలు వెనుకాడవు, భవిష్యత్తు తరాల కొరకు శాంతిస్థాపన ధ్యేయంగా అనేక యుద్ధాలు జరగడం దీనికి ఉదాహరణగా చెప్పవచ్చు.

**3.2.2. దేశాల పరస్పరాధారం-సార్వభౌమాధికారం:**

ఇంతకు ముందే చెప్పినట్లుగా దేశాలు ఒంటరిగా మనుగడ సాగించలేవు. ఒకటి మరోదేశంపై ఆధారపడి ఉండటం అనివార్యం. అయినప్పటికి సంపన్న దేశాల మధ్య పరస్పరాధారం మరియు సంపన్న దేశాలు పేద దేశాల మధ్య పరస్పరాధారం క్రమంగా పెరగటం గమనించవచ్చు. తమ ఉత్పత్తులకు అవసరం అయిన మార్కెట్లు మరియు ముడిసరుకులు ఆ పెరుగుదలకు

కారణం. అన్ని సంపన్న దేశాలు ఇతర దేశాలపై ఒకే విధంగా ఆధారపడి ఉండటంలేదు. (ఉదాహరణ: ముడిసరుకుల కొరకు పూర్తిగా ఇతర దేశాలపై ఆధారపడే జపాన్ కొద్దిగా ఆధారపడే అమెరికా). స్వదేశీ వనరులు అంతరించిపోవడం వలన ఇలా ఆధారపడడం. ఇంకా పెరుగుతున్నది. అలాగే అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలకు సంపన్న దేశాల దగ్గర గల సాంకేతిక పరిజ్ఞానం, పెట్టుబడులు, ఆర్థిక సహాయం మొదలగునవి అవసరం కనుక సంపన్న మరియు పేదదేశాల మధ్య పరస్పరాధారం అనివార్యం.

సంపన్న దేశాలు కొన్ని రంగాలలో విశేష నైపుణ్యాన్ని సాధించుకుని మరికొన్ని రంగాలలో స్వయంగా ఉత్పత్తి చేయడం కన్నా దిగుమతి చేసుకోవడం చౌక అని భావించి దిగుమతులు చేసుకోవడం ఆరంభించాయి. ఉదాహరణకు టేప్ రికార్డర్, ట్రాన్సిస్టర్ లాంటి వస్తువులను అమెరికా జపాన్ నుండి దిగుమతి చేసుకుంటే యంత్రాలు, రసాయనాలు లాంటి వస్తువులను జపాన్ అమెరికా నుండి దిగుమతి చేసుకోవడం. ఐక్యరాజ్యసమితి లాంటి అంతర్జాతీయ సంస్థల ఏర్పాటు మరియు దేశాలు తమ ఆర్థిక, శాస్త్రీయ, సామాజిక మరియు శాంతిస్థాపన అవసరాలు నెరవేర్చుకోవాలన్న ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయబడిన అనేక ప్రాంతీయ గ్రూపుల ఆవిర్భావంతో దేశాల మధ్య పరస్పరాధారం మరింతగా పెరిగింది. ఇలా దేశాల మధ్య అవసరాలు, పరస్పరాధారం ఎంతగా పెరిగినప్పటికి దేశాలు తమ సార్వభౌమాధికార ప్రాధాన్యతను తగ్గించుకోవడానికి ఇష్టపడటం లేదు.

**3.2.3. అంతర్జాతీయ సంబంధాలు-దేశాల అంతర్గత పరిస్థితుల ప్రభావం:**

దేశాలు తమ ఆర్థిక, శాస్త్రీయ, సామాజిక మరియు రక్షణ సంబంధమైన అవసరాల నిమిత్తం అంతర్జాతీయ సంబంధాలను కొనసాగించడమే కాకుండా అంతర్జాతీయ అంశాలపై దేశాలు ప్రతిస్పందిచాల్సిన అవసరం ఏర్పడుతుంది. అంతర్జాతీయ సంఘటనలపై దేశాల ప్రతిస్పందనలో ఆ దేశ సామాజిక రాజకీయ అంశాలు ప్రతిబింబిస్తాయి. అందువల్లనే దేశాల అంతర్గత పరిస్థితులపై అవగాహన లేకుండా దేశాల మధ్య సంబంధాలను అర్థం చేసుకోవడం సాధ్యంకాదు. ఉదాహరణ: భారతదేశం అలీన విధానాన్ని ఎంచుకోవడం వెనుక భారతదేశ అంతర్గత పరిస్థితుల ప్రభావం కన్పిస్తుంది. అవి:

(ఎ) సమీపం, సరిహద్దున గల కమ్యూనిస్ట్ దేశాలతో శత్రుత్వాన్ని పెంచుకోవద్దు అనుకోవడం

(బి) భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటి మూడు దశాబ్దాలు కమ్యూనిస్ట్ పార్టీయే జాతీయ ప్రతిపక్షం కనుక కమ్యూనిస్ట్ వ్యతిరేక విధానాన్ని పాటించి కమ్యూనిస్టుల ప్రతిఘటన ఎదుర్కోవచ్చు అనుకోవడం, శాంతిభద్రతలకు ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధి చెందాలనుకోవడం భారతదేశ అభివృద్ధికి పాశ్చాత్య దేశాల ఆర్థిక, సాంకేతిక సహాయం అవసరం (అవి సామ్రాజ్యవాద దేశాలు అయినప్పట్టికి) కనుక వాటికి దూరంగా ఉండలేకపోవడం, మొదలగు పరిస్థితులలో భారతదేశం అలీన విధానాన్ని ఎంపిక చేస్తున్నది.

**3.2.4. అంతర్జాతీయ సంబంధాల ద్వారా దేశాలు సాధించదలచుకునే లక్ష్యాలు:**

**3.2.4.1. జాతీయ గుర్తింపును కాపాడుకోవడం, దేశ రక్షణకు దేశాలు అధిక ప్రాధాన్యతనిస్తాయి:** గుర్తింపు కాపాడుకోవడం, రక్షణ రెండు ఒకటికావు. ఉదాహరణ: రెండవ ప్రపంచ యుద్ధంలో ఓడినప్పటికీ, రెండుగా విభజించబడినప్పటికీ జర్మనీ తన గుర్తింపును కోల్పోలేదు.

జాతీయ గుర్తింపుకు అత్యంత సమీప అర్థంతోనే రక్షణ అన్న పదాన్ని ఉపయోగించడం జరుగుతున్నది. ఆయుధ దాడి లేకుండా ఉండటమే (Freedom from armed aggression) రక్షణ.

యుద్ధం సరిహద్దులను మార్చవచ్చు లేదా ఇతర మార్పులను తీసుకురావచ్చు. కొన్ని సందర్భాలలో ఒక దేశం ఓడిపోయినప్పటికి తన పూర్వపు స్థితిని కలిగి ఉండవచ్చు. కనుక అన్ని దేశాలు రక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. రక్షణకు అన్ని దేశాలు ప్రాధాన్యత ఇచ్చినప్పటికి రక్షణ ప్రమాదంలో ఉందని భావించిన దేశాలు. ఉదాహరణ: ఇజ్రాయిల్, భారతదేశం రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తాయి. ఒక దేశం తన బడ్జెట్‌లో రక్షణకు ఎంత శాతం ఖర్చుచేస్తున్నది. గమనిస్తే ఆ దేశం రక్షణకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నదన్న విషయాన్ని గుర్తించవచ్చు.

**3.2.4.2. ఆర్థిక స్వయం సమృద్ధత:**

ఆర్థిక స్వయం సమృద్ధత అర్థం దేశాలను బట్టి మారుతూ ఉంటుంది. అమెరికా ప్రకారం ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని యధాతథంగా కొనసాగించడం లేదా ఆర్థికాభివృద్ధిని పెంచడం ఆర్థిక స్వయం సమృద్ధత అయితే తన ప్రజల కనీస అవసరాలు తీర్చి ఆకలి చావులను నివారించడమే పేదదేశాల ఆర్థిక స్వయం సమృద్ధత. ఆహారకొరత, నిరుద్యోగం లాంటి సమస్యలను పేదదేశాల ప్రజలు భరిస్తారు కాని అవే సమస్యలు సంపన్న దేశాల ప్రభుత్వాల పతనానికి దారితీస్తుంది కనుక ఆర్థిక స్వయం సమృద్ధత అర్థం దేశాలను బట్టి మారుతూ వుంటుంది.

**3.2.4.3. అంతర్జాతీయ గౌరవం:**

అనగా అంతర్జాతీయ సమాజం ఒక దేశానికి ఇచ్చే గౌరవం. ఒక దేశం యొక్క శక్తి, అంతర్జాతీయ ఒప్పందాలను అది గౌరవించే తీరు మొదలగు అంశాలపైనే దానికి అంతర్జాతీయ గౌరవం లభిస్తుంది. సంపన్న దేశాలతో పోలిస్తే వెనుకబడిన దేశాలకు అంతర్జాతీయ గౌరవం లభించడం కష్టం. మొత్తానికి బలమైన దేశమైనా, బలహీన దేశమైనా అంతర్జాతీయ బాధ్యతలను నిర్వహించే తీరు ఆధారంగానే వాటికి అంతర్జాతీయ గౌరవం లభిస్తుంది.

**3.2.4.4. శక్తి:**

ఇందులో ఆర్థిక మరియు సైనిక శక్తి ఉంటుంది. శక్తి అనేది పోలికకు సంబంధించిన విషయం కనుక దేశాలు మరో దేశశక్తితో నిరంతరం పోల్చుకుంటూ తమ శక్తిని పెంచుకుంటూ వుంటాయి. జాతీయ గుర్తింపు, రక్షణ, ఆర్థిక స్వయం సమృద్ధత, అంతర్జాతీయ గౌరవం మొదలగు లక్ష్యాల సాధనకు శక్తి ఒక సాధనము.

**3.2.4.5. శాంతి స్థాపన:**

మానవతావాదుల ప్రకారం శాంతి అత్యంత ప్రాధాన్యత గల అంశం. జాతీయ గుర్తింపు, రక్షణ, ఆర్థిక స్వయం సమృద్ధత, అంతర్జాతీయ గౌరవం మరియు శక్తి మొదలగునవి తమకు అనుకూలంగా ఉంటేనే శక్తి గురించి దేశాలు ఆలోచిస్తాయి. కొన్ని సందర్భాలలో జాతీయ గుర్తింపు, రక్షణ, ఆర్థిక స్వయం సమృద్దత, అంతర్జాతీయ గౌరవం మొదలగు విషయాలలో కొద్దిగా త్యాగం చేయడం కన్నా యుద్ధమే మేలని దేశాలు భావిస్తాయి. వాటి సాధనకు శాంతికన్నా సంఘర్షణకే ప్రాధాన్యతనిస్తాయి.

## 3.3. విదేశాంగ విధాన నిశ్చయాంశాలు:

ఒక రాజ్య విదేశ విధానము అనేక కారకాలచే నిర్ణయింపబడుతుంది. భారత విదేశ విధానాన్ని నిర్ణయించే ప్రధాన కారకాలు ఏమనగా భౌగోళిక స్థితి, ఆర్థిక అవసరాలు మరియు వనరులు, రక్షణ అవసరాలు మరియు వ్యూహము, సమకాలీన ప్రపంచ సంఘటనలు, సిద్ధాంతాలు మరియు రాజకీయ వ్యవస్థ.

**3.3.1. భౌగోళిక కారకం:**

ఒక దేశ విదేశాంగ విధానానికి ఆ దేశపు భౌగోళిక స్థితిగతులు శాశ్వతమైన మరియు అది స్థిరమైన కారకము. ఒక ప్రదేశము యొక్క భౌగోళిక పరిస్థితి, సారవంతత, శీతోష్ణస్థితి, దాని స్థానము అనునవి ప్రధాన భౌగోళిక కారకాలు. ఇవి ఒక దేశ విదేశాంగ విధానాన్ని ప్రభావితం చేస్తాయి. ఉదాహరణకు ఇంగ్లాండ్ అభ్యున్నతిలో ఇంగ్లీషు ఛానల్ పాత్ర అధి గొప్ప నావికాశక్తిగాను తదుపరి సామ్రాజ్యవాద శక్తిగాను ఎదుగుటలో దాని ప్రభావమును చూపించాయి లేదా ప్రాదేశిక విస్తరణ ఇతర దేశాలకు రష్యాపై సైనిక విజయాన్ని సాధించడం సాధ్యం కాదనే ఆలోచనను ఏర్పరిచింది లేదా భౌగోళిక వేర్పాటు బంగ్లాదేశ్‌ను పాకిస్థాన్ నుండి వేరుచేయడం అనేది ఆ దేశ విదేశాంగ విధాన నిర్ణయంలో ఒక కారకము అని తెలుపవచ్చు.

భౌగోళిక పరిస్థితి భారతదేశ విదేశ విధానంలో ఒక మౌలిక, నిశ్చయాత్మక కారకము. భారతదేశ పరిణామం, శీతోష్ణస్థితి, స్థానము, భౌగోళిక స్థితి భారత విదేశాంగ విధానమును రూపొందించడంలో కీలక పాత్ర వహిస్తాయి. పటంపై భారతదేశ స్థానము ఎటువంటిదంటే అది ఆగ్నేయాసియాకు, మధ్య ప్రాచ్యానికి గేట్‌వేగా వ్యవహరిస్తుందని అనవచ్చు. ఈ అంశం భారత విదేశాంగ విధానాన్ని ప్రభావితం చేస్తుంది.

**3.3.1.1. హిమాలయాలు:**

భారతదేశ ఉత్తర సరిహద్దులు ధృడమైన హిమాలయాలచే పరిరక్షింపబడుతున్నాయి. భారతదేశ భద్రతావసరములు దాని భౌగోళికాంశములచే సంబంధం కల్గి వున్నాయి. హిమాలయాలు భారతదేశానికి సహజ సిద్ధమైన భద్రతా పరిరక్షకంగా పనిచేస్తున్నాయి. అయితే 1962వ సంవత్సరంలో చైనా దురాక్రమణ తదుపరి అది ఎంతమాత్రం సత్యం కాదని తెలుస్తున్నది. హిమాలయాలు కల్గించే రక్షణ భారత దేశ భద్రత మరియు రక్షణ అవసరములను నిర్ణయిస్తున్నాయి. ఈ నిర్ణయాలు ఇతర దేశాలతో దాని సంబంధాలను నిశ్చయిస్తున్నాయి.

**3.3.1.2. హిందూ మహాసముద్రం:**

భారతదేశమునకు మూడు వైపులా సముద్ర తీరం ఉన్నది. విదేశాంగ విధాన నిర్ణయంలో ఈ విస్మరింపజాలము. భారతదేశ వాణిజ్యంలో దాదాపు నూటికి 80 పాళ్ళు హిందూ మహాసముద్రం ద్వారానే జరుగుతుంది. 3500 కి.మీ. తీర సరిహద్దుతో హిందూ మహాసముద్ర ప్రాంతంలో పెద్ద రాజ్యము కావడంతో ఇంత సముద్రముపై తీర రక్షణకు శక్తివంతమైన నావికా సైన్యము అవసరము. హిందు మహాసముద్రముపై నియంత్రణాధికారం భారత జాతీయ శ్రేయస్సుకు హానికరము అవుతుంది. దిగోగార్షియాలో శక్తివంత నౌకాస్థావరాన్ని కల్గి వున్న బ్రిటన్, అమెరికాలను ఇందుకు ఉదాహరణగా తెలుపవచ్చు. హిందూ మహాసముద్రం అండమాన్, నికోబార్ ప్రాంతాలుండటం హిందూ మహాసముద్ర విధానాన్ని నిర్ణయించడంలో ఒక కారకము హిందూ మహాసముద్ర ప్రాంతంను శాంతి ప్రాంతంగా వుంచటాన్ని భారతదేశం డిమాండ్ చేస్తున్నది. భారత భద్రతకు అది కీలకమైనది. ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్ ఫర్ రీజనల్ కో-ఆపరేషన్ (IOR - ARC) ఒక భౌగోళిక ఆధారం అనవచ్చు.

**3.3.1.3. సరిహద్దు:**

భారత విదేశాంగ సంబంధాలలో సరిహద్దు స్వభావము మరి ఒక ముఖ్యమైన భౌగోళిక నిశ్చయాత్మకంగా పాకిస్థాన్, చైనా, మయన్మార్, నేపాల్ మరియు భూటాన్‌లతో భారతదేశానికి ఉమ్మడి సరిహద్దు ఉన్నది. ఆ భూభాగం జమ్మూ-కాశ్మీర్

ఉత్తర భాగాన్ని తాకుతున్నది. ఈ సరిహద్దుల రక్షణ సమస్య, సరిహద్దుల నిర్ణయపు పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో భారత సంబంధాలలో ఉద్రిక్తతకు మూలం అవుతున్నది. ట్రాన్స్-భార్డర్ ఉగ్రవాదం విదేశ విధానములో ఒత్తిళ్ళకు ఒక మూలకారకము. క్రాస్-చార్టర్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ అభిప్రాయ శక్తివంతం చేయడమే ప్రస్తుత భారత విదేశ విధాన భారీ లక్ష్యము.

**3.3.1.4. లొకేషన్:**

1949వ సంవత్సరంలో భారతదేశ ఉనికి కీలకమైనదని దానిని ఏ శక్తి నిర్లక్ష్యం చేయజాలదని నెహ్రూ పేర్కొన్నాడు. వారు ఇలా అన్నారు, "పటాన్ని చూడుము మీరు మధ్య ప్రాచ్యాన్ని ప్రభావితం చేసే ఏ సమస్యను గురించి ఆలోచించాల్సి వచ్చినా భారతదేశ చిత్రము దృష్టిలోకి వస్తుంది. అదేవిధంగా ఆగ్నేయాసియాకు సంబంధించి ఆలోచించవలసి వస్తే భారతదేశం లేకుండా మీరు ఏమీ చేయలేరు. దూరప్రాచ్యం విషయం కూడ మధ్య ప్రాచ్యము ప్రత్యక్షంగా ఆగ్నేయాసియాతో కలుపబడక పోయినప్పటికీ, రెండునూ భారతదేశానికి కలుపబడివున్నాయి. భారతదేశ కీలక స్థానములో ఉండటం దానిని అనేక సున్నితమైన ప్రాంతాలకు, ఆగ్నేయాసియా, పశ్చిమ మరియు తూర్పు ఆఫ్రికాలతో సహా దగ్గరకు చేసింది. ఈ ప్రాంతాల్లోని దేశాలతో సంబంధిత మెరుగు మరియు తన భద్రతలలో భాగంగా ఈ ప్రాంతాల భద్రతావసరాల యెడల ఉన్న సావధానత భారతదేశం వల్ల ప్రభావితం అయిన భారత విదేశ విధానంలోని వాస్తవాలుగా పరిగణింపబడుతాయి.

**3.3.1.5. పరిమాణము:**

స్వరూపంలో ఒక దేశ పరిమాణము దాని జాతీయ శక్తికి ఒక ముఖ్యమైన భౌగోళిక కారకము. పెద్ద పరిమాణం కల్గిన రాజ్యమునకు దాని పరిమాణము ఆ దేశ భద్రతావసరములను సామర్థ్యాలను ప్రభావితం చేస్తుంది. భారీ పరిమాణము భారతదేశ భద్రతపై ముఖ్యమైన ప్రభావాన్ని చూపిస్తుంది మరియు అంతర్జాతీయ వ్యవహారాల్లో వంతమైన రాజ్యముగా గుర్తింపు సంపాదించుకోవడంలో ఒక కారకముగా కూడా పని చేస్తుంది. భారతదేశ రక్షణ, భూభాగపు, ఆకాశపు మరియు నౌకా సరిహద్దులకు భద్రతను కల్పించడం భారతదేశ విదేశాంగవిధాన ప్రధాన లక్ష్యం మరియు ఆవశ్యకత.

**3.3.2. చరిత్ర మరియు సంప్రదాయం:**

బ్రిటీషు వలసవాదము మరియు సామ్రాజ్య వాదములు పీడనకు గురియైన దేశంగా భారత చారిత్రక ప్రగతి, గాంధీ నెహ్రూ, పటేల్ మరియు ఆజాద్‌ల నాయకత్వంలో జరిపిన అహింసాయుత స్వాతంత్ర్య పోరాటం భారతదేశ విదేశ విధానమును రూపొందించుటలో తప్పనిసరిగా తమ పాత్రను కల్గియుంటాయి. భారతదేశంలో బ్రిటీషు వారి పాలన, ఆధారిత రాజ్యాలలో ప్రజల స్వాతంత్ర్య పోరాటాలను సమర్థించేటట్టు చేసింది. అట్లే జాతి విచక్షణా విధానానికి వ్యతిరేకంగా పోరాడు ప్రజల విప్లవాలను కూడ భారతదేశం సమర్థించడానికి కారణమవుతున్నది. ఈ అంశం భారతదేశం విదేశాంగవిధానంలో జాతి సమానత్వాన్ని అనుసరించడంలో ప్రాధాన్యతను ఇచ్చేందుకు తోడ్పడింది. ఈ అంశమే గాక ప్రాచీన నాగరికతా వారసత్వము మరియు సంస్కృతి కూడా భారతదేశ విదేశవిధాన రూపకల్పనలకు తోడ్పడినాయి. విదేశీ విధాన రెండు ప్రధాన దృక్పధాలు అంటే శాంతి యొక్క నిర్మాణాత్మక దృక్పధము మరియు దేశాల మధ్య ఎక్కువ స్థాయిలో సహకారాన్ని పెంపొందించాలనే వాంఛ కొంతవరకు భారత సంప్రదాయ విలువలు మరియు గత సంబంధ ఆలోచనల వలననే, ఏర్పడుతాయని నెహ్రూ పేర్కొన్నాడు. నెహ్రూ అభిప్రాయములో భారత దేశ విదేశాంగవిధానము "భారతదేశ పరిస్థితులలో ఇమిడియున్నది భారతదేశ ప్రాచీన ఆలోచనలలో ఇమిడియున్నది భారతదేశ మొత్తం మానసిక దృక్పధంలో ఇమిడియున్నది స్వాతంత్ర్య పోరాట సమయంలో

భారతీయుల మనస్సు లేక మానసిక పరిస్థితి పై ఇమిడియున్నది నేటి ప్రపంచ పరిస్థితులలో ఇమిడియున్నది."

సంప్రదాయ విలువలు మనకు పవిత్ర మత గ్రంధాలయిన వేదములు, ధర్మ శాస్త్రముల నుండి మరియు మహాపురుషులయిన స్వామి వివేకానంద, ఠాగూర్, తిలక్ మరియు మహాత్మాగాంధీ రచనల నుండి వచ్చాయి. భారతదేశ విదేశాంగ విధానాన్ని రూపొందించడంలో సహాయపడిన విలువలు సహనము లక్ష్యాలు మరియు సాధనాలను సమపరుచుట మరియు అహింస.

భారతదేశ సంప్రదాయములో సహనము ముఖ్యమైనది. మన స్వదేశీ విధానంలో, భారతదేశం లౌకికవాదమునకు నిబద్ధమైనది. సహనముతోనే లౌకికవాద మూలము ఇమిడియున్నది. విదేశాంగ విధానములో కూడ భారతదేశము సహనమనే ఈ అధర్మాన్ని ఆమోదించింది. పంచశీల ప్రకటనలో ఈ అంశం స్పష్టంగా ప్రదర్శింపబడింది. పరస్పరం జోక్యం చేసుకోకుండా వుండటం, శాంతి యుత సహజీవనం రెండునూ విదేశాంగ విధాన మార్గ దర్శక సూత్రములు. ఇతరుల సహజీవనంపై ఈ రెండునూ ఆధారపడి ఉన్నవి. అప్పాదొరై అభిప్రాయములో అహింసా సంప్రాదాయాన్ని విదేశాంగ విధానములో అమలు పరుచుట "విదేశాంగ విధాన సమస్యలకు ఉద్దేశపూర్వకముగా అప్రోచ్ (సమీపించు) పద్ధతిని ఆమోదించుటయే అవుతుంది. ఈ పద్ధతి ప్రతీకారము, ద్వేషములకు వ్యతిరేకంగా సఖ్యత మరియు శాంతి విధానములకు ప్రాముఖ్యతనిస్తుంది. ప్రపంచశాంతికి కట్టుబడి వుంటుంది. కనుకనే తన రాజ్యాంగంలోని 4వ భాగంలో పొందుపరిచిన నిర్దేశక సూత్రాల మధ్య అంతర్జాతీయ వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి రాజ్యము ప్రయత్నించాలి" అని చేర్చింది.

**3.3.3. ఆర్థిక కారకం:**

ఒక దేశ ఆర్థిక పరిస్థితి ఆ దేశ జాతీయ శక్తిని నిర్ణయించే ప్రధాన నిర్ణయాత్మకాంశము, స్వతంత్ర భారతం ఆర్థికంగా ఇతరులపై ఆధారపడి ఉన్నది. దారిద్ర్యము, కొరత, అండర్ డెవలప్‌మెంట్ శాస్త్రీయ-పారిశ్రామిక మరియు సాంకేతిక వెనుకబడినతనము మొదలైన భారతదేశ జాతీయ శక్తికి పరిమితములుగా పని చేస్తున్నవి. అత్యధిక జనాభా మరియు ఎలప్పుడూ పెరుగుతున్న జనాభా, వ్యవసాయంపై అధికంగా ఆధారపడటం భారత విదేశాంగ విధాన బలహీనతకు ఒక మూలం. పెరుగుతున్న జనాభా మన విదేశాంగ విధానానికి ఒక అవరోధము. భారతదేశం ప్రపంచ రాజకీయాలలో క్రియాశీలక పాత్ర వహించడానికి వ్యవసాయము, శాస్త్రీయ విజ్ఞానము, సాంకేతిక పరిజ్ఞానముల పెరుగుదల ద్వారా ఆర్థిక ప్రగతిని సాధించుట ఆవశ్యకము. స్వాతంత్ర్యము తదుపరి భారతదేశము అభివృద్ధి యెడల దృష్టిని పెట్టవలసివుంది. దీనికొరకు దానికి విదేశీ సహాయము, విదేశీ సాంకేతిక పరిజ్ఞానము అవసరము.

భారతదేశాన్ని ప్రచ్ఛన్న యుద్ధము నుండి మరియు భద్రతా ఒప్పందములనుండి దూరంగా వుంచాలనే విదేశాంగ విధాన రూపకుల నిర్ణయము. ఇందుకు ఒత్తిడి కల్గిస్తున్న ఆర్థికాభ్యున్నతి అనే సమస్యపైనను, రెండు అగ్రరాజ్యాలు మరియు కూటముల నుండి కూడా ఆర్థిక మరియు సాంకేతిక సహాయాన్ని పొందాలనే వాంఛ పైనను దృష్టిసారించవలసివుంటుందనే అంశము ప్రోత్సహించింది. రెండు అగ్రరాజ్యాల నుండి ఆర్థిక సహాయాన్ని పొందాలనే ఆలోచన కొంతవరకు మిశ్రమ ఆర్థిక విధానాన్ని అనుసరించాలనే నిర్ణయాన్ని ప్రభావితం చేసింది అలీన విధానాన్ని అనుసరించడం ద్వారా భారతదేశం అన్ని భాగాలనుండి సహాయం పొందగల్గింది మరియు కమ్యూనిస్టు, కమ్యూనిస్టేతర దేశాలు రెండింటితోను వాణిజ్య సంబంధాలను పెంపొందించుకోవల్సింది.

వాణిజ్యం, ఆర్థిక మరియు పారిశ్రామిక రంగాలలో దక్షిణ-దక్షిణ సహకారం ఉండాలనే నిర్ణయం స్వదేశీ వస్తువుల

ఎగుమతిని విస్తృత పరుచడం ద్వారా ఆర్థిక ప్రగతిని సాధించాలనే ఆకాంక్షపై ఆధారపడి ఉన్నదని అనవచ్చు. మూడవ ప్రపంచ దేశాలకు "జనరల్ టారిఫ్స్ స్కీమ్" ను సమర్థించాలనే నిర్ణయము భారతదేశపు పెరుగుతున్న ఆర్థిక, వాణిజ్య అవసరాలచే ప్రేరేపించబడినది. జి-15, 8-24, గ్రూప్ ఆఫ్ 77, అలీన ఉద్యమము మరియు సార్క్ ఐ.ఒ.ఆర్.ఎ.ఆర్.సి మరియు ఏసియాన్ (ASEAN) లాంటి ప్రాంతీయ సంస్థలలో భారతదేశం క్రియాశీలక పాత్ర వహించడం వెనుక ఉన్న ఉద్దేశ్యమిదియే అవుతుంది.

ఉదార విధానాన్ని అనుసరించడం, బహిరంగ మార్కెట్ ఎకానమీ విధానాన్ని ప్రభుత్వ రంగములో పెట్టుబడుల ఉపసంహరణ మరియు అటువంటి ఇతర చర్యలను చేపట్టాలనే భారత ప్రభుత్వ నిర్ణయం ప్రచ్ఛన్న యుద్ధానంతర కాలంలో క్రియాశీలక ఆర్థిక, పారిశ్రామిక, వాణిజ్య మరియు సాంకేతిక సహకారం ద్వారా త్వరితగతిన ఆర్థికాభ్యున్నతిని సాధించాలనే ఆలోచనలపై ఆధారపడివున్నది.

**3.3.3.1. జనాభా సంబంధ కారకం:**

పెరుగుచున్న మరియు అత్యధిక జనాభా భారతదేశాన్ని విదేశీ సహాయం పొందడం మరియు వస్తువుల దిగుమతిని తప్పనిసరి చేసింది. అది వాస్తవంగా భారత్‌కు అధిక భారమైనదే. దాదాపు నూటికి 80 వంతుల జనాభా గ్రామాలలో నివసించడం మరియు వ్యవసాయంలో నిమగ్నమైవుండటం వల్ల కొన్ని సమయాలలో భారతదేశం ప్రజలను పోషించడానికి ఆహార పదార్థాలను దిగుమతి చేసుకోవాల్సి వస్తున్నది. ప్రపంచ వాణిజ్య సంస్థతో భారతదేశ సంబంధాలు భారతదేశ వ్యవసాయదారుల శ్రేయస్సులను మరియు వ్యవసాయ అవసరాలను కాపాడటం అనే లక్ష్యంచే ప్రభావితం చేయబడుచున్నది.

**3.3.3.2. సహజ వనరులు:**

భారతదేశ సహజ వనరులు విభిన్నమైనవి. సమృద్ధిగా ఉన్న వనరులతో కూడినది భారతదేశం. బొగ్గు, దుక్క ఇనుము మరియు కొన్ని ఇతర పారిశ్రామిక ముడి పదార్థాలు పెద్ద మొత్తంలో లభిస్తాయి మన భారతదేశంలో. అయితే వాటిని ఉపయోగించుకోవటంలో పూర్తిగా మరియు గరిష్ట స్థాయిలో మనం వెనకబడి వున్నాము. ఇది ఒక బలహీనత. విదేశీ సాంకేతిక పరిజ్ఞానంపై ఆధారపడటం భారీ పరిశ్రమల స్థాపనకు అవరోధమే కాకుండ మన దేశపు మరొక బలహీనతను తెలుపుచున్నది. అయినప్పటికి సహజ వనరులు పుష్కలంగా వుండటంతోపాటు సాంకేతిక పారిశ్రామిక రంగాలలో భారతదేశం సాధించిన ప్రగతి భవిష్యత్తులో భారత విదేశాంగ విధానానికి బలమైన ఆధారము అవుతుంది.

**3.3.3.3. సాంకేతిక పరిజ్ఞానం:**

ఈనాటి సాంకేతిక యుగంలో ఒక దేశ విదేశాంగ విధానమును నిర్ణయించడంలో అది ముఖ్యమైన కారకంగా పనిచేస్తుంది. భారతదేశం చాలాకాలం వరకు సాంకేతిక పరిజ్ఞానం కొరకు మరియు ఉక్కు లాంటి భారీపరిశ్రమల కొరకు అభివృద్ధి చెందిన దేశాలపై ఆధారపడినది. ఈనాడు పారిశ్రామిక, సాంకేతికరంగాలలో భారతదేశం సాధించిన ప్రగతి అది మూడవ ప్రపంచమునకు చెంది అభివృద్ధి చెందని లేదా తక్కువగా అభివృద్ధి చెందిన దేశాలకు ఆ రెండు రంగాలలో పరిజ్ఞానాన్ని ఎగుమతి చేసే సామర్థ్యాన్ని కల్గివున్నది. అయితే భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా గుర్తింపు పొందడానికి మరింత శ్రమించాల్సివుంది. భారతదేశం మరియు అభివృద్ధి చెందిన దేశాల మధ్య ఇంకా ఎంతో పారిశ్రామిక, సాంకేతిక దూరం కొనసాగుతున్నది.

విదేశీ సహాయం మరియు అప్పులు ప్రధానంగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థలనుండి పొందడం, దానివల్ల భారతదేశం

వాటిపై నిరంతరం ఆధారపడి ఉండటం భారత విదేశాంగ విధాన బలహీనతకు ఒక అవరోధము భారత ఆర్థిక విధానాలపై ఐ.ఎం.ఎఫ్ మరియు ప్రపంచ బ్యాంకులను పొందే రుణాలు ఎంతో ఒత్తిడిని కల్గించే ఆధారాలుగా తెలుగవచ్చు. ఎగుమతి దిగుమతుల మధ్యనున్న వ్యత్యాసము కూడా భారత విదేశాంగ విధానానికి అవరోధంగానే పనిచేస్తుంది. మూడవ ప్రపంచ దేశాలు తమ స్థానాన్ని ధృడపరుచుకోవడం ఆర్థిక ప్రగతి కొరకు భారత అవసరాలకు, శక్తికి బలమైన ఆధారంగా పనిచేస్తుంది. మూడవ ప్రపంచదేశాలు తమ హక్కుల కొరకై జరిపే పోరాటంలో క్రియాశీలక నాయకత్వం వెనుక వున్న రహస్యము ఇదే. భారతదేశ విదేశ విధాన నిర్ణయాత్మక అంశాలలో జనాభా, సహజవనరులు మరియు సాంకేతికలు మూడు కొలతలుగా పరిగణింపబడుతాయి.

**3.3.4. సైద్ధాంతికమైన కారకం:**

మన నాయకత్వం ఎన్నడూ ఏ తీవ్రవాద సిద్ధాంతానికి కట్టుబడి వుండలేదు. శాంతి, అహింస, సౌభ్రాతృత్వం, అంతర్జాతీయత, ఇతరుల వ్యవహారాల్లో జోక్యం చేసికొనకుండా వుండటం మొదలైన గాంధీయన్ సిద్ధాంతాలకు ఇవ్వబడిన ప్రాధాన్యత భారత విదేశాంగ విధానాన్ని ప్రభావితం చేసింది. ప్రజాస్వామ్య సామ్యవాదంపై నమ్మకము "పశ్చిమ రాజ్యాల ప్రజాస్వామ్యము" మరియు "సామ్యవాదమున్న రాజ్యాలతో స్నేహసంబంధాలను అభివృద్ధిపరుచుకోవడం" లో భారతదేశానికి దాని విదేశీ విధానం సహాయం చేసింది. నెహ్రూ పశ్చిమ దేశాల ఉదార ప్రజాస్వామ్య సిద్ధాంతంచే గాఢంగా ప్రభావితుడయ్యాడు. అయినప్పటికీ ఆయనను సోవియట్ యూనియన్ ఆర్థిక విధానాలు కూడా ప్రభావితం చేశాయి. నెహ్రూ పశ్చిమ రాజ్యాల ఉదార ప్రజాస్వామం మరియు సోవియట్ సామ్యవాదములు రెండింటిలోని సద్గుణములను కలిపి భారత విదేశాంగ విధానాన్ని నిర్వహించదలచాడు.

**భారత విదేశ విధానాలను ప్రభావితం చేసిన సిద్ధాంతాలు:**

ఎ) సామ్రాజ్యవాద వ్యతిరేకత

బి) జాతీయ స్వయం నిర్ణయాధికారము

సి) ఇతర దేశాల వ్యవహారాల్లో జోక్యం కల్పించుకోకుండా వుండటం

డి) దేశాల మధ్య శాంతియుత సహకారము

ఇ) అంతర్జాతీయ శాంతి

వీటిని అనుసరించడానికి భారతదేశం ఎన్నుకొన్న స్వరూపమే అలీన విధానము.

**3.3.5. ఆంతరంగిక (స్వదేశీ) పరిసరాలు:**

ఒక దేశపు విదేశీ విధానము, అంతరంగిక (లేదా స్వదేశీ) విధానముల మధ్యయున్న సంబంధము క్లిష్టమైనది. విదేశ విధానము ద్వారా ఒక దేశము జాతీయ శ్రేయస్సును సురక్షితము చేసుకోవడానికి ప్రయత్నించు లక్ష్యాలు స్వభావము అంతర్గత కారకాల ద్వారా నిర్ణయించబడును. ఈ దృక్పథంలో అంతర్గత లేదా స్వదేశీ కారకాలు ఒక దేశ విదేశాంగ విధానాన్ని నిర్ణయిస్తాయని చెప్పవచ్చు. భారతదేశ విదేశాంగ విధానము కూడా ఈ నిబంధనను మినహాయింపు పొందజాలదు.

**3.3.5.1. రాజకీయ పార్టీల విధానాలు**

భారతదేశ విదేశాంగ విధానము ఎక్కువగా కాంగ్రెస్ పార్టీ విధానాల వల్ల ప్రభావితం అయిందనవచ్చు. కాంగ్రెస్

ఆమోదించిన విదేశాంగ విధానానికి సంబంధించిన తీర్మానములు భారత విదేశాంగ విధాన అంశాలుగా పని చేశాయి. కాంగ్రెస్ పార్టీ నిర్మాణమునకు సంబంధించి అనుసరించిన మిశ్రమ విధానం భారతదేశంలోని వివిధ ప్రాంతాల గ్రూపులను ప్రజలను స్వాతంత్ర్య పోరాటంలో సమిష్టిగా పనిచేసే అవకాశాన్ని కల్పించింది. ఈ అంశం కాంగ్రెస్ పార్టీ తీవ్రవాద సిద్ధాంతాలను, అధికార కూటముల నుండి దూరంగా ఉండేటట్లు మరియు మధ్యేమార్గాన్ని అనుసరించేటట్లు చేసింది. కనుకనే భారత విదేశాంగ విధానము అధికార కూటములనుండి దూరంగా ఉండేటట్లుగా ను అన్నిదేశాలతో శాంతి, స్నేహం మరియు సహకార భావంతో ఉండేటట్లు రూపొందించబడింది. ప్రధానమంత్రి పాత్ర, విదేశాలతో భారతదేశ సంబంధాలు ఇంతవరకు విదేశీ విధానాన్ని నిర్ణయిస్తూ వుండేవి. దీని స్థానంలో ఇప్పుడు విదేశ వ్యవహారాల మంత్రి, ఆ మంత్రిత్వ శాఖలోని అధికార బృందము విదేశ వ్యవహారాలను నిర్ణయించటం జరుగుతున్నది.

**3.3.5.2. ఇంటరెస్ట్ గ్రూప్:**

భారత విదేశ విధానాన్ని నిర్ణయించడంలో ఇంటరెస్ట్ గ్రూప్ మరియు రాజకీయ పార్టీల పాత్ర కూడా ముఖ్యమైనదే. విదేశాంగ విధానంలో కొన్ని ఇంటరెస్ట్ గ్రూప్ వామపక్ష భావాలు కలవయితే మరికొన్ని మితవాద భావాలు కలవి, మరికొన్ని మద్యేవాద మార్గాన్ని అనుసరించేవి. రాజకీయ పార్టీల విషయం కూడా ఇంతే. కనుకనే భారతదేశం వామపక్ష, మితవాద కూటములు రెండింటికి సమాన దూరంలో ఉండటానికి కారణమవుతున్నది. అయినప్పటికీ అన్ని దేశాలతో స్నేహ సంబంధాలను అభివృద్ధి పరుచుకోవడానికే భారతదేశం ప్రయత్నిస్తున్నది వాస్తవంలో అన్ని రాజకీయ పార్టీ ప్రజాస్వామ్య సామ్యవాదానికి అనుకూలమైనవి అవడం వల్ల విదేశాంగ విధానంలో సందర్భాలను బట్టి తగు మార్పులు చేయబడుతూ ఒకే విధానం అనుసరించబడుతున్నది.

**3.3.5.3. జాతి నిర్మాణ డిమాండ్లు:**

దేశ విభజన మరియు మతోన్మాద పోరాటాలు, శరనార్థుల సమస్య మరియు సాంఘిక-ఆర్థిక పునర్నిర్మాణ అవసరాలు -వీటన్నింటిని సంయుక్తంగా అంతమొందించడానికి విధాన రూపకల్పన అవసరము. స్వదేశీ రాజ్యాలను భారత యూనియన్‌లో కలిపివేయడం, అందుకు అవసరమైన యంత్రాంగాన్ని అమలులోకి తేవడం, పారిశ్రామికీకరణ మరియు శాస్త్రీయ సాంకేతిక ప్రగతికి సంబంధించిన చర్యలను ప్రారంబించడం మొదలగు అవసరాలు నాయకుల మనస్సులపై ప్రతిబింబింపజేసాయి. అభివృద్ధి చెందిన అన్నిదేశాల నుండి అవసరమగు ఆర్థిక సహాయ సహకారాలను పొందడం మరియు భారత నాయకులకు జాతి నిర్మాణంపై దృష్టి సారించడానికి అవకాశములు కల్పించడం కొరకు భాగా విచారించి రూపొందించిన విధానమే “అలీన విధానము”.

**3.3.6. అంతర్జాతీయ పరిసరాలు:**

రెండవ ప్రపంచ యుద్ధానంతర పరిణామాలలో ప్రపంచ అధికార స్వరూపములలో అనేక మార్పులు ఏర్పడటం ఒకప్పటి శక్తివంతమైన ఐరోపా రాజ్యాలక్షీణత, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, సోవియట్ రష్యాలు రెండు అగ్రరాజ్యాలుగా ఎదగడం, అణ్వాయుధాల వ్యాప్తి, ప్రచ్ఛన్న యుద్ద పవనాలు వీయడం, అంతర్జాతీయ సంస్థ అభివృద్ధి మొదలగు అన్ని అంశాలు కలిసి అంతర్జాతీయ రాజకీయాలకు నూతన దృక్పథాన్ని కల్పించింది. కమ్యూనిస్టులు చైనాలో విజయాన్ని సాధించడం ఆసియా ప్రాముఖ్యతను పెంచింది. ఈ నేపధ్యంలో భారతదేశం తన విదేశాంగ విధానాన్ని వీటికనుగుణంగా రూపొందించు కోవాల్సి వచ్చినది.

**3.3.6.1. అగ్రరాజ్యాల పోటీ:**

రెండు అగ్రరాజ్యాలైన యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, సోవియట్ రష్యాల మధ్య పోటీ శిఖర స్థాయికి చేరుకున్న నేపథ్యంలో భారత విదేశాంగ విధానాన్ని రూపొందించాల్సి వచ్చింది. భద్రతా ఒప్పందాలు చేసుకోవడం ద్వారా రెండూనూ తమ స్థానాన్ని సురక్షితం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తుండెను. ప్రచ్ఛన్న యుద్ధము మరియు ప్రచ్ఛన్న యుద్ధ మైత్రులు భారత విదేశాంగ విధాన రూపకల్పనకు బయటి శక్తులుగా పని చేశాయి. అంతర్జాతీయ సంబంధాలలో భారతదేశం అలీన విధానాన్ని అనుసరించడానికి ఇదియే బాధ్యులు. అలీన విధానాన్ని అనుసరించడం వల్లనే భారతదేశం రాజ్యనిర్మాణం, ఆర్థికాభ్యున్నతి, ప్రచ్ఛన్న యుద్ధంలో కానీ, బలప్రయోగ రాజకీయాలలో గానీ చిక్కుకోకుండా అంతర్జాతీయ సంబంధాలలో పాల్గొనడం వంటి లక్ష్యాలు నెరవేరుతాయని విధాన నిర్ణయకులు ఆశించారు.

**3.3.6.2. అంతర్జాతీయ పరిసరాలలో మార్పులు:**

1987వ సంవత్సరం నుండి అంతర్జాతీయ వ్యవస్థలో వచ్చిన వేగవంతమైన చర్యలు-ఐ.ఎన్.ఎఫ్, ట్రీటీ, ప్రచ్ఛన్న యుద్ధము అంతమవడం, సోవియట్ రష్యా ముక్కలవడం, జర్మనీ ఏకత, పూర్వపు తూర్పు యురోప్ రాజ్యాలలో వచ్చిన మార్పులు, గల్ఫ్ యుద్ధము మరియు దాని ప్రభావము, పశ్చిమాసియాలో వస్తున్న మార్పులు, మారుచున్న ఐక్యరాజ్య సమితి పాత్ర, ఐక్యరాజ్య సమితిపై యునైటెడ్ స్టేట్స్ ఆధిపత్య సాధనకు ప్రయత్నాలు, ఉద్భవిస్తున్న ఆర్థిక ప్రచ్ఛన్న యుద్ధము, మూడవ ప్రపంచ దేశాలపై పెరుగుచున్న ఆర్థిక ఒత్తిడులు, జి-7 మరియు జి-5, సంధులు కుదుర్చుకోవడం ద్వారా అణు ఆధిపత్యానికి నూతన ప్రయత్నాలు, యుగోస్లోవియా విచ్ఛిన్నత, యూరోప్‌లో జాతి సంఘర్షణలు, అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా స్వతంత్ర యూరోప్‌లో జాతి సంఘర్షణలు, అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా స్వతంత్ర రాజ్యాల కామన్‌వెల్త్ సభ్యదేశాలు సర్దుబాటు చేసుకోవడంలో క్లిష్టమైన పరిస్థితి, నామ్ దేశాల మధ్య పెరుగుతున్న చైనా బలము, సంరక్షక వాణిజ్య విధానాలు మొదలగు అన్నియు భారత విదేశాంగ విధానాన్ని ప్రభావితం చేస్తున్నాయి.

**3.3.6.3. దక్షిణాసియా రాజకీయాలు:**

ఇతర దేశాలతో ప్రత్యేకంగా పొరుగు రాజ్యాలైన చైనా లాంటి వాటితో పంచశీల సిద్ధాంతాన్ని అనుసరించాలనే నిర్ణయము దక్షిణాసియా పరిసరాలతో ముడిపడి వున్నది. 1949వ సంవత్సరంలో కమ్యూనిస్ట్ చైనా, ఉద్భవము, 1954వ సంవత్సరంలో అమెరికన్ సైనిక సంధులలో చేరాలనే పాకిస్థాన్ ఆకాంక్ష మరియు నిర్ణయము, మరియు ఆసియా అగ్రరాజ్యాల జోక్యము పెరగడం-ఇవన్నీ అంతర్జాతీయ స్థాయిలో తన స్థానాన్ని పెంపొందించుకోవడం మరియు దృఢతరం చేసుకోవడం కోసం అలీన విధానం అనుసరించవలసిన తప్పని పరిస్థితి భారతదేశానికి కల్పించాయి. ప్రచ్ఛన్న యుద్ధం అంతమైపోయిన తర్వాత, తదుపరి సోవియట్ రష్యా ముక్కలవడం తర్వాత భారతదేశం దక్షిణ ఆసియాలో ఉద్భవిస్తున్న నూతన మార్పులకు అనుగుణంగా తన విదేశీ విధానాన్ని మార్పు చేసుకోవలసి వచ్చింది. అట్లే శ్రీలంకకు చెందిన తమిళుల సమస్య, నేపాల్‌లో వచ్చిన మార్పులు, బంగ్లాదేశ్‌తో సత్సంబంధాలు ఏర్పర్చుకోవడం మొదలగు సంఘటనలు పొరుగుదేశాలకు ప్రాధాన్యతను ఇచ్చేటట్లు చేశాయి.

నెహ్రూ ఎల్లప్పుడూ పొరుగు రాజ్యాలతో స్నేహ సంబంధాలు కల్గి యుండటానికే ప్రాముఖ్యతను ఇచ్చాడు. ఇతర భారతదేశ నాయకులంతా ఈ విధానాన్ని బలపరిచారు.

సిమ్లా ఒప్పందం నేపధ్యంలో శ్రీమతి ఇందిరాగాంధీ స్నేహ పూర్వక ద్వైపాక్షిక సంబంధాల విధానాన్నే కొనసాగించింది. గుజ్రాల్ సిద్ధాంతం (1996) "పెద్ద సోదరుడు (elder brother)" విధానాన్ని కొనసాగించింది. వాజ్‌పేయ్ "బస్సు దౌత్యము" పొరుగు దేశాలతో సత్సంబంధాలను నిర్వహించుకునే విధానాన్ని బలపరుస్తుంది.

### 3.3.6.4. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ

నూతన రాజ్యాలు అభివృద్ధి చెందిన దేశాలపై ఆధారపడటం, నూతన మరియు సున్నితమైన సాధనాలు మరియు పద్దతులు అంటే విదేశీ సహాయం, మరియు సాంస్కృతిక సామ్రాజ్యవాదము మొదలగు వాటి ద్వారా వలసవాదము, సామ్రాజ్యవాదము కొనసాగడం, విదేశీ వాణిజ్యంపై నియంత్రణ మరియు ప్రపంచ బ్యాంకులాంటి అంతర్జాతీయ ఆర్థిక సంస్థలపై ఆధారపడటం - ఇవన్నీ భారత విదేశీ విధాన రూపకర్తలచే ప్రమాదకరమైన మరియు హానికరమైన కారకాలుగా పరిగణింపబడినవి. ఉత్తర దక్షిణ (సంపన్న-బీద) దేశాల మధ్య ఘర్షణలను నివారించడంలో భారత విదేశాంగ విధానం ప్రధాన పాత్ర వహిస్తున్నది. మూడవ ప్రపంచ దేశాలను బలోపేతం చేసే విధంగా భారత విదేశీ విధానం రూపొందించబడింది. నవీన-వలస వాదశక్తులతో పోరాడటమే భారత విదేశీ విధాన ప్రధాన లక్ష్యము.

### 3.3.6.5. భారతదేశము-ఐక్యరాజ్యసమితి:

భారతదేశం ఐక్యరాజ్య సమితిలో ప్రారంభంనుండి ఉన్న సభ్యదేశం. దాని లక్ష్యాలు మరియు సూత్రాలపై పూర్తి విశ్వాసాన్ని కల్గియున్న దేశము. భారతదేశ లక్ష్యాలు ప్రపంచ శాంతి, అంతర్జాతీయ సహకారం, వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవడం, దురాక్రమణను పూనుకోకపోవడం, యుద్ధాన్ని తిరస్కరించడం, నిరాయుధీకరణను సమర్థించుట, అణ్వాయుధాల యెడల వ్యతిరేకత మొదలగు ఐక్యరాజ్య సమితి లక్ష్యాలు కూడా ఇవే కావడం వల్ల ఐక్యరాజ్య సమితి మరియు ఇతర అంతర్జాతీయ సంస్థల చర్యలు, కార్యక్రమాలల్లో చురుకుగా పాల్గొనడం భారత విదేశీ విధాన మౌళిక సూత్రంగా పరిగణింపబడుతుంది.

### 3.3.6.6. ప్రపంచ ప్రధాన సమస్యలు:

భారత విదేశాంగ విధానం అంతర్జాతీయ మార్పులకు అంటే స్థానిక యుద్ధాలు, తిరుగుబాట్లు, ప్రపంచ అధికార స్వరూపములో మార్పులు మొదలగు వానికి స్పందిస్తుంది. మారిన ప్రచ్ఛన్న యుద్ధానంతర పరిస్థితులకు అనుగుణంగా సర్దుబాటు చేసుకోవడానికి అంతర్జాతీయ సమాజానికి సహాయం అందివ్వడంలో భారతదేశం ద్వంద్వ విధానాన్ని అనుసరిస్తున్నది. భారతదేశం ప్రపంచ వాణిజ్య సంస్థలో చేరినప్పటికీ ఆ నూతన స్వరూప ముసుగులో ఎటువంటి విచక్షణతనైన పాటించడాన్ని వ్యతిరేకిస్తుంది. అభివృద్ధికై ప్రాంతీయ సహకారాన్ని భారతదేశం అంతర్జాతీయ సంబంధాలలో సాంఘిక-ఆర్థిక పెరుగుదలకు ప్రధానమైన మార్గముగా పరిగణిస్తుంది.

## 3.4. ముగింపు:

ఇవన్నీ భారతదేశ విదేశీ విధాన నిర్మాణంలో మౌళిక నిర్ణయాత్మకాంశములు. ప్రపంచ శాంతి కొరకు అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడం, జాతీయ శ్రేయస్సును సాధించడం మొదలగు భారత విదేశాంగ విధాన లక్ష్యాలు ఇది గమనశీలతతో కూడిన విధానము.

## 3.5. పదకోశం:

**నయావలస విధానం:** ప్రత్యక్ష వలస లేకపోయినా, సామ్రాజ్యవాద దేశాలు తమ పెట్టుబడుల్ని బడుగుదేశాలలో పెట్టి లాభాలు తరలించుకు పోవడం, విదేశీ ఋణాల పేరుతో రాజకీయ పెత్తనం సాగించడం, సాంస్కృతిక రంగంలో కూడా సామ్రాజ్యవాద సంస్కృతిని వ్యాప్తి చేయడం మొదలైన లక్షణాలతో వుంటుందీ నయా వలసవాదం.

**బస్సు దౌత్యం:** భారత ప్రధాని వాజ్‌పేయ్, పాకిస్తాన్ వరకు బస్సులో ప్రయాణం చేయడం 'బస్సు దౌత్యం' పాకిస్తాన్ సత్సంబంధాన్ని మెరుగుపరచు కోవడం.

**ట్రాన్స్ బార్డర్ ఉగ్రవాదం:** సరిహద్దుల రక్షణ సమస్య భారత సంబంధాలతో ఉద్రిక్తతకు మూలం అవుతుంది. సరిహద్దులను దాటి ఉగ్రవాదం వల్ల విదేశీ విధానం తీవ్ర ఒత్తిళ్ళకు గురైతున్నది. క్రాస్ బార్డర్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ అభిప్రాయాన్ని కూడగట్టడమే భారతదేశ భారీ లక్ష్యం.

## 3.6. నమూనా ప్రశ్నలు:

**వ్యాసరూప ప్రశ్నలు:**

1) భారతదేశ విదేశాంగ విధాన ముఖ్య సూత్రాలను వ్రాయండి?
2) భారతదేశ విదేశాంగ ఆధారంగా అలీన విధాన పాత్రను పరీక్షించండి?
3) భారతదేశ విదేశాంగ విధానమును నిర్ణయించే అంశాలు ఏవి?
4) విదేశాంగ విధాన నిశ్చయాంశంలో భౌగోళిక ప్రభావాన్ని పరీక్షించండి?
5) ఆర్థిక కారకము విదేశాంగ విధానంపై ఏ విధమైన ప్రభావాన్ని చూపుతుంది?

**సంక్షిప్త ప్రశ్నలు:**

1) విదేశీ విధానము మరియు జాతీయ శ్రేయస్సు సంబంధాన్ని చర్చించండి?
2) భారత విదేశాంగ విధాన నిర్మాణంలో భూగోళశాస్త్రం ప్రాముఖ్యతను వివరించండి?
3) భారత విదేశాంగ విధానంపై ఆర్థికాంశ ప్రాబల్యముపై వ్యాఖ్య వ్రాయండి?

## 3.7. ఆధార గ్రంథాలు:


1) Edward Me Nail Burns : World Civilisation
2) E.H. Carr : International Relations between the Two World Wars
3) Willy Brandt : World Armaments and World Hunger
4) Mahendra Kumar : International Relations
5) Rama.S. Malkote and A.N. Rao : International Relations
6) E.Pollock : The League of Nations


- డా॥ కె.వి.ఆర్. శ్రీనివాస్.

## పాఠం - 4

# భారత విదేశాంగ విధానం లక్షణాలు

### 4.0. లక్ష్యాలు:

ఈ భాగాన్ని అధ్యయనము చేసిన తరువాత విద్యార్థులుగా మీరు భారత విదేశాంగ విధానంలో

- వలసవాదం-సామ్రాజ్యవాద వ్యతిరేకత గూర్చి తెలుసుకుంటారు.
- జాతి విచక్షణా విధానానికి వ్యతిరేకత గూర్చి తెలుసుకుంటారు.
- అంతర్జాతీయ శాంతి పెంపుదల గూర్చి తెలుసుకుంటారు.

**విషయక్రమం:**


**4.1.** **పరిచయం**

**4.2.** **భారత విదేశాంగ విధాన ముఖ్య లక్షణాలు**

**4.2.1. వలస వాదం-సామ్రాజ్యవాదాలకు వ్యతిరేకత**

**4.2.2. జాతి విచక్షణా విధానానికి వ్యతిరేకత**

**4.2.3. అంతర్జాతీయ శాంతి పెంపుదల**

**4.2.4. పంచశీల**

**4.2.5. అలీన విధానం**

**4.2.6. ఐక్యరాజ్య సమితిలో విశ్వాసం**

**4.2.7. పొరుగు మరియు ఆసియా దేశాలతో ప్రత్యేక సంబంధాలు**

**4.2.8. కామన్వెల్త్ సంఘంలో సభ్యత్వం**

**4.2.9. ఐక్యరాజ్య సమితిని శక్తివంతంగా చేయడంలో సహాయపడటం**

**4.2.10. ఆయుధ పోటీ నివారణకు కృషి చేయడం**

**4.2.11. నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకు (ఎన్.ఐ.ఇ.ఓ.) సమర్థన**

**4.2.12. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటం**

**4.3.** **ముగింపు**

**4.4.** **నమూనా ప్రశ్నలు**

**4.5.** **ఆధార గ్రంథాలు**


### 4.1. పరిచయం:

ఈ రోజు ప్రపంచంలోని దేశాలన్నీ పరస్పరం ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉన్నాయి. ఈ పరస్పర ఆధారం కొన్ని సందర్భాలలో రాజ్యాల మధ్య సహకారానికీ కొన్ని సందర్భాలలో వివాధాలకు కారణమవుతుంది. రాజ్యాల ప్రయోజనాల మధ్య సారుప్యత ఉంటే అది సహకారానికీ వ్యతిరేకత వివాదాలకు కారణమవుతుంది. అందువల్ల రాజ్యాలు తమ ప్రయోజనాలను

పెంపొందించుకోవడానికి సరైన విధానాలను రూపకల్పన చేసి ఇతర రాజ్యాలతో తమ సంబంధాలను సర్దుబాట్లు చేసుకుంటారు. ఇదే ఒక దేశ విదేశాంగ విధానంలో మౌలికాంశం.

ఒక రాజ్యం తాను ఏది మంచిదని విశ్వసిస్తుందో దాన్ని అంతర్జాతీయంగా అనుసరిస్తుంది. రాజ్యాల విదేశాంగ విధానాలను అనేక అంశాలు ప్రభావితం చేస్తాయి. రాజ్య భౌగోళిక స్వరూపం, రాజకీయ చైతన్యం గల ప్రజల విలువలతో కూడిన తీర్పులు అంతర్జాతీయ పరిస్థితులు, విదేశాంగ విధానాల రూపకర్తల వ్యక్తిగత అభిప్రాయాలు లాంటి ముఖ్యాంశాలు ఒక దేశ విదేశాంగ విధానానికి మూలం. ఒక దేశానికి మరో దేశానికి ఈ కారకాల ప్రభావం ప్రాధాన్యత విదేశాంగ విధాన రూపకల్పనలు వేరు వేరుగా ఉంటాయి.

భౌగోళికంగా ఇండియా, ఆసియా ఖండంలో ముఖ్యంగా దక్షిణాసియాలో చాలా కీలక స్థానంలో ఉంది. భౌగోళికంగా సువిశాలమైన విస్తీర్ణం, అధిక జనాభా, వేల సంవత్సరాల చారిత్రిక సాంస్కృతిక వారసత్వం, భారతదేశాన్ని సహజంగానే ఒక అగ్రరాజ్యంగా స్వతంత్ర్యం వచ్చినప్పటి నుంచి మన విదేశాంగ విధాన రూప శిల్పి అయిన జవహర్ లాల్ నెహ్రూ భావించాడు.

సరిహద్దులలో ఉన్న చైనా, కొంచెం దూరంలో ఉన్న రష్యాలు భారతదేశపు పొరుగున ఉన్న అగ్రరాజ్యాలుగా నెహ్రూ గుర్తించాడు. ఉత్తరాన హిమాలయ పర్వతాలు, తూర్పున బంగాళఖాతం, దక్షిణాన హిందూమహాసముద్రం, పశ్చిమాన అరేబియా సముద్రం మన దేశపు సహజ సరిహద్దులు. వేలాది మైళ్ళ సముద్ర తీరం నౌకా వాణిజ్య మార్గాలు సముద్ర సంపదలను రక్షించుకోవలసిన బాధ్యత మనదే. అలాగే వేలాది మైళ్లు విస్తరించిన పశ్చిమ, ఉత్తర, తూర్పు సరిహద్దులను పరిరక్షించుకుంటూ దేశ సమగ్రతను కాపాడుకోవలసిన బాధ్యత మనది. అందుకు సరయిన విధానాలను, విదేశాంగ విధానాన్ని పొరుగుదేశాలతో సంబంధాలను పెంపొందించుకోవాలి. ఈ మౌళికమైన అంశాలు మన విదేశాంగ విధాన రూపకల్పనలో మౌలికమైన అంశం.

ఆగష్టు 1947వ తేదీన మన దేశానికి స్వాతంత్ర్యం లభించింది. అప్పటికే ప్రపంచం అమెరికా కూటమి, రష్యా కూటములుగా చీలిపోయి, సైద్ధాంతికంగా రాజీ లేని ప్రచ్ఛన్న యుద్ధ తీవ్రత ప్రపంచాన్ని ప్రభావితం చేస్తుంది. అగ్రరాజ్యాల కూట రాజకీయాలు సైనిక ఒప్పందాలు, విదేశీ సైనిక స్థావరాలు, రక్షణ ఒప్పందాలు మూడో ప్రపంచ యుద్ధ భయాన్ని రాజ్యాల మధ్య కలిగించింది. ఈ నేపథ్యంలో స్వాతంత్ర్యం సాధించుకున్న మన దేశం వందల సంవత్సరాల వలసపాలన నుంచి విముక్తి లభించి స్వేచ్ఛా వాయువులను పీల్చుకుంటుంది. ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కాపాడుకోవడం, ప్రజల సాంఘిక, రాజకీయ, ఆర్థికాభివృద్ధి, తక్షణ కర్తవ్యం. ముఖ్యంగా ఆర్థికాభివృద్ధికి అగ్రరాజ్యాల రెండింటి నుంచి మనకు సహాయం కావాలి. కూటమిలో చేరినా మరో కూటమికి మనం శత్రువులమవుతాము. పైగా సహాయ సహకారాలు లభించవు. ఇందులో నుంచి పుట్టిన భారత విదేశాంగ విధాన మౌలిక అంశమే అలీన విధానం, పైగా జవహర్‌లాల్ నెహ్రూ, వి.కె. కృష్ణమీనన్, సర్దార్ పణిక్కర్ లాంటి రాజనీతిజ్ఞులు భారత విదేశాంగ విధాన రూపకల్పనలో అత్యంత కీలకపాత్ర వహించారు. ముఖ్యంగా జవహర్‌లాల్ నెహ్రూ అలీనోద్యమ రూపశిల్పిగా రాజ్యాల మధ్య శాంతియుత సహజీవనానికి "పంచశీల" సిద్ధాంత రూపకర్తగా, అఫ్రో-ఆసియా దేశాల జాతివిముక్తి పోరాటాలకు మద్దతునిస్తూ వలసవాద విముక్తికి, సామ్రాజ్యవాద వ్యతిరేక శాంతియుత పోరాటాలకు పూర్తి మద్దతును ప్రకటించి ఆచరణలో అదే భారత విదేశాంగ విధానంగా తీర్చిదిద్దాడు.

భారతదేశ సుదీర్ఘ చరిత్రలో మన దేశం ఎప్పుడూ దురాక్రమణ దారుడు కాదు. పైగా ప్రపంచ శాంతి-సత్యం-అహింస శాంతి విజయాలలో విశ్వాసం ఉంచి జాతి పరమత సహనం, సహజీవనం బహుళత్వపు విలువలు మన చారిత్రక

వారసత్వం. గౌతమ బుద్ధుడు, మహావీరుడు, గాంధీజీల అహింసా సిద్ధాంతాలు సహజీవనం, అశోకుని శాంతి విజయాలు, అక్బర్ ప్రవచించిన పరమ సహనం, కౌటిల్యుని వాస్తవికవాదం మన చారిత్రక వారసత్వంగా మన విదేశాంగ విధానాన్ని ప్రభావితం చేసిన విలువలతో కూడిన మౌలికాంశాలు.

అలాగే భారతదేశం 1857 ప్రథమ భారత స్వాతంత్ర్యం పోరాటం నుంచి 1905 వందేమాతరం ఉద్యమంలో విదేశీ బహిష్కరణ, 1920 సహాయ నిరాకరణ ఉద్యమం, 1930 దండి శాసనోల్లంఘన ఉద్యమాలు సామ్రాజ్యవాద, వలస వాద వ్యతిరేక ప్రజా ఉద్యమాలు. ప్రజలు ఉద్యమాలుగా ప్రదర్శించిన ఈ విలువలతో కూడిన విధానాలే మన విదేశాంగ విధానంలో సామ్రాజ్యవాద వలస వాద వ్యతిరేక విధానాల రూపకల్పనకు కారణమయ్యింది.

ఏ దేశ విదేశాంగ విధానానికైనా మూలం ఆ దేశం ఏర్పరుచుకునే విలువలు. వాటిని పెంపొందించుకోవడం స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, న్యాయం, గౌరవం, శాంతి, శక్తి అధికారం – ఆర్థికాభివృద్ధి మొదలయిన విలువలు సాధారణంగా ఏ దేశ విదేశాంగ విధానానికైనా మూలం. కొన్ని సందర్భాలలో ఈ విలువల విషయంలో జాతి ప్రయోజనాల దృష్ట్యా, రాజనీతిజ్ఞులు రాజీపడటం సహజమే! కాని ప్రపంచ వ్యవహారాలపై వీరి దృష్టి చాలా వరకు ఈ విలువల ప్రాతిపదికన ఉంటుంది. ఒక దేశ చారిత్రక అనుభవాలు సమకాలీన అంతర్జాతీయ పరిస్థితులు ఆదేశ విదేశాంగ విధానాన్ని నిర్ణయిస్తాయి.

## 4.2. భారత విదేశాంగ విధాన ముఖ్య లక్షణాలు:

4.2.1. వలస వాదం – సామ్రాజ్యవాదాలకు వ్యతిరేకత

4.2.2. జాతి విచక్షణా విధానానికి వ్యతిరేకత

4.2.3. అంతర్జాతీయ శాంతి పెంపుదల

4.2.4. పంచశీల

4.2.5. అలీన విధానం

4.2.6. ఐక్యరాజ్య సమితిలో విశ్వాసం

### 4.2.1. వలసవాదం – సామ్రాజ్య వాదానికి వ్యతిరేకత:

మరో జాతి ప్రజలను–భూభాగాలను నియంత్రించడానికి సామ్రాజ్యవాద దేశం అనుసరించే విధానాలు–పద్ధతులు వలసవాదంగా మనం సాధారణంగా భావిస్తాము. ఇటీవల కాలంలో వలసవాదం సామ్రాజ్యవాదం ఒకదానికొకటి పర్యాయ పదంగా ఉపయోగిస్తున్నాము. రెండవ ప్రపంచ యుద్ధానంతరం తలెత్తిన జాతీయవాదంతో వలస రాజ్యాల విముక్తి సామ్రాజ్యవాదం అర్థాన్ని మార్చివేసింది. ఒక జాతి మరో జాతిని ఏ రూపంలో దోచుకుంటున్న లేదా తమ విధానాలను మరొక దేశంపై బలవంతంగా రుద్దినా అలాంటి విధానాన్ని ఇప్పుడు మనం సామ్రాజ్య వాదంగా పిలుస్తున్నాము.

వలసవాద–సామ్రాజ్యవాద శక్తుల దోపిడి, విధానాలు మన దేశానికి తెలుసు. మొదటి, రెండో ప్రపంచ యుద్ధాలలో బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికాలు, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛా స్వాతంత్ర్యాల పరిరక్షణ, జాతుల స్వయం నిర్ణయాధికార పిలుపుల వెనక ఉన్న సామ్రాజ్యవాద వలస రాజ్యాల మోసపూరిత వాగ్దానాల చేదు అనుభవాలు భారతదేశం చవిచూసింది. ఫాసిస్టు, నాజిశక్తుల పేట్రేగిన సామ్రాజ్యవాదానికీ, వలసవాదానికి పరాకాష్టగా భారతదేశం గుర్తించింది. అందువల్ల 1947వ సంవత్సరం తరవాత మనదేశం అంతర్జాతీయ వేదికపై సామ్రాజ్యవాద వలసవాద వ్యతిరేక విధానాలను అనుసరించింది.

**4.2.2. జాతి విచక్షణా విధానానికి వ్యతిరేకత:**

ఆఫ్రో-ఆసియా దేశాలలో ఐరోపా వలసవాద రాజ్యాల జాతి విచక్షణా విధానాలు జాత్యాహంకార ధోరణులు మనకు అనభవమే! దక్షిణాఫ్రికాలో నల్ల వారి పట్ల, భారతీయుల పట్ల, గాంధీ పట్ల శ్వేతజాతి ప్రదర్శించిన జాతి విచక్షణా విధానాలు మన దేశంలో ఇల్బర్ట్ బిల్లుపై ఐరోపా వాసుల నిరసన ప్రదర్శనలు వారి జాతి అహంకారాన్ని, జాతి విచక్షణను తెలియజేస్తుంది. శ్వేత జాతికి ప్రత్యేక స్కూళ్లు, కాలేజీలు, మైదానాలు, క్రీడా స్థలాలు, పార్కులు రైళ్ళలో ప్రత్యేక భోగిలు వారి జాత్యాంహకారాన్ని మనం వలస పాలనలో చవిచూసాము. వేల సంవత్సరాల చరిత్ర, సంస్కృతికి వారసులయిన ఆసియా వాసులు ముఖ్యంగా భారతీయులు పాశ్చత్య దేశాల జాత్యాహంకారానికి వ్యతిరేకంగా పోరాడటం మన స్వాతంత్ర్య పోరాటంలో భాగమే! అందువల్లనే స్వాతంత్ర్యం లభించిన వెంటనే మన విదేశాంగ విధానంలో "జాతి విచక్షణ వ్యతిరేకత" ఒక భాగమయింది. ప్రపంచ వేదికలపై ఐక్యరాజ్య సమితిలో భారతదేశం దక్షిణాఫ్రికా, కాంగో రోడిషియాలలో అనుసరిస్తున్న జాతి విచక్షణా విధానానికి వ్యతిరేకంగా శాంతి పోరాటాలను ముందు నుంచి నడిపింది.

**4.2.3. అంతర్జాతీయ శాంతి పెంపుదల:**

సంప్రదాయ ఆయుధ పోటీ, సైనిక కూటాలలో అగ్రరాజ్యాల ప్రచ్ఛన్న యుద్ధంలో మనం భాగస్వాములకారాదని భారతదేశం తీర్మానించింది. సాధించుకున్న రాజకీయ స్వాతంత్ర్యం ప్రజలు ఆర్థిక స్వాతంత్ర్యం అనుభవించకపోతే నిష్ఫలమవుతుందని మన నాయకులకు తెలుసు. కాబట్టి పరిమిత వనరులు ఆర్థిక ప్రగతికి వెచ్చించాలని ఆయుధ పోటీ ఈ లక్ష్యాల నుంచి మనలను దూరం చేస్తుందని భారతదేశం గ్రహించింది. అట్లాగే అణ్వాయుధాలు. అణ్వాయుధ పోటీ ప్రపంచంలో వింత ధోరణి విషాద ఫలితాలను ఇస్తుందో మనదేశం గ్రహించి అణ్వస్త్ర రహిత ప్రపంచం ఉండాలనీ, అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు ఉపయోగించాలని అంతర్జాతీయ అణుశక్తి సంస్థను ఈ లక్ష్య సాధనకు ఏర్పాటు చేయడంలో భారతదేశం ప్రముఖ పాత్ర వహించింది. అణ్వస్త్ర రహిత ప్రపంచంలో మాత్రమే చిన్న దేశాల సార్వభౌమత్వానికి రక్షణ ఉంటుందని, శాంతి కాపాడబడుతుందని భారతదేశం భావించి అణ్వాస్త్రాల విషయంలో అగ్రరాజ్యాల పరిమిత స్వామ్యాన్ని వ్యతిరేకించడం జరిగింది.

**4.2.4. పంచశీల:**

పంచశీల సూత్రాలు భారతదేశ విదేశాంగ విధాన రూపకల్పనలో ఆచరణలో చాలా కీలకమైనవి. దీనిని జవహర్‌లాల్ నెహ్రూ, చైనా ప్రధాని చౌ-ఎన్-లైలు రూపొందించారు. వాస్తవానికి పంచశీల సూత్రాలను ఇండియా, చైనాలు 1954వ సంవత్సరంలో టిబెట్‌పై కుదర్చుకున్న ఒప్పందంలో భాగం. ఈ పంచశీల సూత్రాల ప్రాతిపదికన రాజ్యాలు తమ విదేశాంగ విధానాలను రూపొందించుకుని ఆచరించాలని ఇండియా, చైనాలు ప్రతిపాధించాయి. పైగా ప్రపంచంలో ఇతర దేశాలు కూడా ఈ పంచశీల సూత్రాలను ఆచరిస్తే ప్రపంచ శాంతి భద్రతలు పరిరక్షింపబడతాయని భావించారు.

**పంచశీల సిద్ధాంతాలు:**

1. సభ్య రాజ్యాల భౌగోళిక సమగ్రత-సార్వభౌమత్వాలను పరస్పరం గౌరవించుకోవాలి.
2. ఒక రాజ్యం మరొక రాజ్యంపై దురాక్రమణ జరపరాదు
3. ఒక రాజ్య అంతరంగిక వ్యవహారాలలో మరొక రాజ్యం జోక్యం చేసుకోరాదు.
4. రాజ్యాల మధ్య సమానత్వం - పరస్పర లాభం
5. శాంతియుత సహజీవనం

ఈ పై అయిదు పంచశీల సిద్ధాంతాలు భారత విదేశాంగ విధాన రూపకల్పనలో మౌలికాంశంమయింది.

**4.2.5. అలీన విధానం:**

భారత విదేశాంగ విధానంలో అలీన విధానం చాలా కీలకమైన అంశం. 1947వ సంవత్సరంలో మనకు స్వాతంత్ర్యం లభించిన నాటికీ అగ్రరాజ్యాలు రెండు కూటములుగా చీలిపోయాయి. భయంకరమైన ఆయుధ పోటీని ప్రారంభించాయి. రెండు ప్రపంచ యుద్ధాల నుంచి ఎలాంటి గుణపాఠాలు నేర్వక భయంకరమైన అణ్వాయుధ క్షిపణి సైనిక సంపత్తి పెంపొందించుకొనే పోటీలో అగ్రరాజ్యాలు పోటీ పడసాగాయి. ప్రపంచ రాజ్యాలన్నీ ఏదో ఒక కూటమిలో సభ్యులుగా చేరాలని ఆశించాయి. ఈ నేపథ్యంలో కొత్తగా స్వాతంత్ర్యం సాధించుకున్న భారతదేశం లాంటి రాజ్యాలు తమ స్వాతంత్ర్యాన్ని సంరక్షించుకోవడం ప్రధాన బాధ్యత. తమ ప్రజల సాంఘిక, ఆర్థికాభివృద్ధి తక్షణ కర్తవ్యం. ఈ లక్ష్యాల సాధనకు నూతనంగా స్వాతంత్ర్యం సంపాదించిన రాజ్యాలకు శాంతి సహకారం సహజీవనం అవసరం. ఆర్థికాభివృద్ధికి సహాయం అన్ని దేశాల నుంచి కావాలి. ఏదో ఒక కూటమిలో సభ్యులైతే ఆర్థిక సహాయం లభించదు. ఉద్రిక్త వాతావరణం పరస్పర అనుమానాలు, ఆయుధ పోటీలో ఈ పేద దేశాలు తమ స్వాతంత్ర్యాన్ని నిలుపుకోలేవు. అందువల్ల జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలో అలీన విధానానికి రూపకల్పన జరిగింది. అది భారత విదేశాంగ మౌలిక స్వరూపం అయింది.

**అలీన విదేశాంగ విధానం ద్వారా మన విదేశాంగ విధాన లక్ష్యాలు:**

1. జాతి విముక్తి పోరాటాలు-వలస-సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు మద్దతు ఇవ్వడం.
2. అగ్రరాజ్యాల కూట రాజకీయాలలో అలీనత
3. శాంతియుత సహజీవనం
4. అగ్రరాజ్యాల కూట రాజకీయాలకు మద్దతుగా సైనిక ఒడంబడికలు, సైనిక స్థావరాలు ఏర్పాటుకు వ్యతిరేకత
5. న్యాయబద్ధమైన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ రూపకల్పన
6. జాతి విచక్షణా విధానం నిర్మూలన
7. మానవ హక్కుల పెంపుదల
8. యుద్ధ కారణాలు - తొలగింపు
9. అణుశక్తి - శాంతియుత ప్రయోజనాలకు ఉపయోగించడం
10. నిరాయుధీకరణ లేదా ఆయుధ నియంత్రణ
11. ఐక్యరాజ్య సమితిని బలపరచడం

**4.2.6. ఐక్యరాజ్య సమితిలో విశ్వాసం:**

భారత విదేశాంగ విధానంలో ఐక్యరాజ్య సమితి దాని లక్ష్యాలు పనితీరుపై పూర్తి విశ్వాసం ప్రకటించింది. పైగా ఐక్యరాజ్య సమితిని బలపేతం చేయడానికీ ప్రజాస్వామికీకరణను చేయడానికి భారతదేశం విశేషమైన కృషిచేస్తుంది. కొరియా, కాంగో, వియత్నాం, పాలస్తీనా, లెబనాన్, ఇథోపియా, సోమాలియా సంక్షోభాలలో ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేసిన శాంతి సైన్యాల ఏర్పాటులో భారతదేశం కీలక పాత్రను వహించింది. మానవ హక్కుల పరిరక్షణలో జాత్యాహంకార వ్యతిరేక

తీర్మానాలలో ఆయుధ నియంత్రణ చర్యలలో నార్త్, సౌత్ చర్చలలో క్యోటో పర్యావరణ ఒప్పందాలు, ఆన్క్టాడ్ ఉరుగ్వే రౌండ్ చర్చలు, ప్రపంచ వాణిజ్య వేదిక ఏర్పాటు, దోహరౌండ్ చర్చలు రియోడిజనరిలో జరిగిన ధరిత్రి సదస్సు అంతర్జాతీయ శాంతి సైన్యాల ఏర్పాటులో ఇంకా మరెన్నో ఐక్యరాజ్యసమితి తీర్మానాలు, విధానాలు కార్యక్రమాలలో భారతదేశం సంపూర్ణ సహకారాన్ని అందించింది. ప్రపంచ మౌలిక సమస్యలైన వలసవాదం నుంచి జాతుల విముక్తి జాత్యాంహకరం, పేదరికం, ఆకలి రోగాల నిర్మూలన, అభివృద్ధి, శాంతి యుద్ధరహిత ప్రపంచం, శాంతియుత సహజీవనం, ఆయుధాలపై నియంత్రణ, రాజ్యాల మధ్య సహాయ సహకారాలు, ఐక్యరాజ్య సమితి ద్వారానే సాధ్యమని భారతదేశం విశ్వసించి దాని కార్యకలాపాలకు పూర్తి మద్ధతునిస్తుంది. ఐక్యరాజ్యసమితి విలువలను ముందుకు తీసుకువెళ్లె విధానాల రూపకల్పన మన విదేశాంగ విధానంలో భాగం.

### 4.2.7. పొరుగు మరియు ఆసియా దేశాలతో ప్రత్యేక సంబంధాలు:

ప్రపంచ దేశాలన్నింటితో స్నేహసంబంధాలు కలిగి ఉండాలన్నదే భారత విధానం అయినప్పటికీ ఆసియా దేశాలకు ముఖ్యంగా పొరుగు దేశాలకు భారత విదేశాంగ విధానంలో ప్రముఖ స్థానం ఉంటుంది. 40వ దశాబ్దం మరియు 50వ దశాబ్దంలో ఆసియా దేశాల మధ్య ఐక్యతనుద్దేశించి అనేక సమావేశాలను ఏర్పాటు చేసింది. ఈ సమావేశాల ఉద్దేశ్యం అగ్రరాజ్యాల మాదిరిగా ఒక కూటమిగా ఏర్పడటం కాదు. SAARC లాంటి సంస్థల ఏర్పాటు చేయడమే. జనాతా ప్రభుత్వం అవలంభించిన లాభదాయక ద్వైపాక్షిక విధానం మరియు గుజ్రాల్ డాక్ట్రిన్ మొదలగునవి ఈ ఉద్దేశ్యంతో రూపొందించబడినవే. (ఈ ప్రయత్నాలకు పొరుగు దేశాలు సానుకూలంగా స్పందించక పోవడమే కాకుండా భారతదేశం ఈ ప్రాంతంలో పెద్దన్న పాత్రను వహిస్తున్నదన్న ఆరోపణలు చేస్తున్నాయి).

### 4.2.8. కామన్వెల్త్ సంఘంలో సభ్యత్వం:

లౌకిక రాజ్యంగా ప్రకటించుకున్న భారతదేశం బ్రిటీష్ రాణి అధ్యక్షతన గల కామన్వెల్త్ సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని నిర్ణయించుకుంది. ఈ సభ్యత్వం భారతదేశ ఆర్థికాభివృద్ధి మరియు ఇతర రకాలుగా సహాయకారిగా ఉంటుందని భావించింది.

### 4.2.9. ఐక్యరాజ్య సమితిని శక్తివంతంగా చేయడంలో సహాయపడటం:

1945వ సంవత్సరంలో ఏర్పడిన ఐక్యరాజ్య సమితి ఒరిజినల్ సభ్య దేశాలలో భారతదేశం ఒకటి. ఐక్యరాజ్య సమితి సిద్ధాంతాలు, సూత్రాల పట్ల భారతదేశం పూర్తి గౌరవాన్ని ప్రకటించింది. ప్రపంచంలో శాంతి పరిరక్షణకు ఐక్యరాజ్యసమితి చేసిన కృషిలో భారతదేశం చురుకుగా పాల్గొంది. కొరియా, వియత్నాం, కాంబోడియా, లెబనాన్, వెస్ట్ఆసియా సంక్షోభాలను ఎదుర్కోవడంలో మరియు యు.ఎన్. శాంతిపరిరక్షక కార్యక్రమాలన్నింటిలో భారత్ తనవంతు పాత్ర నిర్వహించింది. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులను ఎదుర్కోడానికి ఐక్యరాజ్యసమితిని మరింత బలోపేతం, ప్రజాస్వామ్య సంస్థగా మార్చడంతో పాటుగా 15మంది సభ్యులతో కూడిన ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిని విస్తరించి భారత్కు శాశ్వత సభ్యత్వం కల్పించాలని డిమాండ్ చేస్తున్నది.

### 4.2.10. ఆయుధ పోటీ నివారణకు కృషి చేయడం:

న్యూక్లియర్ మరియు సాంప్రదాయ ఆయుధాల నిరాయుధీకరణ కొరకు మొదటి నుండి భారతదేశం కృషి చేసింది. ఆయుధ నియంత్రణ కొరకు మిగతా దేశాలతో కలసి అనేక ప్రయత్నాలు చేసింది. వివక్షతతో కూడిన, అగ్రరాజ్యాల ఏకస్వామ్యానికి

అవకాశం కల్పిస్తున్న ఎన్.పి.టి. సి.టి.బి.టి.లపై భారతదేశం సంతకం చేయలేదు. ఈ ఒప్పందాలు నిర్ణీత కాలంలో ప్రపంచం అణ్వస్త్ర రహితంగా మారుతుందని హామీ ఇవ్వడం లేదని భారతదేశ వాదన.

**4.2.11. నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకు (ఎన్.ఐ.ఇ.ఓ.) సమర్థన:**

సమానత్వం, న్యాయం మరియు పరస్పర సహకారం ఆధారంగా ఏర్పడే నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఉండాలన్నది భారతదేశ డిమాండ్. ప్రస్తుత అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ (ఎ) జాతీయవాదం మరియు అనైతిక విధానాలతో కూడి వుంది (బి) సంపన్న దేశాల ప్రయోజనాలు కాపాడే విధంగా వుంది (సి) నిర్బంధాలు లేని ఉదార వాణిజ్యాన్ని కోరుతుంది (డి) వాణిజ్యం అభివృద్ధి చెందిన దేశాల ప్రయోజనాలకు అనుగుణంగా మలచబడి వుంటుంది (ఇ) బహుళజాతి సంస్థల కార్యకలాపాలు అధికంగా వుంటాయి. కనుక ఈ విధానం మారి పేద దేశాలకు కూడా భాగస్వామ్యం, మనుగడ సాధించే అవకాశం కల్పించే నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఏర్పడాలని భారత్ కోరుకుంటుంది. ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 6 మరియు 7వ ప్రత్యేక సమావేశాలలో మరియు UNCTAD, G77 మరియు G15 సమావేశాలలో భారతదేశం NIEO కొరకు ప్రయత్నం చేసింది.

**4.2.12. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటం:**

1980 సంవత్సరం ఆరంభం నుండి భారతదేశం సరిహద్దు ప్రేరిత ఉగ్రవాదానికి గురవుతూ కొన్ని వేలమంది పౌరులు మరియు సైనికులను కోల్పోయింది. మొదట్లో పంజాబ్, కాశ్మీర్, ఈశాన్య రాష్ట్రాలకే పరిమితం అయిన ఉగ్రవాదం చేసుకోవడానికి ప్రస్తుతం దాదాపుగా దేశం మొత్తం వ్యాపించింది. మొదట్లో భారతదేశం ఎదుర్కొంటున్న ఉగ్రవాదాన్ని అర్థం నిరాకరించిన మిగతా ప్రపంచం అమెరికాపై ఉగ్రవాద దాడితో క్రమంగా భారతదేశ అభిప్రాయంతో ఏకీభవించడం ఆరంభించాయి. పాకిస్తాన్‌లోని ఇటీవలి పరిణామాలు, ఆఫ్ఘనిస్తాన్ నుండి తాలిబన్లను నిర్మూలించలేక పోవడం మొదలగు పరిణామాలు భారతదేశాన్నే కాకుండా మిగతా ప్రపంచాన్ని ఆలోచింపజేస్తున్నాయి.

**మొత్తానికి విదేశాంగ విధానం ద్వారా భారతదేశం సాధించదలచుకున్న లక్ష్యాలను ఈ విధంగా వివరించవచ్చు.**

- భౌగోళిక సమగ్రతను కాపాడుకోవడం.
- పొరుగు దేశాలతో స్నేహసంబంధాలను ఏర్పరచుకుని మధ్యఆసియా నుండి ఆయిల్‌ను పొందటం
- ప్రపంచంలో వివిధ దేశాలలో నివసిస్తున్న భారత పౌరుల ప్రయోజనాలను కాపాడటం.
- సమస్యల రహితంగా విదేశీ వాణిజ్యాన్ని కొనసాగించడం.
- భారతదేశ ఆర్థికాభివృద్ధికి అవసరం అయిన ఆర్థిక సహాయం, పెట్టుబడులను అత్యధికంగా పొందటం.
- భారత రక్షణ సామర్థ్యాన్ని పెంచుకోవడం (భూభాగం, వాయు, సముద్ర సార్వభౌమాధికార రక్షణ).
- అంతర్జాతీయ శక్తి రాజకీయాల పట్ల తటస్థంగా ఉండటం.

ఒక దేశ విదేశాంగ విధాన నిర్వహణలో ఏ దేశానికైనా శాశ్వత మిత్రులు కాని శాశ్వత శత్రువులు కాని ఉండరు. కేవలం శాశ్వత ప్రయోజనాలు మాత్రమే ఉంటాయి. చైతన్యవంతమైన స్వీయ ప్రయోజనాల పరిరక్షణ విదేశాంగ విధాన లక్ష్యాలు.

భారతదేశం ప్రపంచ రాజకీయాలలో ఒక గొప్ప నైతిక శక్తిగా మూడవ ప్రపంచ దేశాల ప్రయోజనాల పరిరక్షకునిగా వక్తగా, వలసవాద, సామ్రాజ్యవాద విముక్తి పోరాటాలకు మద్దతునిస్తూ అలీన విధానం, పంచశీల ప్రాతిపదికన-శాంతి-సహజీవనం లక్ష్యాలుగా మన విదేశాంగ విధానాన్ని తీర్చిదిద్దారు. 1971వ సంవత్సరం బంగ్లాదేశ్ విముక్తి పోరాటం తరవాత భారతదేశం ప్రాంతీయ శక్తిగా దక్షిణాసియాలో తలెత్తింది. 1974వ సంవత్సరంలో అణుపాటవ పరీక్ష ద్వారా అణ్వస్త్ర దేశాల విచక్షణా విధానాన్ని, గుత్తాధిపత్యాన్ని బద్దలు చేసింది. 1975వ సంవత్సరంలో రోహిణి ఉపగ్రహాన్ని అంతరిక్షంలో ప్రవేశపెట్టి అవసరమైతే మధ్యంతర ఖండాంతర క్షిపణులను తయారు చేసుకొని ప్రయోగించగలిగిన సత్తా తనకు ఉందని ప్రపంచానికి చాటింది. అంతర్జాతీయ వేదికలపై వర్తక వాణిజ్యంలో సమతుల్యానికి మూడవ ప్రపంచ దేశాల ప్రయోజనాల కోసం పోరాటం జరుపుతుంది. ప్రపంచ వాణిజ్య సంస్థ ఏర్పాటుతో ఈ భారం భారతదేశంపై ఇంకా ఎక్కువగా పడింది. 1971వ సంవత్సరంలో సోవియట్ రష్యాతో చేసుకున్న శాంతి స్నేహ సహకార ఒప్పందం ద్వారా భారతదేశం కీలకమైన అంతర్జాతీయ మద్ధతును సోవియట్ యూనియన్ ద్వారా పొందినా, 1991వ సంవత్సరంలో సోవియట్ పతనంతో భారతదేశం తన విదేశాంగ విధానంలో మౌలిక మార్పులకు శ్రీకారం చుట్టింది.

1991వ సంవత్సరంలో వచ్చిన విదేశీ వాణిజ్య చెల్లింపుల సంక్షోభం మన దేశ ఆర్థిక పారిశ్రామిక విధానాలలోను ద్రవ్య కోశ విధానాలలోను తీవ్ర మార్పులు వచ్చాయి. ప్రభుత్వ రంగ సంస్థల స్థాపన విస్తరణల కంటే ప్రైవేటీకరణకు, సరళీకృత ఆర్థిక విధానాలకు భారత రాజకీయ దౌత్యంలో ఆర్థిక వాణిజ్య దౌత్యానికి అత్యంత ప్రాముఖ్యత, ప్రాధాన్యత సంతరించుకుంది.

1995వ సంవత్సరం నుంచి భారతదేశంలో వచ్చిన కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ ఎగుమతులు, భారత సాఫ్ట్‌వేర్ నిపుణులు ప్రపంచామంతా వ్యాప్తి చెందడం ఒక్కసారిగా ఒక్క నిశబ్ద విప్లవానికి తెరతీసినట్లయింది.

భారతదేశాన్ని పాశ్చత్య దేశాలు విజ్ఞాన సమాజంగా గుర్తించింది. తమ దేశాలలోని వైజ్ఞానిక సమస్యల పరిష్కారానికి ప్రపంచం భారతదేశం వైపు చూస్తున్నాయి. మన స్థూల జాతీయోత్పత్తిలో వార్షిక పెరుగుదల 9% గత పది సంవత్సరాల నుంచి రికార్డు చేయబడింది. ఎగుమతులు గణనీయంగా పెరిగాయి. విదేశీమారక నిల్వలు $ 260 బిలియన్లకు చేరాయి. సైనికంగా, ఆర్థికంగా, రాజకీయంగా భారతదేశం ఒక స్థిరమైన శక్తి అని అగ్రరాజ్యమని, 21 శతాబ్దపు అగ్రరాజ్యాలుగా చైనా-ఇండియాలు అమెరికా సరసన నిలుస్తాయని ప్రపంచ రాజనీతిజ్ఞులు భారతదేశ దాని భవిష్యత్‌ను అంచనావేసి భద్రతా మండలిలో భారతదేశానికి శాశ్వత సభ్య దేశంగా చేర్చాలని వాదిస్తున్నాయి.

మారుతున్న ప్రపంచ నేపథ్యంలో భారతదేశం కూడా ప్రపంచ రాజకీయాలలో ప్రముఖ పాత్రను పోషించడానికి సమాయత్తమవుతుంది.

సరిహద్దు దాయాది దేశమైన పాకిస్తాన్‌తో కాశ్మీర్ సమస్య మిగతా సమస్యల పరిష్కారానికి దౌత్యపరమైన రాజకీయ చర్చలు విస్తృతంగా శిఖరాగ్ర స్థాయిలో జరుపుతుంది. రోడ్డు, రైలు మార్గాలను తిరిగి ప్రారంభించారు. వాణిజ్యం, స్వేచ్ఛా వాణిజ్యానికి, అగ్ర ప్రాధాన్యతను ఇస్తుంది. శ్రీలంకలో ఎల్.టి.టి.ఇ. ఉగ్రవాదాన్ని తమిళుల ఈలం సమస్య పరిష్కారానికి కృషి చేస్తుంది. నేపాల్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వ స్థాపనలో రాజరికం అధికార పరిత్యాగంలో ఇటీవల కీలక పాత్ర వహిస్తుంది. భారతదేశ ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి “LOOK EAST” విధానాన్ని రూపొందించుకొని ఏసియన్ రాజ్యాలయిన బర్మా,

థాయిలాండ్, సింగపూర్, మలేషియా, ఇండోనేషియా. ఫిలిప్పైన్స్, వియత్నాం, లావోస్, కంపూచియాలతో వాణిజ్య సంబంధాలు విస్తృతంగా పెంచుకుంది.

ఉత్తర సరిహద్దులో చైనాతో 1959వ సంవత్సరం నుంచి ఉన్న సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకోవడానికి అన్ని చర్యలు చేపట్టింది. సరిహద్దు సమస్య పరిష్కారానికి ముందు చైనా, భారతదేశాలు వర్తక వాణిజ్యంలో ఇతోధికంగా సహాయం చేసుకొంటున్నాయి. సిక్కింలోని నాదులా కనుమ గుండా చైనాలు వాణిజ్యానికి భూమార్గాన్ని ఇటీవల ప్రారంభించారు. ప్రపంచ రాజకీయాలలో అమెరికా ఆధిపత్యాన్ని సమతౌల్యం చేయడానికి నిరోధించడానికి బీజింగ్, ఢిల్లీ, మాస్కోలు ఒక అవగాహనతో క్రియాశీలంగా వ్యవహరిస్తున్నాయి.

అమెరికా, ఇండియాలు రెండు గొప్ప ప్రజాస్వామ్య దేశాలయినప్పటికీ అమెరికన్ ఉదారవారంలో జవహర్‌లాల్ నెహ్రూకు విశ్వాసమున్నప్పటికీ భారత స్వాతంత్ర్య పోరాట చివరి దశలో అమెరికా మనకు మద్దతు ఇచ్చినప్పటికీ అమెరికా-ఇండియాల పరస్పరం నమ్మకమైన మిత్రదేశాలుగా ఇటీవల కాలం వరకు కాలేకపోయాయి. దీనికి కారణం అగ్రరాజ్యంగా అమెరికా కూటమిలో భారతదేశం సభ్య రాజ్యం కాలేదు. పైగా నూతనంగా స్వాతంత్ర్యం సంపాదించుకున్న ఆఫ్రో - ఆసియా రాజ్యాలకు మార్గదర్శిగా అలీనోద్యమానికి సారధ్యం వహించడం అమెరికా ప్రయోజనాలకు సహజంగానే భారతదేశం వ్యతిరేకిగా భావించింది. పైగా వలసవాదం, సామ్రాజ్యవాదం నయా వలసవాదాలకు, గుత్తాధిపత్యానికి భారత్ వ్యతిరేకి, పైగా అలీనోద్యమం, భారతదేశం సోవియట్ రష్యా వైపు చాలా అంతర్జాతీయ వ్యవహారాలలో మొగ్గుచూపడం జరిగింది.

1971వ సంవత్సరం తరవాత అమెరికా, భారతదేశంపట్ల తన విధానాలను క్రమేణ మార్చుకుంది. భారతదేశాన్ని ఒక ప్రాంతీయ శక్తిగా, ఆసియా ఖండంలో స్థిరత్వానికి చిహ్నంగా భారతదేశానికి పెరుగుతున్న ప్రాముఖ్యాన్ని గుర్తించింది. భారతదేశంలోని విలువైన మానవ వనరులు, ఆర్థికాభివృద్ధి-21 శతాబ్దంలో భారతదేశం ప్రముఖ శక్తిగా అవతరిస్తుందని దానితో కీలక ఒప్పందాలు సహకారంతో తన ప్రపంచాధిపత్యాన్ని ఈ శతాబ్దంలో కూడా కొనసాగించవచ్చని భావించింది. అమెరికాలో స్థిరపడిన 28 లక్షల భారతీయ మేధావులు అమెరికా భారత్ పట్ల అనుసరిస్తున్న విధానాలపై వత్తిడి తెచ్చి భారతదేశ అనుకూలతను సృష్టించగలిగారు. కాబట్టి ఇటీవల అమెరికా, భారతదేశ అభిప్రాయాలకు ప్రపంచ వేదికలపై విశేష ప్రాధాన్యతను, విలువను ఇస్తుంది. భారతదేశంతో అణు ఒప్పందాన్ని 2005వ సంవత్సరంలో కుదుర్చుకొని భారత ఇంధన సమస్యకు ఒక పరిష్కారాన్ని సూచించింది. భారతదేశపు విలువలతో కూడిన అణు ఏకాంత విధానాన్ని అమెరికా గుర్తించి నట్లయింది. భారతదేశ సహకారంతో చైనా ప్రాముఖ్యాన్ని అంతర్జాతీయ వ్యవహారాలలో తగ్గించవచ్చని భావిస్తుంది.

భారతదేశానికి ఐరోపా యూనియన్‌తో మంచి వర్తక వాణిజ్య, రాజకీయ సాంస్కృతిక సంబంధాలు ఉన్నాయి. అట్లాగే బ్రిటన్ కూడా భారతదేశం విలువల ప్రాతిపాదికపై స్నేహ సంబంధాలను కలిగి ఉంది. 200 సంవత్సరాల బ్రిటీష్ వలస పాలనలో ఉన్న మనం స్వాతంత్ర్యం సంపాదించుకున్నాక బ్రిటీష్ కామన్‌వెల్త్ సభ్యత్వం కలిగి ఉన్నాయి.

## 4.3. ముగింపు:

భారతదేశమునకు స్వాతంత్ర్యం లభించాక సోవియట్ రష్యాతో ఉత్తమ దౌత్య సంబంధాలు వర్తక వాణిజ్యాలలో సహాయ సహకారాలు రష్యా ఆయుధాల సప్లయితో భారత్‌కి ప్రత్యేక హోదా కాశ్మీర్ వివాదంలో ఐక్యరాజ్య సమితిలో సోవియట్ రష్యా వీటో సామ్రాజ్యవాద, వలసవాద విముక్తి ఉద్యమాలకు సోవియట్ రష్యా మద్దతు. 1971వ సంవత్సరంలో సోవియట్ రష్యా భారతదేశం కుదుర్చుకున్న శాంతి-స్నేహం, సహకార ఒప్పందం, మన దేశంలో అనేక ప్రభుత్వ రంగ సంస్థల

స్థాపనలో సోవియట్ రష్యా సహాయ సహకారాలు, అమెరికా, పాశ్చత్య దేశాల పెత్తందారి ధోరణులను ఎదుర్కోవడంలో భారత్-రష్యాల సహాయ సహకారాలు మనదేశ విదేశాంగ విధానంలో రష్యాతో ప్రముఖ ప్రత్యేక విషయాలు. సోవియట్ రష్యాకు చైనాతో సంబంధాలు 1964వ సంవత్సరంలో పూర్తిగా దెబ్బతిన్నాక, సోవియట్, భారత్ మైత్రి బాగా పెరిగింది. నమ్మకం విశ్వశనీయతపై భారత రష్యా సంబంధాలు ఏర్పడ్డాయి. కాల పరీక్షలు రష్యా, భారతదేశాలు ఉత్తమ మిత్రదేశాలుగా పరిణితి చెందాయి.

ఇటీవల కాలంలో దక్షిణాఫ్రికా, బ్రెజిల్, ఇండియా రాజ్యాలు అంతర్జాతీయ సమస్యలపై పరస్పర అవగాహనతో కృషి చేస్తున్నాయి. సోవియట్ రష్యా విచ్ఛిన్నం తరువాత ఏకధృవ రాజ్యంగా అమెరికా పెత్తందారీతనాన్ని ఎదుర్కోవడానికి భారతదేశం బ్రెజిల్, చైనా, రష్యా యూరోపియన్ యూనియన్‌లు బహుళ ధృవరాజ్య వ్యవస్థగా ప్రపంచం మారవచ్చు.

## 4.4. నమూనా ప్రశ్నలు:

1) భారతదేశ విదేశాంగ విధానం లక్షణాలు వివరింపుము?

2) అంతర్జాతీయ శాంతిస్థాపనలో భారతదేశ విదేశాంగ విధానం ఏవిధంగా తోడ్పడుతుందో వివరింపుము?

## 4.5. ఆధార గ్రంథాలు:


1. Lalith Man Sing, J.N. Dixit and other - Indian Foreign Policy Agenda for the 21st Century Vol. I and II
2. Baldev Raj Nayar - India in the World order
3. V.D. Chopra - India's Foreign policy in the 21st Century.
4. Robert Cantor - Introduction to International Politics.
5. Vinay Kumar Malhotra - International Relations.
6. V.P. Dutt - India's Foreign policy.
7. Bimal Prasad, ed - India's Foreign policy.
8. Robert. W. Brodnock - India's Foreign policy since 1971.
9. Surjit Mansingh - India's Search for power
10. T.N. Kaul - Diplomacy in peace and war.


- డా॥ కె.వి.ఆర్. శ్రీనివాస్.

## పాఠం - 5

# భారతదేశం-పాకిస్తాన్ సంబంధాలు

**5.0. లక్ష్యాలు:**

ఈ భాగాన్ని అధ్యయనము చేసిన తరువాత విద్యార్థులుగా మీరు

- కాశ్మీరు సమస్య, నదీ జలాల సమస్య గూర్చి తెలుసుకుంటారు.
- చైనా, అమెరికాలు మరియు సైనిక కూటముల గూర్చి తెలుసుకుంటారు.
- ప్రచ్ఛన్న యుద్ధానంతరం భారత్-పాకిస్తాన్ పరిస్థితుల గూర్చి తెలుసుకుంటారు.
- భారత్-పాకిస్తాన్ వాణిజ్య బంధానికి ఉన్న అవకాశాల గూర్చి తెలుసుకుంటారు.
- ప్రధాన వివాదాంశాల గూర్చి తెలుసుకుంటారు.
- సహకార వాతావరణం నిరుపయోగ ప్రయత్నాల గూర్చి తెలుసుకుంటారు.

**విషయక్రమం:**


**5.1.** పరిచయం

**5.2.** మతం

**5.3.** కాశ్మీరు సమస్య

**5.3.1.** జనరల్ మెక్‌నాటన్ కమీషన్

**5.3.2.** ఒవన్ డిక్సన్

**5.3.3.** ఫ్రాంక్. పి. గ్రాహమ్

**5.4.** నదీజలాల సమస్య

**5.5.** చైనా అమెరికాలు మరియు సైనిక కూటములు

**5.6.** 1979 ఆఫ్ఘనిస్తాన్ వివాదం, భారత్-పాకిస్తాన్ సంబంధాలు

**5.7.** ప్రచ్ఛన్న యుద్ధానంతరం భారత్-పాకిస్తాన్‌లు

**5.8.** మారిన ప్రపంచ పరిస్థితులలో భారత్-పాకిస్తాన్ వాణిజ్య బంధానికి అవకాశాలు

**5.9.** ప్రధాన వివాదాంశాలు మరియు సమస్యలు

**5.9.1.** శరణార్థులు (కాందిశీకుల) మరియు అల్ప సంఖ్యాకుల సమస్య

**5.9.2.** కాలువల నీటి వివాదము

**5.9.3.** స్వదేశీ రాజ్యాలు లేదా సంస్థానాల సమస్య

**5.9.4.** సరిహద్దు వివాదాలు

**5.9.5.** రాణ్ ఆఫ్ కచ్

**5.9.6.** కాశ్మీర్ సమస్య

**5.9.7. 1965 యుద్ధము**

**5.9.8. 1971 యుద్ధము**

**5.9.9. సిమ్లా ఒప్పందం-1972**

**5.9.10. సందేహాలు**

**5.9.11. సియాచెన్ గ్లేసియర్**

**5.10. సహకార వాతావరణము నిరుపయోగ ప్రయత్నాలు**

**5.11. ముగింపు**

**5.12. నమూనా ప్రశ్నలు**

**5.13. ఆధార గ్రంథాలు**

## 5.1. పరిచయం:

**భారతదేశం-పాకిస్తాన్ సంబంధాలు:**

భౌగోళికంగా, ఆర్థికంగా, జనాభాపరంగా మరియు సైనికంగా ఏ విధంగా చూసినప్పటికీ భారతదేశంతో సరిసమానం కాని పాకిస్తాన్, తాను అన్ని విధాల భారతదేశంతో సమానంగా ఉండాలన్నది దాని తాపత్రయం. 'బిగించిన పిడికిలి విధానం' పాటిస్తామని, భారతదేశం ఒక్కటే తమ శత్రువని పలుమార్లు పాకిస్తానీయులు ప్రకటించారు. భారతదేశం పట్ల వ్యతిరేకత, పోటీ, వీటన్నింటికి మించిన అసూయ మొదలగునవి పాకిస్తాన్ ప్రధాన సూత్రాలుగా మారిందని పరిశీలకుల అభిప్రాయం, అగ్రరాజ్యాల అంతర్జాతీయ రాజకీయాలలో భాగంగా మారి (SEATO & CENTO లో చేరడం, ఆఫ్ఘాన్‌లో రష్యాకు వ్యతిరేకంగా అమెరికా జరిపిన పోరాటంలో భాగం పంచుకోవటం) ఆ దేశాల మద్దతు తమకు ఉందన్న భావంతో భారతదేశంతో కయ్యానికి కాలు దువ్వుతూ సమస్యను కొనితెచ్చుకునే పాకిస్తాన్ భారతదేశానికి నిరంతర సమస్యగా మారింది.

భారతదేశానికి చైనా మరియు ఇతర పొరుగుదేశాల మాదిరిగా కాకుండా పాకిస్తాన్తో లెక్కలేనన్ని సమస్యలున్నాయి. ఆ సమస్యలన్నియూ 1947-1971 సంవత్సరం వరకు ఏర్పడినవే కాని వాటి పరిణామాలు, ప్రతీకారాలు ఈ రోజుకు కొనసాగుతూ రెండు దేశాల మధ్య శత్రుత్వం కొనసాగుతుంది. ఈ రెండు దేశాల మధ్య శత్రుత్వానికి ఈక్రింద పేర్కొన్న అంశాలు ప్రధాన కారకాలుగా చెప్పవచ్చు. అవి: 1. మతం, 2. కాశ్మీర్ సమస్య, 3. నదీ జలాల సమస్య, 4. అమెరికా చైనాల పాత్ర లేదా పాకిస్తాన్ వివిధ సైనిక కూటములలో చేరడం.

వీటన్నింటికి అధనంగా ఇప్పుడు టెర్రరిస్ట్‌కు ప్రోత్సాహం అన్న కొత్త విధానం కూడా వీటిలో భాగంగా మారింది.

భారత పాకిస్థాన్‌ల మధ్య బలమైన, దృఢమైన చారిత్రిక, భౌగోళిక, సాంస్కృతిక మరియు కుటుంబ సంబంధమైన సంబంధమున్నప్పటికీ ఆ రెండు ఎన్నడునూ స్నేహ మరియు సహకార వాతావరణాన్ని ఏర్పరుచుకోడానికి తగినవిధంగా వ్యవహరించలేదు. డా॥ బలజిత్ సింగ్ తెలిపినట్లు చారిత్రికంగా, భౌగోళికంగా, భాషాపరంగా, సాంస్కృతికంగా మరియు ఆర్థికంగా, ప్రపంచంలో ఏ ఇతర రెండు దేశాలు కల్గియుండనంతగా భారత, పాకిస్థాన్‌లు ఉమ్మడి అంశాలను కల్గియున్నాయి. కనుక భారత్, పాకిస్థాన్‌లు రెండూ ఒక దానితో మరొకటి శాంతియుతంగా, సఖ్యతతో కలిసి యుండటం కష్ట సాధ్యమవడం దురదృష్టకరం అవుతున్నది.

అప్పటి బ్రిటీషు ఇండియాకు స్వాతంత్ర్యాన్ని ఇస్తూ మరియు దాన్ని విభజిస్తూ బ్రిటీషు పార్లమెంటు ఆమోదించిన చట్టము 1947వ సంవత్సరంలో భారత్, పాకిస్థాన్ అను రెండు రాజ్యాలను ఏర్పరిచింది. ఆ విభజన రెండు దేశాల మధ్య రక్తపాతాన్ని ఏర్పరిచింది. ఈ విభజన రెండు జాతుల సిద్ధాంతం ఆధారంగా చేయబడింది. మహ్మదాలి జిన్నా హిందువులు, ముస్లిములు రెండు ప్రత్యేక జాతులని రెండు కమ్యూనిటీలకు రెండు ప్రత్యేక రాజ్యాలు ఏర్పరుచాలని పట్టుబట్టిన ఫలితమే ఈ విభజన.

భారతదేశము మరియు పాకిస్థాన్‌లు రెండునూ విదేశ సంబంధాలలో మంచి ద్వైపాక్షిక సంబంధాలకే ప్రాముఖ్యతను ఇచ్చాయి. అయినప్పటికీ తమ మధ్య స్నేహపూర్వక సహకార సంబంధాలను నిర్మించుకోవడంలో రెండునూ విజయవంతం కాలేదు.

1947వ సంవత్సరం నుండియే రెండు రాజ్యాల మధ్య ఒక విధమైన ప్రచ్ఛన్న యుద్ధము కొనసాగింది. మహ్మద్ అయూబ్ మాటల్లో "దాదాపు బ్రిటీషువారు దక్షిణ ఆసియా ఉపఖండం నుండి ఉపసంహరించుకొన్న రోజునుండి ఆ ప్రాంతంలోని రెండు ప్రధాన రాజ్యాలైన భారత్, పాకిస్థాన్‌లు నిరంతర ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణంలో జీవిస్తున్నారు". విభజన వల్లనూ, కాశ్మీర్ విషయంపై ఏర్పడిన వివాదము వల్లనూ సృష్టించబడిన సమస్యలు రెండు రాజ్యాల మధ్య సంబంధాలను యుద్ధ వాతావరణంలో కొనసాగించాయి. ఇప్పటికీ అనేక అంశాలపై వాటి మధ్య ఉన్న విభేదాలు దక్షిణ ఆసియాలో వాతావరణాన్ని భారంగా నడిపిస్తున్నాయి.

## 5.2. మతం:

ప్రపంచం మొత్తంలో మతానికి అత్యంత ప్రాధాన్యత కలదు. 1939 సంవత్సరం నుండి భారత ఉపఖండంలో మతం ప్రాముఖ్యత వహించడం ఆరంభించింది. అందులో భాగంగానే మతం ఆధారంగా దేశ విభజన జరిపి ప్రత్యేక పాకిస్తాన్ రాజ్యం ఏర్పడాలన్న అనాలోచిత ఆలోచన వచ్చింది. దీనికి బ్రిటీష్ ప్రభుత్వం సహకారం అందటంతో దేశ విభజన ఒత్తిడి క్రమంగా అధికమైనా చివరకు 1947 సంవత్సరంలో మతం ఆధారంగా దేశం విభజింపబడి భారత్–పాకిస్తాన్‌లు ఏర్పడ్డాయి. విభజన తరువాత కూడ చాలామంది ముస్లింలు భారతదేశంలోనే వుండడానికి నిర్ణయించుకున్నారు (భారతదేశంలో గల మొత్తం ముస్లింల సంఖ్య పాకిస్తాన్ మొత్తం జనాభా కన్నా అధికం).

మతం ఆధారంగా దేశవిభజన జరిగినప్పటికి పాకిస్తాన్‌లో ఇస్లామిక్ పరిపాలన కొనసాగుతున్నది. భారతదేశంలో సెక్యూలర్ విధానం అమలులో వుంది. ఈ వాస్తవాన్ని కూడ పాకిస్తాన్ అంగీకరించకుండా మతం ఆధారంగా తరుచుగా భారత అంతర్గత వ్యవహారాలలో తలదూర్చడానికి ఈరోజుకీ ప్రయత్నం చేస్తుంది. భారతదేశంలో ఇస్లాం ప్రమాదంలో వుందని, మతం ఆధారంగా ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి భారతదేశంలోకి పంపి వారు భారతదేశంలో విద్రోహ చర్యలకు పాల్పడేలా బాహాటంగా ప్రోత్సాహాన్ని అందిస్తున్నది.

## 5.3. కాశ్మీరు సమస్య:

భారత్–పాకిస్తాన్‌ల మధ్య గల సమస్యలలో కాశ్మీర్ సమస్య అత్యంత ప్రధానమైనది. భారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వడానికి నిర్ణయించే రోజుకి 566 సంస్థానాలు (Prinecly States) ఉండేవి. దేశ విభజన చేస్తూ ఈ సంస్థానాలు భారతదేశంలోగాని, పాకిస్తాన్‌లో గాని విలీనం కావచ్చు లేదా స్వతంత్రంగా అయినా కొనసాగవచ్చు అన్న అవకాశం వాటికి

బ్రిటీష్ వారు కల్పించారు. వాటిలో చాలా సంస్థానాలు భారత్ లేదా పాకిస్తాన్‌లో చేరాయి. భారతదేశంలో విలీనం అయిన సంస్థానాల వెనుక సర్ధార్ పటేల్ కృషి మరువరానిది. హైద్రాబాద్ జునాఘడ్ మరియు కాశ్మీర్ సంస్థానాలు స్వతంత్రంగా వుండటానికే నిర్ణయించుకున్నాయి. హైద్రాబాద్ జునాఘడ్‌లు తరువాతి కాలంలో భారతదేశంలో అంతర్భాగంగా మారి ఏ సమస్యలు లేకుండా కొనసాగుతూ కాశ్మీర్ సమస్య భారత్-పాకిస్తాన్‌ల మధ్య శత్రుత్వాన్ని పెంచడమే కాకుండా అంతర్జాతీయ సమస్యగా మారింది.

జనాభా, వనరులు, భూభాగం పరంగా పెద్దది అయిన కాశ్మీర్ భారత్ పాకిస్తాన్‌ల మధ్య తేడా ఉండడం వల్ల కాశ్మీర్ కీలక ప్రదేశంగా మారి దాని శక్తి పెరిగింది. బలప్రయోగం ద్వారా కాశ్మీర్‌ను తనలో చేర్చుకోవడానికి పాకిస్తాన్ పథకం పన్ని తన సైన్యాన్ని కాశ్మీర్‌లోకి పంపగా, కాశ్మీర్ రాజు హరిసింగ్ భారతదేశం సహాయాన్ని అర్థిస్తే తనలో విలీనం అయితేనే సహాయం అందిస్తానని భారతదేశం షరతు విధించింది. హరిసింగ్ భారత్ షరతుకు అంగీకరించి ఒప్పందం చేసుకున్న తర్వాత భారతదేశం కాశ్మీర్‌ను పాకిస్తాన్ సైన్యాలను నుండి విముక్తి చేయడానికి పాకిస్తాన్‌తో పోరాడింది. 1948 సంవత్సరంలో వచ్చిన అనేక పరిణామాలు, కారణాల ఫలితంగా ఈ రోజుకి దాదాపు 30% కాశ్మీర్ భూభాగం పాకిస్తాన్ ఆధీనంలో వుంది. దీనిని మనం ఆక్రమిత కాశ్మీర్ అని పాకిస్తాన్ ఆజాద్ (స్వేచ్ఛ) కాశ్మీర్ అని సంబోధిస్తున్నారు. కాశ్మీర్‌లో శాంతిస్థాపన జరిగిన అనంతరం ప్రజాభిప్రాయం ప్రకారం విలీనం సమస్యను పరిష్కరించుకోవాలని 1947 అక్టోబర్ 27న నెహ్రూ అంగీకరించారు. అంతేకాకుండా ఈ సమస్యను భారతదేశమే ఐక్యరాజ్య సమితి దృష్టికి తీసుకెళ్ళింది. ఈ సమస్య పరిష్కారానికి ఐక్యరాజ్య సమితి ఈ క్రింది విధంగా కృషి చేసింది.

**5.3.1. జనరల్ మెక్‌నాటన్ కమీషన్:**

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి భద్రతాసమితిచే నియమించబడిన మొదటి వ్యక్తి, ఇతను కెనడాకు చెందిన వ్యక్తి. మెక్‌నాటన్ ఈ సమస్య పరిష్కారంలో విఫలం అయ్యాడు. కారణం కాశ్మీర్ మొత్తం శాంతి ఏర్పడిన తర్వాతే ప్లెబిసైట్ నిర్వహించాలని భారతదేశం (పాకిస్తాన్ ఆధీనంలోని ఆజాద్ కాశ్మీర్ నుండి పాకిస్తాన్ ఖాళీ చేసిన తర్వాతనే అన్నది భారత్ ఉద్దేశ్యం) ముందు ప్లెబిసైట్ తర్వాతే శాంతియుత పరిస్థితుల ఏర్పాటు అన్నది పాకిస్తాన్ వాదన కనుక ఆయన విఫలం చెందాడు.

**5.4.2. ఒవన్ డిక్సన్:**

ఈయన కూడా కాశ్మీర్ సమస్యను పరిష్కరించలేకపోయాడు. కారణం కాశ్మీర్ సమస్య అంతర్జాతీయ సమస్య అని పాకిస్తాన్ వాదన. అయితే భారతదేశం వాదన ఇది ద్వైపాక్షిక సమస్య అని.

**5.4.3. ఫ్రాంక్.పి.గ్రాహమ్:**

ఈయన అమెరికాకు చెందిన వ్యక్తి. అతను అమెరికన్ కనుక భారతదేశానికి వ్యతిరేకంగా పనిచేసే అవకాశం ఉందని మన దేశం అనడంతో అతని ప్రయత్నం కూడా విఫలం అయ్యింది.

ఈ విధంగా మూడు ప్రయత్నాలు విఫలం అయిన తరువాత కొంతకాలం కాశ్మీర్ సమస్య అంతర్జాతీయ సమస్యగా మారింది. చివరకు 1950-56 మధ్య కాశ్మీర్‌లో వచ్చిన అనేక మార్పులు, ఎన్నికలు, రాజ్యాంగ రచన మొదలగు పరిణామాల తర్వాత కాశ్మీర్ రాజ్యాంగ సభ భారతదేశంలో భాగం అని ప్రకటించడం, ఐక్యరాజ్య సమితి కూడ ఈ సమస్య ద్వైపాక్షిక సమస్య

అని ప్రకటించడం జరిగింది. 1965 సంవత్సరంలో కాశ్మీర్ విషయంలో భారత్-పాకిస్తాన్ దేశాలు మరొకసారి యుద్ధం చేశాయి. ఈ యుద్ధం తరువాత (1966 సంవత్సరంలో జరిగిన తాష్కేంట్ ఒప్పందంలో రెండు దేశాలు తమ సమస్యలను శాంతియుత పద్ధతులలో పరిష్కరించుకోవడానికి అంగీకరించాయి. రెండు దేశాల మధ్య కొంతశాంతి నెలకొల్పబడింది. సరిహద్దులలో మోహరించిన రెండు దేశాల సైన్యాలను వెనకకు పిలిపించబడ్డాయి. భారత్ పాకిస్తాన్ వైమానిక దళాధిపతులు ఒక సంయుక్త సమావేశంలో, ఈ రెండు దేశాల విమానాలు సరిహద్దు ప్రాంతాలలో ఏవిధంగా తమ వాయు ప్రదేశాన్ని వినియోగించుకోవాలో నిర్ణయించారు. భారత్-పాకిస్తాన్‌లు (సింధూ నదీజలాలపై ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఇన్ని సానుకూల నిర్ణయాలు జరిగినప్పటికి కాశ్మీర్ వివాదం యధాతథంగావున్న కారణంగా తాష్కెంట్ ఒప్పంద ప్రభావం తాత్కాలికంగా మిగిలిపోయింది. కాశ్మీర్ సమస్య ఇంకా కొనసాగుతున్నది. అనేక కమీషన్ల నివేదికల ఆధారంగా చివరికి భద్రతా మండలి చేసిన తీర్మానం ప్రకారం మొదటగా పాకిస్తాన్ సైన్యాలు ఆక్రమిత కాశ్మీర్ నుండి వైదొలగాలి. తదనంతరం భారత సైన్యాలు వైదొలగాలి. ఆపై ప్రజాభిప్రాయం సేకరించబడాలి. ఈ వరుస క్రమం పాకిస్తాన్‌కు అంగీకారం కాదు. భారత్‌కు ఇది ఆమోదయోగ్యమే. కాని 60 సంవత్సరాల తరువాత కూడా ఈ సమస్య యధాతథంగా ఉన్నది.

## 5.4. నదీజలాల సమస్య:

భారత భూభాగం నుండి సింధూనది పాకిస్తాన్‌లోకి ప్రవహిస్తుంది. భారత్-పాకిస్తాన్‌ల విభజనతో పాటుగా పంజాబ్‌ను రెండుగా విభజించడంతో నీటి కాలువల పంపిణీ రెండు దేశాల మధ్య ఒక సమస్య అయ్యింది. మొదట్లో మానవతాదృక్పథంతో భారతదేశం పాకిస్తాన్‌కు కొంత నీరు ఇచ్చింది. అది 31 మార్చి 1948వ సంవత్సరంలో రద్దయ్యింది. రెండు దేశాల మధ్య క్రొత్తగా కుదిరిన ఒప్పందం ప్రకారం పాకిస్తాన్ నిర్ణీత మొత్తం చెల్లించాల్సివుంది. అందుకు పాకిస్తాన్ ఒప్పుకోలేదు. దీనితో అప్పటికే భారత్ పాకిస్తాన్‌ల మధ్య కొనసాగుతున్న కాందిశీకుల సమస్యకు, నదీజలాల సమస్య తోడైంది. 4 మే 1948వ సంవత్సరంలో మరో ఒప్పందంపై రెండు దేశాలు సంతకాలు చేశాయి. దీని ప్రకారం భారతదేశం క్రమంగా తక్కువ నీటిని వాడుకోవాలి. 1950వ సంవత్సరంలో పాకిస్తాన్ ఈ ఒప్పందాన్ని ఏకపక్షంగా ఉల్లంఘించింది. దీనితో 1950-60 సంవ సంవత్సరాల మధ్య రెండు దేశాల మధ్య సరిహద్దు ప్రాంతంలోని నీటి పంపిణీ విషయంలో తీవ్రమైన ఉద్రిక్తతలు ఏర్పడ్డాయి. చివరకు 1960వ సంవత్సరంలో ప్రపంచ బ్యాంకు చొరవ, సహకారంతో ఈ రెండు దేశాలు ఒక ఒప్పందం కుదుర్చుకున్నాయి. అదే ఇండస్ జలసంధి. ఈ ఒప్పందం ప్రకారం జీలం, చినాబ్, ఇండస్‌లు పాకిస్తాన్‌కు వెళ్ళాయి. మరియు సట్లేజ్, బియాస్ నదులలో కొంతభాగం కూడ పాకిస్తాన్‌కు లభించింది. ఈ విధంగా ఆ సమస్య పరిష్కారం అయ్యింది అనుకుంటే (1968 సంవత్సరంలో గంగానది నీటిని క్రమబద్ధం చేయుటకు భారతదేశం పరక్కా బ్యారేజ్‌ను నిర్మించాలనుకుంటే అప్పటి తూర్పు పాకిస్తాన్ ఒప్పుకోలేదు. ఈ సమస్య పరిష్కారానికి జనతా ప్రభుత్వం 1977వ సంవత్సరంలో బంగ్లాదేశ్‌లో ఒక ఒప్పందం కుదుర్చుకుంది.

## 5.5. చైనా అమెరికాలు మరియు సైనిక కూటములు:

భారత్ చైనా సంబంధాలలో వివరించిన విధంగా శత్రువు శత్రువు మిత్రుడు అన్న సిద్ధాంతం ఆధారంగా పాకిస్తాన్‌కు చైనా, అమెరికా సన్నిహితం కావడం జరిగింది. చైనా అమెరికాలు నిరంతరం పాకిస్తాన్‌కు ఆయుధ సరఫరా చేయడం వల్ల ఈ ప్రాంతంలో ఆయుధపోటి పెరిగింది. ఆ దేశాల నుండి పాకిస్తాన్‌కు లభించిన ఆయుధాలను భారతదేశానికి విరుద్ధంగానే ఉపయోగిస్తారు అన్న భారతదేశ వాదన అనేక సందర్భాలలో ఋజువు అయినప్పటికి ఆ దేశాలు పాకిస్తాన్‌కు ఆయుధ సరఫరా

నిలిపివేయకపోవడం వల్ల తప్పనిసరి పరిస్థితులలో భారత్ కూడ ఆయుధపోటీలో పాల్గొనడం జరిగింది. దీనికి అదనంగా పాకిస్తాన్ CENTO, SEATO లాంటి సైనిక కూటములలో పాల్గొని, అగ్రరాజ్యాల ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణాన్ని దక్షిణాసియాకు తీసుకురావడమే కాకుండా పాకిస్తాన్ చైనాతో క్రొత్తగా చేసిన చెలిమి, దానికొరకు ఖైబర్ ప్రాంతంలో రోడ్డు నిర్మాణానికి చైనాకు అనుమతివ్వడం లాంటి నిర్ణయాలవల్ల భారత్-పాకిస్తాన్ విభేదాలు మరింతగా పెరిగాయి.

పంజాబీ మెజారిటీ గల పశ్చిమ పాకిస్తాన్‌కు, బెంగాల్ మెజారిటీ గల తూర్పు పాకిస్తాన్‌కు విభేదాలు తీవ్రం అయ్యాయి. 1970వ సంవత్సరంలో పాకిస్తాన్‌లో జరిగిన సాధారణ ఎన్నికలలో తూర్పు పాకిస్తాన్‌కు చెందిన షేక్ ముజిబుల్ రహ్మాన్ నాయకత్వంలోని సైనిక ప్రభుత్వం ప్రజలు ఈ తీర్పును అంగీకరించలేదు. అధికార మార్పిడికి అంగీకరించకపోవడం వల్లనే తూర్పు, పశ్చిమ పాకిస్తాన్‌ల మధ్య విభేదాలు తీవ్రం అయ్యాయి. కాందిశీకుల సమస్య భారత ఆర్థిక వ్యవస్థపై భారంగా మారింది. ఈ సమస్య నుండి బయటపడటానికి భారతదేశానికి రాజకీయ, ఆర్థిక సహాయం అందించడానికి ప్రపంచ దేశాలు అంగీకరించలేదు. చివరకు 1971వ సంవత్సరంలో భారత్-పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాలలో ఉద్రిక్తతలు అధికమై డిసెంబర్ 3, 1971న పాకిస్తాన్ మనదేశంపై మరోసారి దురాక్రమణ జరిపింది. ప్రతిగా భారతదేశం తూర్పు పశ్చిమ పాకిస్తాన్ భూభాగాలపై దాడి జరిపి బంగ్లాదేశ్ పేరుతో తూర్పు పాకిస్తాన్ భాగంలో నూతన దేశం ఏర్పాటు చేసింది. యుద్ధం సమాప్తం అయిన తరువాత భారత్ పాకిస్తాన్‌లు 1972వ సంవత్సరం జులైలో సిమ్లా ఒప్పందం పై సంతకాలు చేశాయి.

**ఈ ఒప్పందంలోని ముఖ్యాంశాలు:**

1. ఐక్యరాజ్య సమితి ఆదర్శాలు, సూత్రాల ఆధారంగా ఉభయ దేశాల మధ్య సంబంధాలుండాలి.
2. రెండు దేశాల మధ్య గల విభేదాలను శాంతియుతంగా సంభాషణల ద్వారా పరిష్కరించుకోవాలి.
3. భారత్-పాకిస్తాన్ ఇరువురు (ఎ) శాంతియుత సహజీవనం (బి) ప్రాదేశిక సమగ్రతలు (సి) ఒకరి ఆంతరంగిక వ్యవహారాలలో మరొకరు జోక్యం చేసుకోకూడదు అన్న నియమాలను తమ ద్వైపాక్షిక సంబంధాలలో పాటించాలి.
4. ఐక్యరాజ్యసమితి చార్టర్ అనుసరించి భవిష్యత్తులో ఒకరిపై మరొకరు దాడి జరుపరాదు.
5. రెండు రాజ్యాలు తమ తమ పరిధిలలో మరొకరికి వ్యతిరేకంగా ప్రతికూలమైన ప్రచారాలను అరికట్టడానికి కృషిచేయాలి. వాణిజ్యం, తపాల, రవాణ మొదలగు రంగాలలో పురోభివృద్ధికై కృషి చేయాలి.
6. కాశ్మీర్ భూభాగంలో 17 డిసెంబర్ 1971 తేదీన గల వాస్తవాధీన రేఖ (Line of Control) ను రెండు దేశాలు తమ సరిహద్దుగా గుర్తించాలి. వాస్తవాధీన రేఖను ఏకపక్షంగా మార్చడానికి పరస్పరం అంగీకరించాయి.

## 5.6. 1979 ఆఫ్ఘనిస్తాన్ వివాదం, భారత్-పాకిస్తాన్ సంబంధాలు:

1979 వ సంవత్సరం తరువాత ప్రపంచ రాజకీయాలలో అనూహ్య మార్పులు సంభవించాయి. అమెరికా రష్యాల మధ్య తిరిగి ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం ఏర్పడింది. ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్‌లలో వచ్చిన మార్పుల కారణంగా పాకిస్తాన్ అమెరికాకు మరింత సన్నిహిత రాజ్యమైంది. ఫలితంగా పాకిస్తాన్‌కు మిలియన్ల ధన సహాయం, అత్యాధునిక సైనిక సామాగ్రిని పొందడం, ఆఫ్ఘన్ వ్యతిరేకవాదులకు (ముజాహిదీన్లు) సైనిక శిక్షణ ఇవ్వడానికి పాకిస్తాన్ భూభాగం ఉపయోగించడం ప్రారంభమైంది. ఈ కారణాల వల్ల భారతదేశ సరిహద్దు ప్రాంతాలు ఉద్రిక్త వాతావరణం సంతరించుకోవడమే కాకుండా కాశ్మీర్, పంజాబ్ ప్రాంతాలలో జరుగుతున్న ఉగ్రవాద, విద్రోహ చర్యలకు పాకిస్తాన్ గుఢాచారి సంస్థలు అంకురార్పడం

చేశాయి. ఫలితంగా భారత్-పాకిస్తాన్ సంబంధాలు క్షీణించడం ఆరంభించాయి.

పంజాబ్ కాశ్మీర్‌లోని టెర్రరిస్ట్‌లకు, వేర్పాటువాదులకు పాకిస్తాన్ సహాయం అందించడం మానకపోయినప్పటికి రాజీవ్ గాంధీ, పి.వి. నరసింహారావు ప్రభుత్వాలు పాకిస్తాన్‌తో సంబంధాలు మెరుగుపరచుకోవడానికి అనేక దౌత్య ప్రయత్నాలు కొనసాగించారు. కార్గిల్ ప్రాంతంలో భారత్-పాకిస్తాన్ సైన్యాల మధ్య కొనసాగిన ఘర్షణల తీవ్రతను తగ్గించడానికి క్రికెట్ మ్యాచ్‌లను (భారత్-పాక్‌ల మధ్య) నిర్వహించడం అందులో భాగమే. అయినప్పటికి కాశ్మీర్ వివాదం, భారతదేశంలో విద్రోహ చర్యల నిర్వహించడానికి టెర్రరిస్ట్‌లకు పాకిస్తాన్ భూభాగంలో శిక్షణ ఇవ్వడం కొనసాగించడం, కార్గిల్ పరిణామాలు మొదలగు వాటికి తోడుగా తులబుల్ నావిగేషన్ ప్రాజెక్ట్, సియాచిన్ మొదలగు సమస్యలను ఉన్న వివాదాలకు పాకిస్తాన్ జోడించింది. 1949 మరియు 1980 సంవత్సరంలో నిర్యుద్ధ సంధి కొరకు భారతదేశం చేసిన ప్రతిపాదనలు తిరస్కరించిన పాకిస్తాన్ 1981వ సంవత్సరంలో తనంతకు తానే "నిర్యుద్ధ సంధి" ని ప్రస్తావించింది. దానికి కారణం ఈ సారికి పాకిస్తాన్ విపరీతంగా సైనిక శక్తిని సమీకరించుకోవడమే. భారత్-పాకిస్తాన్‌లు ఉభయుల అణురియాక్టర్లపై, సాంకేతిక స్థలాలపై దాడి చేయబోమని అంగీకరించుకున్నాయి.

వాజ్‌పేయ్ ప్రధానమంత్రిగా కొనసాగిన కాలంలో జరిగిన కార్గిల్ యుద్ధంతో తిరిగి భారత్-పాకిస్తాన్ సంబంధాలు పూర్తిగా క్షీణించాయి. అప్పటికే పోఖారన్ II (మే 1998) వల్ల అమెరికా ఇతర సంపన్న దేశాలతో సంబంధాలు క్షీణించిన సమయంలో కార్గిల్ యుద్ధం జరగడం గమనించాల్సిన విషయం. కాని ఈ యుద్ధ సమయంలో అమెరికాతో పాటు, ఇతర బలమైన దేశాలు భారత్‌ను సమర్ధించడం జరిగింది. క్రమంగా అమెరికాతో సంబంధాలు మెరుగుపడటం ఆరంభం అయ్యాయి. ఉగ్రవాదులకు పాకిస్తాన్ ఇస్తున్న సహాయం, స్వయంగా అమెరికా టెర్రరిస్టు దాడులకు గురికావడం, అమెరికాతో సహా అనేక దేశాల దౌత్య కార్యాలయాలపై జరిగినదాడులు మొదలగు కారణాల వల్ల కార్గిల్ యుద్ధంలో అమెరికా భారతదేశం పక్షం వహించింది.

కార్గిల్ యుద్ధానంతరం కూడా భారతదేశం-పాకిస్తాన్‌ల మధ్య సంబంధాలు ఉద్రిక్తంగా కొనసాగాయి. అప్పటికి ఈ రెండు దేశాలు అణ్వస్త్ర రాజ్యాలుగా మారాయి. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించడానికి జరిగిన ప్రయత్నాలలో భాగంగా 1999 సంవత్సరంలో ప్రధాని వాజ్‌పేయ్ లాహోర్ బస్సుయాత్ర జరిపి అణ్వస్త్రాల అనధికార ఉపయోగం జరుగుకుండా, న్యూక్లియర్ యాక్సిడెంట్స్ జరుగుకుండా లాహోర్ డిక్లరేషన్‌లో వాజ్‌పేయ్ మరియు నవాజ్ షరీఫ్‌లు అంగీకరించారు.

## 5.7. ప్రచ్ఛన్న యుద్ధానంతరం భారత్-పాకిస్తాన్‌లు:

భారత్-పాకిస్తాన్ సంబంధాలను పరిశీలిస్తే వీటి మధ్య స్నేహం కన్నా శత్రుత్వమే అధికంగా కనిపిస్తుంది. స్నేహం పెంపొందించుకునేందుకు చేసే ఏ ప్రయత్నం అయినా కొన్ని ఇతర అంశాలు ఆటంకంగా మారి సంబంధాల పురోభివృద్ధికి వ్యతిరేకంగా మారే అవకాశం ఉంది. ఉదాహరణకు కాశ్మీర్ అంశం, క్షిపణుల మోహరింపు, సైనిక దళాలు మొదలగునవి. పాకిస్తాన్ రాజకీయాలను గత ఆరు దశాబ్దాలుగా సైనికదళాలే నిర్దేశిస్తున్నాయి. కనుక స్నేహ సంబంధాలు ఏర్పడాలంటే పాకిస్తాన్ సైనిక దళాలు భారతదేశంతో శాంతిని, మైత్రిని కోరాలి. ఇంతవరకూ అలా జరగలేదు. ఒకవేళ ఆ దేశంలో ప్రజాస్వామ్యం అమలులో వుంటే అక్కడి ప్రజాస్వామ్య ప్రభుత్వం సైనిక దళాలను నియంత్రించి స్వతంత్రంగా వ్యవహరించగలదా అన్న ప్రశ్నలు కూడా ముందుకు వస్తాయి. కాశ్మీర్ వివాదంలో అమెరికా పాత్రను కూడా తక్కువగా అంచనావేయడానికి వీలులేదు. భారత్ పాకిస్తాన్‌లు సన్నిహితం అయితే ఈ ప్రాంతంలో అమెరికా ప్రయోజనాలకు భంగం అన్నది అమెరికా

ఉద్దేశ్యం. ఇలాంటి అడ్డంకులు ఎదుర్కొని భారత్ పాకిస్తాన్‌లు తమ మధ్య స్నేహ సంబంధాల అభివృద్ధికి కృషి అమెరికా చేయాల్సి వుంటుంది.

భారత్ పాకిస్తాన్‌లకు సంబంధించినంత వరకు ఈ రెండు దేశాలు ఎదుర్కొంటున్న సమస్యల నుండి కాశ్మీర్ సమస్యను వేరుపరచి అనగా సరిహద్దు వివాదం, ద్వైపాక్షిక ఆర్థిక సహకారం, వాణిజ్యం మొదలగు అంశాలన్నింటిపై ఒక స్థాయిలో మరియు కాశ్మీర్ అంశాన్ని మరొకస్థాయిలో చర్చించడానికి ప్రణాళికలు రూపొందించి ముందుకు పోవడమే సులభమైన మార్గమని విశ్లేషకుల అభిప్రాయం. ద్వైపాక్షిక అంశాలకు కాశ్మీర్ వివాదం ఆటంకం కాకూడదనేదే ఈ సూచన ఉద్దేశ్యం. (భారత్ చైనా సంబంధాల పురోభివృద్ధికి ఈ పద్ధతినే అనుసరించారు). ప్రస్తుత ప్రపంచంలో అన్ని దేశాలు ఆర్థిక, వాణిజ్య రంగాలలో పరస్పర అవసరాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. కనుక భారత్ పాకిస్తాన్‌లు కూడా ఈ వాస్తవాన్ని గుర్తించి ముందుకు పోవాల్సి ఉంటుంది.

## 5.8. మారిన ప్రపంచ పరిస్థితులలో భారత్-పాకిస్తాన్ వాణిజ్య బంధానికి అవకాశాలు:

ప్రపంచ వేదికలపైన సంపన్న దేశాల ఎత్తుగడలను ఎదుర్కోవడానికి భారతదేశంతో కలిసి పనిచేస్తున్నా, ద్వైపాక్షిక వాణిజ్యం పెరిగితే భారత్ కన్నా పాకిస్తాన్‌కే అధిక ప్రయోజనమైనప్పటికి ఇరుదేశాల మధ్య స్వేచ్ఛాపూరిత వాణిజ్యాన్ని మాత్రం పాక్ అనుమతించడంలేదు. ఇరుగుపొరుగు దేశాలైన భారత్-పాకిస్తాన్‌ల మధ్య వాణిజ్య లావాదేవీలు దుబాయ్, సింగపూర్ ద్వారా జరగడం, రెండు దేశాల మధ్య నేరుగా జరిగే వాణిజ్యం 20 కోట్ల డాలర్లకు పరిమితం అయితే దుబాయ్, సింగపూర్‌ల ద్వారా జరుగుతున్నది మాత్రం 100 కోట్ల డాలర్లుండడం. అంతేకాకుండా ఈ రెండు దేశాలు నేరుగా వాణిజ్యం జరిపితే రెండు దేశాల మధ్య ఏటా 500 కోట్ల డాలర్ల వాణిజ్యం జరిగే అవకాశం ఉన్నప్పటికీ ఆ దిశలో చర్యలు తీసుకోకుండా ఇరుదేశాలు నష్టపోతున్నాయి. మానవ హక్కులు, తైవాన్, టిబెట్ వంటి అంశాల విషయంలో అమెరికా చైనాల మధ్య విభేదాలున్నా అవి ఆ రెండు దేశాల వాణిజ్య సంబంధాలకు అడ్డురావడం లేదు. అదే విధంగా పాకిస్తాన్లో మిగులుగా ఉన్న విద్యుత్తు, చక్కెర భారతదేశానికి ఎగుమతి చేసి భారతదేశం నుండి కంప్యూటర్ సాఫ్ట్‌వేర్, ఆటోమోటివ్స్, వినియోగ వస్తువులు, భారీ ఇంజనీరింగ్ వస్తువులు, ఔషధాలు మొదలగు వస్తువులను దిగుమతి చేసుకోవడం ద్వారా రెండుదేశాలు ప్రయోజనం పొందవచ్చు. ఇందుకు, భారత్ కంటే పాకిస్తాన్ వైపు నుండి ప్రోత్సాహం లభించటం లేదు.

భారతదేశంతో ఆర్థిక సంబంధాలు పెంచుకోవడం ద్వారా భారత్-పాకిస్తాన్‌లు ఏ విధంగా లాభపడవచ్చో ఈ క్రింది ఉదాహరణల ద్వారా మరింత విపులంగా వివరించవచ్చు. పాకిస్తాన్ ఉక్కు పరిశ్రమకు అవసరం అయిన ఇనుప ఖనిజం పాకిస్తాన్‌లో అందుబాటులో లేకపోవడం వల్ల ఆ దేశం బ్రెజిల్ నుండి దిగుమతి చేసుకుంటున్నది భారతదేశం నుండి దిగుమతి చేసుకుంటే ఉత్పత్తి వ్యయం 70% తగ్గుతుందని తెలిసినా ఫలితంగా పాకిస్తాన్ ఉక్కు ఉత్పత్తి ధర విపరీతంగా పెరిగి అంతర్జాతీయ మార్కెట్‌లో పాకిస్తాన్ ఉక్కుకు గిరాకీ తగ్గింది. అదేవిధంగా ఇంజనీరింగ్ వస్తువుల ఉత్పత్తిలో సహాయం చేసుకుంటే వాటి ఉత్పత్తి వ్యయం 20% తగ్గుతుంది. ఇండియా ఔషధాలను పాకిస్తాన్ నిషేధించినందున పాకిస్తాన్‌లో మందుల ఖరీదు 30% పెరిగింది. అదేవిధంగా పాకిస్తాన్‌లో ఏటా 10 కోట్ల టైర్లకు డిమాండ్ వుంది, కాని ఆ దేశంలోని టైర్ల పరిశ్రమ కేవలం 2 లక్షల టైర్లను మాత్రమే ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. అదే భారతదేశంలో టైర్ల ఉత్పత్తి అధికమైనా వాటి దిగుమతిపై పాకిస్తాన్ అనేక ఆంక్షలు విధించింది. భారత్లో తేయాకు చౌకగా లభిస్తున్నప్పటికి పాకిస్తాన్ అధిక

ధర చెల్లించి కెన్యా నుంచి దిగుమతి చేసుకుంటున్నది. పాకిస్తాన్‌లో అధికంగా ఉత్పత్తి అవుతున్న సిమెంట్, ఎరువులు, సహజ వాయువులు, బొగ్గు వంటివి భారతదేశానికి ఉపయోగపడతాయి. రెండు దేశాల మధ్య వాణిజ్యం పెరిగితే అసలే చిన్నదిగా ఉన్న పాకిస్తాన్ మార్కెట్లను భారతీయ వస్తు సముదాయం ముంచెత్తుతాయన్నది పాకిస్తాన్ భయం. ప్రపంచీకరణ వేగంగా అమలు జరుగుతున్న కాలంలో అలాంటి భయాలు పెట్టుకుంటే నష్టపోయేది పాకిస్తానే.

## 5.9. ప్రధాన వివాదాంశాలు మరియు సమస్యలు:

### 5.9.1. శరణార్థులు (కాందిశీకుల) మరియు అల్ప సంఖ్యాకుల సమస్య:

పాకిస్థాన్ నుండి ఇండియా (భారతదేశము) కు వచ్చే మరియు ఇండియా నుండి పాకిస్థాన్‌కు వెళ్ళే కాందిశీకుల సమస్య రెండు దేశాలలోని అల్ప సంఖ్యాక వర్గాల వారితో ప్రత్యక్షంగా సంబంధం కల్గిన సమస్య. 1948 రెండు డొమీనియన్ల మధ్య కుదిరిన ఏప్రియల్ ఒప్పందం అల్పసంఖ్యాక వర్గాల వారికి రక్షణ కల్పించే బాధ్యత ఆ రెండు ప్రభుత్వాలదే అని స్పష్టంగా పేర్కొంది. భారత ప్రధానమంత్రి నెహ్రూ అల్పసంఖ్యాక వర్గాలవారి సమస్యను చర్చించడానికి పాకిస్థాన్ ప్రధానమంత్రి లియాకత్ అలీఖాన్ను ఆహ్వానించాడు. 1950 ఏప్రియల్ 8న నెహ్రూ-లియకత్ అలీఖాన్ అని పిలువబడే ఒప్పందంపై భారత్, పాకిస్థాన్‌లు రెండూ సంతకం చేశాయి. వాటి వాటి దేశాలలో అల్పసంఖ్యాకుల హక్కులను ఆ ఒప్పందం ధృవీకరించింది.

### 5.9.2. కాలువల నీటి వివాదము:

పంజాబ్‌ను అసహజంగా విభజించడం వల్ల ఈ సమస్య ఉత్పన్నమయింది. పంజాబ్ విభజన వల్ల పశ్చిమ పంజాబ్ పాకిస్థాన్ భాగంలోకి రాగా, తూర్పు పంజాబ్ భారతదేశంలోనే కొనసాగింది. దీనితో కాలువ నీటి పంపిణీ సమస్య ఉత్పన్నమయింది. అవిభజిత పంజాబ్ ఐదు నదుల ప్రదేశము-అంటే సింధు, జీలమ్, చీనాబ్ మరియు రావి (జమ్ము & కాశ్మీర్ లోని పర్వతాలలో ఉద్భవిస్తాయి) మరియు ఐదవదైన బీయాస్-సట్లెజ్‌ల కలయిక (జమ్ము & కాశ్మీర్ సరిహద్దుకున్న హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రములో ప్రవహిస్తుంది) పంజాబ్‌లోని నీటిపారుదల నెట్‌వర్క్ ఆ రాష్ట్రాన్ని "భారత ధాన్యాగారము (Grannary of India)" గా రూపొందించింది. భారత్‌లోని తూర్పు పంజాబ్ నీటి పారుదల విషయంలో తక్కువగా అభివృద్ధి చెందినది కాగా, పాకిస్థాన్‌లోని పశ్చిమ పంజాబ్ విభజనకు పూర్వపు ఇండస్ బేసిన్‌లోని అనేక కాలువల వ్యవస్థలను కల్గియున్నది. అయితే పాకిస్థాన్‌లో వున్న ఈ కాలువల వ్యవస్థలన్నీ భారతదేశంలో ఉద్భవించిన నదులనుండి ఏర్పడినవే. వాటి నియంత్రణ భారత ప్రభుత్వ ఆధీనంలో ఉన్నది. 1948 మే 4 నాటి ఒప్పందం ప్రకారం భారతదేశము తమ హెడ్ వర్క్స్ నుండి పాకిస్థాన్‌కు ఖరీదు చెల్లించే షరతుపై వారి కాలువలకు నీటిని సప్లై చేయడానికి అంగీకరించింది. అదే సమయంలో పాకిస్థాన్‌కు తన స్వంత నీటి వసతులను ఏర్పరుచుకోవలసిందిగా పిలుపు ఇచ్చింది. క్రమక్రమంగా భారతదేశము పాకిస్థాన్‌కు నీటి సప్లైని తగ్గించి అంతిమంగా ఆపు చేయడానికి కూడా అంగీకారము కుదిరింది. అయితే 1950, ఆగస్టు నెలలో పాకిస్థాన్ ఈ ఒప్పందాన్ని తిరస్కరించింది. తాము ఒత్తిళ్ళ వలన దానిపై సంతకం చేశామని అంటూ తూర్పు పంజాబ్, రాజస్థాన్‌లోని ఎండిన భూములకు నీటి పారుదల సౌకర్యాలను కల్పించేందుకు నూతన ఆనకట్టలను, కాలువలను నిర్మించడానికి భారతదేశము రూపొందించిన ప్రణాళికలను సవాలు చేయడం ప్రారంభించింది.

1951వ సంవత్సరంలో నీటిని పంచుకొనే విషయంపై భారత్, పాకిస్థాన్‌ల మధ్య మధ్యవర్తిత్వం నెరపడానికి ప్రపంచ

బ్యాంక్ అధ్యక్షుడు యూజెన్ బ్లేక్ (Eugen Blake) ముందుకు వచ్చాడు. దాదాపు ఆరు సంవత్సరాల కఠిన సంప్రదింపుల తర్వాత రెండు దేశాలు 1959లో ఒక ఒప్పందపు చిత్తు రూపమును ఆమోదించాయి. చివరకు మరి 16 నెలల తర్వాత ఇండస్ వాటర్ ట్రీటీ (సింధుజలాల ఒప్పందం)పై కరాచీలో 1960 సెప్టెంబర్ 11న నెహ్రూ మరియు అయూబ్‌ఖాన్‌లు సంతకం చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సట్లెజ్, బియాస్ మరియు రావి నదులపై భారతదేశానికి జీలం, చీనాబ్ మరియు సింధు నదులపై పాకిస్థాన్‌కు వాటి నీటిని ఉపయోగించుకోవడానికి హక్కులు లభించాయి. ఈ ఒప్పందం 1961 జనవరి 12 నుండి అమలులోకి వచ్చింది. ఈ విధంగా నదీ జలాలు / కాలువల జలాలను పంచుకొనే వివాదంపై సామరస్యంగా పరిష్కారం కుదిరింది. నెహ్రూ దానిని గుర్తుంచుకోవాల్సిన సంఘటనగా వర్ణించాడు.

**5.9.3. స్వదేశీ రాజ్యాలు లేదా సంస్థానాల సమస్య:**

బ్రిటీషు సార్వభౌమత్వం క్రింద స్వదేశీ రాజులచే పరిపాలించబడిన 567 స్వదేశీ రాజ్యాల (సంస్థానాల) భవిష్యత్తు స్వాతంత్ర్యానంతరం అత్యంత క్లిష్ట సమస్యగా తయారయింది. విభజన పరిష్కార భాగంగా ఆగస్టు 15, 1947 తర్వాత స్వదేశీ రాజులపై బ్రిటీషు సార్వభౌమత్వం తొలగిపోవడానికి, అవి భారతదేశములో గాని లేదా పాకిస్థాన్‌లో గాని చేరుటకు లేదా స్వతంత్ర్యంగా కొనసాగడానికి గాని వాటికి స్వేచ్ఛ ఇవ్వడానికి అంగీకరింపబడినదిగా అన్ని స్వదేశీ సంస్థానాలు తమ భవిష్యత్తును నిర్ణయించుకున్నాయి. కాని జునాగడ్, హైద్రాబాద్, కాశ్మీర్ సంస్థానాలు మాత్రం ఏ నిర్ణయమూ చేయలేదు. ఈ మూడు స్వదేశీ సంస్థానాల సమస్య రెండు రాజ్యాల మధ్య ఉద్రిక్తతలకు, ఘర్షణలకు దారితీసింది. కథియవాడ్‌లోని జునాగడ్ స్వదేశీ సంస్థానములోని అత్యదిక జనాభా హిందువులు, కానీ దానిని పరిపాలించేది ముస్లిం నవాబు. దానికి పాకిస్థాన్‌తో ఎట్టి భూసంబంధమైన లింకు లేదు. దాని చుట్టూ భారత భూభాగమే యున్నది. అయితే దానిపాలకుడైన ముస్లిం నవాబ్ 1947 ఆగస్టు 15న పాకిస్థాన్‌తో దానిని కలుపడానికి నిర్ణయాన్ని ప్రకటించాడు. ఇది తీవ్రమైన అంతర్గత అల్లర్లకు దారితీసింది. దానితో జునాగఢ్ దివాన్‌కు జునాగఢ్ పై పరిపాలనా నియంత్రణను తీసుకోవల్సిందిగా కోరుతూ భారత ప్రభుత్వాన్ని ఆహ్వానించ వలసిన ఒత్తిడి పరిస్థితి వచ్చింది. భారత చర్యకు పాకిస్థాన్ గట్టిగా నిరసనను తెలియజేసింది.

1948 ఫిబ్రవరి 28న ప్లెబిసైట్ నిర్వహించబడింది. ఆప్రజా నిర్ణయ సేకరణలో ప్రజల తీర్పు భారత దేశానికి అనుకూలంగా వచ్చింది. పాకిస్థాన్ ఈ సమస్యను భద్రతామండలికి ఫిర్యాదు చేసింది. అక్కడ ఈ సమస్య ఇప్పటికీ ఎటువంటి కదలిక లేకుండానే పడివున్నది. హైద్రాబాద్ సంస్థానం సమస్య భిన్నమైనది. ఇది ముస్లిం పాలకునిచే పరిపాలించబడుతున్న హిందూ మెజారిటీ స్వదేశీ సంస్థానము. అది దాని చుట్టూ భారత ఆధీనంలో స్వదేశీ సంస్థానాలచే చుట్టబడి యున్నది. హైద్రాబాద్ నిజాం తన సంస్థానాన్ని స్వతంత్రంగా వుంచాలని ప్రణాళిక వేస్తూనే భారతదేశంతో కలుపడానికి సంప్రదింపులు జరిపాడు. 1947 నవంబర్లో ఆయన భారతదేశంతో (Stand Still) ఒప్పందాన్ని కుదుర్చుకొని దానిపై సంతకం చేశాడు. అదే సమయంలో నిజాం సహాయకుడు ఖాసిం రిజ్వీ ముస్లిం మత చాందస వాదులతో ఒక సంస్థను నెలకొల్పాడు. దాని సభ్యులు రజాకార్లుగా పిలువ బడినారు. వాళ్ళు సంస్థానమంతటా భయోత్పాతాన్ని సృష్టించారు మరియు ప్రజలను హత్య చేశారు. ప్రజల ఆస్తులను దోచుకున్నారు. శాంతి, భద్రతలు కరువయ్యాయి. పాలనా యంత్రాంగమంతా దెబ్బతిన్నది. పరిస్థితి విషమించడంతో భారత ప్రభుత్వము "పోలీసు చర్యకు" దిగింది. ఆ చర్య తదుపరి, నిజాం తన స్థానాన్ని భారతదేశంలో కలిపి వేయడానికి నిశ్చయించాడు. విలీన కరణ సమస్యను సృష్టించిన మూడవ స్వదేశీ సంస్థానము జమ్ము మరియు కాశ్మీర్, కాశ్మీర్ సమస్య మరింత భిన్నమైనది మరియు జటిలమైనది. భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఇప్పటికీ కొనసాగుతున్న వివాదం జమ్ము-

కాశ్మీర్ సమస్యయే. సాంకేతికంగా అది ఇప్పటికీ భద్రతా మండలిలో పెండింగ్ సమస్యగానే యున్నది. కౌన్సిల్ ద్వారా పరిష్కారానికి అవకాశమే కనిపించడం లేదు. ఈ అంశానికి సంబంధించి వివరంగా తరువాతి భాగంలో చర్చిద్దాము.

**5.9.4. సరిహద్దు వివాదాలు:**

విభజన తదుపరి రెండు దేశాలూ తమ మధ్య సరిహద్దులను గుర్తించడంలో "రెడ్ క్లిఫ్ అవార్డ్" ప్రతిపాదికగా చర్యలను సరియైన పంథాలోనే చేపట్టాయి. పరస్పర సంప్రదింపుల ద్వారా హేతుబద్ధంగా రాజీ ఒప్పందానికి వచ్చిన రెండు దేశాలు దాదాపు 25 సంవత్సరాలలో సరిహద్దులకు సంబంధించిన సమస్యను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. తూర్పు పంజాబ్–పాకిస్థాన్ సరిహద్దును 1960వ సంవత్సరం జూన్‌లోను, రాజస్థాన్–పాకిస్థాన్ సరిహద్దును 1963వ సంవత్సరంలోను గుర్తించారు.

**5.9.5. రాణ్ ఆఫ్ కచ్:**

ఈ ప్రాంతం గుజరాత్-సింధ్ సరిహద్దున ఉన్నది. రాణ్ (Rann) కచ్ అనేది (Kutch) స్వదేజా సంస్థానంలోని ప్రాంతం. ఆ ప్రాంతం భారతదేశంలో కలవడంతో సహజంగా భారతదేశంలో భాగమయింది. కాని ఈ భూభాగంలో దాదాపు 3500 చ.మై) (నార్త్ ఆఫ్ 24 ప్యారెలెల్ అంటే 24వ అక్షాంశమునకు ఉత్తరము) వాస్తవంగా సింధ్‌లోని భాగము ఆ భాగము తమకే ఇవ్వబడాలని పాకిస్థాన్ వాదించింది. 1964 తొలిభాగంలో పాకిస్థాన్ రాణా ఆఫ్ కచ్‌కు ఉత్తర ప్రాంతమైన చాద్‌బెర్ (Chhadber) ను ఆక్రమించుకోవడానికి సైన్యాన్ని పంపింది. దీనితో 1995 ఏప్రియల్ నాటికి భారత్, పాకిస్థాన్‌ల మధ్య యుద్ధం మొదలయింది. 1965 జూన్‌లో రెండు దేశాలు యుద్ధ విరమణకు అంగీకరించాయి. ఈ యుద్ధ విరమణ జులై 1 నుండి (1965 సంవత్సరం) అమలులోకి వస్తుందని ప్రకటించాయి. రెండు దేశాలు తమ సైన్యాలను 1965 జనవరి 1 నాటి స్థితికి వెనుకకు వెళ్ళడానికి అంగీకరించాయి. ఈ వివాదాన్ని ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన మధ్యవర్తిత్వ ట్రిబ్యునల్‌కు (Arbitration Tribunal) సమర్పించడానికి, దాని తీర్పుకు బద్ధమై ఉండటానికి ఆమోదం తెలిపాయి ట్రిబ్యునల్ అవార్డు 1968లో ఇవ్వబడింది రాణ్ ఆఫ్ కచ్‌లో నూటికి 90 పాళ్ళు భారతదేశానికి చెందుతుందని మిగిలిన 350 చదరపు మైళ్ళ భాగము పాకిస్థాన్‌కు చెందుతుందని 306 టిబ్యునల్ తన అవార్డును ప్రకటించింది. భారతదేశము ఆ అవార్డు నిర్ణయాన్ని సమంజసమని భావించకపోయినా బేషరతుగా దాన్ని ఆమోదించటానికి నిర్ణయించుకొన్నది.

**5.9.6. కాశ్మీర్ సమస్య:**

తన సంస్థానాన్ని భారతదేశం లేదా పాకిస్థాన్‌తో కలిపివేసే అంశాన్ని కాశ్మీర్ మహరాజా హరిసింగ్ వాయిదా వేశాడు. దాంతో గిరిజనుల సహాయంతో కాశ్మీర్ను తాను పొందడానికి పాకిస్థాన్ ప్రణాళికలను సిద్ధం చేసుకుంది. కాశ్మీర్‌పై దాడి చేసే గిరిజనులకు పాకిస్తాన్ సైన్యము పూర్తి సహాయ సహకారాలను అందించింది. ఈ దురాక్రమణదారులను తిప్పికొట్టడానికి కాశ్మీర్ మహరాజా భారత సహాయాన్ని అర్థిస్తూ తన సంస్థానాన్ని భారత్తో కలిపి వేయడానికి నిర్ణయించడంతో పాకిస్థాన్ ఆకాంక్ష దెబ్బతిన్నది. కాశ్మీర్ ప్రజల పార్టీ అయిన నేషనల్ కాన్ఫరెన్స్ మహారాజా నిర్ణయాన్ని జలపరిచింది భారత ప్రభుత్వము కాశ్మీరీ ప్రజలకు, ఆక్రమణ దారులను పారద్రోలి కాశ్మీర్‌లో పూర్తి శాంతి భద్రతలను నెలకొల్పిన తర్వాత కాశ్మీర్ సమస్యను నిర్ణయించడానికి ప్రజాభిప్రాయ సేకరణ (Rlebiscite) జరిపిస్తామని వాగ్దానం చేసింది. అయితే కాశ్మీర్‌ను భారత్‌లో కలిపి వేయడాన్ని పాకిస్థాన్ తిరస్కరించింది. ఈ తిరస్కరణ భారత్, పాకిస్థాన్‌ల మధ్య కాశ్మీర్ వివాదాన్ని ఉద్భవింపజేసింది. 1947

నవంబర్‌లో మౌంట్‌బాటెన్ ప్రభువు వివాదాన్ని పరిష్కరించడానికి ప్రయత్నము చేశాడు. అయితే సమస్యకు సంప్రదింపులతో పరిష్కారము సాధ్యము కాదనేది స్పష్టమయింది. ఫలితంగా 1948 జనవరి 1 న భారతదేశము ఈ విషయాన్ని ఐక్యరాజ్య సమితి భద్రతామండలి దృష్టికి తీసుకెళ్లింది. అప్పటినుండి కాశ్మీర్ వాదం భద్రతా మండలిలోనే ఉన్నది. భద్రతామండలి సమస్య పరిష్కారానికి “5” గురు సభ్యులతో యునైటెడ్ నేషన్స్ కమీషన్ ఫర్ ఇండియా అండ్ పాకిస్థాన్ (UNCIP) ను ఏర్పరిచింది. 1948వ సంవత్సరం డిసెంబర్‌లో కమీషన్ కాశ్మీర్‌లో యుద్ధవిరమణ ఒప్పందాన్ని చేయడంలో విజయవంతం అయింది. ఈ ఒప్పందం 1948వ సంవత్సరం జనవరి 1 నుండి అమలులోకి వస్తుందని తెలుపబడుతుంది. కాని ప్రధాన సమస్య పరిష్కారము అంటే ఉండిపోయింది. 1960వ సంవత్సరం నాటికి కాశ్మీర్ సమస్య పరిష్కారములో భద్రతామండలి అసమర్థత స్పష్టమయింది. 1962వ సంవత్సరంలో భారతపై చైనా దాడి తదుపరి పాకిస్థాన్ కాశ్మీర్ అంశానికి పరిష్కారాన్ని కనుగొనడంలో ఎక్కువ ఆతృతను కనపరిచింది. ఈ సమయానికి భారతదేశం కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమనే వాదనను వ్యక్తం చేసింది అయినా కాశ్మీర్ అంశాన్ని పాకిస్థాన్‌తో ద్వైపాక్షికంగా చర్చించాలనే ప్రతిపాదనను ఆమోదించింది.

### 5.9.7. 1965 యుద్ధము:

1975వ సంవత్సరంలో పాకిస్థాన్ భారత్‌పై దాడిచేసింది. ఈ పర్యాయము భారత్, పాకిస్థాన్ ఆక్రమణలో చట్ట వ్యతిరేకంగా ఉన్న కొన్ని క్రొత్త ప్రాంతాలను ఆక్రమించుకొన్నది. 1966వ సంవత్సరంలో రెండు దేశాల మధ్య తాష్కెంట్ ఒప్పందం కుదిరింది. రెండుదేశాలు తమ మధ్యనున్న అంశాలను, సమస్యలను ద్వైపాక్షికంగా సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవడానికి అంగీకరించాయి. ఈ ఒప్పందం కూడా రెండుదేశాల మధ్య సత్సంబంధాలను ఏర్పరచడంలో విఫలమయింది. కాశ్మీర్ సమస్య ఆపరిష్కృతంగానే మిగిలిపోయింది.

### 5.9.8. 1971 యుద్ధము:

1971వ సంవత్సరం డిసెంబర్‌లో రెండు దేశాల మధ్య మూడవ పర్యాయము యుద్ధం ఏర్పడింది. ఈ పర్యాయము భారతదేశం పాకిస్థాన్‌పై నిర్ణయాత్మక విజయాన్ని సాధించింది. పాకిస్థాన్ తూర్పు పాకిస్థాన్‌లో (ఇప్పటి బంగ్లాదేశ్) సైనికంగా ఓటమి పాలయింది. పాకిస్థాన్‌కు చెందిన కొన్ని ముఖ్యమైన మరియు కీలకమైన పాకిస్థాన్ ప్రాంతాలను ఆక్రమించే స్థానంలో ఉన్నది భారతదేశము. అయితే ఇండో-పాక్ సంబంధాల్లో సాధారణ పరిస్థితిని ఏర్పరచేందుకు భారతదేశం సిమ్లా శిఖరాగ్ర సమావేశాన్ని జరుపడానికి అక్కడ కుదిరే ఒప్పందంపై సంతకం చేయడానికి నిశ్చయించుకొన్నది.

### 5.9.9. సిమ్లా ఒప్పందం-1972:

సహకారము, శ్రేయస్సు లాంటి సుహృద్భావ వాతావరణంలో భారత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ, పాకిస్థాన్ అధ్యక్షుడు భుట్టోల మధ్య చరిత్రాత్మక శిఖరాగ్ర సమావేశం జరిగింది. 1972వ సంవత్సరం జూలై 3న భారత్, పాకిస్థాన్‌ల మధ్య సిమ్లా ఒప్పందంపై సంతకాలు జరిగాయి. తాష్కెంట్ ఒప్పందంపై ఇది చాలా వరకు అభివృద్ధి పరుచబడిన ప్రత్యేక ఒప్పందంగా పరిగణించబడుతుంది. శాంతియుత సహజీవనము, పరస్పరం ప్రాదేశిక సమగ్రతలను గౌరవించడం, పరస్పరము ఒకరి అంతర్గత వ్యవహారాల్లో మరొకరు జోక్యం చేసుకొనకుండా ఉండటం మంచి పొరుగు సంబంధాలు, సంబంధాలతో సాధారణ పరిస్థితి మొదలగు సిద్ధాంతాలను, లక్ష్యాల యెడల విశ్వాసాన్ని కూడా ఈ ఒప్పందం ధృవపరిచింది. రెండు దేశాలు తమ విభేదాలను ద్వైపాక్షిక సంప్రదింపుల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోడానికి ఈ ఒప్పందం ద్వారా నిర్ణయించుకున్నాయి. దశలవారీగా ఒకటి తర్వాత మరొకటి చొప్పున సామాజిక, సాంస్కృతిక, వాణిజ్య మరియు ఆర్థిక

సంబంధాలలో సాధారణ స్థితిని తీసుకుని రావడానికి రెండు దేశాలు పరస్పరం ఆమోదించాయి. సిమ్లా ఒప్పందం తర్వాత 1971వ సంవత్సరం డిసెంబర్ 17 నాడు ఉన్న నియంత్రణ రేఖ క్రొత్త యుద్ధ విరమణ రేఖగా అమలులోకి వచ్చింది. తాష్కంట్ ఒప్పందం కన్నా ఈ ఒప్పందం భారతదేశాన్ని ఉత్తమ స్థానములో తీసుకుని వచ్చింది. కొన్ని ఉన్నతమైన కీలక స్థానాలపై భారత్కు నియంత్రణ లభించింది. వాస్తవ నియంత్రణ రేఖ రెండు దేశాల మధ్య వాస్తవ సరిహద్దు అయింది.

### 5.9.10. సందేహాలు:

1972-1986; 1972-1979 మధ్య కాలంలో భారత్, పాకిస్థాన్లు రెండును తమ మధ్య సంబంధాలలో సాధారణ పరిస్థితిని నిర్వహించడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాయి. అయితే అత్యాధునిక ఆయుధాలకై పాకిస్థాన్ మరింత తహతహలాడటం, భుట్టో ఇస్లామిక్ బాంబు ప్రస్తావన, కాశ్మీర్పై వరుసగా కొనసాగుతున్న విభేదాలు మరియు కాశ్మీర్ సమస్యను ఐక్యరాజ్య సమితిలో పునఃప్రస్తావించేందుకు పాకిస్థాన్ చేస్తున్న పదే పదే హెచ్చరికలు, భారత్-సోవియట్ యూనియన్ల మధ్య అభివృద్ధి చెందుతున్న స్నేహము, ఆఫ్ఘనిస్థాన్ వివాదము, చైనా-పాకిస్థాన్ల అక్ష కూటమి ఏర్పాటు, అమెరికా ఆయుధాల అమ్మకం, సిక్కింను తమ భూభాగంలో కలుపుకోవడంతో భారత్కు వ్యతిరేకంగా చైనా-పాక్ ప్రతిస్పందన మొదలగు అంశాలు రెండు దేశాల మధ్య సాధారణ సంబంధాలు నెలకొల్పడానికి అవరోధం అయ్యాయి.

ఎనభైల తొలికాలంలో యుద్ధము లేని ఒప్పందం (No War Pact) రెండుదేశాల ప్రధాన అంశం అయింది. వాణిజ్య మరియు సాంస్కృతిక సంబంధాల నిర్వహణకు ఉమ్మడి ఇండో-పాక్ కమీషన్ ఏర్పరచడానికి ప్రయత్నాలు 10 చేయబడినవి. అయితే ఎనభైల మధ్యకాలంలో వాటి సంబంధాలలో తిరిగి ఉద్రిక్తత ప్రారంభమయింది.

### 5.9.11. సియాచెన్ గ్లేసియర్:

1987 సెప్టెంబర్లో పాకిస్థాన్ సియాచెన్ గ్లేసియర్ ప్రాంతంలోని భారత స్థావరాలపై దాడి చేసింది. సియా లాకల్ బిలాఫాండ్ (Sia La col. Bilafond) మరియు సాల్టోరో (Saltoro) కనుమను ఆక్రమించుకోవడానికి పాకిస్థాన్ చేసిన ప్రయత్నాలను భారత సైన్యం వమ్ము చేసింది. మళ్ళీ 1988వ సంవత్సరం జూన్లో బిలాఫాండ్లోని స్థావర ప్రాంతాన్ని ఆక్రమించటానికి ప్రయత్నించింది. ఆ తదుపరి సియాచెన్ రెండు దేశాల మధ్య సాయుధ సంఘర్షణలకు నెలవయింది. 1988వ సంవత్సరం నుండి లడఖ్లోని సియాచెన్ గ్లేసియర్ పూ నియంత్రణను సంపాదించుకోవడానికి పాకిస్థాన్ తహతహలాడుతున్నది. ఆ ప్రాంతాన్ని నియంత్రణ చేసే భద్రతా సిబ్బందిపై పాకిస్థాన్ దాడిచేస్తున్నది. సియాచెన్పై పాకిస్థాన్ హక్కులను భారత్ పూర్తిగా తిరస్కరించింది. బలవంతంగా సియాచెన్ను ఆక్రమించుకుని తన స్థానాన్ని బలపరుచుకోవడానికి పాకిస్థాన్ ప్రయత్నిస్తున్నది. ఇప్పటికీ సియాచెన్ వల్ల రెండు దేశాల మధ్య సంఘర్షణలు కొనసాగుతూనే ఉన్నాయి.

## 5.10. సహకార వాతావరణము నిరుపయోగ ప్రయత్నాలు:

ప్రచ్ఛన్న యుద్ధానంతర పరిస్థితి ప్రపంచ మరియు ప్రాంతీయ స్థాయిలో మార్పులు తెచ్చినప్పటికీ భారత్-పాక్ సంబంధాల్లో మాత్రం ఎట్టి మార్పులేదు. భారత వ్యతిరేక ప్రచారాలను సాగించడంలో పాకిస్థాన్లో మార్పు రాకపోవడమే ఇందుకు కారణము.

కాశ్మీర్ తీవ్రవాదులకు పాకిస్థాన్ సహాయం చేయడం, 1992వ సంవత్సరం డిసెంబర్ 6న అయోధ్యపై పాకిస్థాన్ ప్రారంభించిన భారత్ వ్యతిరేక ప్రచారం రెండు దేశాల మధ్య స్నేహ, సహకారముల కొరకు జరిగే ప్రయత్నాలకు అవరోధం

ఏర్పడింది.

1997 సంవత్సరము భారత్-పాకిస్థాన్ సంబంధాల్లో ఒక మార్పు అనవచ్చు. ఆ సంవత్సరము ప్రజలతో ప్రజల సంబంధాన్ని (Track - II) శక్తివంతం చేసే పద్ధతిలో భారత్-పాక్ సంబంధాలు మొదలయ్యాయి. భారతదేశం ఏకపక్షంగా పాకిస్థాన్ పౌరులకు వీసా నిబంధనలను సడలించింది. ప్రధానమంత్రి గుజ్రాల్ ప్రధానమంత్రి నవాజ్ షరీఫ్‌ను షార్క్ శిఖరాగ్ర సమావేశ సందర్భంగా మాలెలో కలిశాడు. ఉన్నత స్థాయిలో ఈ ఇరువురి మధ్య జరిగిన ఈ సమావేశం రెండు దేశాల మధ్య సంబంధాలలో సాధారణ పరిస్థితిని ఏర్పరచడానికి అవకాశాలను పెంచింది. రెండు దేశాల మధ్య "హాట్ లైన్" పునరుద్ధరణ ఇరుదేశాల నాయకుల మధ్య నేరుగా టెలిఫోన్ సంబంధాలను తెరిచింది. విశ్వాస నిర్మాణ చర్యలుగా (Confidence Building Measures (or) CBM in short) భారత, పాకిస్థాన్‌లకు చెందిన జాలరులను విడిచి పెట్టడానికి ఇరుదేశాలు అంగీకరించాయి. తమ మధ్య ఉన్న అంశాలు లేదా సమస్యలను చర్చించడానికి, పరిష్కరించడానికి జాయింట్ వర్కింగ్ గ్రూపులను ఏర్పరచడానికి ఇరుదేశాల నాయకులు అంగీకరించారు. ఆ సమస్యలు ముఖ్యంగా శాంతి భద్రతలు, సిబిఎం, జమ్ము-కాశ్మీర్ సమస్య వీటికి అత్యున్నత ప్రాధాన్యతను ఇవ్వాలని నిర్ణయించుకున్నారు ఇరుదేశాల అధినేతలు. ఈ సమస్యలకు చర్చలు విదేశాంగ కార్యదర్శుల స్థాయిలో జరుగాలని నిర్ణయించబడింది.

ఈ ప్రయత్నాలు రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలలో ఆరోగ్యకరమైన దృక్పథాన్ని ఏర్పరుచాయి. 1997వ సంవత్సరం నవంబర్‌లో చోగం సమావేశంలో కాశ్మీర్ సమస్య లేవనెత్తడానికి పాక్ చేసిన ప్రయత్నము విఫలమయింది. ఇది రెండు దేశాల మధ్య ఏ సంభాషణ జరుగకుండా కొట్టి వేసింది. పాకిస్థాన్ భారతదేశం కఠినమైన విధానాన్ని అనుసరిస్తున్నదని నిందించసాగింది. ఫలితంగా సంభాషణల పద్ధతి నిలిచిపోయింది. అప్పటినుండి రెండు దేశాల భారీ అనుభవాలను చవిచూసాయి. ప్రథమంగా 1988 మే 11 మరియు 13 తేదీలలో భారతదేశం "5" అణు పరీక్షలను నిర్వహించింది. తదుపరి పాకిస్థాన్ కూడా మే 28న అణుపరీక్షలను నిర్వహించింది. రెండవ మార్పు ఏమిటంటే 1999 ఫిబ్రవరి 19న భారత ప్రధానమంత్రి వాజ్‌పేయ్ బస్సులో ప్రయాణం చేసి వాఘా సరిహద్దును దాటి పాకిస్థాన్ అధనతను (ప్రధానమంత్రిని) కలుసుకున్నాడు. ఈ బస్సు సర్వీస్ దౌత్యముతో భారత్ పాక్ సంబంధాలలో నూతన శకం ప్రారంభమయిందని అనిపించింది. లాహోర్ డిక్లరేషన్, జాయింట్ స్టేట్‌మెంట్ మరియు మెమోరాండమ్ ఆఫ్ అండర్ స్టాండింగ్ అను మూడు డాక్యుమెంట్స్‌పై సంతకాలు చేయబడినవి. ప్రధానమంత్రులిరువురూ శాంతి, భద్రత చర్చలను ప్రత్యేకంగా అణు సంబంధ అంశాలపై చర్చను పరిగణలోకి తీసుకున్నారు. ఇరువురు ఆయుధ పోటీని తప్పించడానికి, ఆ ప్రాంతంలో అణు నియంత్రణను, భద్రతను పెంపొందించడానికి అణు మరియు సంప్రదాయ సి.బి.ఎం లను అనుసరించడానికి అంగీకరించారు. ఇక మూడవ మార్పు కార్గిల్ యుద్ధము, నిరాశ, నిస్పృహలతో పాకిస్థాన్ భారత నియంత్రణ రేఖవైపు కార్గిల్ సెక్టర్‌లోకి చొచ్చుకురావడానికి ప్రయత్నించింది. ఇదే కార్గిల్ యుద్ధము 1998-99 నాటి ఈ సంఘటన రెండు దేశాల సంబంధాలలో ఒక చీకటి మలుపు. 1999 మే 26న భారతదేశము తమ సైనికదళము మరియు విమాన బలముల "ఆపరేషన్ విజయ్" అనే ఉమ్మడి ఆపరేషన్‌ను ప్రారంభించింది. రెండు నెలల సమయంలోనే ఆక్రమిత ప్రాంతాలను విముక్తి చేయడంలోను, సమర్థవంతంగా నియంత్రణ రేఖను పునరుద్ధరించడంలోను విజయం సాధించింది. భారతదేశము కార్గిల్‌లో విజయాన్ని సాధించడమే గాక తన వాదనకు ప్రపంచవ్యాప్తంగా సమర్థతను చేకూర్చుకున్నది. పాకిస్థాన్ మిత్రదేశాలు, యునైటెడ్ స్టేట్స్, చైనాలతో సహా అంతర్జాతీయ సమాజమంతా కాశ్మీర్‌లో నియంత్రణ రేఖను పునరుద్ధరించి గౌరవించాల్సిందిగాను, సిమ్లా ఒప్పందము మరియు లాహోర్ డిక్లరేషన్‌ల ప్రాతిపదికగా భారతదేశంలో

ద్వైపాక్షిక చర్చలు ప్రారంభించాల్సిందిగాను పాకిస్థాన్‌కు పిలుపు ఇచ్చాయి.

## 5.11. ముగింపు:

సైనికంగాను, దౌత్యపరంగాను ఓటమి పాలయినప్పటికీ పాకిస్థాన్ ఇంకా భారత్ వ్యతిరేక విధానాన్నే అనుసరిస్తున్నది. ఇప్పుడు పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని, అంతర్జాతీయ ఉగ్రవాదాన్ని పోషిస్తున్నది. తన భద్రతా దళాలను పంపి దొంగ యుద్ధాలకు (Proxy Wars) దిగుతున్నది. భారత్-పాకిస్థాన్ సంబంధాల్లో కాశ్మీర్ ఇప్పటికీ అపరిష్కృత భారీ సమస్యగానే కొనసాగుతున్నది.

## 5.12. నమూనా ప్రశ్నలు:

**వ్యాసరూప ప్రశ్నలు:**

1. ఒక దేశ విదేశాంగ విధానాన్ని నిర్ణయించే కారకాలను చర్చించుము?
2. అమెరికా-భారతదేశ సంబంధాలను ప్రభావితం చేస్తున్న అంశాలను సంక్షిప్తంగా వివరించుము?
3. ప్రచ్ఛన్న యుద్ధానంతరం భారత్-అమెరికా సంబంధాలను తెలుపుము?
4. భారత్-పాకిస్తాన్ సంబంధాలను వివరంగా చర్చించుము?

**సంక్షిప్త ప్రశ్నలు:**

1. కాశ్మీర్ సమస్య
2. భారత్-పాకిస్తాన్ నదీజలాల సమస్య

## 5.13. ఆధార గ్రంథాలు:


1. V.P. Dutt - India's Foreign Policy
2. Bimal Prasad ed. - India's Foreign Policy
3. Robert.W.Bradnock - India's Foreign Policy Since 1971
4. Surjit Mansingh - India's Search for Power
5. T.N. Kaul - Diplomacy in Peace and War
6. K.P. Misra and K. R. Narayan ed. - Non-Alignment in Contemporary International Relations
7. K.P. Misra - Non- Alignment Frontiers and Dynamics.


- డా॥ కె.వి.ఆర్. శ్రీనివాస్.

పాఠం - 6

# భారతదేశం-నేపాల్ సంబంధాలు

**6.0. లక్ష్యాలు:**

ఈ భాగాన్ని అధ్యయనము చేసిన తరువాత విద్యార్థులుగా మీరు

- ప్రధాన వివాదాంశాల గూర్చి తెలుసుకుంటారు.
- 1950 మిత్రత్వ ఒప్పందం గూర్చి తెలుసుకుంటారు.
- కాలాపాని గూర్చి తెలుసుకుంటారు.
- సరిహద్దు సమస్య, లక్ష్మణ్‌పూర్ బ్యారేజీ సమస్య గూర్చి తెలుసుకుంటారు.
- చైనా కారకం, శాంతి మండల సమస్య గూర్చి తెలుసుకుంటారు.
- సహకార వాతావరణం గూర్చి తెలుసుకుంటారు.

**విషయక్రమం:**


**6.1.** పరిచయం

**6.2.** ప్రధాన వివాదాంశాలు మరియు సమస్యలు

**6.2.1. 1950 మిత్రుత్వ (స్నేహ) ఒప్పందం**

**6.2.2. కాలాపాని**

**6.2.3. సరిహద్దు సమస్య**

**6.2.4. లక్ష్మణ్‌పూర్ బ్యారేజీ సమస్య**

**6.2.5. చైనా కారకం**

**6.2.6. శాంతి మండలము సమస్య**

**6.2.7. వ్యాపారము మరియు రవాణా సంధికి సంబంధించిన సమస్య**

**6.2.8. భద్రతా సమస్య**

**6.2.9. నేపాల్‌కు ఆర్థిక సహాయం**

**6.3.** సహకార వాతావరణము వైపు

**6.4.** రాజకీయ సంబంధాలు

**6.4.1. భారతదేశమును సందర్శించిన నేపాల్ దేశ ప్రముఖులు**

**6.4.2. నేపాల్‌ను సందర్శించిన భారతదేశ ప్రముఖులు**

**6.5.** నేపాల్-భారత్ ఆర్థిక సంబంధాలు

**6.5.1. భారతదేశ ఆర్థిక సహాయంతో చేపట్టిన భారీ మరియు మధ్యంతర ప్రాజెక్టులు**

**6.6.** జలవనరుల్లో సహకారం

**6.7.** వాణిజ్యం, రవాణా మరియు పెట్టుబడులు

**6.8.** భద్రతా సహకారం మరియు సరిహద్దు నిర్వహణ

**6.9.** బహుపాక్షిక మరియు ప్రాంతీయ వేదికలు

**6.10.** ముగింపు

**6.11.** నమూనా ప్రశ్నలు

**6.12.** ఆధార గ్రంథాలు

## 6.1. పరిచయం:

### భారతదేశం మరియు నేపాల్:

నేపాల్ రాజ్యము ఉత్తరాన చైనా నియంత్రిత టిబెట్‌తోను మిగిలిన మూడు వైపులా భారత భూభాగముతోను చుట్టబడి వున్నది. ఎం.ఎస్. రాజన్ అభిప్రాయంలో "భాష మరియు మత వ్యవహారాల్లోను, దేవుడు & దేవతల విషయంలోను, ఆహారము మరియు వస్త్రాల విషయములోను భారతదేశము, నేపాల్‌లు రెండునూ ప్రపంచములోని మరి ఏ మూడవ దేశముతోనూ లేనంతగా పోలికలను కల్గి ఉన్నాయి".

1769వ సంవత్సరంలో మహారాజా పృథ్వీ నారాయణ నేపాల్ రాజకీయ ఏకీకరణ జరిపి రాజరికాన్ని నెలకొల్పేంత వరకు నేపాల్ సార్వభౌమాధికార రాజ్యముగా వ్యవస్థీకృతం కాలేదు. 1846వ సంవత్సరంలో రాణా జంగ్ బహదూర్ అధికారాన్ని హస్తగతం చేసుకొని రాజును నామమాత్రము రాజ్యాధినేతను చేశాడు. రాణా కుటుంబ సభ్యులే దాదాపు ఒక శతాబ్దంకు పైగా వారసత్వ ప్రధానమంత్రుల ముసుగులో నేపాల్‌ను పరిపాలించారు. 1951వ సంవత్సరం వరకు రాణాలే నిజమైన పాలకులుగా కొనసాగారు. ఆ సంవత్సరములో (1951) భారత ప్రభుత్వ నైతిక సహకారాలతో నేపాలీయులు తిరిగి రాజరికాన్ని పునరుద్ధరించగలిగారు. రాజరికము ప్రజాస్వామ్యంతో కలిపి ప్రయోగము చేయబడింది. 1961వ సంవత్సరంలో ఈ విధానము మార్చబడింది. పార్లమెంటు రద్దు చేయబడింది. రాజకీయ పార్టీలు నిషేధింపబడినాయి. భారతదేశము సరిహద్దు దిగ్బంధనము చేసి ఒత్తిడి తేవడముతో 1989వ సంవత్సరంలో నేపాల్ రాజు బహుళ పార్టీ ప్రజాస్వామ్య వ్యవస్థను పునరుద్ధరించి రాజ్యాంగ బద్ధ రాజరిక వ్యవస్థను తిరిగి నెలకొల్పాడు. నేపాల్ విషయంలో భారతదేశపు శ్రద్ధ చారిత్రక, మత మరియు వ్యూహాత్మక కారణాల ప్రాతిపదికగా సహజమైంది. రెండునూ ఒకదాని భద్రత రెండవ దేశంలోని స్థిరత్వం దాని శక్తిపై ఆధారపడి ఉన్నదని భావిస్తున్నాయి.

## 6.2. ప్రధాన వివాదాంశాలు మరియు సమస్యలు:

### 6.2.1. 1950 మిత్రుత్వ (స్నేహ) ఒప్పందం:

భారత్-నేపాల్‌ల అన్ని సంబంధాలను పరిగణలోకి తీసుకొన్నది. భారతదేశం రెండు రాజ్యాల మధ్య సార్వభౌమత్వ సమానత మరియు మంచి పొరుగు సంబంధాల ఆధారంగా భారత్-నేపాల్ సంబంధాలను తిరిగి నిర్వచించడానికి శ్రద్ధ, చొరవ చూపించింది. ఫలితంగా 1950 జూన్ 31న తొమ్మిది నెలల దౌత్యపరమైన సంప్రదింపుల తదుపరి, చివరగా శాంతి

మరియు స్నేహ ఒప్పందం రెండు దేశాల మధ్య కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారము "రెండింటిలో ఏ దేశ ప్రభుత్వమూ విదేశీ దురాక్రమణదారునిచే తమ శాంతి, భద్రతలకు భంగము కలుగటాన్ని సహించదు. మూడవ దేశమునుండి ఏదైనా ముప్పు ఏర్పడితే రెండు దేశాలు తమలో తాము సంప్రదించుకొని చర్యలు తీసుకోవడానికి పరస్పరం ఆమోదించుకున్నాయి". నేపాల్ భారతదేశము నుండి యుద్ధ సామాగ్రిని కొనుక్కోవడానికి నిర్ణయించుకొంది. ఆ సంధి (ఒప్పందం) ఏ ఇతర దేశం నుండియైనా యుద్ధ సామాగ్రిని కొనదల్చుకుంటే నేపాల్ భారతదేశాన్ని సంప్రదిస్తుంది. ఆ సంప్రదింపుల తర్వాత "ఆయుధ పరికరాలు, లేదా యుద్ధ సామాగ్రి మరియు పరికరాలు తమ అవసరమైన మేరకు తమ భద్రత దృష్ట్యా భారతదేశంనుండి గాని, భారత భూభాగం ద్వారా గాని నేపాల్ దిగుమతి చేసుకొంటుంది".

ఒప్పందంపై సంతకం చేసిన తదుపరి భారతదేశము 17 చెక్‌పోస్ట్‌ను టిబెట్, భూటాన్‌ల మధ్య కదలికలను పరిశీలించడానికి ఏర్పరిచింది. భారత, నేపాల్ వ్యక్తులే ఉమ్మడిగా ఈ చెక్‌పోస్టులను నిర్వహించేవారు. నేపాల్ "సైన్యానికి శిక్షణ ఇవ్వడానికి, దానిని వ్యవస్థీకరించడానికి ఖాట్మండులో భారత సైనిక మిషన్ ఒకటి స్థాపించబడింది.

భారత్-నేపాల్‌ల మధ్య ప్రత్యేక సంబంధం 1950వ సంవత్సరం జూలై 31న రెండు దేశాలు ఆమోదించి సంతకం చేసిన వర్తక మరియు వాణిజ్య సంధి ద్వారా మరింత విస్తృతం చేయబడింది. ఈ సంధి రెండు దేశాల మధ్య సంబంధాలను అభివృద్ధి పరచడంతో బాటు భారత భూభాగం గుండా పూర్తి మరియు అపరిమిత హక్కును, వాణిజ్య వస్తువులు మరియు ఉత్పత్తులను స్వేచ్ఛగా రవాణా చేయుటకు కల్పించింది.

ఈ సంధిని తమపై రుద్దారని నేపాలీయులు భావిస్తున్నారు. నేపాల్ ప్రజాస్వామిక దేశం (1950వ సంవత్సరంలో) కానప్పటికీ భారతదేశము బ్రిటీషు ప్రభుత్వ వలసవాదమునకు అనంతశక్తిగా నేపాల్‌ను బలవంతంగా ఈ సంధికి ఒప్పించినదని వారి అభిప్రాయము.

**6.2.2. కాలాపాని:**

కాలాపాని ప్రాంతములో 75 కి.మీ. భూభాగమునకు సంబంధించి భారత్ నేపాల్‌ల మధ్య వివాదం కొనసాగింది. ఇక్కడే చైనా, భారత్ మరియు నేపాల్‌ల భూభాగం కలుస్తుంది. చైనా మరియు భారతదేశముల మధ్య 1962వ సంవత్సర యుద్ధము తర్వాత భారత సైన్యము ఆ ప్రాంతాన్ని ఆక్రమించుకొన్నది. బ్రిటీషు తూర్పు ఇండియా కంపెనీ మరియు నేపాల్ మధ్య 1816వ సంవత్సరంలో సుగౌలి సంధిని (Sugauli Treaty) వ్యాఖ్యానించే విషయంపై రెండు దేశాల మధ్య భేదాలున్నాయి. సుగౌలి సంధి మహాకాళి నది (భారతదేశంలో ఇది సార్దా నది Sarda River) వెంబడి సరిహద్దును నిర్ణయించింది. 1997వ సంవత్సరంలో నేపాలీ పార్లమెంట్ ఆనది యొక్క హైడ్రో ఎలక్ట్రిక్ అభివృద్ధికి ఒక సంధిని ఆలోచించడంతో రెండు దేశాల మధ్య ఉన్న వివాదము మరింత తీవ్రమైంది. నేపాల్ లింపియాధురాను ఆధారంగా పరిగణించగా, భారతదేశము లిపులేక్‌ను తన భాగంగా అంటున్నది. నేపాల్ తనవాదనను సమర్థించుకోవడానికి 1856 మ్యాపును చూపుతున్నది. ఈ మ్యాపును నేపాల్ బ్రిటీషు ఇండియా కార్యాలయము నుండి సంపాదించింది. రెండు దేశాలు ఈ వివాదంపై అనేక పర్యాయాలు సమావేశమై దానిని పరిష్కరించడానికి ఉమ్మడి సర్వేను గురించి చర్చించాయి. భారత్-నేపాల్ మధ్య ఉన్న వివాదం చిన్నదే అయినా 1962వ సంవత్సరలో చైనా మరియు భారతదేశం మధ్య కొనసాగిన ఉద్రిక్తతలు ఆ వివాదాన్ని మరింత ఎక్కువ చేసింది. ఈ వివాదాస్పద ప్రాంతము చైనా-భారత్ సరిహద్దుకు సమీపంలో ఉండటం వల్ల అది మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నది.

**6.2.3. సరిహద్దు సమస్య:**

రెండు దేశాల మధ్య ఉత్తరప్రదేశ్, బీహార్ మరియు పశ్చిమ బెంగాల్‌కు దగ్గరలో నున్న 1800 కి.మీ. భారత్-నేపాల్ సరిహద్దు ప్రాంతము రెండుదేశాలకు అత్యంత ప్రాధాన్యత కల్గియున్నది. మందుల వ్యాపారమునకు మరియు ఉగ్రవాద కార్యక్రమాలకు నేపాల్ భారత్ సరిహద్దు నిలయం అవుతున్నదని నేపాల్ భావిస్తుంటే మందుల వ్యాపారానికి, స్త్రీల వ్యాపారానికి, చట్ట విరుద్ధ కార్యక్రమాలు & వ్యాపారాలకు పెద్ద ఎత్తున నేపాల్‌నుండి భారత్‌లోకి వలసలకు ఆ సరిహద్దు ఉపయోగించబడుచున్నదని భారతదేశం అంటున్నది. నేపాలీయులలో దాదాపు ఐదింట ఒక వంతు మంది (1/5 వంతు) ఉద్యోగాల కొరకు, నివాస మేర్పరుచుకోవడానికి భారతదేశంలోకి వలస వస్తున్నారు. సరిహద్దు జిల్లాలలో నివసిస్తున్న నేపాలీయులు కూడా బీహార్, ఉత్తరప్రదేశ్ నుండి వలస వస్తున్నారని ఫిర్యాదు చేస్తున్నారు. సర్వసాధారణంగా భారతదేశంలో నిర్లక్ష్యం చేయబడే సమస్య సరిహద్దు క్రమబద్ధీకరణ చట్ట వ్యతిరేక కార్యక్రమాలను, చర్యలను అదుపులో ఉంచుతుందని ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుందని వారి అభిప్రాయము. దురదృష్టవశాత్తు చిన్న అంశాలే నేపాల్‌లో ఉద్రేకాలను ఏర్పరుస్తాయి. ఇటీవలి కాలంలో అంగీకరించిన ఒప్పందాల ప్రకారము ఒకరి భూభాగాలను నుండి మరొకరి భూభాగంపై విమాన ప్రమాణం చేసేటప్పుడు రెండు దేశాల పౌరులు తమ వెంట పాస్‌పోర్ట్ లాంటి పత్రాలను తీసుకొని వెళ్ళాలని నిర్దేశిస్తున్నాయి. అయితే నిబంధనలో భూమిపై చేసే ప్రయాణాలను చేర్చలేదు.

**6.2.4. లక్ష్మణ్‌పూర్ బ్యారేజీ సమస్య:**

భారతదేశము ఎటువంటి సంప్రదింపులు లేకుండానే రాప్తి (Rapti) నదిపై లక్ష్మణ్‌పూర్ బ్యారేజీని నిర్మించింది. దీనివల్ల నేపాల్ భూభాగములో వరదలు, వరద ముంపులు ఎక్కువయ్యాయి. ఈ వ్యవహారాన్ని చూడటానికి కమిటీలు ఏర్పరచబడ్డాయి, కానీ రెండు దేశాలు దేనికదే తమ మొదటి స్థితికే కట్టుబడి యుండటం వల్ల ఒప్పందమేదీ ఏర్పడలేదు.

**6.2.5. చైనా కారకం:**

రెండు హిందూ దేశాల మధ్య స్నేహపూర్వకమైన మరియు సహకార సంబంధాలు పెంపొందడాన్ని నిరోధించే లక్ష్యాన్ని చైనా పెట్టుకొన్నది. నేపాల్ భయాలను పెంచడానికి చైనా ప్రయత్నించింది. 1959వ సంవత్సరంలో చైనా టిబెట్‌పై పూర్తి 315 సార్వభౌమాధికారాన్ని స్థాపించుకొన్నది. 1962 చైనా-భారత యుద్ధంలో భారత్‌కు జరిగిన అవమానము నేపాల్ విదేశాంగ విధానము చైనా వైపు మొగ్గు చూపేటట్లు చేసింది. నేపాల్‌లో రాజరిక వ్యవస్థను మరియు దాని పంచాయత్ వ్యవస్థను సమర్థించడం ద్వారాను మరియు వ్యాపారాన్ని సాధనాలుగా ఉపయోగించడం ద్వారాను నేపాల్‌పై తన స్థానాన్ని గట్టిపరచుకోవడానికి చైనా ప్రయత్నించింది. నేపాల్‌కు భారతదేశానికి ప్రతిగా చూసే అవకాశం చైనా ద్వారా లభించింది. భారత్, చైనాల మధ్య సమతౌల్యాన్ని ఆలోచించడం నేపాల్ ప్రారంభించింది.

**6.2.6. శాంతి మండలము సమస్య:**

1975 నుండి నేపాల్ శాంతిమండలముగా గుర్తింపు పొందడానికి ప్రయత్నిస్తున్నది. అన్ని దేశాలు నేపాల్‌ను శాంతి మండలంగా ఆమోదించాలని వాంఛిస్తున్నది. అన్నిటికంటే ప్రధానంగా భారతదేశము ఈ ప్రతిపాదనను ఆమోదించాలని, సమర్థించాలని వాంఛిస్తున్నది. ఈ ప్రతిపాదనను అంగీకరిస్తే దక్షిణ ఆసియాలో దాని (భారత్) విదేశీ విధానానికి కొన్ని పరిమితులు ఏర్పడుతాయని నేపాల్ భావన. నేపాల్‌కు అటువంటి హోదా అవసరమే లేదని భారతదేశం భావించింది. భారత

దేశముతో నేపాల్‌కు ఇదివరకే శాంతి మరియు స్నేహ సంధి ఏర్పాటు ఉన్నదని, ఇప్పుడు ఈ ప్రతిపాదనను అంగీకరించడం ఆ సంధిని రద్దు చేయడంతో సమానమవుతుందని భారతదేశపు వాదన. భారతదేశపు ఈ ఆలోచన నేపాల్ కోపానికి కారణమయింది. భారత్-నేపాల్ మధ్య ప్రస్తుతం కొనసాగుచున్న సహకార సంబంధాలు ఈ సమస్యను కొంతకాలమైనా వెనుకకు ఉంచేటట్లు చేస్తున్నాయి.

**6.2.7. వ్యాపారము మరియు రవాణా సంధికి సంబంధించిన సమస్య:**

వాణిజ్యము మరియు రవాణాలు రెండింటికీ రెండు ప్రత్యేక ఒప్పందాలు (సంధులు) ఉండాలని నేపాల్ కోరుతుండగా రెండింటికీ కలిపి ఒకే ఒప్పందముంటే చాలునని భారత్ అంటున్నది. రెండు దేశాల మధ్య విభేదాలు ఎక్కువవడానికి ప్రధాన కారణం చైనా నుండి ఆయుధములు నేపాల్‌లోకి దిగుమతికి సంబంధించిన ఒప్పందముండటమే అనవచ్చు. 1971వ సంవత్సరంలో భారతదేశము కఠిన వైఖరినవలంభించి, నేపాల్ కోరికలకు ఎంతమాత్రము తలొగ్గలేదు. అయితే 1978వ సంవత్సరం మార్చిలో జనతా ప్రభుత్వము రెండు ప్రత్యేక ఒప్పందాలపై అంటే వాణిజ్యం మరియు రవాణాలకు సంబంధించిన రెండింటిపై సంతకం చేసింది. కానీ అది భారతదేశం యెడల నేపాల్ విధానం ఏ మార్పును తీసుకొని రాలేదు.

**6.2.8. భద్రతా సమస్య:**

వ్యూహాత్మక కారణాల వల్ల నేపాల్ యెడల భారతదేశపు ఆసక్తి సహజసిద్ధమైనది. రెండునూ ఒకదాని భద్రత మరొక దాని బలము, స్థిరత్వముతో ముడిపడి యున్నాయనే విషయాన్ని ఆమోదిస్తున్నాయి. ప్రత్యేకంగా చైనా-భారత్ యుద్ధము 1962వ సంవత్సరం తర్వాత తమ ఉత్తర సరిహద్దులో భద్రత విషయంలో నేపాల్ ప్రాధాన్యతను భారతదేశం గుర్తించింది. భారతదేశం నేపాల్లో తెరుచుకొని యున్న (Open) సరిహద్దులనే కల్గియున్నది. నేపాల్ ఉత్తర సరిహద్దులు టిబెట్ సరిహద్దుల గుండా పోతున్నది. కనుక నేపాల్ చైనా లేదా వ్యతిరేక శక్తుల ప్రాబల్యానికి లోనైతే భారతదేశము నేపాల్ ప్రాముఖ్యతను ప్రథమ శ్రేణి బఫ్ఫర్ రాజ్యముగా గుర్తించింది. నేపాల్ కూడా భారతదేశంతో భద్రతా ప్రాముఖ్యతను గుర్తించింది. టిబెట్‌లో చైనా ఆధిపత్యము, తన రెండు పొరుగు దేశాల మధ్య సరిహద్దు వివాదము కొనసాగటం, నేపాల్‌ను తన భద్రత యెడల జాగ్రత్త ఉండేటట్లు చేసింది. దానితో పాటు భారతదేశంతో "స్నేహపూర్వక సత్సంబంధాలను కల్గియుండేటట్లుగా కూడా చేసింది.

**6.2.9. నేపాల్‌కు ఆర్థిక సహాయం:**

నేపాల్ యొక్క ప్రధాన వ్యాపార, వాణిజ్య భాగస్థ దేశము భారతదేశము 1960వ సంవత్సరం నాటికి నేపాల్ యొక్క నూటికి 95 పాళ్ళు వాణిజ్యం భారతదేశంతోనే కొనసాగింది. రెండు దేశాల మధ్య వస్తువుల రవాణా కదలికలను సౌకర్యంగా కొనసాగించడానికి భారతదేశం రోడ్లు మరియు రవాణా వ్యవస్థను నిర్మించడం ప్రారంభించింది. నేపాల్ తన అంతర్జాతీయ వాణిజ్యాన్ని భారతదేశం గుండా కొనసాగిస్తున్నది. దాన్ని ఇంకొక ప్రక్కకు మార్చేందుకు అది విదేశీ మార్కెట్‌లతో ఎక్కువ చేరువకావలెనని కోరుకుంటున్నది. భారతదేశానికి సంబంధించినంత వరకు భారీఎత్తున సరిహద్దుల్లో కొనసాగుతున్న చట్ట విరుద్ధ రవాణా ఆతృతను కల్గిస్తున్నది. నూతన ఒప్పందానికి సంప్రదింపులు జరుపబడ్డాయి. ఫలితంగా 1961వ సంవత్సరంలో వాణిజ్యము మరియు రవాణాపై ఒక ఒప్పందం కుదిరి రెండు దేశాలు సంతకం చేశాయి. ఒక దేశములో ఉద్భవించిన వస్తువులు మరోదేశంలో అమ్మకానికి సాధారణంగా సుంకం నుండి మినహాయింపు ఇవ్వబడుతుంది. మూడవ దేశాలకు

ఎగుమతి చేయబడే వస్తువులకు భారతదేశం సుంకం లేని రవాణా సౌకర్యాలను కల్పిస్తుంది. చట్ట విరుద్ధ వ్యాపార కార్యక్రమాలకు వ్యతిరేకంగా రెండు దేశాలు తగు చర్యలు తీసుకోవాలి. భారత దేశము 1965వ సంవత్సరం నాటికి కోసి ప్రాజెక్టను పూర్తి చేయడానికి వాగ్దానం చేసింది. నేపాల్‌కు మొదటి విమానాశ్రమాన్ని నిర్మించడంలో సహాయం చేసింది. అదే సమయంలో నేపాల్‌లో భారత వ్యతిరేక ప్రదర్శనలు పదే పదే జరిగినవి. అయితే 1971వ సంవత్సరం నాటి భారత వ్యతిరేక ప్రచారము ప్రయోజనరహితమని నేపాల్ గుర్తించింది. ఆ ప్రచారము నేపాల్ ఆర్థిక వ్యవస్థనే దెబ్బతీసేది. సంప్రదింపులు తిరిగి ప్రారంభమయినవి. 1971వ సంవత్సరంలో ఖాట్మండ్‌లో ఒక నూతన రవాణా ఒప్పంద సంధిపై సంతకాలు జరిగాయి.

రాజు బీరేంద్ర నేపాల్ ప్రభువయినప్పటినుండి భారత్-నేపాల్ సంబంధాలు సానుకూలంగా మారాయి. అయితే మధ్య మధ్య కొన్ని ఉద్రిక్తతలు మాత్రం కొనసాగాయి. భారతదేశము నేపాల్ విద్యుచ్ఛక్తి మరియు నీటి పారుదల రంగాలలో ప్రగతి కోసము ప్రాజెక్టు నిర్మాణములో పాల్గొన్నది. అందులో భారీ ప్రాజెక్టులు కోసి, గండక్, కమాలి, త్రిశూలి మరియు దేవిఘాట్ మరియు పోఖ్రా విద్యుత్తు ప్రాజెక్టులు. భారత్ మరియు నేపాల్‌లు హిమాలయాలలోని నదులను ఉపయోగించు కోవడానికి ప్రణాళికలు వేసుకొన్నాయి. రోడ్స్ నిర్మాణము, విమానాశ్రమాల నిర్మాణము, టెలికమ్యూనికేషన్, పట్టు పరిశ్రమ, వ్యవసాయము, అడవులు, విద్య మరియు ఆరోగ్య రంగాలలో నేపాల్‌కు భారతదేశం సహాయము మరియు సహకారాన్ని అందించింది.

1985వ సంవత్సరంలో స్థాపించబడిన సార్క్ (SAARC) కు భారత్, నేపాల్‌లు పునాది వ్యవస్థాపక సభ్యులు. ఈ అంశం రెండు దేశాల మధ్య ద్వైపాక్షికంగా వ్యాపార మరియు వాణిజ్య సంబంధాలను శక్తి వంతం చేసింది. ఏడు దేశాల సార్క్‌తో ప్రాధాన్యతల వ్యాపారము కొనసాగించడానికి సాప్టా (SAPTA) ను స్థాపించాలనే నిర్ణయాన్ని రెండు దేశాలలో స్వాగతం చెప్పబడింది. 1996వ సంవత్సరం నాటికి దక్షిణాసియాతో ప్రాధాన్యతల నిబంధతలతో వ్యాపారం కొనసాగించడానికి సార్క్ సభ్య దేశాలు వస్తువుల పట్టికలను తయారు చేసి సమర్పించాయి. 1997వ సంవత్సరంలో సాప్టాను (SAPTA) సాఫ్టాను (SAFTA) తో 2001 నాటికి మార్చడానికి నిర్ణయం తీసుకోబడినది.

## 6.3. సహకార వాతావరణము వైపు:

1990వ సంవత్సరంలో నేపాల్ ప్రధానమంత్రి భట్టారాయ్ భారతదేశానికి వచ్చినప్పుడు సాధారణ సంబంధాలను రెండు దేశాల మధ్య నెలకొల్పడంలో చర్యలు వేగాన్ని పుంజుకున్నాయి. ఆ సందర్శన సందర్భంగా రెండు దేశాలు ఒకదానికొకటి తమ భద్రతలను గౌరవించుకోవడానికి, ప్రత్యేకంగా ఒక దేశము తన దేశములో రెండవ దాని భద్రతకు భంగము కల్గించే చర్యలకు అనుమతి ఇవ్వకపోవడం, ఉమ్మడి నదీ జలాలను రెండు దేశాల ప్రజలకు లాభకరంగా ఉపయోగించుకోవడం మొదలగు అంశాలకు ప్రాధాన్యత ఇచ్చాయి. ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలను విస్తృత పరచడానికి అనేక అవకాశాలను రెండు దేశాలు పరిశీలించాయి. తదుపరి అనేక నూతన ఒప్పందాలపై సంతకం చేయబడింది. మొట్టమొదటిసారి భారత్-నేపాల్ హైలెవెల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పరచబడింది. భారత్ మరియు చైనాల మధ్య సంబంధాలను సమతౌల్యం చేయడానికి మరియు తరచుగా చైనా వైపు మొగ్గడానికి నేపాల్ చేస్తున్న ప్రయత్నాలను భారతదేశము పరిగణనలోనికి తీసుకున్నది. అప్పటి నేపాల్ ప్రధానమంత్రి కొయిరాలా తన భద్రతా విషయాలలో నేపాల్ ఎంత మాత్రం చైనాపై ఆధారపడదని భారత్‌కు హామీ ఇచ్చాడు. అంతేగాక ఐదు ప్రధానమైన సంధులు మరియు ఒప్పందాలపైన సంతకం చేయబడింది. వీటిలో ఇతర సంధులు ఒప్పందాలతో పాటు ఒక నూతన వ్యాపార సంధి, నూతన రవాణా సంధి, అనధికార వ్యాపారాన్ని అరికట్టడానికి ఒక సహకార ఒప్పందము,

బి.పి. కొయిరాలా భారత్-నేపాల్ ఫౌండేషన్‌లు ఉన్నాయి. ఇందులో చివరిది దాని స్థాపనకై ఒక అవగాహనా మెమోరాండమ్ అనవచ్చు.

## 6.4. రాజకీయ సంబంధాలు:

నేపాల్-భారత్ సంబంధాలు, ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందాలు, ఒప్పందాల మొత్తం కంటే చాలా ఎక్కువ. వేర్వేరు సమయాల్లో ఇరు దేశాల నేతలు తరచూ ఉన్నత స్థాయి పర్యటనలు చేయడం, పరస్పర చర్చలు ఇరు దేశాల మధ్య సంబంధాలకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. అంతేకాక, ఇటువంటి పర్యటనలు రెండు దేశాల మధ్య సుహృద్భావం, విశ్వాసం, అవగాహన మరియు సహకారాన్ని పెంపొందించడానికి సహాయపడ్డాయి మరియు స్నేహం మరియు సహకారం యొక్క పురాతన మరియు బహుముఖ ద్వైపాక్షిక సంబంధాలను మరింత పరిణతి చెందిన మరియు ఆచరణాత్మక ప్రాతిపదికన మరింత బలోపేతం చేయడానికి కొత్త వేగాన్ని చొప్పించాయి.

### 6.4.1. భారతదేశమును సందర్శించిన నేపాల్ దేశ ప్రముఖులు:

- అప్పటి భారత రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ ముఖర్జీ గారి సుహృద్భావ ఆహ్వానం మేరకు నేపాల్ రాష్ట్రపతి గౌరవనీయులైన బిద్యాదేవి భండారీ 2017 ఏప్రిల్‌లో భారత పర్యటనకు వచ్చారు.
- నేపాల్ తొలి రాష్ట్రపతిగా రామ్ బరన్ యాదవ్ 2010 ఫిబ్రవరిలో అప్పటి భారత రాష్ట్రపతి శ్రీమతి ప్రతిభా దేవిసింగ్ పాటిల్ ఆహ్వానం మేరకు భారత పర్యటనకు వచ్చారు.
- గౌరవనీయులైన శ్రీ నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు నేపాల్ ప్రధాన మంత్రి గౌరవనీయులైన కె.పి.శర్మ ఓలి 2018 ఏప్రిల్ 6-8 తేదీల్లో భారత పర్యటనకు వచ్చారు. అంతకు ముందు కూడా ఆయన 2016 ఫిబ్రవరిలో భారత పర్యటనకు వచ్చారు.
- భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు 2017 ఆగస్టులో నాటి నేపాల్ ప్రధాన మంత్రి శ్రీ షేర్ బహదూర్ దేవ్బా భారత్‌లో అధికారిక పర్యటన చేశారు.
- అప్పటి నేపాల్ ప్రధాన మంత్రి శ్రీ పుష్ప కమల్ దహల్ 'ప్రచండ' 2016 సెప్టెంబరులో భారతదేశాన్ని సందర్శించారు మరియు అక్టోబర్ 2016లో భారతదేశంలోని గోవాలో బ్రిక్స్-బిమ్ స్టెక్ ఔట్ రీచ్ సమ్మిట్‌లో పాల్గొనడానికి భారతదేశాన్ని సందర్శించారు.
- 2014 మేలో ఎన్నికైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యేందుకు అప్పటి నేపాల్ ప్రధాని శ్రీ సుశీల్ కొయిరాలా భారతదేశానికి వచ్చారు.
- భారత విదేశాంగ మంత్రి శ్రీమతి సుష్మాస్వరాజ్ ఆహ్వానం మేరకు 2017 జూలైలో అప్పటి ఉప ప్రధాని, విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ కృష్ణ బహదూర్ మహరా భారత పర్యటనకు వచ్చారు.
- 2016 అక్టోబరులో నేపాల్-ఇండియా జాయింట్ కమిషన్ 4వ సమావేశంలో పాల్గొనేందుకు నేపాలీ ప్రతినిధి బృందానికి నేతృత్వం వహించి అప్పటి విదేశాంగ మంత్రి డాక్టర్ ప్రకాశ్ శరణ్ మహత్ భారత్‌లో పర్యటించారు.
- 2016 సెప్టెంబర్‌లో అప్పటి విదేశాంగ మంత్రి డాక్టర్ ప్రకాశ్ శరణ్ మహత్ భారత్‌లో పర్యటించారు.
- 2015 నవంబరులో అప్పటి ఉప ప్రధాని, విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ కమల్ థాపా భారతదేశాన్ని సందర్శించారు.

### 6.4.2. నేపాల్‌ను సందర్శించిన భారతదేశ ప్రముఖులు:

- 2016 నవంబర్‌లో అప్పటి భారత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ నేపాల్ లో పర్యటించారు.
- నేపాల్ ప్రధాన మంత్రి శ్రీ కేపీ శర్మ ఓలి ఆహ్వానం మేరకు భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ 2018 మే 11 నుంచి 12 వరకు నేపాల్‌లో పర్యటించారు.
- అప్పటి ప్రధాన మంత్రి శ్రీ సుశీల్ కొయిరాలా ఆహ్వానం మేరకు భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2014 ఆగస్టులో నేపాల్‌లో అధికారిక పర్యటన చేశారు.
- 2014 నవంబర్‌లో నేపాల్‌లో జరిగిన 18వ ఎస్.ఏ.ఆర్.సీ. సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ కూడా వెళ్లారు.
- అప్పటి విదేశాంగ మంత్రి శ్రీ మహేంద్ర బహదూర్ పాండే ఆహ్వానం మేరకు, భారత విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీమతి సుష్మా స్వరాజ్ జూలై 2014లో నేపాల్-ఇండియా జాయింట్ కమీషన్ మూడవ సమావేశంలో పాల్గొనడానికి నేపాల్‌లో అధికారిక పర్యటనకు వెళ్లారు.
- గౌరవనీయులైన శ్రీమతి సుష్మా స్వరాజ్ జూన్ 2015లో నేపాల్ పునర్నిర్మాణంపై జరిగిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొనడానికి మరియు 2017 ఆగస్టులో 15వ బి.ఐ.ఎం.ఎస్.టి.ఇ.సి. మినిస్టీరియల్ మీటింగ్‌లో పాల్గొనడానికి నేపాల్‌ను సందర్శించారు.

2018 ఏప్రిల్, మే నెలల్లో నేపాల్, భారత్ ప్రధానమంత్రుల పర్యటనలు సమానత్వం, పరస్పర విశ్వాసం, గౌరవం, ప్రయోజనం ప్రాతిపదికన ద్వైపాక్షిక సంబంధాలను కొత్త శిఖరాలకు తీసుకెళ్లడానికి దోహదపడ్డాయి. గతంలో కుదిరిన అన్ని ఒప్పందాలు, అవగాహనల అమలుకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవడంతో పాటు, వివిధ రంగాల్లో సహకార ఎజెండాను ప్రోత్సహించడానికి ప్రస్తుతం ఉన్న ద్వైపాక్షిక యంత్రాంగాలను పునరుద్ధరించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. వ్యవసాయంలో కొత్త భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడానికి, భారతదేశ ఆర్థిక సహాయంతో ఖాట్మండ్ నుండి రక్సౌల్ వరకు రైలు అనుసంధానాలను విస్తరించడానికి మరియు నేపాల్ కు సముద్రానికి అదనపు ప్రాప్యతను అందించే సరుకు రవాణా కోసం అంతర్గత జలమార్గాలను అభివృద్ధి చేయడానికి ఇరు పక్షాలు అంగీకరించాయి. అన్ని రంగాల్లో సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్ణీత గడువులోగా అపరిష్కృతంగా ఉన్న అంశాలను పరిష్కరించాలని నిర్ణయించారు.

## 6.5. నేపాల్-భారత్ ఆర్థిక సంబంధాలు:

నేపాల్ అభివృద్ధికి భారత్ కీలక భాగస్వామిగా ఉంది. స్వదేశంలో శాంతి ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడంలో, ఎన్నికైన రాజ్యాంగ సభ ద్వారా రాజ్యాంగాన్ని రాసే ప్రక్రియలో ప్రజలు, భారత ప్రభుత్వం నుంచి బలమైన మద్దతు, సంఘీభావం లభించింది. 2015 ఏప్రిల్, మే నెలల్లో నేపాల్‌లో సంభవించిన భారీ భూకంపాల తర్వాత భారత్ వెంటనే సాయం అందించింది. భారత ప్రభుత్వం కూడా నేపాల్ పునర్నిర్మాణ ప్రయత్నాలకు గణనీయంగా మద్దతు ఇస్తోంది.

1952లో గౌచరణ్ వద్ద ఎయిర్ స్ట్రిప్ నిర్మాణంతో భారత సహకారం ప్రారంభమైంది. అప్పటి నుంచి నేపాల్‌లో మౌలిక సదుపాయాల కల్పన, మానవ వనరుల సామర్థ్య అభివృద్ధి వంటి అంశాల్లో భారత్ ప్రధానంగా సహకరిస్తోంది. భారతదేశం నుండి లభించిన ఇటువంటి సహాయం నేపాల్ అభివృద్ధి ప్రయత్నాలకు తోడ్పడింది. గత కొన్ని దశాబ్దాలలో

నేపాల్‌కు భారతదేశం యొక్క ఆర్థిక సహాయం అనేక రెట్లు పెరిగింది, ముఖ్యంగా 1990లో నేపాల్‌లో బహుళ పార్టీ ప్రజాస్వామ్యం పునరుద్ధరించబడినప్పటి నుండి భారత దేశ సాయంపరింగ్

2016 సెప్టెంబరులో అప్పటి నేపాల్ ప్రధాన మంత్రి శ్రీ పుష్ప కమల్ దహల్ 'ప్రచండ' భారత పర్యటన సందర్భంగా అంగీకరించిన విధంగా, భారతదేశ ఆర్థిక మరియు అభివృద్ధి సహకారం కింద ప్రాజెక్టుల అమలులో సాధించిన పురోగతిని సమీక్షించడానికి మరియు సమస్యలను పరిష్కరించడానికి నేపాల్ విదేశాంగ కార్యదర్శి మరియు నేపాల్‌లోని భారత రాయబారి సహ అధ్యక్షతన నేపాల్-ఇండియా సంయుక్త పర్యవేక్షణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి ఈ యంత్రాంగం సమావేశమవుతుంది.

### 6.5.1. భారతదేశ ఆర్థిక సహాయంతో చేపట్టిన భారీ మరియు మధ్యంతర ప్రాజెక్టులు:

బి.పి. కొయిరాలా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ సైన్సెస్, ధరన్; ఖాట్మండ్‌లోని బీర్ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ అండ్ ట్రామా సెంటర్; మరియు బీరత్ నగర్ వద్ద మన్మోహన్ మెమోరియల్ పాలిటెక్నిక్ భారత సహాయం కింద పూర్తి చేయబడిన మరియు అమలు చేయబడిన కొన్ని ఫ్లాగ్ షిప్ ప్రాజెక్టులు.

ఇండో-నేపాల్ సరిహద్దులో నాలుగు చోట్ల ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులను ప్రతిపాదించారు, అవి (1) రక్సౌల్-బీర్గంజ్, (2018 ఏప్రిల్ నుండి పూర్తయ్యాయి మరియు ఆపరేషన్ చేయబడ్డాయి) (2) సునాలి- భైరహావా, (3) జోగ్బానీ- బిరాత్నగర్ మరియు (4) నేపాల్గంజ్ రోడ్-నేపాల్గంజ్. బీరత్ నగర్‌లో ఐసీపీ నిర్మాణం జరుగుతుండగా, భైరహావా, నేపాల్ గంజ్‌లకు సంబంధించిన ప్రక్రియలు కొనసాగుతున్నాయి. అదేవిధంగా ఫేజ్-1 కింద తెరాయి రోడ్ల నిర్మాణానికి ఎంవోయూ ప్రకారం అమలు ప్రక్రియ ప్రారంభమైంది.

2010లో నేపాల్-భారత్ సరిహద్దుల్లోని ఐదు పాయింట్ల వద్ద రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధిపై అవగాహన ఒప్పందం కుదిరింది. జయనగర్-జనక్పూర్-బర్దిబాస్-బిజల్పురా, జోగ్బానీ-బిరత్నాపూర్ సెక్టార్లలో నిర్మాణ ప్రక్రియ కొనసాగుతోంది. మిగిలిన మూడు లింకుల కోసం ఇరువర్గాలు ప్రాథమిక పనులు ప్రారంభించాయి. అదేవిధంగా, నేపాల్ లోని మకవన్ పూర్ జిల్లాలోని హెటౌడా వద్ద నేపాల్ భారత్ మైత్రి పాలిటెక్నిక్ స్థాపనపై 2010 ఫిబ్రవరి 16న న్యూఢిల్లీలో అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్నారు.

2015 జూన్‌లో ఖాట్మండులో జరిగిన నేపాల్ పునర్నిర్మాణంపై జరిగిన అంతర్జాతీయ సదస్సులో భారత ప్రభుత్వం 250 మిలియన్ డాలర్ల గ్రాంట్, 750 మిలియన్ డాలర్ల సాఫ్ట్‌లోన్ ఇస్తామని హామీ ఇచ్చింది. గ్రాంటు, రుణం రెండింటికీ ఇప్పటికే ఒప్పందాలు కుదిరాయి. గ్రాంట్ వినియోగం కోసం ప్రాజెక్టుల జాబితాను గుర్తించగా, లైన్ ఆఫ్ క్రెడిట్ వినియోగం కోసం ప్రాజెక్టులను ఖరారు చేస్తున్నారు. నేపాల్ ఎంచుకున్న అభివృద్ధి ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడానికి 2014 ఆగస్టులో నేపాల్ లో పర్యటించిన సందర్భంగా గౌరవనీయులైన భారత ప్రధాని శ్రీ మోదీ మరో 1 బిలియన్ అమెరికన్ డాలర్ల రుణాన్ని ప్రకటించారు. నేపాల్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను ఖరారు చేసింది. ఈ ప్రాజెక్టుల కాంట్రాక్టుకు విధివిధానాలను రూపొందిస్తున్నారు.

## 6.6. జలవనరుల్లో సహకారం:

నేపాల్ ఆర్థిక వ్యవస్థకు నీటి వనరులు వెన్నెముకగా భావిస్తారు. నేపాల్, భారత్‌ల మధ్య ద్వైపాక్షిక సహకార

ఎజెండాలో జలవనరుల అంశానికి చాలా కాలంగా సముచిత ప్రాధాన్యం లభిస్తోంది. ప్రయోజనాలను ఆప్టిమైజ్ చేయడానికి మరియు సమస్యలను పరిష్కరించడానికి, ఒప్పందాలు మరియు ఒప్పందాలను అమలు చేయడానికి మరియు వరదలు మరియు ముంపు యొక్క నీటి ప్రేరిత సమస్యలను పరిష్కరించడానికి రెండు ప్రభుత్వాలు జాయింట్ మినిస్టీరియల్ కమిషన్ ఫర్ వాటర్ రిసోర్సెస్ (జెఎంసిడబ్ల్యుఆర్), జలవనరుల జాయింట్ కమిటీ (జెసిడబ్ల్యుఆర్) మరియు జాయింట్ స్టాండింగ్ టెక్నికల్ కమిటీ (జెఎస్టిసి) అనే మూడంచెల యంత్రాంగాలను ఏర్పాటు చేశాయి. ముంపు, కరకట్టలు, వరద అంచనా వంటి అంశాలను స్పష్టంగా పరిష్కరించే జాయింట్ కమిటీ ఆన్ ముంపు, వరద నిర్వహణ (జేసీఐఎఫ్ఎం) అనే అదనపు యంత్రాంగం కూడా ఉంది.

2014వ సంవత్సరంలో ఇరు దేశాల మధ్య ఒక ముఖ్యమైన పవర్ ట్రేడ్ అగ్రిమెంట్ కుదిరింది, ఇది ఇరు దేశాల విద్యుత్ డెవలపర్లు సరిహద్దుల వెంబడి ఎటువంటి ఆంక్షలు లేకుండా విద్యుత్తును వాణిజ్యం చేయడానికి మార్గం సుగమం చేసింది. ఎగువ కర్నాలి, అరుణ్ -3 అనే రెండు మెగా జలవిద్యుత్ ప్రాజెక్టులను అభివృద్ధి చేసేందుకు నేపాల్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డుతో భారత్ కు చెందిన ప్రైవేటు / పబ్లిక్ పవర్ డెవలపర్లు ఒప్పందాలు కుదుర్చుకున్నారు.

## 6.7. వాణిజ్యం, రవాణా మరియు పెట్టుబడులు:

వాణిజ్యం, రవాణా రంగాల్లో భారత్‌తో భాగస్వామ్యం నేపాల్‌కు అత్యంత ముఖ్యమైన అంశం. నేపాల్‌కు భారత్ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. మూడో దేశ వాణిజ్యం కోసం నేపాల్‌కు భారత్ రవాణా సదుపాయం కల్పించింది. భారతదేశానికి చెందిన ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు రెండూ నేపాల్‌లో పెట్టుబడులు పెట్టాయి. రెండు దేశాల మధ్య కొన్నేళ్లుగా ద్వైపాక్షిక వాణిజ్య పరిమాణం అనూహ్యంగా పెరిగినట్లు వాణిజ్య గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అయితే నేపాల్ భారత్‌తో వాణిజ్య లోటును పెంచుతోంది. నేపాల్, భారత్ ద్వైపాక్షిక రవాణా ఒప్పందం, వాణిజ్య ఒప్పందం, అనధికారిక వాణిజ్యాన్ని నియంత్రించే సహకార ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి.

**నేపాల్ మరియు భారతదేశం మధ్య వాణిజ్య స్థితి** (విలువ రూ.లలో)

| | ఆర్థిక సంవత్సరం 2012-13 | ఆర్థిక సంవత్సరం 2013-14 | ఆర్థిక సంవత్సరం 2014-15 | ఆర్థిక సంవత్సరం 2015-16 | ఆర్థిక సంవత్సరం 2016-17 |
|---|---|---|---|---|---|
| ఎగుమతులు | 51,788,459.87 | 59,458,375.46 | 55,859,252.78 | 39,695,134.06 | 41,500,843.94 |
| దిగుమతులు | 397,957,920.27 | 482,345,299.99 | 500,044,484.09 | 487,597,306.52 | 646,019,016.95 |
| తక్కెడ | -346,169,460.40 | -422,886,924.52 | -444,185,231.31 | -447,902,172.45 | -604,518,173.01 |

**ఆధారం: TEPC, 2017**

ఒప్పందంలోని నిబంధనలకు అనుగుణంగా, ఒప్పందం అమలు, ద్వైపాక్షిక వాణిజ్యం, రవాణా మరియు పెట్టుబడి సమస్యలకు సంబంధించిన విషయాలను పర్యవేక్షించడానికి, రెండు దేశాల వాణిజ్య కార్యదర్శులు మరియు సంయుక్త కార్యదర్శుల స్థాయిలో ఇంటర్ గవర్నమెంటల్ కమిటీ (ఐజిసి), ఇంటర్ గవర్నమెంటల్ సబ్ కమిటీ (ఐజిఎస్సి) యంత్రాంగాలను ఏర్పాటు చేశారు.

## 6.8. భద్రతా సహకారం మరియు సరిహద్దు నిర్వహణ:

ఇరు దేశాలకు భద్రతకు సంబంధించిన అంశాలు ప్రధానమైనవి. పరస్పరం భద్రతాపరమైన సమస్యలను పరస్పరం పరిష్కరించుకోవడానికి, ఇరు దేశాలు హోం సెక్రటరీ స్థాయి సమావేశాలను సంస్థాగతం చేశాయి మరియు సరిహద్దు నిర్వహణపై జాయింట్ వర్కింగ్ గ్రూప్ (జెడబ్ల్యుజె), బోర్డర్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేషన్ కమిటీలు (బిడిసిసి) లను ఏర్పాటు చేశాయి.

1981వ సంవత్సరంలో ఏర్పడిన నేపాల్-ఇండియా జాయింట్ టెక్నికల్ కమిటీ నేపాల్ భారతదేశ సరిహద్దును శాస్త్రీయంగా మ్యాపింగ్ చేయడంలో ముఖ్యమైన విజయాలను సాధించింది. 2014వ సంవత్సరంలో ఏర్పాటైన బోర్డర్ వర్కింగ్ గ్రూప్ (బీడబ్ల్యూజీ) నేపాల్-భారత్ సరిహద్దుకు సంబంధించిన సాంకేతిక పనులను చేపట్టింది. సరిహద్దు స్తంభాల నిర్మాణం, మరమ్మతులు, పునరుద్ధరణ, నో మ్యాన్స్ భూమి ఆక్రమణ, సీమాంతర ఆక్రమణ జాబితా తయారీ, సరిహద్దు స్తంభాల జీపీఎస్ పరిశీలనకు సంబంధించిన పనుల కోసం బీడబ్ల్యూజీ ఇప్పటికే రంగంలో సంయుక్త బృందాలను రంగంలోకి దింపింది.

## 6.9. బహుపాక్షిక మరియు ప్రాంతీయ వేదికలు:

నేపాల్ మరియు భారతదేశం రెండూ ప్రాంతీయ మరియు బహుపాక్షిక సంస్థలకు ఉమ్మడి విధానాన్ని కలిగి ఉన్నాయి మరియు అందువల్ల, చాలా ముఖ్యమైన అంతర్జాతీయ సమస్యలపై ఐక్యరాజ్యసమితి, అలీన ఉద్యమం మరియు ఇతర అంతర్జాతీయ సంస్థలలో కలిసి పనిచేస్తాయి. అంతేకాక, ఈ ప్రాంతంలో అందుబాటులో ఉన్న సామర్థ్యాలు మరియు పరిపూరకాలను సమిష్టిగా ఉపయోగించుకోవడం ద్వారా మరింత ఆర్థిక సమగ్రత కోసం సహకారాన్ని పెంపొందించడానికి సార్క్, బిమ్ స్టెక్ మరియు బిబిఐఎన్ యొక్క ప్రాంతీయ మరియు ఉప-ప్రాంతీయ ఫ్రేమ్‌వర్క్‌లలో ఇరు దేశాలు లోతుగా నిమగ్నమయ్యాయి.

## 6.10. ముగింపు:

1959 సంవత్సరపు టిబెట్ సంఘటన తరువాత నేపాల్, భూటాన్, శ్రీలంక మొదలగు దేశాల పట్ల భారత విదేశాంగ విధానం సకారాత్మకంగా (Positive) వుండాలని భారతదేశం నిర్ణయించుకుంది. భారత్ నేపాల్ సంబంధాలను పరిశీలిస్తే నేపాల్ రాజు కింగ్ మహేంద్ర, నెహ్రూ స్నేహితుడైనప్పటికి భారతదేశం పట్ల జాగ్రత్తగా వుండాలన్న అభిప్రాయం కలవాడు. అందువల్లనే చైనాతో రాజకీయేతర స్వతంత్ర ఒప్పందాలు చేసుకోవడం ఆరంభించాడు. చైనా నుండి రహదార్ల నిర్మాణానికి, భారతదేశం నుండి పరిశ్రమలు, విద్య, సాంస్కృతిక మొదలగు అంశాలలో సహాయం పొందడం ద్వారా రెండు దేశాల మధ్య బాలన్స్ చేయడానికి మహేంద్ర ప్రయత్నించాడు. బి.పి. కోయిరాలా లాంటి భారత్ అనుకూల నేపాల్ నాయకుల వల్ల భారత్ నేపాల్ సంబంధాలు చాలాకాలం సహృద్భావంతోనే కొనసాగాయి.

1989వ "సంవత్సరంలో భారత్ నేపాల్ ట్రేడ్ అండ్ ట్రాన్సిట్ ఒప్పందం" సమాప్తం కావడంతో రెండు దేశాల మార్పులు వచ్చాయి. రాజీవ్ గాంధీ ప్రభుత్వకాలంలో భారతదేశం నేపాల్ నుండి అనేక అప్రియ సంఘటనలు ఎదుర్కొంది. చైనా నుండి ఆయుధాలను దిగుమతి చేసుకోవడం, భారతదేశం ఈ ప్రాంతంలో పెద్దన్న ధోరణులు ప్రదర్శిస్తున్నదని ఆరోపించడం దానికి ఉదాహరణలు: కె.పి.భట్టారాయ్ నేపాల్ ప్రధానిగా ఎన్నికకావడంతో 1990వ సంవత్సరంలో భారత్ నేపాల్ సంబంధాలు మళ్ళీ స్నేహపూర్వకంగా మారాయి. ఐ.కె.గుజ్రాల్, విదేశాంగ మంత్రి హోదాలో నేపాల్ పర్యటించి భారత్ నేపాల్‌ల మధ్య వాణిజ్యానికి మరో మూడు మార్గాలు అనుమతించడం ద్వారా ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత స్నేహపూర్వకంగా

మారాయి. 1991వ సంవత్సరం నేపాల్ 36 కోట్ల ఋణాన్ని భారత్ నుండి పొందింది. ఈ సంవత్సరంలోనే భారత్ నేపాల్‌ల మధ్య (1) వాణిజ్యం, (2) ట్రాన్సిట్ ఒప్పందం, (3) చట్ట వ్యతిరేకంగా సరిహద్దులను దాటకుండా చూడటం, (4) వ్యవసాయ రంగంలో సహకరించుకోవడం (5) ఇండో-నేపాల్ బి.పి.కోయిరాల ఫౌండేషన్ ఏర్పాటు మొదలగు ఐదు ఒప్పందాలు చేసుకున్నాయి.

1999వ సంవత్సరంలో వాజ్‌పేయ్ ప్రభుత్వం "భూ పరివేష్టిత" (Land Locked) దేశం అయిన నేపాల్ అంతర్జాతీయ వాణిజ్యం చేసుకోవడానికి భారత్ భూభాగం మరియు ఓడరేవులు ఉపయోగించుకోవడానికి అంగీకరించింది. ఇటీవల కాలంలో నేపాల్ రాజకుటుంబంలో వచ్చిన మార్పులు అనగా రాజును హత్యచేయడం, రాజరికానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు, మావోయిస్ట్ ఉద్యమాలతో నేపాల్ తీవ్రమైన అంతర్గత సమస్యలను ఎదుర్కొంటున్నది. ప్రస్తుతం (2008 నాటికి) నేపాల్ రాజరికాన్ని రద్దు చేసే దిశగా, ఎన్నికల అనంతరం మావోయిస్టుల విజయం దిశగా ప్రయాణిస్తోంది. ప్రజాస్వామ్య ధోరణులు, రిపబ్లికన్ వ్యవస్థ గల నేపాల్‌తో కలిసి పని చేయగలవని భారత్ తన ఆశయాలని ప్రకటిస్తోంది.

1992-94 కాలంలో నేపాల్ ఆర్థిక ప్రగతికి భారతదేశ నిబద్ధత వివిధ ప్రోగ్రామ్‌ల ద్వారా వ్యక్తీకరణ చేయడం. దీంట్లో క్రొత్త స్టీమ్ ఇంజన్లు మరియు రైలు పెట్టెలు సప్లయ్ ద్వారా జయనగర్ రైల్వే స్థాయిని పెంచడం, కౌనందు మున్సిపాలిటీకి నగర పారిశుద్ధ్య పరికరాలను సప్లయ్ చేయడం ఉన్నాయి. భారత్-నేపాల్ సరిహద్దులను గుర్తిస్తూ వేసిన సరిహద్దు స్తంభాలన్నీ బాగుచేయబడ్డాయి. పర్యావరణ, సాయిల్ కన్సర్వేషన్ రంగాలు మరియు ఇతర క్రాస్ బార్డర్ సమస్యల విషయంలో సహకారాన్ని అందించడం కొరకు చర్యలు తీసుకోబడినవి. 1993వ సంవత్సరంలో నూతన వ్యాపార పాలనా వ్యవస్థ అమలులోకి వచ్చింది. కస్టమ్స్ డ్యూటీ లేకుండా భారత మార్కెట్‌లోకి ప్రవేశించే హక్కు నేపాల్‌కు లభించింది.

నేపాల్‌కు చెందిన మొదటి కమ్యూనిస్టు ప్రధానమంత్రి మన్మోహన్ అధికారి 1995వ సంవత్సరంలో 6 నెలల వ్యవధిలో రెండు పర్యాయాలు భారతదేశాన్ని దర్శించాడు. భారతదేశము నేపాల్‌కు వస్తువుల రవాణాకు బొంబాయి మరియు కాండ్లా రేవుల వద్ద తగు సౌకర్యాలు కల్పిస్తామని ప్రకటించింది. ఈ సౌకర్యము ప్రస్తుతం ఇస్తున్న కోల్‌కత్తాకు అదనంగా ఇవ్వబడిన సౌకర్యము. 1996వ సంవత్సరంలో భారత్ మరియు నేపాల్‌లు ఇండో-నేపాల్ వాణిజ్య మరియు వ్యాపార సంధిని మరో 5 సంవత్సరాలు అంటే 2001వ సంవత్సరం వరకు పునరుద్ధరిస్తూ తీర్మానించుకొన్నాయి. 1996వ సంవత్సరం ఫిబ్రవరి 6న రెండు దేశాలు ఒక చరిత్రాత్మక ఒప్పందంపై సంతకం చేశాయి. అదియే "మహాకాలి బేసిన్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ట్రీటీ (Treaty for Integrated Development of Mahakali Basin). ఇది మహాకాలి రివర్స్ (నదులు) ట్రీటీగా కూడా పిలువబడుతుంది. ఈ సంధిలో 2000మి. వా శక్తిగల భారీ పంచేశ్వర్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని చేపట్టడం కూడా చేర్చబడి ఉన్నది. ఈ నిర్మాణాన్ని "8" సంవత్సరాలలో పూర్తి చేయాలి. శారదా మరియు తనాక్‌పూర్ బ్యారేజీల అభివృద్ధికి కూడా చర్యలు చేపట్టబడవలెనని కూడా ఆ సంధి వివరాలలో చేర్చబడింది. రెండు దేశాలు జాయింట్ టెక్నికల్ లెవెల్ ఇండియా-నేపాల్ బౌండరీ కమిటీ (ఉమ్మడి సాంకేతిక స్థాయి భారత్-నేపాల్ సరిహద్దు కమిటీ) ద్వారా పనిచేస్తూ కాలబద్ధ కార్యక్రమంతో సరిహద్దును గుర్తించాలి. 1999వ సంవత్సరంలో భారత్-నేపాల్‌లు నూతన రవాణా సంధిపై సంతకం చేశాయి. కోల్‌కత్తా రేవు ద్వారా మూడవ దేశాలకు రవాణా అయ్యే నేపాలీ వస్తువుల విషయంలో కొన్ని పద్ధతులను తగ్గించడానికి, కొన్ని పద్ధతులపై మినహాయింపు ఇవ్వడానికి ఈ ఒప్పందం పని చేస్తుంది.

భారతదేశం మరియు నేపాల్‌లు రెండునూ తమ మధ్య సంబంధాలలో ప్రగతిని సాధించడం ద్వారా లాభపడతాయి.

దీని ద్వారానే దారిద్ర్యం, నిరక్షరాస్యత, అనారోగ్యం మరియు ఇతర సాంఘిక-ఆర్థిక సమస్యలను, అవసరాలను అధిగమించడానికి వీలవుతుంది. భారతదేశము ఎప్పుడూ నేపాల్‌కు స్నేహ హస్తాన్ని అందిస్తూనే ఉంటుంది.

## 6.11. నమూనా ప్రశ్నలు:

1) భారత్-నేపాల్ మధ్య ఉన్న విదేశాంగ విధానం గురించి వివరింపుము?

2) భారత్-నేపాల్ మధ్య ఉన్న సరిహద్దు సమస్యల గురించి వివరింపుము?

3) భారత్-నేపాల్ కాలాపాని భూభాగం వివాదాన్ని వివరింపుము?

## 6.12. ఆధార గ్రంథాలు:


1. V.P. Dutt - India's Foreign Policy
2. Bimal Prasad ed. - India's Foreign Policy
3. Robert.W.Bradnock - India's Foreign Policy Since 1971
4. Surjit Mansingh - India's Search for Power
5. T.N. Kaul - Diplomacy in Peace and War
6. K.P. Misra and K. R. Narayan ed. - Non Alignment in Contemporary International Relations
7. K.P. Misra - Non Alignment Frontiers and Dynamics.


- డా॥ కె.వి.ఆర్. శ్రీనివాస్.

## పాఠం - 7

# భారతదేశం-బంగ్లాదేశ్ సంబంధాలు

**7.0. లక్ష్యాలు:**

ఈ భాగాన్ని అధ్యయనము చేసిన తరువాత విద్యార్థులుగా మీరు

- ప్రధాన వివాదాస్పద అంశాలు మరియు సమస్యల గూర్చి తెలుసుకుంటారు.
- స్నేహ మరియు శాంతి ఒప్పందము గూర్చి తెలుసుకుంటారు.
- సరిహద్దు సమస్య గూర్చి తెలుసుకుంటారు.
- గంగాజలాలను పంచుకోవడం, న్యూయూర్ ద్వీప వివాదము గూర్చి తెలుసుకుంటారు.
- బిఘా కారిడార్, ఫరక్కా ఆనకట్ట సమస్య గూర్చి తెలుసుకుంటారు.

**విషయక్రమం:**


**7.1.** పరిచయం

**7.2.** ప్రధాన వివాదాస్పద అంశాలు మరియు సమస్యలు

**7.2.1.** భారత్-బంగ్లాదేశ్‌ల స్నేహ మరియు శాంతి ఒప్పందము

**7.2.2.** భారత్-బంగ్లాదేశ్ సంబంధాలలో ఉద్రేకాలు (1972-1975)

**7.2.3.** సరిహద్దు సమస్య

**7.2.4.** గంగాజలాలను పంచుకోవడం

**7.2.5.** న్యూమూర్ ద్వీప వివాదము

**7.2.6.** బిఘా కారిడార్

**7.2.7.** బంగ్లాదేశ్ జాతీయులు సరిహద్దులను చట్ట విరుద్ధంగా దాటడం సమస్యలు

**7.2.8.** ఫరక్కా ఆనకట్ట సమస్యలు

**7.2.9.** ఇతర సమస్యలు

**7.3.** మరింత సహకార వాతావరణం వైపు

**7.4.** బంగ్లాదేశ్-భారత్ సరిహద్దులో మరణాలు

**7.5.** రక్షణ సంబంధాలు

**7.6.** సరిహద్దు భద్రతా నిర్వహణ

**7.7.** ఇంధన సహకారం

**7.8.** వాణిజ్యం మరియు పెట్టుబడులు

**7.9.** కోవిడ్-19 మహమ్మారి సహకారం

**7.10.** ముగింపు

**7.11.** నమూనా ప్రశ్నలు

**7.12.** ఆధార గ్రంథాలు

## 7.1. పరిచయం:

1970 వరకు తూర్పుబెంగాల్ ప్రజలు పశ్చిమ పాకిస్థాన్ పట్టు నుండి విముక్తి కొరకు ఎటువంటి ధ్వనిని వినిపించలేదు. తూర్పు బెంగాల్‌కు అధికారాన్ని బదిలీ చేసే ప్రయత్నాలను జనరల్ యాహ్యాఖాన్ మరియు భుట్టో యొక్క పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ నిరోధించింది. తూర్పు బెంగాల్‌లో అవామీ లీగ్ నాయకుడు షేక్ ముజబ్ హింసాత్మక నిరసన ప్రతిచర్యను ప్రారంభించాడు. ఆచర్య తమ చట్టబద్ధమైన హక్కుల సాధనకు మరియు పీడనా యుగాన్ని అంతమొందించేందుకు తూర్పు బెంగాల్ ప్రజల్ని శాసనోల్లంఘనోద్యమము ప్రారంభించుటకు ఒత్తిడి తెచ్చింది. 1970 మార్చి ఎన్నికల్లో మెజారిటీ సాధించిన అవామీలీగ్ నకు అధికార బదిలీ చేయడంలో అయూఖాన్ వైఫల్యము, అదే నెలలో షేక్ ముజీబు అరెస్ట్ చేయడం, తూర్పు బెంగాల్ ప్రజలపై సైన్యము దమనకాండకు దిగడం, అక్కడ పశ్చిమ పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా విప్లవము ప్రారంభమవడానికి దారితీసింది. ఆ విప్లవమే తదుపరి బంగ్లాదేశ్ తూర్పు పాకిస్థాన్‌ను ప్రకటించడానికి దారితీసింది. బంగ్లాదేశ్ సర్వసత్తాక గణతంత్రముగా అవతరించింది.

ప్రారంభ దశల్లో పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యము చేసుకోకుండా దూరంగా ఉండే విధానాన్నే భారతదేశం అనుసరించింది. కాని జనరల్ తిక్కాఖాన్ నాయకత్వంలో పాకిస్థాన్ సైన్యము తూర్పు బెంగాల్లో స్త్రీలపైనను, పురుషులపైనను, పిల్లలపైనను కొనసాగించిన హింసాత్మక ఆకృత్యాలను చూసిన భారతదేశం వారి మానవ హక్కుల పరిరక్షణకు, వారికి సమర్థత పలుకడానికి నిశ్చయించుకున్నది. 1971 డిసెంబర్ 16న బంగ్లాదేశ్ విముక్తి చేయబడింది మరియు బంగ్లాదేశ్ ప్రభుత్వము ఆదేశ పరిపాలనను చేపట్టింది. ప్రారంభ దశలో (1972-1975 - ముజిబ్ శకం) భారత్-బంగ్లా సంబంధాలు "పరస్పర అవసరాలు, ఆకాంక్షలు, ఉద్దేశాలు మరియు లక్ష్యాలను అర్థం చేసుకొనే పరిస్థితిపై ఆధారపడి కొనసాగినవి. ఇది రెండుదేశాల మధ్య ఫలవంతమైన ద్వైపాక్షిక సంబంధాలను కల్గించింది". అయితే 1975 ఆగస్టు 15న షేక్ ముజిబ్ హత్యతో బంగ్లాదేశ్ అస్థిర రాజకీయాలకు నెలవుగా మారింది. దేశంలో కొద్దిజాలము మాత్రమే కొనసాగిన సైనిక నియంతృత్వాలు బంగ్లాదేశ్‌లో భారత్ వ్యతిరేక ధోరణులకు అవకాశాన్ని కల్పించాయి.

**భారత్-బంగ్లాదేశ్ సంబంధాలు:**

మొదటి నుండి తూర్పు పాకిస్తాన్ (ప్రస్తుత బంగ్లాదేశ్) పై పాకిస్తాన్ పాలకులు చిన్నచూపు చూడటం జరిగింది. అన్ని రంగాలలో పశ్చిమ భాగం పెత్తనం. ఆర్థిక, ఉద్యోగ రంగాలలో మరియు రాజకీయ రంగంలో ప్రధానులు మరియు పంజాబీలదే పైచేయి. పశ్చిమంలో ఉర్దూ భాష ప్రాబల్యం ఉంటే తూర్పున బెంగాలీ భాష ప్రాబల్యం మొదలగు వైరుధ్యాలుండటం వలన తూర్పు పాకిస్తాన్ ప్రజలు తాము ఒక ప్రత్యేక జాతిగా భావించారు. 1970 సంవత్సరం పాకిస్తాన్‌లో జరిగిన సాధారణ ఎన్నికలలో తూర్పు పాకిస్తాన్‌కు చెందిన 'ముజిబుర్ రూహమాన్' కు మెజారిటి లభించడం. యహ్యాఖాన్ నాయకత్వంలోని పశ్చిమ పాకిస్తాన్ ముజిబుర్ రహమాన్‌కు అధికారాన్ని బదిలీ చేయడానికి అంగీకరించకపోవడం, దానికి నిరసనగా తూర్పు పాకిస్తాన్ ప్రజలు చేపట్టిన ప్రజా ఉద్యమానికి భారతదేశ సహాయం లభించడం వల్ల 1971 సంవత్సరంలో తూర్పు పాకిస్తాన్, పాకిస్తాన్ నుండి విడిపోయి బంగ్లాదేశ్‌గా అవతరించింది.

భారతదేశ సహకారంతో స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్న బంగ్లాదేశ్‌తో మొదట్లో మనకి సన్నిహిత సంబంధాలుండేవి. బంగ్లాదేశ్ పునర్నిర్మాణ కార్యక్రమంలో భారతదేశం విశేష సాంకేతిక ధనసహాయం చేసింది. రెండు దేశాల మధ్య ఎన్నో వ్యాపార ఒప్పందాలు కుదిరాయి. రెండు దేశాల మధ్య సరిహద్దు సమస్య పరిష్కరించుకున్నాయి. ముజిబుర్ రహమాన్ హత్యతో భారత్-బంగ్లాదేశ్ సంబంధాలలో క్రమంగా మార్పులు వచ్చాయి.

## 7.2. ప్రధాన వివాదాస్పద అంశాలు మరియు సమస్యలు:

### 7.2.1. భారత్-బంగ్లాదేశ్‌ల స్నేహ మరియు శాంతి ఒప్పందము:

భారత్-బంగ్లాదేశ్ సంబంధాలు సత్సంబంధాలతోనే ప్రారంభమయినాయి. 1972 మార్చి 19న రెండు దేశాల మధ్య 25 సంవత్సరాల స్నేహము మరియు శాంతి ఒప్పందం కుదిరింది. ఆ ఒప్పందంపై ఇరుదేశాలు సంతకం చేశాయి. రెండు దేశాలు దృఢంగా విశ్వసించే శాంతి, లౌకిక వాదము, ప్రజాస్వామ్యము, సామ్యవాదము మరియు జాతీయ నాదము అనే ఆదర్శాలచే ప్రేరేపింపబడినది. బంగ్లాదేశ్‌కు ఐక్యరాజ్య సమితిలో సభ్యత్వం పొందడానికి ఇందిరాగాంధీ పూర్తి సహకారాన్ని, సమర్థనను ఇవ్వడానికి హామీ ఇచ్చింది. రెండు అగ్రరాజ్యాల శతృత్వాలకు, పోటీలకు లోనుకాకుండా హిందూమహా సముద్ర ప్రాంతాన్ని స్వేచ్ఛగా, స్వతంత్ర్యంగా ఉంచాలని, హిందూ మహా సముద్ర ప్రాంతాన్ని అణుశక్తి రహిత స్వేచ్ఛా మండలంగా ఏర్పడటానికి ప్రయత్నించాలని రెండు దేశాలు కలిసిపంచుకొనే నదులపై సమగ్ర సర్వే జరపడం, వరదల నియంత్రణ విధానంలో రెండు దేశాలకు సంబంధించిన ప్రాజెక్టులకు రూపకల్పన చేయడమే ఈ కమీషన్ పని. వేగవంతమైన సాంఘిక-ఆర్థిక అభ్యున్నతిని సాధించడానికి శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో పరస్పర విజ్ఞాన మార్పిడికి అధికార స్థాయిలో సంప్రదింపులు జరుపడానికి రెండు దేశాల ప్రధాన మంత్రులు వాగ్దానం చేసుకున్నారు. ఈ విధంగా పైన తెల్పిన ఒప్పందం విస్తృతమైన ద్వైపాక్షిక సంబంధాలకు దారితీయడమే గాక అంతర్జాతీయ, శాంతి భద్రతలకు నిబద్ధత చేసింది.

స్నేహ ఒప్పందం తర్వాత ఇరుదేశాల మధ్య 1972 మార్చి 25న సమగ్ర వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోబడింది. ఈ రెండు ఒప్పందాలు పరస్పర ప్రయోజనం, స్నేహము మరియు మంచి పొరుగు అనే ఆశయంతో ఒప్పుకోబడిన ఒప్పందాలు. ఈ విధంగా స్వతంత్ర్య బంగ్లాదేశ్ అవతరించిన ప్రథమ సంవత్సరంలో రెండు దేశాల మధ్య స్నేహ, మరియు సహకారమే కొనసాగింది.

### 7.2.2. భారత్-బంగ్లాదేశ్ సంబంధాలలో ఉద్రేకాలు (1972-1975):

1974వ సంవత్సరంలో ఫిబ్రవరి 22న పాకిస్థాన్ బంగ్లాదేశ్‌ను గుర్తించింది. తదుపరి అది చేసిన మొట్టమొదటి పని బంగ్లాదేశ్‌పై భారత్ ప్రాబల్యాన్ని బలహీన పరచడం అది "భారతదేశ నవీన సామ్రాజ్య వాద వైఖరి" గురించి మాట్లాడింది. 1975 జూన్ నెలలో ప్రధానమంత్రి జల్ఫికర్ అలీ భుట్టో బంగ్లాదేశ్‌ను సందర్శించాడు. రెండు దేశాల దౌత్య సంబంధాలను నెలకొల్పకోవడానికి అంగీకరించాయి. భుట్టో ఢాకా" కు ఆర్థిక సహాయాన్ని కూడా అందించడానికి ఆమోదించాడు. భారత్-బంగ్లాదేశ్ మధ్య క్రమబద్ధంగా విభేదాలు సృష్టించబడ్డాయి. బంగ్లాదేశ్‌లో భారత్ వ్యతిరేక ప్రచారము ఉద్భవించడానికి బాధ్యతమయిన కొన్ని కారకాంశములు ఏవనగా (1) బంగ్లాదేశ్‌లో పాకిస్థాన్ అనుకూల ముఠాలు కొనసాగడం (2) షేక్ ముజిబ్ విధానాలకు ప్రత్యేకంగా ఆయన తన ఆధీనంలో ఉంచుకున్న అధికార కేంద్రీకరణ మరియు కేంద్రీకరించు విధానాలకు అంతర్గత వ్యతిరేకత (3) బంగ్లాదేశ్‌పై భారత్‌కు సామ్రాజ్యవాద కాంక్షయున్నదని పాకిస్థాన్, చైనాలు చేస్తున్న ప్రచారములు

(4) ఫరక్కా బ్యారేజ్ విషయంపై ఉన్న విభేధాలు (5) బంగ్లాదేశ్ కమ్యూనిజమ్ వ్యాప్తి పెరుగుదల (6) భారత్-బంగ్లా సరిహద్దుల్లో పెరిగిన పదార్థాలు మరియు అనియంత్రిత మరియు చట్ట విరుద్ధ వ్యాపారము (7) బంగ్లాదేశ్‌లో ప్రతిపక్షం చర్యను గురించి పశ్చిమబెంగాల్ ఆధారిత భారతీయ ప్రెస్ విమర్శన ఈ చర్య ప్రతిచర్యకు దారితీసింది. భారత ఉపఖండంలో భారతదేశ పాత్రకు వ్యతిరేకత పెరుగుదలకు కూడా కారణమయింది. (8) పరిపాలనను సమర్థవంతంగా నడిపించడంలోను, భారత్ వ్యతిరేక ప్రచారాన్ని నిరోధించడంలోను బంగ్లాదేశ్ ప్రభుత్వ వైఫల్యము.

1975 తర్వాత రెండు దేశాల మధ్య సంబంధాలు స్నేహపూర్వకంగా సహకార యుతంగాను కొనసాగాయి. కానీ ముజిబ్ యుగంలో కొనసాగినంత దృఢంగా లేవు.

### 7.2.3. సరిహద్దు సమస్య:

సరిహద్దు సమస్యను పరిష్కరించుకోవాల్సిన ఆవశ్యకతను రెండు దేశాలు సంప్రదింపులను నిర్వహించుకున్నాయి. దీని ఫలితంగా 1974వ సంవత్సరం మే 19న సరిహద్దు ఒప్పందంపై రెండు దేశాలు సంతకం చేశాయి. ఈ ఒప్పందం ప్రకారము భారతదేశం బెరుబారి ఎన్‌క్లేవ్‌ను ఉంచుకొంది. దానికి బదులుగా బంగ్లాదేశ్‌కు దహాగ్రామ్ (Dahagram) మరియు అంగర్పోటా (Angarpota) ఎన్‌క్లేవ్ లభించాయి. వాటితో పాటు దహాగ్రామ్ మరియు మౌర్జా (Mourza)లను కలుపుతున్న కారిడార్ కూడా శాశ్వత లీజుకు లభించింది. రెండు భాగాల ప్రజలకు అతి తక్కువ స్థాయిలో మాత్రమే భంగం కలిగేటట్లు సరిహద్దులను గుర్తించాలి. అయితే ఈ విషయం అంత తేలికైనది కాదు. త్రిపుర, మేఘాలయ మరియు అస్సామ్ సరిహద్దు వెంట మొదట 1976వ సంవత్సరం ఏప్రియల్‌లో బంగ్లాదేశ్ రైఫిల్స్ కాల్పులకు దిగాయి. తదుపరి 1976 నవంబర్‌లో మళ్ళీ కాల్పులు జరిపాయి. బంగ్లాదేశ్ అధికారులు త్రిపురలోని బెలోనిస్ సబ్‌డివిజన్‌లో ముహురి చార్ ప్రాంతములోని 8 హెక్టారులు భారతదేశ భూభాగాన్ని తమ ప్రాంతంలో భాగంగా వాదించారు. ఈ అంశం రెండు దేశాల మధ్య వివాదానికి దారితీసింది. ముహుర్ నదీ ప్రాంతంలో కొన్ని మార్పుల వల్ల త్రిపుర, అస్సామ్ మరియు మేఘాలయాల వెంబడి సరిహద్దును గుర్తించడం వాయిదా పడటంతో వివాదం మరింత జటిలంగా మారింది.

రెండు దేశాల మధ్య అనేక పర్యాయాలు చర్చలు కొనసాగాయి. కాని ఎట్టి ఒప్పందమూ కుదరలేదు. రెండునూ ఒకదానికొకటి రెండవదానిపై కఠినమైన మరియు అహేతుకమైన పంథాను అనుసరించిందని విమర్శించుకున్నాయి. అయితే ఆ చర్చలు కొన్ని విభేదాలను తొలగించడంలో సహకరించాయి మరియు ముహురి చార్ ప్రాంతంలో యధాతథ పరిస్థితిని అంగీకరించడానికి కూడా తోడ్పడింది. 2000 నాటికి తమ మధ్య మొత్తం సరిహద్దునంతా గుర్తించడంలో అవి విజయవంతం అయ్యాయి.

### 7.2.4. గంగాజలాలను పంచుకోవడం:

అతిక్లిష్టమైన మరియు చిరాకు కల్గించే సమస్య రెండు దేశాల మధ్య గంగాజలాల పంచుకోవడం. గంగానది గంగోత్రి దగ్గర పుట్టి ఆగ్నేయదిశగా భారతదేశంలో ప్రవహిస్తూ బంగ్లాదేశ్‌కు చేరుకుంటుంది. గంగానది ప్రధాన ప్రవాహము పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో ఫరక్కాకు 38 కి.మీ. దక్షిణంగా రెండుగా విభజితమతుంది.

భారత్-బంగ్లాదేశ్ మధ్య గంగాజలాల వివాదము వర్షాలుండని కాలంలో అంటే జనవరి నుండి మే మధ్యకాలంలో, గంగా ప్రవాహము 55,000 క్యూసెక్కుల కనీస స్థాయికి తగ్గినప్పుడు జలాల పంపిణీకి సంబంధించిన సమస్య. 1962-1971ల మధ్య కాలంలో భారతదేశము ఫరక్కా బ్యారేజ్‌ను నిర్మించింది. కోల్‌కత్తాకు 400 కి.మీ. ఉత్తరంగా ఫరక్కాకు

సమీపంలో బెంగాల్-బీహార్ సరిహద్దుపై గంగానదిపై ఈ బ్యారేజ్ నిర్మించబడింది. ఈ బ్యారేజి నిర్మాణ ప్రధాన కారణమేమిటంటే కలకత్తా ఓడరేవు నిర్వహణ మరియు భాగీరథీ-హుగ్లీల నావికా సామర్థ్యాన్ని నిర్వహించడం. 1996వ సంవత్సరం వరకు ఫరక్కాకు క్రింద గంగాజలాల పంపకం పరిష్కారాన్ని కనుగొనడంలో ముందుకు సాగలేకపోయింది. ది జాయింట్ రివర్ కమీషన్ మరియు ఇతర ద్వైపాక్షిక సంస్థలు మరియు దౌత్య సంబంధ మార్గాలు అన్నీ సమస్యను చర్చిస్తూనే పోయాయి కానీ అవి ఏవీ విజయవంతం కాలేదు.

అయితే భారత్ మరియు బంగ్లాదేశ్‌లలో వచ్చిన రాజకీయ మార్పులు సానుకూల వాతావరణాన్ని కల్గించాయి. దాని ప్రకారం రెండు దేశాలు తమ సంబంధాలను పెంచుకోవడానికి, వాణిజ్య మరియు ఆర్థిక రంగాలలో సహకారాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ముందుకు వచ్చాయి. రెండు దేశాలు ఫరక్కా విషయంలో తమ మధ్య నున్న విభేదాలను పరిష్కరించుకోవడంలో విజయవంతం అయ్యాయి. 1996వ సంవత్సరం డిసెంబర్ 12న రెండు దేశాలు చరిత్రాత్మక గంగాజలాల పంపకం ఒప్పందాన్ని అంగీకరించి సంతకం చేశాయి. ఈ ఒప్పందం యొక్క విశేషమేమిటంటే అది రెండు దేశాలకు కనీసం 36,000 క్యూసెక్కుల జలాలకు హామీ కల్పించింది. అది వర్షాలుండని లీన్ కాలంలో అంటే మార్చి 1 నుండి మే 10 సెషన్‌లో 3 (మూడు) ప్రత్యామ్నాయ పదిరోజుల పీరియడ్స్‌లో ఈ జలాల పంపకం కొనసాగుతుంది.

**7.2.5. న్యూమూర్ ద్వీప వివాదము:**

ఈ ద్వీపము అనేక ఆర్థిక సమస్యలతో నిండియున్నది. సముద్రములోని 4000 చ.నాటికల్ మైళ్ళ ప్రాంతంపై దీనికి సముద్రయానము మరియు ప్రాదేశిక హక్కులున్నాయి. న్యూమూర్ ద్వీపము చుట్టూ వున్న భూమిని మరియు సముద్ర జలాలను, సముద్ర ఆహారము, ఖనిజ వనరులను, సహజ వాయువును ఉపయోగించుకొనే అవకాశాలు భారత్, బంగ్లాదేశ్ దృష్టిలో ఈ ద్వీపానికి అత్యధిక ప్రాముఖ్యతను కల్పించాయి. ఈ ద్వీపము సమీప భారత్ భూభాగానికి 5.2 కి.మీ. దూరములోను, సమీప బంగ్లాదేశ్ భూభాగానికి 7.6 కి.మీ. దూరములోను ఉన్నది కనుక అది బంగ్లాదేశ్ కన్నా భారత్‌కు దగ్గరలో ఉన్నది. ఈ ద్వీపాన్ని మొట్టమొదట గమనించింది 1971వ సంవత్సరంలో భారతదేశము. బ్రిటీషు అడ్మిరాలిటీ రికార్డింగ్ కొరకు ఆ ద్వీపాన్ని తెలియపరిచింది. ఆ అడ్మిరాలిటీ ఛార్జ్ దీన్ని "న్యూమూర్ ద్వీపము"గా చేర్చింది. 1974వ సంవత్సరం భారత్-బంగ్లాదేశ్ సముద్రయానమునకు సంబంధించిన చర్చల్లో భారతదేశము ఈ ద్వీపముపు ఉనికిని బంగ్లాదేశ్ దృష్టికి తెచ్చింది. 1979వ సంవత్సరం వరకు బంగ్లాదేశ్ ఈ ద్వీపముపై భారత యాజమాన్యాన్ని ప్రశ్నించలేదు. 1980వ సంవత్సరం మార్చి 12 ఈ ద్వీపముపై భారత జెండా ఎగురవేయబడింది. ఆ దశలో బంగ్లాదేశ్ ఈ ద్వీపముపై తన హక్కును ప్రకటించింది. న్యూమూర్‌ను వివాదాస్పద భూభాగముగా కూడా తెలిపింది. విభేదాలు పెరిగిపోయి 1981వ సంవత్సరం కల్లా రెండు దేశాల నావికాదళాల మధ్య సంఘర్షణ ఏర్పడే స్థితి వచ్చింది. అదృష్టవశాత్తు దౌత్య మార్గాల ద్వారా చర్చలు జరిగి ఘర్షణలు ఏర్పడకుండా ఆపుచేయబడింది. అయినప్పటికీ ఇండో-బంగ్లాదేశ్ సంబంధాలలో న్యూమూర్ సమస్య వివాదాస్పద అంశముగానే కొనసాగుచున్నది.

**7.2.6. బిఘా కారిడార్:**

178×85 మీ. భూభాగము బంగ్లాదేశ్‌కు 999 సంవత్సరాల వరకు ఒక రూపాయి నామమాత్రపు అద్దె చెల్లింపుపై 1974 ఒప్పందం ప్రకారము కౌలుకు ఇవ్వబడింది. ఈ కారిడార్ బంగ్లాదేశ్ మెయిన్ లాండ్‌కు భారతదేశ భూభాగములో ఉన్న దహాగ్రామ్ మరియు అంగర్‌పోటా ఎన్‌క్లేవ్‌లకు సంబంధాన్ని ఏర్పరుస్తున్నది. 1974వ సంవత్సరం భారత్-బంగ్లాదేశ్

ఒప్పందం ప్రకారము రెండు రాజ్యాల భౌగోళిక సామీప్యత కొరకు ఈ రెండు ఎన్‌క్లేవ్ మార్పిడి జరిగింది. దహగ్రామ్ మరియు అంగర్‌పోటా ఎన్‌క్లేవ్‌లు రెండునూ పశ్చిమ బెంగాల్లో ఉన్నాయి బంగ్లాదేశ్‌కు చెందినవి. ఈ రెండు ఎన్‌క్లేవ్‌లోని నివాసితులకు టిన్‌బిఘాకా లాండ్‌కు దారి ఇవ్వడానికి ఒప్పందం కుదిరింది. భారత భూభాగాన్ని కౌలుకివ్వడానికి రాజ్యాంగ సవరణ అవసరము కనుక సమస్య పెండింగ్‌లోనే ఉన్నది. 1990వ సంవత్సరంలో భారత సుప్రీంకోర్టు ఈ కౌలు రాజ్యాంగబద్ధమైనదనే తీర్పు ఇచ్చింది. కారిడార్ మొత్తంపై భారత సార్వభౌమాధికారముంటుంది. అంతేగాక కారిడార్‌కు నాలుగు ప్రక్కలా భారత్ జెండా ఎగుర వేయబడి ఉండాలి. ఈ విధంగా ఇరుదేశాల అధికారులు చిక్కులను తొలగించి ఈ కారిడార్‌ను బంగ్లాదేశ్‌కు కౌలుకు ఇవ్వడానికి రంగం తయారు చేశారు. 1992వ సంవత్సరం జూన్ 26న వాస్తవంగా కౌలు అమలులోకి వచ్చింది.

**7.2.7. బంగ్లాదేశ్ జాతీయులు సరిహద్దులను చట్ట విరుద్ధంగా దాటడం సమస్యలు:**

భారత సరిహద్దువైపు స్థిరపడటానికి బంగ్లా జాతీయులు సరిహద్దులను చట్ట విరుద్ధంగా దాటడం (అతిక్రమించడం) సరిహద్దుల్లో కొనసాగుచున్నది. దీనికి గురైన రాష్ట్రాలు అస్సాం, మేఘాలయ, త్రిపుర మరియు పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్‌కు చెందిన 4000 కి.మీ. సరిహద్దు ఈ రాష్ట్రాలగుండా పోతున్నది. ఈ సరిహద్దు అతిక్రమణలను నిరోధించడం భారతదేశానికి కష్టతరంగా వున్నది. రెండు దేశాలు ఈ చట్టవిరుద్ధ సరిహద్దు అతిక్రమణలను నిలువరించడానికి అవసరమగు చర్యలు తీసుకోవడానికి అంగీకరించాయి. అయినప్పటికీ భారత్‌లోని బంగ్లాదేశ్ జాతీయుల చట్ట విరుద్ధ వలస ఏమాత్రం ఆగలేదు.

**7.2.8. ఫరక్కా ఆనకట్ట సమస్యలు:**

పాకిస్తాన్ ఈ సమస్యను మొదట్లో అంతర్జాతీయ వేదికలపై ప్రచారానికి వాడుకున్నది. ముజిబుర్ రహమాన్ హత్య తరువాత బంగ్లాదేశ్ ఒక అడుగు ముందుకువేసి ఈ సమస్యను ఐక్యరాజ్య సమితి ముందుకు తీసుకెళ్ళింది. కలకత్తా ఓడరేవు రక్షణకు సర్ ఆర్థర్ కాటన్ 1865వ సంవత్సరంలో ఫరక్కా ఆనకట్టకు రూపకల్పన చేశాడు. కాని దాని నిర్మాణం మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆరంభం అయ్యింది. దీనిని వ్యతిరేకిస్తూ గంగానది జలాలను మొత్తం భారతదేశమే కాజేస్తున్నదని బంగ్లాదేశ్ మడతపేచి ఆరంభించింది. గంగానది భారతదేశంలో ముప్పాతిక భాగం, ప్రవహిస్తున్నప్పటికీ, బంగ్లాదేశ్ వర్షపాతం, ప్రవహిస్తున్న నదులు ఆ దేశ అవసరాలకన్నా అధికంగా ఉన్నప్పటికి, కొన్ని అలీన దేశాల కృషి వల్ల బంగ్లాదేశ్ ఈ సమస్యను ఐక్యరాజ్యసమితి నుండి ఉపసంహరించుకున్నది. జనతాపార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాజ్‌పేయ్ విదేశాంగ మంత్రిగా బంగ్లాదేశ్‌ను సందర్శించి ఫరక్కా బ్యారేజ్‌కి సంబంధించి ఒక ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. ఐ.కె. గుజ్రాల్ ప్రధానమంత్రిగా కొనసాగిన కాలంలో ఈ అంశంపై భారత్ బంగ్లాదేశ్‌లు మరింత అవగాహనకు వచ్చాయి.

బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం సంపాదించుకోవడంలో, ఆర్థిక పునర్-నిర్మాణంలో ఫరక్కా సమస్య మొదలగు అంశాలలో బంగ్లాదేశ్ పట్ల ఎంతో ఉదారంగా ప్రవర్తించిన భారతదేశం బంగ్లాదేశ్ నుండి అదే సహకారం పొందడం లేదని చెప్పవచ్చు. పాకిస్తాన్ ఐ.ఎస్.ఐ. సహకారంతో భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు మొత్తంలో కొనసాగుతున్న ఉగ్రవాదుల శిక్షణా కార్యక్రమాలు, ఉల్ఫా (అస్సాంలో వేర్పాటు ఉద్యమాలను కొనసాగిస్తున్న వారు) ఉగ్రవాదులకు బంగ్లాదేశ్‌లో తలదాచుకునే అవకాశం కల్పించడం లేదా వారిని భారతదేశానికి అప్పగించకపోవడం, బంగ్లాదేశ్ నుండి భారీయెత్తున భారతదేశానికి తరలి వస్తున్న వలసలను నిరోధించకపోవడం మరియు సరిహద్దు సమస్యలు మొదలగు విషయాలలో బంగ్లాదేశ్ భారతదేశంతో సహకరించడం లేదు. ఇరుదేశాల మధ్య పై అంశాలలో అభిప్రాయభేధాలున్నప్పటికి ఢాకా-కలకత్తాల మధ్య బస్ సర్వీస్ ఆరంభించడం, భారతదేశానికి చెందిన వస్తువులు బంగ్లాదేశ్ ఓడరేవుల ద్వారా రవాణా చేయడానికి అంగీకరించడం, 2008 నుండి తిరిగి

రైలు మార్గం ద్వారా రవాణా వసతి కల్పించడం మొదలగు చర్యల ద్వారా ఈ రెండు దేశాలు కలిసి ముందుకు పోవడానికి ప్రయత్నిస్తున్నాయి.

**7.2.9. ఇతర సమస్యలు:**

భారత్-బంగ్లాదేశ్‌లకు సంబంధించిన ఇతర సమస్యలలో చక్మా శరణార్థుల సమస్య. అంటే త్రిపురలో ఆశ్రమం తీసుకొన్న చక్మా శరణార్థుల సమస్య అని అర్థము. ఈ శరణార్థులు వారు ఎక్కడనుండి వలస వచ్చారో అక్కడికే అంటే చిట్టగాంగ్ కొండ ప్రదేశాలకే తిరిగి వెళ్ళాలని భారతదేశము అంటున్నది. వాళ్ళు తిరిగి వెళ్ళడానికి అనువైన పరిస్థితులను ఏర్పరచడానికి బంగ్లాదేశ్, భారతదేశానికి హామీ ఇచ్చింది.

## 7.3. మరింత సహకార వాతావరణం వైపు:

21వ శతాబ్దపు మొదటి నెలలో భారత్-బంగ్లాదేశ్ సంబంధాలను మెరుగుపరచడానికి రెండు ముఖ్యమైన చర్యలను తీసుకున్నది. జాయింట్ వర్కింగ్ గ్రూప్ మూడు రోజులు సమావేశము నిర్వహించబడింది. రెండు దేశాల మధ్య మార్పిడి చేసుకోవల్సిన ఎన్‌క్లేవ్స్ జాబితా తయారు చేయబడింది. దీని ప్రకారం 174 ఎకరాల విస్తీర్ణముగల 51 ఎన్‌క్లేవ్స్ భారత్‌కు లభించగా, బంగ్లాదేశ్ పరిధిలోకి 1258 ఎకరాల విస్తీర్ణము గల 111 ఎన్‌క్లేవ్స్ వచ్చాయి. 2000వ సంవత్సరం మే-జూన్ నాటికి 400 కి.మీ. సరిహద్దులో 6.5 కి.మీ. (మిగిలిన) భాగాన్ని గుర్తించడానికి పరస్పరం రెండు దేశాలు ఆమోదించాయి. అయితే సరిహద్దు సంబంధిత సమస్యలు వాస్తవంగా పరిష్కరించబడలేదు. భారతదేశం బంగ్లాదేశ్‌కు 400 కోట్ల రూపాయల రుణాన్ని ఇవ్వడానికి అంగీకరించింది. ఈ రుణాన్ని బంగ్లాదేశ్ రవాణా సౌకర్యాలను అభివృద్ధి పరచడానికి వినియోగించాలి. ఈ విధంగా భారత్-బంగ్లా సంబంధాలు ఆర్థిక, వాణిజ్య సంబంధాలలో మరింత ప్రగతిని సాధించే విధంగా కొనసాగాల్సి వుంది.

## 7.4. బంగ్లాదేశ్-భారత్ సరిహద్దులో మరణాలు:

ఇండో-బంగ్లాదేశ్ సరిహద్దులో బంగ్లా పౌరుల మరణాలు ఇటీవలి సంవత్సరాలలో ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాల మధ్య ఇబ్బందికరమైన వాటిలో ఒకటిగా మారాయి. హ్యూమన్ రైట్స్ వాచ్ ప్రకారం 2001 నుంచి 2011 మధ్య కాలంలో దాదాపు 1,000 మంది బంగ్లాదేశీయులను పొట్టనబెట్టుకున్న భారత సరిహద్దు భద్రతా దళాలు (బీఎస్ఎఫ్) 'షూట్ టు కిల్' విధానం బంగ్లాదేశ్, భారత అధికారుల మధ్య చర్చల్లో కీలకంగా ఉంది.

భారత విదేశాంగ మంత్రులు, బిఎస్ఎఫ్ చీఫ్‌లతో సహా బంగ్లాదేశ్‌లో పర్యటిస్తున్న భారత అధికారులు బిఎస్ఎఫ్ కాల్పులను ఆపాలని అనేకసార్లు ప్రతిజ్ఞ చేశారు, కాని ఎక్కువగా అక్రమ సరిహద్దు దాటేవారితో కూడిన బంగ్లాదేశ్ పౌరులను భారత దళాలు కాల్చి చంపుతూనే ఉన్నాయి.

బిఎస్ఎఫ్ కాల్పులు, తదనంతర మరణాల కారణంగా బంగ్లాదేశ్‌లో ఆగ్రహావేశాలు పెరిగాయని, భారత్‌లోకి అక్రమ వలసలు పెరగడం, అక్రమ వ్యాపారులు సరిహద్దును దుర్వినియోగం చేయడం వల్ల భద్రతను కట్టుదిట్టం చేశామని భారత అధికారులు వాదిస్తున్నారు. సరిహద్దుల్లో మరణాల సంఖ్యను తగ్గిస్తామని ప్రతిజ్ఞ చేసిన భారత అధికారులు, ఇటీవలి సంవత్సరాలలో బంగ్లాదేశీయుల మరణాల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పడుతున్నట్లు గణాంకాలు చూపించారు

## 7.5. రక్షణ సంబంధాలు:

2017 ఏప్రిల్‌లో షేక్ హసీనా నాలుగు రోజుల న్యూఢిల్లీ పర్యటన సందర్భంగా బంగ్లాదేశ్, భారత్‌లు రెండు రక్షణ ఒప్పందాలపై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందాల ప్రకారం ఇరు దేశాల సైన్యాలు సంయుక్త విన్యాసాలు, శిక్షణను నిర్వహిస్తాయి. బంగ్లాదేశ్‌లో రక్షణ తయారీలో స్వయం సమృద్ధి సాధించే లక్ష్యంతో రెండు దేశాల వద్ద ఉన్న రక్షణ వేదికల కోసం తయారీ మరియు సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడానికి భారతదేశం బంగ్లాదేశ్‌కు సహాయపడుతుంది మరియు బంగ్లాదేశ్ సైన్యానికి నిపుణుల శిక్షణ మరియు సాంకేతిక మరియు లాజిస్టిక్ మద్దతును కూడా అందిస్తుంది. బంగ్లాదేశ్‌కు రక్షణ సామగ్రి కొనుగోలుకు 500 మిలియన్ డాలర్లను అందించడం ద్వారా పొరుగు దేశానికి భారత్ తన మొట్టమొదటి రక్షణ సంబంధిత రుణాన్ని విస్తరించింది.

అలాగే, ఉగ్రవాద సమస్యలు, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవడానికి, మానవతా సహాయం మరియు విపత్తు ఉపశమనాలను (హెచ్ఏడిఆర్) నిర్ధారించడానికి శిక్షణ కార్యక్రమాలను పెంచడానికి మరియు నిర్వహించడానికి రెండు దేశాల సైన్యాలు ఉమ్మడి సమస్యలను చేపట్టడంలో చాలా విస్తృతమైన పాత్ర పోషించాయి. ఇటీవల, 2019 మార్చిలో, భారత సైన్యం యొక్క ప్రస్తుత చీఫ్ ఆఫ్ స్టాఫ్, అప్పుడు తూర్పు ఆర్మీ కమాండ్ యొక్క జిఓసి-ఇన్-సిగా, జనరల్ ఎంఎం నరవణే బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ జనరల్ అజీజ్ అహ్మద్‌ను కలిసి రెండు దేశాల మధ్య ఇంటెలిజెన్స్ భాగస్వామ్యాన్ని పెంచడానికి మరియు రక్షణ సహకారానికి సంబంధించిన ఇతర రంగాలను అభివృద్ధి చేయడానికి సంబంధించిన చర్చలు జరిపారు. భారత్, మయన్మార్‌లకు ఇరువైపులా ఉగ్రవాద కార్యకలాపాలను భగ్నం చేస్తున్న ఉగ్రవాద గ్రూపులపై కఠిన చర్యలు తీసుకోవాలని మయన్మార్ నిర్ణయించిన సమయంలోనే ఈ పర్యటన జరగడంతో పాటు సైనిక విన్యాసాలను మరింత వేగంగా, పటిష్టంగా నిర్వహించేందుకు వివిధ మార్గాలపై చర్చలు జరిగాయి.

## 7.6. సరిహద్దు భద్రతా నిర్వహణ:

2019వ సంవత్సరంలో ప్రధాన మంత్రి షేక్ హసీనా న్యూఢిల్లీ పర్యటన సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో మాట్లాడారు, అక్కడ మొత్తం ప్రాంతంలో శాంతి, భద్రత మరియు సుస్థిరతను నిర్ధారించడానికి బంగ్లాదేశ్ ప్రభుత్వం యొక్క దృఢమైన ప్రయత్నం యొక్క జీరో-టాలరెన్స్ విధానాన్ని ఆయన ప్రశంసించారు మరియు ఉగ్రవాదం ఇప్పటికే శాంతి మరియు సుస్థిరత స్థాయిలలో ఒక ప్రధాన ముఖ్యమైన తంతుగా ఉందని ఇరువురు నాయకులు గుర్తించారు. దేశాలు, ప్రాంతాలు ఏదేమైనా, రెండు దేశాల ప్రధానులు దాని యొక్క అన్ని రకాల వ్యక్తీకరణలను నిర్మూలించడానికి తమ విశ్వాసాన్ని మరియు బలమైన నిబద్ధతను పునరుద్ఘాటించారు మరియు ఉగ్రవాదాన్ని నివారించాలనే వాస్తవాన్ని నొక్కి చెప్పారు. అలాగే, 2019వ సంవత్సరం ఆగస్టులో బంగ్లాదేశ్ హోం మంత్రి భారతదేశానికి వచ్చినప్పుడు బంగ్లాదేశ్ మరియు భారతదేశం రెండింటి హోం మంత్రుల మధ్య విజయవంతమైన చర్చలను ఇరువురు ప్రధానులు ప్రస్తావించారు, దీని ద్వారా తీవ్రవాద రాడికల్ గ్రూపులు, ఉగ్రవాద సంస్థలు, ఆయుధాలు, మాదకద్రవ్యాలు మరియు నకిలీ కరెన్సీ స్మగ్లింగ్ మరియు వ్యవస్థీకృత నేరాలను భాగస్వామ్య ప్రాధాన్యతగా ఎదుర్కోవటానికి సన్నిహిత సహకారానికి అంగీకరించారు.

## 7.7. ఇంధన సహకారం:

మిగులు విద్యుత్‌ను మరో ప్రాంతం నుంచి తరలించడం ద్వారా విద్యుత్ లోటును తగ్గించడంలో దేశంలోని వివిధ ప్రాంతాలకు సహాయపడే రీజనల్ పవర్ ట్రేడింగ్ సిస్టమ్ కాన్సెప్ట్ ను భారత్ ఇటీవల ప్రవేశపెట్టింది. ఎలక్ట్రిసిటీ యాక్ట్ 2003

ప్రకారం భారతీయ కంపెనీలు ఎక్స్ఛేంజ్‌లో విద్యుత్ ను సమీకరించుకోవచ్చు. వినియోగదారుడు ఎవరి దగ్గరైనా కొనుగోలు చేసే స్వేచ్ఛ ఉంటుంది. ఉప-ప్రాంతీయ పవర్ పూల్‌ను ఏర్పాటు చేసి, ఈ దేశాలు మధ్య అవసరమైన ఇంటర్ కనెక్షన్లను ఏర్పాటు చేసిన తరువాత పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, భూటాన్ మరియు నేపాల్ లను కవర్ చేయడానికి భారతదేశంలో పవర్ పూల్ భావనను విస్తరించవచ్చు. ఇది అంతిమంగా ఒక ప్రాంతీయ పవర్ పూల్‌ను ఏర్పరుస్తుంది, తద్వారా ఈ ప్రాంతంలో విద్యుత్ వాణిజ్యానికి భారీ అవకాశాన్ని సృష్టిస్తుంది.

ఈశాన్య ప్రాంతం నుంచి బంగ్లాదేశ్ ద్వారా 58,971 మెగావాట్ల విద్యుత్ ను ఉత్పత్తి చేసే అవకాశం ఉన్న విద్యుత్తును ఎగుమతి చేయాలని భారత్ భావిస్తోంది. భారత్ ద్వారా నేపాల్, భూటాన్ శక్తిని పొందాలని బంగ్లాదేశ్ భావిస్తోంది. భూటాన్, నేపాల్ మార్కెట్లకు వెళ్లేందుకు 'పవర్ కారిడార్'ను బంగ్లాదేశ్ అధికారికంగా కోరింది. అస్సాం నుంచి తన భూభాగం గుండా బిహార్ కు జలవిద్యుత్ ను తరలించేందుకు భారత్ ను అనుమతించడానికి అంగీకరించింది. ప్రతిపాదిత సమావేశం ప్రాజెక్టు సంబంధిత ప్రాంతాల్లో చికాకులను తొలగించడానికి ప్రయత్నిస్తుంది. 2016లో ప్రధాని నరేంద్ర మోదీ, ప్రధాని షేక్ హసీనా మధ్య కుదిరిన ఒప్పందంపై విమర్శలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా త్రిపుర నుంచి విద్యుత్ దిగుమతికి ఈ ఒప్పందం అధిక ధరను నిర్ణయించిందని బంగ్లాదేశీ విమర్శకులు ఆరోపించారు. ప్లాంట్ కోసం పరికరాలను బంగ్లాదేశ్ ద్వారా పంపారు, ఇది చాలా రవాణా రుసుమును మాఫీ చేసింది. 8 నవంబర్ 2017వ తేదీన అదానీ పవర్ (జార్కండ్) జార్ఖండ్‌లోని గొడ్డా వద్ద రాబోయే 1,600 మెగావాట్ల ప్లాంట్ నుండి విద్యుత్‌ను సరఫరా చేయడానికి బంగ్లాదేశ్ పవర్ డెవలప్‌మెంట్ బోర్డుతో దీర్ఘకాలిక ఒప్పందం కుదుర్చుకుంది.

## 7.8. వాణిజ్యం మరియు పెట్టుబడులు:

ఓడరేవుల ద్వారా 2018 నాటికి 10 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరగనుంది. భారతదేశం మరియు బంగ్లాదేశ్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 2013-14లో 6.6 బిలియన్ డాలర్లుగా ఉంది, భారతదేశ ఎగుమతులు 6.1 బిలియన్ డాలర్లు మరియు బంగ్లాదేశ్ నుండి దిగుమతులు 462 మిలియన్ డాలర్లు, ఇది ఐదేళ్ల క్రితం 2.7 బిలియన్ డాలర్ల విలువకు రెట్టింపు కంటే ఎక్కువ.

భారత్‌తో సవరించిన వాణిజ్య ఒప్పందానికి బంగ్లాదేశ్ క్యాబినెట్ ఆమోదం తెలిపింది, దీని ప్రకారం రెండు దేశాలు మూడవ దేశానికి వస్తువులను పంపడానికి పరస్పరం భూమి మరియు నీటి మార్గాలను ఉపయోగించుకోగలవు, ప్రాంతీయ వాణిజ్యంలో దీర్ఘకాలిక అవరోధాన్ని తొలగిస్తుంది. ఈ ఒప్పందం ప్రకారం బంగ్లాదేశ్ ద్వారా మయన్మార్ కు భారత్ సరుకులు పంపగలదు. ఇరు దేశాలకు ఎలాంటి అభ్యంతరాలు లేకపోతే ఐదేళ్ల తర్వాత ఆటోమేటిక్ గా ఒప్పందాన్ని పునరుద్ధరిస్తామని నిబంధనను చేర్చింది.

2022 సెప్టెంబరులో ప్రధాన మంత్రి షేక్ హసీనా ఇటీవల న్యూఢిల్లీ పర్యటన సందర్భంగా ఆమె తన దేశంలో అభివృద్ధి చెందుతున్న తయారీ, శక్తి మరియు రవాణా రంగాలతో పాటు దాని మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో పెట్టుబడులు పెట్టాలని భారతీయ వ్యాపారాలను కోరారు. ఆమె ఆహ్వానానికి ప్రతిస్పందనగా, సిఐఐ అధ్యక్షుడు సంజీవ్ బజాజ్ ఇంధనం మరియు మౌలిక సదుపాయాలు, అలాగే భాగస్వామ్య శ్రేయస్సును ప్రోత్సహించడానికి కనెక్టివిటీని ఉపయోగించుకునే మార్గాలపై చర్చించారు. డిజిటల్, ఫైనాన్షియల్ ఇన్ క్లూజన్‌కు మరిన్ని అవకాశాలను కల్పించడానికి డిజిటల్ ఇండియాతో భారత్ అనుభవాన్ని డిజిటల్ బంగ్లాదేశ్ తో మెరుగ్గా సింక్ చేయడానికి ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు.

## 7.9. కోవిడ్-19 మహమ్మారి సహకారం:

బంగ్లాదేశ్ 2021 ఫిబ్రవరి 7వ తేదీన భారతదేశానికి చెందిన సీరం ఇన్స్టిట్యూట్ కోవిషీల్డ్ వ్యాక్సిన్‌లతో సామూహిక కోవిడ్-19 వ్యాక్సినేషన్‌లను ప్రారంభించింది. బంగ్లాదేశ్ 7 మిలియన్ డోసులను కొనుగోలు చేయగా, భారత్ మరో 3.3 మిలియన్ డోసులను బహుమతిగా ఇవ్వాలని భావించింది. భారత్‌లో కరోనా సెకండ్ వేవ్ కారణంగా వ్యాక్సిన్ ఎగుమతి నిలిచిపోయింది. ఇది బంగ్లాదేశ్‌లో వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ఆటంకం కలిగించింది.

భారత్‌లో కోవిడ్-19 పరిస్థితి క్షీణించిన నేపథ్యంలో 2021 ఏప్రియల్‌లో బంగ్లాదేశ్ భారత్‌కు మందులు, వైద్య పరికరాలను పంపింది. రిలీఫ్ ప్యాకేజీలో సుమారు 10,000 వయల్స్ రెమైసివిర్, (బెక్సిమ్కో ద్వారా బంగ్లాదేశ్‌లో ఉత్పత్తి చేయబడింది) యాంటి వైరల్ ఇంజెక్షన్లు, ఓరల్ యాంటీ వైరల్, 30,000 పిపిఇ కిట్లు మరియు కొన్ని వేల జింక్, కాల్షియం, విటమిన్ సి మరియు ఇతర అవసరమైన టాబ్లెట్లు ఉన్నాయి. 2021 మే లో, బంగ్లాదేశ్ ప్రభుత్వం యాంటిబయాటిక్స్, పారాసిటమాల్, రక్షణ పరికరాలు మరియు హ్యాండ్ శానిటైజర్లతో కూడిన కోవిడ్-9 ఉపశమనం యొక్క రెండవ సరుకును పంపింది.

## 7.10. ముగింపు:

బంగ్లాదేశ్ తనకు లభించిన ఈ అవకాశాన్ని భారతదేశంలో ఉన్నతస్థాయిలో ఆర్థిక, వాణిజ్య మరియు సాంస్కృతిక సంబంధాలను బలపరుచుకోవడానికి ప్రయత్నించాల్సి వుంది. బంగ్లాదేశ్‌తో అన్ని రంగాలలో సహకారం పొందే మరియు ఇచ్చే విధానంగా భారతదేశం ద్వైపాక్షిక సంబంధాలకు సంబంధించి తన విదేశీ విధానాన్ని రూపొందించుకోవాలి. రెండు దేశాలు తమ పరస్పర సహకారాన్ని పెంపొందించుకుంటూ సార్క్ (SAARC) మరియు సాప్టా (SAPTA) లను సాఫ్టా (SAFTA) వైపు నడిపిస్తూ అందుకు తగిన ఉమ్మడి ప్రయత్నాలను చేయాలి.

## 7.11. నమూనా ప్రశ్నలు:

1. భారత్-బంగ్లా సంబంధాలను చర్చించండి?
2. భారతదేశం-బంగ్లాదేశ్‌ల మధ్య ఉన్న విదేశాంగ విధానాన్ని వివరింపుము?
3. భారతదేశం-బంగ్లాదేశ్‌ల మధ్య ఉన్న ఫరక్కా ఆనకట్ట సమస్యను వివరింపుము??
4. భారతదేశం-బంగ్లాదేశ్‌ల మధ్య ఉన్న న్యూమూర్ దీవుల వివాదం గూర్చి వివరింపుము??

## 7.12. ఆధార గ్రంథాలు:


1. V.P. Dutt - India's Foreign Policy
2. Bimal Prasad ed. - India's Foreign Policy
3. Robert.W.Bradnock - India's Foreign Policy Since 1971
4. Surjit Mansingh - India's Search for Power
5. T.N. Kaul - Diplomacy in Peace and War
6. K.P. Misra and K. R. Narayan ed. - Non Alignment in Contemporary International Relations
7. K.P. Misra - Non Alignment Frontiers and Dynamics.


– శ్రీ కె.సురేష్

పాఠం - 8

# భారతదేశం-శ్రీలంక సంబంధాలు

**8.0. లక్ష్యాలు:**

ఈ భాగాన్ని అధ్యయనము చేసిన తరువాత విద్యార్థులుగా మీరు

- ప్రధాన వివాదాంశాల మరియు సమస్యల గూర్చి తెలుసుకుంటారు.
- 1974 మరియు 1976 నాటి సముద్ర జలాల సరిహద్దు ఒప్పందం గూర్చి తెలుసుకుంటారు.
- వ్యక్తుల పౌరసత్వ సమస్య గూర్చి తెలుసుకుంటారు.
- వ్యాపార అసమతౌల్యాల గూర్చి తెలుసుకుంటారు.
- శాంతి మండలముగా హిందూ మహాసముద్రం గూర్చి తెలుసుకుంటారు.
- జాతుల సంఘర్షణ గూర్చి తెలుసుకుంటారు.

**విషయక్రమం:**


**8.1.** పరిచయం

**8.2.** ప్రధాన వివాదాంశాలు మరియు సమస్యలు

**8.2.1. 1974 మరియు 1996 నాటి సముద్ర జలాలు సరిహద్దు ఒప్పందం**

**8.2.2. భారతీయ పౌరసత్వం కల్గియుండిన మరియు ఒక నిర్ధిష్ట రాజ్యములేని వ్యక్తుల పౌరసత్వ సమస్య**

**8.2.3. వ్యాపార అసమతౌల్యాలు**

**8.2.4. శాంతి మండలముగా హిందూ మహాసముద్రం**

**8.2.5. జాతుల సంఘర్షణ**

**8.3.** సహకార వాతావరణం వైపు

**8.4.** భారత్-శ్రీలంక మత్స్యకారుల సమస్య

**8.5.** భారత్ శ్రీలంక సమస్య-శ్రీలంక అంతర్యుద్ధంలో భారత జోక్యం

**8.6.** భారత్-శ్రీలంక వాణిజ్య సంబంధాలు:

**8.7.** భారత్-శ్రీలంక అభివృద్ధి సహకారం

**8.8.** భారత్-శ్రీలంక (సెక్యూరిటీ కో-ఆపరేషన్)

**8.9.** భారత్-శ్రీలంక సంబంధాలు కొన్ని అంశాలు

**8.10.** భారత్-శ్రీలంక సంబంధాల తాజా ఆందోళనలు

**8.11.** ముగింపు

**8.12.** నమూనా ప్రశ్నలు

**8.13.** ఆధార గ్రంథాలు

## 8.1. పరిచయం:

భారతదేశము మరియు శ్రీలంక విదేశాంగ విధానాలలో చాలా పోలికలు ఉన్నాయి. రెండునూ అలీన విధానము, పంచశీలకు కట్టుబడి ఉన్నాయి, రెండునూ వలసవాదము మరియు జాతివాదానికి వ్యతిరేకము, రెండునూ శాంతియుత విధానము ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడాన్ని అంగీకరిస్తున్నాయి. రెండునూ ద్వైపాక్షిక మరియు ప్రాంతీయ ఆసక్తులను పెంపొందించుకోవడానికి ప్రాంతీయ సహకారము ఒక పద్ధతి అని నమ్ముతాయి, రెండునూ ప్రచ్ఛన్న యుద్ధానంతర కాలంలో ద్వైపాక్షిక ఆర్థిక, వ్యాపార, పారిశ్రామిక మరియు సాంకేతిక సహకారాన్ని సాధించవలసిన అవసరాన్ని పూర్తిగా గ్రహించాయి. భారత్-శ్రీలంక సంబంధాలకు అభివృద్ధి చెందిన దేశాలు అభివృద్ధి చెందుతున్న దేశాలపై కొనసాగిస్తున్న నవీన వలసవాద నియంత్రణకు వ్యతిరేకంగా పోరాటం జరుపడం కూడా ఉన్నది. ఆచార్య షెల్టన్ కోడి కారా అభిప్రాయం ప్రకారము "స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి భారత్-శ్రీలంక సంబంధాలు రెండు దేశాలు ఇచ్చిపుచ్చుకొనే సహకార ధోరణిలో సహకార మరియు దౌత్య ప్రయత్నాల ద్వారా తమ మధ్య ఉన్న ఉద్రిక్త వివాదాలను మరియు ఒప్పంద వ్యతిరేకతలను విజయవంతంగా పరిష్కరించుకోవడంలో, కృతకృత్యమమయ్యాయి, హిందూ మహాసముద్రము మధ్య ఉన్న శ్రీలంక భౌగోళిక కీలక స్థానము. అన్ని చేతలా భారత భద్రతకు మరియు హిందూ మహాసముద్రముపై అధికార లేక బల పోటీలకు కొలబద్దగా ప్రాముఖ్యతను కల్గియున్నది. అయితే పరిమాణము మరియు జనాభా సంఖ్యలో రెండు దేశాల మధ్య ఎంతో వ్యత్యాసమున్నది. భారతదేశ వైశాల్యము శ్రీలంక కంటే 50 రెట్లు అధికము మరియు జనాభాలో 43 రెట్లు ఎక్కువ. అయినా రెండు దేశాలు దౌత్య సంబంధాలలోను మరియు ద్వైపాక్షిక సంబంధాలలోను సమాన ప్రతిపత్తితో వ్యవహరిస్తున్నవి.

దాదాపు రెండు దేశాలు బ్రిటీషు పాలననుండి ఒకేసారి స్వాతంత్ర్యం పొందాయి (భారతదేశము-1947వ సంవత్సరంలో శ్రీలంక-1948వ సంవత్సరంలో) కాని అవి విభిన్న మార్గాలలో వివిధ పరిస్థితులలో ఆ స్వాతంత్ర్యాన్ని పొందటం జరిగింది. భారతదేశము బ్రిటీషు సామ్రాజ్యవాదమునుండి బలమైన జాతీయోద్యమం ద్వారాను, శ్రీలంక దక్షిణాసియా నుండి బ్రిటన్ వైదొలగటానికి నిశ్చయించుకోవడం వల్లనూ స్వాతంత్ర్యాన్ని పొందాయి.

ప్రారంభదశలో రెండు దేశాల మధ్య స్నేహ మరియు సహకార సంబంధాలే కొనసాగాయి. కాని ఆ సంబంధాలు ఎక్కువ కాలం కొనసాగలేదు. రెండు దేశాల విదేశాంగ విధాన సూచీలు, మరికొన్ని కారకాలు రెండు దేశాల ప్రయత్నాలను పరిమితం చేశాయి.

## 8.2. ప్రధాన వివాదాంశాలు మరియు సమస్యలు:

### 8.2.1. 1974 మరియు 1996 నాటి సముద్ర జలాలు సరిహద్దు ఒప్పందం:

1974వ సంవత్సరం జూన్ 28న భారత్ మరియు శ్రీలంకల మధ్య సాక్ జలసంధి మరియు పాక్ అఖాతముల జలాలలో అంతర్జాతీయ సరిహద్దు గుర్తింపబడింది. రెండు దేశాల ప్రాదేశిక జలాలు ఒక దానితో మరొకటి కలవడానికి సంబంధించిన వివాదం కూడా పరిష్కరించబడింది. అది కచ్చాతీవు ద్వీపాన్ని శ్రీలంక సరిహద్దు వైపుకు వుంచింది. కచ్చాతీవు పశ్చిమ తీరానికి 1 మైలు దూరంలో పడేటట్లు సరిహద్దు రేఖ గీయబడింది. ఈ ఒప్పందపు ముఖ్యమైన అంశం తమసరిహద్దు వైపు పడే పెట్రోలియమ్ మరియు ఖనిజ ఒనరులను అవి స్వేచ్ఛగా ఉపయోగించుకోవచ్చు అట్లే సరిహద్దు వైపు నుండి మరొక సరిహద్దు వైపుకు విస్తరించిన పెట్రోలియమ్ లేదా ఖనిజవనరులను అన్వేషించడానికి తగు పద్ధతిని అనుసరించడానికి రెండు

దేశాలు అంగీకరించాయి. అయినప్పటికీ శ్రీలంక నావికా గస్తీ దారులు మరియు భారతీయ జాలర్లు చిక్కుకొంటున్న అనారోగ్య వాతావరణం వల్ల ఈ ద్వీపము భారతదేశానికి సమస్య అవుతున్నది.

**8.2.2. భారతీయ పౌరసత్వం కల్గియుండిన మరియు ఒక నిర్ధిష్ట రాజ్యములేని వ్యక్తుల పౌరసత్వ సమస్య:**

ఈ అంశము దాదాపు భారత వారసత్వం కల్గిన ఒక మిలియన్ ప్రజల రాజకీయ హోదాలేదా స్థిర నివాసానికి సంబంధించిన వివాదము శ్రీలంకలోని ఉత్తర మరియు తూర్పు భాగాలలో నివసిస్తున్న తమిళుల సమస్యే ఇది. 19వ శతాబ్దములో శ్రీలంకలోకి భారీఎత్తున భారతీయుల వలస కొనసాగింది. కాఫీ తోటల పెంపకం సందర్భంగా ఈ వలసలు బాగా కొనసాగాయి. 1920 రబ్బర్ తోటలను పెంచే సమయంలో ఈ వలసలు మరింత పెరిగాయి. ఈ ప్రజలు చాలా వరకు భారత్‌తో సంప్రదాయ సంబంధాలు కొనసాగిస్తూ, తమిళమును మాతృభాషగా కలిగి యున్నారు. సింహళీయులతో కలిసి పోవడానికి వారు ముందుకు రావడం లేదు. సింహళ (శ్రీలంక) ప్రధాన జాతీయ ప్రవాహములో కలిసిపోవడానికి వారు అయిష్టతను వ్యక్తపరుస్తున్నారు. బ్రిటీషువారి పాలనా కాలంలో ఈ వలస దారులు బ్రిటీషు వారి పాలితులుగా పరిగణింపబడేవారు. వారు ఇతర ప్రజలతో సమాన హక్కులను అనుభవించేవారు. వారివల్ల గాని లేదా ప్రభుత్వము వల్ల గాని లేదా ప్రభుత్వము వల్లగాని శ్రీలంక పౌరసత్వము కొరకు ఎటువంటి ప్రయత్నమూ అప్పుడు జరుగలేదు. వారు భారతదేశ లేదా పాకిస్థాన్ పౌరసత్వము కొరకు ఎటువంటి ప్రయత్నమూ అప్పుడు జరుగలేదు. వారు భారతదేశ లేదా పాకిస్థానీ పౌరసత్వము కొరకు ఎటువంటి ప్రయత్నమూ అప్పుడు జరుగలేదు. వారు భారతదేశ లేదా పాకిస్థాన్ పౌరసత్వాన్ని కూడా కోరలేదు. రెండు ప్రభుత్వాలు ఆమోదించిన క్రొత్త పౌరసత్వ చట్టాలే అందుకు కారణమవుతుంది. అందుకే వారు భారతీయ పుట్టుకతో శ్రీలంకలో వుంటున్న రాజ్యరహిత వ్యక్తులయ్యారు. 1954వ సంవత్సరం నుండియే ఈ అంశాన్ని పరిష్కరించడానికి రెండు దేశాలు ఎన్నో పర్యాయాలు చొరవను తీసుకున్నాయి. కాని సరియైన ఫలితము ఏర్పడలేదు. వీరి భవిష్యత్తును రాబోయే సంవత్సరాలలోనైనా రెండు దేశాలే పరిష్కరించాల్సి ఉంటుంది.

**8.2.3. వ్యాపార అసమతౌల్యాలు:**

భారత శ్రీలంక సంబంధాలతో ఆర్థిక కోణము ముఖ్యమైనది మరియు ప్రత్యేకత కల్గినది. శ్రీలంక యొక్క అతి పెద్ద వ్యాపార భాగస్వాములలో భారతదేశము ఒకటి. కాని అన్ని సందర్భాలలో ఈ వ్యాపార సంబంధము మృదువుగా కొనసాగలేదు. వాణిజ్య లోటు మరియు అసమతౌల్యాలే ప్రధాన ఉద్రేక కారకాలు అయ్యాయి. తేయాకు, కొబ్బరి మరియు రబ్బరు ఎగుమతులలో రెండు ఒకే ఆసక్తులను కల్గియుండటం వల్ల ప్రపంచ మార్కెట్లలో పోటీదారులుగా కొనసాగవలసి వస్తున్నది. బాగా అభివృద్ధి చెందడం వల్ల మరియు సాంకేతికంగా ముందుండటం వల్ల భారతదేశము శ్రీలంకకు అనేక వస్తువులను ఎగుమతి చేయగల్గుచున్నది. ఈనాడు కూడా అది శ్రీలంక దిగుమతులలో 10% ఉన్నది. దీనికి విరుద్ధంగా శ్రీలంక ఎగుమతి శక్తి పరిమితము అవడం వల్ల అది భారతదేశానికి ఎక్కువగా అమ్మకం జరుపలేకపోతున్నది. దీనివల్లనే రెండు దేశాల వ్యాపార, వాణిజ్యాలలో అసమతౌల్యాలు ఏర్పడుచున్నాయి.

**8.2.4. శాంతి మండలముగా హిందూ మహాసముద్రం:**

అలీన రాజ్యాల సమావేశాల్లోను మరియు ఐక్యరాజ్య సమితి సమావేశాల్లోను హిందూ మహాసముద్ర ప్రాంతాన్ని శాంతి మండలంగా ఉంచాలనే (Indian Ocean Zone of Peace - IOZP) డిమాండ్‌కు చొరవ తీసుకున్న దేశాలలో శ్రీలంక ఒకటి. అయితే 1960 నుండి శ్రీలంక హిందూ మహాసముద్రాన్ని శాంతి మండలంగా చేసిన తర్వాత ఏ రాజ్యము

కూడా ఆ ప్రాంతములో నావికాదళాన్ని ఉంచరాదని వాదిస్తున్నది. దాని స్వాతంత్ర్య కాలమునుండి అది కల్గియున్న "భారతదేశపు భయమే (Fear of India) దానికి మూలము. భారతదేశము హిందూ మహాసముద్రాన్ని శాంతి మండలంగా చేయడాన్ని సమర్థిస్తూనే, భారతదేశపు భవిష్యత్ భద్రతతో ముడిపడియున్న ఏ వాగ్దానాలు చేయడానికి అయిష్టపడుతున్నది.

**8.2.5. జాతుల సంఘర్షణ:**

శ్రీలంకలో సింహళీయులు మరియు తమిళులు వరుసగా మొత్తం జనాభాలో 70% మరియు 12% సంఖ్యలో ఉన్నారు. రెండు జాతులూ భారత దేశముతో సంప్రదాయ సంబంధాలను కల్గియున్నవి. సింహళీయులు ఉత్తర భారతంలోని ఆర్యులకు వారసులుగా అంగీకరిస్తున్నారు. అట్లే తమిళులు దక్షిణ భారతదేశంలోని ద్రావిడులకు వారసులమని చెప్పుకుంటున్నారు. సింహళీయుల భాషపై హిందీ ప్రాబల్యముండగా తమిళులు దక్షిణ భారతంలోని అత్యధికులు మాట్లాగే తమిళ భాషలో మాట్లాడుతున్నారు. శ్రీలంకలోకి బౌద్ధమతాన్ని ప్రవేశపెట్టినది భారతదేశమే. ఇప్పుడు అది శ్రీలంక ప్రజలలో అత్యధికుల మతముగా కొనసాగుచున్నది. మెజారిటీ సింహళీయులు మరియు తమిళ మైనారిటీల మధ్య సంబంధము క్రమక్రమంగా తగ్గిపోతున్నది. సింహళకు స్వాతంత్ర్యం లభించినప్పటి నుండి, ప్రత్యేకంగా 1958వ సంవత్సరం నుండి సింహళీయులు భాషయైన "సింహళము" భండారు నాయకే ప్రభుత్వముచే శ్రీలంక అధికార భాషగా ప్రకటించబడినది. అప్పటినుండి తమిళులు తమ హక్కుల పరిరక్షణకు పోరాటం జరుపుతున్నారు. తమిళుల కొరకు స్వతంత్ర్య రాష్ట్రాన్ని ఏర్పరచాలని తమిళులలో కొందరు డిమాండ్ చేస్తున్నారు. "తమిళ ఈలమ్" లేదా శ్రీలంక సమాఖ్యలోనే తమిళుల కొరకు స్వయం పాలనా ప్రతిపత్తిని ఇవ్వడం అనేదే వారి డిమాండ్. సింహళీయుల జాతాయవాదాన్ని గాని లేదా శ్రీలంక రాజకీయ జీవనము వారిచే ప్రభావితం చేయబడటాన్ని గాని వారు అంగీకరించడం వ్యతిరేకిస్తున్నారు. ఈ రెండు కమ్యూనిటీల మధ్య ఉన్న ఉద్రిక్తతలు శ్రీలంకలో మతకల్లోలాలకు దారితీస్తున్నాయి.

రెండు కమ్యూనిటీల మధ్య తీవ్రంగా హింస చెలరేగింది. తమిళులకు, సింహళీయులకు మధ్య ఉన్న జాతి ఘర్షణలు శ్రీలంకలో 1983వ సంవత్సరంలో తీవ్ర పరిణామాలకు దారితీసింది. తమిళ టైగర్లు 13 మంది సైనికులను చంపగా శ్రీలంక సైన్యము విచక్షణారహితంగా తమిళులను హింసిస్తూ, చంపుతూ తిరుగుదాడి చేసింది. 1983-86ల మధ్య కొనసాగిన హింస దాదాపు 2 లక్షల తమిళులను నిరాశ్రయులుగా చేసింది. దాదాపు 25000 మంది తమిళ శరణార్థులు భారతదేశానికి వచ్చారు. శ్రీలంకలో సాధారణ పరిస్థితిని నెలకొల్పడానికి రెండు దేశాల ప్రభుత్వాలు అనేక చర్యలను తీసుకొన్నాయి.

రాజీవ్‌గాంధీ హయాంలో సమస్యను పరిష్కరించడానికి మరొక ప్రయత్నము చేయబడింది. రాజీవ్ గాంధీ మరియు సింహళ అధ్యక్షుడు జయవర్ధనేల మధ్య భారత-శ్రీలంక 1987వ సంవత్సరంలో ఒప్పందం కుదిరింది. కొట్లాటలు, ఘర్షణలు ఉన్న ప్రదేశాలలో సాధారణ పరిస్థితిని నెలకొల్పడానికి భారత శాంతి నెలకొల్పు సైన్యమును (Indian Peace Keeping Force i.e. IPKF) అక్కడ ఉంచడానికి భారతదేశము సైన్యాన్ని సమకూర్చడము ఆ ఒప్పందంలోని ఒక ముఖ్యమైన అంశము. దీనితో ఎల్.టి.టి.యి. (Liberation Tigers of Tamil Eelam) ప్రభాకరన్ నాయకత్వములోని తిరుగుబాటు గ్రూప్ భారత శాంతి దళముతో (IPKF) ఘర్షణ పడింది. అప్పటినుండి భారత శాంతి దళము (IPKF) తమిళ తీవ్రవాదులను పట్టుకోవడంలో నిమగ్నమయింది. అయినప్పటికీ రెండు జాతుల మధ్య కొనసాగుతున్న జాతివైషమ్యాలు మరియు ఘర్షణలు నియంత్రణలోకి తీసుకొన్నా రాబడలేదు. శ్రీలంకలో శాంతి సైన్యాన్ని కొనసాగించడం భారతదేశానికి ఖరీదైన వ్యవహారంగా మారింది. 1991వ సంవత్సరం మే ఎన్నికల్లో రాజీవ్ గాంధీ హత్య కావించబడ్డాడు. ఈ హత్య వెనుక ఎల్‌టిటిఈ హస్తం ఉన్నదని

పరిశోధనలు తెలుపుచున్నాయి.

1990వ సంవత్సరం మార్చిలో శ్రీలంక నుండి శాంతి దళాన్ని భారతదేశం ఉపసంహరించింది. దీనితో శ్రీలంకలో భారత్ ప్రత్యక్ష చర్య అంతమయింది. భారత్-శ్రీలంక సంబంధాల్లో నూతన దశ ప్రారంభమయింది. శ్రీలంకలోని తమిళులు మరియు శ్రీలంక ప్రభుత్వం మధ్యనే తుది రాజకీయ పరిష్కారం కుదరాలని భారతదేశము స్పష్టంగా పేర్కొన్నది.

## 8.3. సహకార వాతావరణం వైపు:

1991వ సంవత్సరంలో అధ్యక్షుడు అబ్దుల్ గయూమ్ భారతదేశాన్ని సందర్శించాడు. ఈ సందర్భంగా 1981వ సంవత్సరం నాటి ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని పునఃపరిశీలించడానికి నిర్ణయించబడింది. నూతన రంగాలలో సహకారం గురించి చర్చించ బడింది. 1991వ సంవత్సరంలో భారత్-శ్రీలంకల ఉమ్మడి కమీషన్ ఏర్పరచబడింది. దాని సబ్-కమీషన్ వాణిజ్యము, పెట్టుబడులు మరియు ఫైనాన్స్ మరియు శాస్త్రము-సాంకేతిక పరిజ్ఞానములను కూడా చేర్చింది.

భారత్-శ్రీలంక సంబంధాలలో ప్రగతి డిసెంబర్ 1992వ సంవత్సరంలో కనిపించింది. సార్క్ సమావేశంలో బాబ్రి మసీదు సమస్యను లేవనెత్తడానికి పాకిస్థాన్ చేసిన డిమాండ్‌ను శ్రీలంక 1992 అధ్యక్షుడు ప్రేమ్‌దాస్ నిరాకరించడమే ఈ మార్పుకు కారణము. 11 సంవత్సరాల వ్యవధి తరువాత 1992వ సంవత్సరం మార్చిలో భారత-శ్రీలంక వ్యాపార మండలి సమావేశ పరచబడింది. 100కి పైగా వ్యాపార ప్రతినిధులు ఎక్స్‌పో 92లో పాల్గొన్నారు. 1993 మరియు 1994 సంవత్సరాలలో అనేక ఆర్థిక కార్యక్రమాలు రెండు దేశాల మధ్య కొనసాగాయి.

1995వ సంవత్సరంలో అధ్యక్షుడు కుమారతుంగ భారతదేశానికి వచ్చాడు. దీని ఫలితంగా రెండు దేశాల మధ్య స్నేహ సంబంధాలు మరింత బలపడినవి. రెండు దేశాల వాణిజ్యములోని అసమతౌల్యాలు తగ్గించే చర్యగా భారతదేశము నుండి పన్ను లేదా సుంకము మినహాయింపులు మరియు అధిక పెట్టుబడులను శ్రీలంక వాంఛించింది. రెండు దేశాల హింసాత్మక సంఘటనలను లేకుండా చేయాలని నిర్ణయించబడింది. ఆర్థిక సహకారముపై రెండు దేశాలు చర్చలు కొనసాగించాలని కూడా నిర్ణయించబడింది. జాతుల అంశాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి భారతదేశము కట్టుబడి వుందని తెలియజేయబడినది.

1997వ సంవత్సరంలో భారత్-శ్రీలంకల మధ్య స్నేహసంబంధాలు కొనసాగాయి. 1998వ సంవత్సరం చివరినాటికి భారతదేశాన్ని అధ్యక్షుడు కుమారతుంగ సందర్శించినప్పుడు భారత్-శ్రీలంకల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందం రెండు దేశాలకు మంచిఫలితాలనిచ్చే వాగ్దానముగా పరిగణించవచ్చు. 1999-2000ల మధ్య శ్రీలంకలో జాతుల సంఘర్షణ రెండు దేశాల సంబంధాన్ని క్షీణింపచేసింది. తమిళ సమస్యల వల్ల ఏర్పడుచున్న ఒత్తిడినుండి రెండు దేశాలు విజయవంతంగా నిలుస్తాయని ఆశింపబడింది.

శ్రీలంకలో కొనసాగిన వేర్పాటువాద ఉద్యమం భారత్-శ్రీలంక సంబంధాలపై వ్యతిరేక ప్రభావాన్ని చూపింది. భారతదేశము శ్రీలంక వ్యతిరేక చర్యలకు భారత్ భూభాగాన్ని ఉపయోగించుకోకుండా చర్యలను తీసుకున్నా ఫలితం లేకపోయింది. ఎస్.డి. ముని అభిప్రాయంలో "వేర్పాటు ఉద్యమము లేదా తిరుగుబాట్లు భారతదేశపు తెగల పునరేకీకరణకు అవరోధం కల్గిస్తాయిని భావించవచ్చు. శ్రీలంక జాతుల సమస్య ఇదివరికటికంటే మరింత తీవ్రంగా ఉధృతమవుతున్నది. ఈ అంశం భారత విధానంలో విచిత్రమైన మార్పును తెస్తుంది. ఎల్‌టిటిఈ విజయం సాధించినా లేదా శ్రీలంక సైన్యము విజయం

సాధించినా రెండింటిలో ఏదీ భారతదేశాన్ని సుఖంగా వుంచజాలదు. ఏది గెలిచినా అది తమిళనాడులో తమిళ భాషలను మరింత బలపరుస్తుంది".

## 8.4. భారత్-శ్రీలంక మత్స్యకారుల సమస్య:

పాక్ జలసంధి, గల్ఫ్ ఆఫ్ మన్నార్ వద్ద అంతర్జాతీయ సముద్ర సరిహద్దు రేఖ (ఐఎంబీఎల్) వద్ద శ్రీలంక వైపు భారత మత్స్యకారులను శ్రీలంక అధికారులు అరెస్టు చేయడం భారత ఫిషింగ్ నౌకలపై శ్రీలంక నావికాదళం కాల్పులు జరపడం దీర్ఘకాలిక సమస్యగా ఉంది. నాణ్యత (అధిక విలువ కలిగిన రొయ్యలు), పరిమాణం రెండింటిలోనూ శ్రీలంక వైపు క్యాచ్ మెరుగ్గా ఉంది. భారతీయ మత్స్యకారులు యాంత్రిక ట్రాలర్లను ఉపయోగించడం వల్ల ఈ సమస్య ప్రారంభమైంది, ఇది శ్రీలంక మత్స్యకారులకు (తమిళులతో సహా) వారి చేపలను కోల్పోయింది మరియు వారి ఫిషింగ్ బోట్లను దెబ్బతీసింది. పాక్ జలసంధి ప్రాంతంలో యాంత్రిక ట్రాలర్ల వాడకాన్ని నిషేధించాలని శ్రీలంక ప్రభుత్వం భారత్‌ను కోరుతోంది, ఈ అంశంపై చర్చలు జరుగుతున్నాయి. ఈ ట్రాలర్లను పూర్తిగా నిషేధించడానికి బదులు వాటిని క్రమబద్ధీకరించడానికి భారత్ మొగ్గు చూపుతున్నందున ఇంతవరకు స్పష్టమైన ఒప్పందం కుదరలేదు.

భారత్ శ్రీలంక సంబంధాలలో ముఖ్యాంశాలు అక్కడ నివసిస్తున్న భారత సంతతికి చెందిన తమిళుల జాతీయతే ప్రధాన సమస్య. శ్రీలంకలో నివశిస్తున్న సింహళ జాతీయులతో సమానంగా తమిళులను చూడటం లేదన్న కారణంతో ఎల్‌టిటిఈ జరుపుతున్న వేర్పాటు ఉద్యమానికి భారతదేశం ముఖ్యంగా తమిళనాడు రాష్ట్రం సైనిక, ఆర్థిక, శిక్షణాపర సహాయం అందిస్తున్నదని శ్రీలంక ఆరోపణ. ఈ సమస్య పరిష్కారానికి స్వయంగా శ్రీలంక, కొన్ని సందర్భాలలో భారతదేశం సహాయంతో అనేక ప్రయత్నాలు జరిగినప్పటికి ఈ సమస్య ఈ రోజుకు పరిష్కారం కాలేదు. ఈ సమస్య పరిష్కారంలో భాగంగా 1987 సంవత్సరంలో రాజీవ్ గాంధీ ప్రభుత్వం శ్రీలంకతో ఒక ఒప్పందం చేసుకొని భారత శాంతి స్థాపన దళాలను (ఐపికెఎఫ్) శ్రీలంకకు తరలించారు. శ్రీలంక ప్రభుత్వ ఆశయాల మేరకు తమిళ టైగర్లను భారత, శ్రీలంక సైన్యాలు సంయుక్తంగా తరిమికొట్టాయి. నష్టాల స్థాయి తీవ్రంగా ఉండిన కారణంగా 1990ల నాటికి టైగర్లు ప్రధాని రాజీవ్ గాంధీని హత్య చేశారు. అయితే బంగ్లాదేశ్ విమోచనకై గాని, శ్రీలంక ప్రభుత్వ ఆహ్వానం మీదైతేనేమి, భారత సైన్యాలు ఎక్కడికి వెళ్ళినా (అమెరికా తదితర దేశాల వలెకాక కొద్ది కాలానికి స్వదేశానికి తిరిగి వచ్చాయి. మొత్తానికి తమిళ జాతీయుల సమస్య వలన భారత్ శ్రీలంక సంబంధాలు ఉండాల్సినంతగా స్నేహపూర్వకంగా లేవు అని చెప్పవచ్చు. అయితే సార్క్ రాజ్యాలన్నింటిలోకి భారత్‌కు శ్రీలంకతో గల స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం విజయవంతంగా పని చేస్తోంది. ఇతర సార్క్ రాజ్యాలకిది ఆదర్శప్రాయం కూడా.

## 8.5. భారత్ శ్రీలంక సమస్య-శ్రీలంక అంతర్యుద్ధంలో భారత జోక్యం:

1970-1980 దశకంలో శ్రీలంక వేర్పాటువాద తిరుగుబాటు దళమైన టైగర్స్ ఆఫ్ తమిళ ఈలంతో ఒకవైపు, శ్రీలంక ప్రభుత్వం మరో వైపు అంతర్యుద్ధంలో మునిగిపోయింది. భారతదేశంలోని అనేక కేంద్ర మరియు దర్యాప్తు సంస్థలలో ఒకటైన రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ (ఆర్ అండ్ ఎడబ్ల్యు) లోని కొన్ని శక్తులు మరియు ప్రైవేట్ రాజకీయ నాయకులు ఈ తిరుగుబాటుదారులకు నిధులు సమకూరుస్తున్నారని కూడా నమ్ముతారు. 1987వ సంవత్సరంలో భారతదేశం తన సొంత తమిళ జనాభాపై పెరుగుతున్న ఆగ్రహాన్ని ఎదుర్కొంది. శ్రీలంక నుంచి శరణార్థుల రాక పరిస్థితిని మరింత దిగజార్చింది. దీంతో శ్రీలంక అంతర్యుద్ధంలో నేరుగా జోక్యం చేసుకోవాలని భారత్ నిర్ణయం తీసుకుంది. శ్రీలంక ప్రభుత్వం సైనిక దాడులు

మరియు ఆర్థిక దిగ్బంధనం ఉన్నప్పటికీ జాఫ్నా ప్రాంతంలోని తమిళులు ఆర్థిక దిగ్బంధం మరియు సైనిక దాడుల ద్వారా సరఫరా చేయబడ్డారు. పలు దఫాలు చర్చల తరువాత, భారతదేశం మరియు శ్రీలంక తమిళ ప్రాంతాలలో ఒక స్థాయి ప్రాంతీయ స్వయంప్రతిపత్తిని కల్పించే ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి మరియు తమిళ మిలిటెంట్లు ఆయుధాలను వదులుకోవడానికి పిలుపునిచ్చాయి. నిరాయుధీకరణను పర్యవేక్షించడానికి, ఈ ప్రాంతంలో సుస్థిరతను నిర్ధారించడానికి ఐపికెఎఫ్ అనే శాంతి పరిరక్షక దళాన్ని భారతదేశం పంపాల్సి ఉంది.

శ్రీలంక అంతర్యుద్ధంలో భారత జోక్యం అనివార్యమని, ఆ అంతర్యుద్ధం భారతదేశ ఐక్యత, జాతీయ ప్రయోజనాలు, ప్రాదేశిక సమగ్రతకు ముప్పుగా పరిణమించిందని భారత విదేశాంగ విధానంపై బాగా తెలిసిన నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఈ ముప్పు రెండు విధాలుగా వచ్చింది-ఒక వైపు బాహ్య శక్తులు శ్రీలంకలో తమ స్థావరాన్ని స్థాపించడానికి పరిస్థితిని సద్వినియోగం చేసుకోవచ్చు, తద్వారా భారతదేశానికి ముప్పుగా పరిణమించవచ్చు, మరోవైపు భారతదేశ ప్రధాన భూభాగంతో సహా అన్ని తమిళ ప్రభావిత ప్రాంతాలతో కూడిన సార్వభౌమ తమిళ ఈలం యొక్క ఎల్టిటిఈ కల భారతదేశ ప్రాదేశిక సమగ్రతకు ముప్పుగా పరిణమించింది. ఫలితంగా ఎల్టిటిఈ ఇప్పుడు భారత సైన్యంతో సైనిక ఘర్షణకు దిగింది. ఎల్టిటిఈ, భారత సైన్యం మధ్య జరిగిన ఘర్షణలో 1,000 మందికి పైగా భారత సైనికులు మరణించారు.

భారతదేశానికి ప్రధాన ప్రభావాన్ని ఇచ్చినందుకు శ్రీలంకేయులలో ప్రజాదరణ పొందిన ఇండో-శ్రీలంక ఒప్పందం ఇప్పుడు ఐపికెఎఫ్ పూర్తిగా వివాదంలోకి లాగబడటంతో జాతీయవాద ఆగ్రహానికి, ఆగ్రహానికి మూలంగా మారింది. ఐపికెఎఫ్ ఉనికిని శ్రీలంక ప్రజలు వ్యతిరేకించారు, కొత్తగా ఎన్నికైన శ్రీలంక అధ్యక్షుడు రణసింఘే ప్రేమదాస దానిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, ఇది మార్చి 1990 నాటికి పూర్తయింది. 1991 మే 21న రాజీవ్ గాంధీ హత్యకు గురికాగా, ఎల్టిటిఈనే దీనికి సూత్రధారి అని ఆరోపించారు. ఫలితంగా 1992వ సంవత్సరంలో ఎల్టిటిఈని ఉగ్రవాద సంస్థగా భారత్ ప్రకటించింది. 1990వ దశకంలో ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడ్డాయి మరియు శాంతి ప్రక్రియకు భారతదేశం మద్దతు ఇచ్చింది, కానీ మళ్ళీ జోక్యం చేసుకోవాలనే పిలుపులను ప్రతిఘటించింది.

2009 మే 19 న అధ్యక్షుడు మహింద రాజపక్స శ్రీలంక పార్లమెంటులో "శ్రీలంక ఉగ్రవాదం నుండి విముక్తి పొందింది" అని విజయోపన్యాసం చేయడంతో సంఘర్షణ అధికారికంగా ముగిసింది. ఎల్టిటిఈ నేత వేలుపిళ్లై ప్రభాకరన్ 2009 మే 18న ఎలిమినేట్ అయ్యారు. ఈ ఘర్షణలో ఇరువైపులా 80,000-100,000 మంది మరణించగా, సుమారు 800,000 మంది అంతర్గతంగా స్థానభ్రంశం చెందారు.

## 8.6. భారత్-శ్రీలంక వాణిజ్య సంబంధాలు:

భారత్ నుంచి ప్రత్యక్ష పెట్టుబడులకు శ్రీలంక చాలాకాలంగా ప్రాధాన్య గమ్యస్థానంగా ఉంది. సార్క్ (సౌత్ ఏషియన్ అసోసియేషన్ ఆఫ్ రీజినల్ కోఆపరేషన్) లో భారత్ కు అతిపెద్ద వాణిజ్య భాగస్వాముల్లో శ్రీలంక ఒకటి. మార్చి 2000లో భారతదేశం-శ్రీలంక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమల్లోకి వచ్చిన తరువాత రెండు దేశాల మధ్య వాణిజ్యం ముఖ్యంగా వేగంగా అభివృద్ధి చెందింది. శ్రీలంక కస్టమ్స్ ప్రకారం, 2018వ సంవత్సరంలో ద్వైపాక్షిక వాణిజ్యం 4.93 బిలియన్ డాలర్లు.

2018వ సంవత్సరంలో భారత్ నుంచి శ్రీలంకకు 4.16 బిలియన్ డాలర్లు, శ్రీలంక నుంచి భారత్‌కు 767 మిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. శ్రీలంక నుండి భారతదేశానికి ఎగుమతుల యొక్క ప్రధాన వస్తువులు: బేస్ ఆయిల్, పౌల్ట్రీ

ఫిడ్, అరేకా గింజలు, (వ్యర్థ మరియు స్క్రాప్) కాగితం లేదా పేపర్ బోర్డ్, పెప్పర్, ఇగ్నిషన్ వైరింగ్ సెట్లు, రాగి తీగ, మార్బుల్, ట్రావెర్టిన్ మరియు అలాబాస్టర్.

భారతదేశం నుండి శ్రీలంకకు దిగుమతి అయ్యే ప్రధాన వస్తువులు: గ్యాస్ ఆయిల్ / డీజిల్, మోటార్ సైకిళ్లు, ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులు, పోర్ట్ ల్యాండ్ సిమెంట్, ఇనుము యొక్క సెమీ ఫినిష్డ్ ఉత్పత్తులు, సైనిక ఆయుధం, ఫ్యూయల్ ఆయిల్, రైస్, సిమెంట్ క్లింకర్లు, కిరోసిన్ టైప్ జెట్ ఫ్యూయల్.

శ్రీలంకలో 1.239 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో భారత్ అతిపెద్ద పెట్టుబడిదారుల్లో ఒకటిగా ఉంది. పెట్రోలియం రిటైల్, ఐటీ, ఫైనాన్షియల్ సర్వీసెస్, రియల్ ఎస్టేట్, టెలికమ్యూనికేషన్, హాస్పిటాలిటీ అండ్ టూరిజం, బ్యాంకింగ్ అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ (టీ అండ్ ఫ్రూట్ జ్యూస్), రాగి, ఇతర లోహ పరిశ్రమలు, టైర్లు, సిమెంట్, గాజు తయారీ, మౌలిక సదుపాయాల అభివృద్ధి (రైల్వే, విద్యుత్, నీటి సరఫరా) తదితర రంగాల్లో పెట్టుబడులు ఉన్నాయి.

## 8.7. భారత్-శ్రీలంక అభివృద్ధి సహకారం:

భారత ప్రభుత్వం నుండి అభివృద్ధి సహాయాన్ని అందుకుంటున్న ప్రధాన దేశాలలో శ్రీలంక ఒకటి. భారతదేశం యొక్క మొత్తం నిబద్ధత 3 బిలియన్ అమెరికన్ డాలర్లకు దగ్గరగా ఉంది, ఇందులో సుమారు 560 మిలియన్ డాలర్లు పూర్తిగా గ్రాంట్ల రూపంలో ఉన్నాయి. యుద్ధ బాధితులతో పాటు తోటల ప్రాంతాల్లోని ఎస్టేట్ కార్మికుల కోసం 50,000 గృహాలను నిర్మించాలనే ప్రారంభ నిబద్ధతతో ఇండియన్ హౌసింగ్ ప్రాజెక్ట్, శ్రీలంకకు అభివృద్ధి సహాయం కోసం భారత ప్రభుత్వం (జఓఐ) యొక్క ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్ట్. 1372 కోట్లకు పైగా గ్రాంట్ల మొత్తం నిబద్ధతతో, విదేశాల్లో భారత ప్రభుత్వం చేపట్టిన అతిపెద్ద ప్రాజెక్టులలో ఇది ఒకటి. ప్రస్తుతం ఉత్తర, తూర్పు ప్రావిన్స్‌ల్లో మొత్తం 46,000 ఇళ్లు పూర్తయ్యాయి.

## 8.8. భారత్-శ్రీలంక (సెక్యూరిటీ కో-ఆపరేషన్):

1. శ్రీలంక సైనిక సిబ్బందికి భారత్ శిక్షణ ఇస్తుంది.
2. పుణెలోని ఫారిన్ ట్రైనింగ్ నోడ్ (ఎఫ్టిఎన్) లో 2019 డిసెంబర్ 1 నుంచి 14 వరకు భారత సైన్యం, శ్రీలంక సైన్యం సంయుక్త సైనిక శిక్షణా విన్యాసాలు జరిగాయి. భారత సైన్యం, శ్రీలంక సైన్యం మధ్య జరిగే ఈ సైనిక శిక్షణా విన్యాసాన్ని 'మిత్ర శక్తి' అంటారు. 'మిత్ర శక్తి-2019' భారత, శ్రీలంక సైన్యం సంయుక్త సైనిక శిక్షణ యొక్క 7 వ ఎడిషన్.
3. పరస్పర కార్యాచరణ అనుభవం మరియు ఉత్తమ పద్ధతుల మార్పిడి ద్వారా భారతదేశం మరియు శ్రీలంక రెండింటి దళాల యొక్క ఆశించిన స్థాయి పరస్పర కార్యాచరణ మరియు సమన్వయ కార్యాచరణ సామర్థ్యాన్ని సాధించడంపై దృష్టి సారించింది.
4. భారత్ శ్రీలంకకు మిలటరీ హార్డ్‌వేర్‌ను ఎగుమతి చేసింది.
5. భారత నావికాదళం, శ్రీలంక నావికాదళం మధ్య 7వ ద్వైపాక్షిక సముద్ర విన్యాసాలు 2019 సెప్టెంబర్ 7 నుంచి 2019 సెప్టెంబర్ 12 వరకు జరిగాయి.
6. విశాఖపట్నం తీరంలో 6 రోజుల పాటు సంయుక్తంగా నిర్వహించిన ఈ విన్యాసాలు. భారత నౌకాదళానికి 'ఐఎన్ఎస్ ఖుక్రీ', నేవల్ ఆఫ్షోర్ పెట్రోలింగ్ నౌక 'ఐఎన్ఎస్ సుమేధ' ప్రాతినిధ్యం వహించాయి.

7. శ్రీలంక నావికాదళానికి అడ్వాన్స్ డ్ ఆఫ్ షోర్ పెట్రోలింగ్ నౌక ఎస్ఎల్ఎన్ఎస్ సింధూరాల, ఎస్ఎల్ఎన్ఎస్ సురనిమాల ప్రాతినిధ్యం వహించాయి. భారత నావికాదళం, శ్రీలంక నావికాదళం మధ్య క్రమం తప్పకుండా నిర్వహించే ఈ సముద్ర విన్యాసాన్ని 'ఎస్ఎల్ఎన్ఎక్స్' అంటారు.

## 8.9. భారత్-శ్రీలంక సంబంధాలు కొన్ని అంశాలు:

వ్యూహాత్మక హంబన్తోట పోర్టును శ్రీలంక 99 ఏళ్ల లీజుకు చైనాకు అప్పగించింది. వాణిజ్య కార్యకలాపాల ఇమేజ్‌ను ప్రదర్శించడం ద్వారా చైనా ఈ నౌకాశ్రయాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నప్పటికీ, హంబన్టోటా ఓడరేవును చైనా సైనిక కార్యకలాపాల కోసం ఉపయోగించడం పట్ల భారతదేశంలోని భద్రతా వ్యవస్థ ఆందోళన చెందుతోంది. అంతేకాకుండా హంబన్తోట పోర్టు వద్ద చైనా జలాంతర్గాములు కనిపించాయి.

అ) భారత్‌తో కలిసి మట్టాల రాజపక్స అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నడిపేందుకు చేపట్టిన జాయింట్ వెంచర్ ఆశించిన దిశలో ముందుకు సాగలేదు. మత్తల విమానాశ్రయం చైనా ఆధీనంలో ఉన్న హంబన్తోట ఓడరేవుకు చాలా దూరంలో ఉంది.

ఆ) భారత ప్రభుత్వ రంగ సంస్థ నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌టిపిసి) శ్రీలంకలోని తూర్పు ప్రావిన్స్‌లో ఉన్న సంపూర్ థర్మల్ పవర్ స్టేషన్ ప్రాజెక్టును చేపట్టాల్సి ఉంది. పర్యావరణ సమస్యల కారణంగా ఈ ప్రాజెక్టు రద్దయింది.

ఇ) 2021 జనవరిలో, భారతదేశం 5,00,000 కోవిడ్ 19 వ్యాక్సిన్‌ల బ్యాచ్‌ను శ్రీలంకకు పంపింది.

## 8.10. భారత్-శ్రీలంక సంబంధాల తాజా ఆందోళనలు:

1. కొలంబోలోని వెస్ట్ కంటైనర్ టెర్మినల్-డబ్ల్యుసిటి అభివృద్ధి మరియు కార్యకలాపాల కోసం అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్స్ లిమిటెడ్ (ఎపిఎస్ఇజెడ్) శ్రీలంక అధికారుల నుండి లెటర్ ఆఫ్ ఇంటెంట్ (ఎలీఐ) పొందింది. డబ్ల్యూసీటిని ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో 35 ఏళ్ల పాటు బిల్డ్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్ ప్రాతిపదికన అభివృద్ధి చేయనున్నారు.

   అ) ఈ ప్రాజెక్ట్ డబ్ల్యుసిటీ యొక్క కంటైనర్ హ్యాండ్లింగ్ సామర్థ్యాన్ని పెంచుతుందని మరియు అత్యంత రద్దీగా ఉండే గ్లోబల్ ట్రాన్స్‌షిప్‌మెంట్ మార్గంలో ప్రపంచంలోని అగ్ర వ్యూహాత్మక నోడ్‌లలో ఒకటిగా శ్రీలంక యొక్క స్థాన ప్రయోజనాన్ని మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు.

   ఆ) భారత తీరం వెంబడి అదానీ నిర్వహిస్తున్న 12 ఓడరేవుల్లో 7 కంటైనర్ టెర్మినల్స్ ద్వారా 6 మిలియన్లకు పైగా టీఈయూల (ట్వంటీ-ఫుట్ సమానమైన యూనిట్‌లు) వార్షిక పరిమాణాన్ని నిర్వహించడం ద్వారా ఇది పరస్పరం ప్రయోజనం పొందుతుందని భావిస్తున్నారు.

   ఇ) దక్షిణాసియా జలాల్లో వివిధ షిప్పింగ్ లైన్లు మరియు ఇతర సంభావ్య నౌకాశ్రయ వినియోగదారులకు సేవలందించడానికి అందుబాటులో ఉండే ట్రాన్స్‌షిప్‌మెంట్ ఎంపికలను ఇది గుణిస్తుంది మరియు వేగవంతం చేస్తుంది. ఇది భారతదేశం మరియు శ్రీలంక రెండింటికీ అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుస్తుంది.

2. భారత హైకమిషనర్ ఆందోళనల నేపథ్యంలో జాఫ్నా విశ్వవిద్యాలయంలో కూల్చివేసిన స్మారక చిహ్నాన్ని పునర్నిర్మించాలని శ్రీలంక ప్రభుత్వం నిర్ణయించింది.

అ) 2009లో ఎల్‌టిటీఈ, శ్రీలంక సైన్యం మధ్య జరిగిన అంతర్యుద్ధంలో మరణించిన తమిళ పౌరులకు నివాళులు అర్పించే స్మారక చిహ్నాన్ని కూల్చివేయడం భారత్-శ్రీలంక సంబంధాల్లో శ్రీలంకలో తమిళుల మైనారిటీ హక్కుల అపరిష్కృత సమస్యలపై దృష్టి సారించింది.

## 8.11. ముగింపు:

భారత్, శ్రీలంకలు స్నేహితులుగా జీవిస్తున్న మరియు రెండు సమాన రాజ్యాలుగా సహకరించుకొంటున్న పొరుగు రాజ్యాలు. చారిత్రిక మరియు సాంస్కృతిక సంబంధాలలో ఉన్న దృఢత్వము వారిని స్నేహసంబంధాలు కొనసాగించుకునేటట్లు చేస్తున్నాయి. తమ స్వాతంత్ర్య కాలము నుండి శాంతియుత పద్ధతుల ద్వారా ద్వైపాక్షిక విషయాలు, సమస్యలు, వివాదాలు పరిష్కరించుకోవడంలో ఆ రెండు దేశాలూ విజయాన్ని సాధించాయి. ఆర్థిక సంబంధాల్లో వాణిజ్యము మరియు పారిశ్రామిక ప్రగతిని పెంపొందించుకోవడంలో విజయవంతం అయ్యాయి. సాంస్కృతిక సంబంధాల విషయంలో కూడా అదే విధానము. అయితే రెండు దేశాల ఉద్రిక్తతలకు తమిళ సమస్యయే ప్రధాన సమస్య అయింది.

## 8.12. నమూనా ప్రశ్నలు:

1. శ్రీలంకలోని తమిళుల సమస్యలను విశ్లేషించండి?
2. భారతదేశం-శ్రీలంక విదేశాంగ విధానాన్ని వివరింపుము?

## 8.13. ఆధార గ్రంథాలు:


1. V.P. Dutt - India's Foreign Policy
2. Bimal Prasad ed. - India's Foreign Policy
3. Robert.W.Bradnock - India's Foreign Policy Since 1971
4. Surjit Mansingh - India's Search for Power
5. T.N. Kaul - Diplomacy in Peace and War
6. K.P. Misra and K. R. Narayan ed. - Non Alignment in Contemporary International Relations
7. K.P. Misra - Non Alignment Frontiers and Dynamics.


- శ్రీ కె.సురేష్

**405PO21**

# మాదిరి ప్రశ్నాపత్రం

# M.A. POLITICAL SCIENCE

## SEMESTER - IV - PAPER - V

## FOREIGN POLICY OF INDIA

**Time: Three hours** **Maximum: 70 marks**

**Answer ALL Questions** **(4 x 15 = 60)**

1. (a) Write an essay on evolution of India's Foreign Policy.
భారత విదేశాంగ విధానము యొక్క చారిత్రాత్మక ఎదుగుదల, అభివృద్ధిపై ఒక వ్యాసము వ్రాయుము.

Or

(b) Elucidate the 'geography' as an important determinant of India's Foreign policy.
భారత విదేశాంగ విధానానికి "భౌగోళికత" ఒక ప్రధాన కారకముగా ఎందుకు నిర్ణయింపబడుతుందో తెలుపుము?

2. (a) What are the basic principles of India's Foreign Policy?
భారతదేశ విదేశాంగ విధాన మౌళిక సూత్రాలేవి?

Or

(b) What are the objectives and goals of Foreign policy?
విదేశాంగ విధానము యొక్క ఉద్దేశాలను, భావాలను తెలుపుము.

3. (a) the India - Nepal border has changed from an 'Open-border' to a 'Closed boarder'. Explain the reasons.
భారత – నేపాల్ సరిహద్దు 'ఓపెన్ బోర్డరు' నుండి 'క్లోజ్డ్ బోర్డర్' గా మారుటకు కారణములను వివరింపుము

Or

(b) Write an essay on the problems of cross border terrorism between India and Pakistan
ఇండియా – పాకిస్తాన్ మధ్య గల క్రాస్ బోర్డర్ ఉగ్రవాద సమస్యపై ఒక వ్యాసము వ్రాయుము.

4. (a) How does Bangladesh's political situation object India?
బంగ్లాదేశ్ యొక్క రాజకీయ పరిస్థితి భారతదేశాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తుంది?

Or

(b) Discuss the impact of Tamil issue on Indo-Sri Lanka relations.
భారత – శ్రీలంక దేశాల మధ్య తమిళ సమస్య యొక్క ప్రభావమును చర్చింపుము.

5. Answer any TWO of the following: (2 × 5 = 10)
ఏవైనా రెండింటికి సమాధానములిమ్ము :

(a) Non-alignment
లాలీనోద్యమము

(b) Panch sheel
పంచశీల

(c) Indo-Pak trade
. భారత–పాక్ వర్తకము

(d) First World War.?
మొదటి ప్రపంచ యుద్ధము.